సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 18 | సంచిక: 332

SUNDAY Special | ఆదివారం 22-2-2026

'ప్రతిపల్లెలోనూ అందరికీ గ్యాస్ సరఫరా, ప్రతి మహిళకూ ఆర్థిక భరోసా నా ధ్యేయం'


SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

## మన మహిళలదే సిరీస్

ఆస్ట్రేలియా గడ్డపై దశాబ్దం తర్వాత భారత మహిళల జట్టు టి20 సిరీస్ గెలిచింది. శనివారం జరిగిన ఆఖరి మూడో టి20లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత్ 17 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టుపై గెలిచింది. తద్వారా ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో పైచేయి సాధించింది. 14లో

### 30 బిలియన్ డాలర్లు

రాబోయే ఐదేళ్లలో వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 30 బిలియన్ డాలర్లకు చేర్చాలని భారత్, బ్రెజిల్ లక్ష్యంగా నిర్దేశించుకున్నాయి.

వివరాలు 6లో ▸



### 10 కాదు..15 శాతం టారిఫ్‌లు

ప్రపంచ దేశాలపై విధించిన తాత్కాలిక టారిఫ్‌లను 15 శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

వివరాలు 6లో ▸

### చొరబాటుదారులను తరిమేస్తాం

భారత్‌లోకి అక్రమంగా వచ్చిన చొరబాటుదారులను ఐదేళ్లలోపు తరిమేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

వివరాలు 6లో ▸

### 9 లక్షల ఓటర్ల పేర్లు తొలగింపు

కేరళలో ఎస్ఐఆర్ సర్వే తర్వాత 9 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగిస్తూ తుది జాబితాను సీఈసీ ముద్రించింది.

వివరాలు 6లో ▸

## పోర్టు మాటున

# భూ దుమారం!

## మచిలీపట్నంలో భూదందాకు చంద్రబాబు సర్కారు బరితెగింపు!

అవసరం లేకున్నా **6,408** ఎకరాల సేకరణకు స్కెచ్

కరకట్ట ప్యాలెస్‌లో సర్కారు పెద్దల నిర్ణయం!

పప్పు బెల్లాల్లా బినామీలకు కట్టబెట్టే కుతంత్రం

ఇద్దరు ఉన్నతాధికారులతో సమాలోచన.. దిశా నిర్దేశం

- ఇప్పటికే ప్రైవేట్ బృందం ద్వారా సేకరణపై బ్లూ ప్రింట్
- రెండు దశల్లో ఆరు గ్రామాల పరిధిలో బలవంతపు సేకరణ
- ఏకంగా గ్రామాలకు గ్రామాలనే మాయం చేసే కుట్ర
- రేపో మాపో నోటిఫికేషన్ విడుదలకు సమాయత్తం
- తొలి దశలో మంగినపూడి, తవిసిపూడి, గోపువానిపాలెంలో 4,168 ఎకరాలు
- రెండో దశలో కొత్తపూడి, పొట్లపాలెం, గోకవరంలో 2,239 ఎకరాలు
- ఇబ్బందులు ఎదురవకుండా చూసుకోవాలని సూచన
- ప్రశ్నించే వారిని ముందే గుర్తించి చర్యలు తీసుకోవాలని హెచ్చరిక
- అసలు భూసేకరణ ఎందుకో అర్థం కావడం లేదంటున్న అధికార వర్గాలు
- పోర్టు కోసమైతే ఇప్పటికే సరిపడా భూమి సిద్ధం

2లో

## ప్లేన్ క్రాష్‌పై దర్యాప్తుకు

# టీడీపీ బ్రేకులు

### మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి పట్ల అనేక అనుమానాలు

#### ఆధారాలతో మీడియాకు వివరించిన ఎన్సీపీ నేత, ఎమ్మెల్యే రోహిత్ పవార్

- విమానయాన సంస్థ వీఎస్ఆర్‌తో చంద్రబాబు కుటుంబ సంస్థ హెరిటేజ్‌కు సంబంధాలు
- విమానాల కొనుగోలుకు, ఇతరత్రా వందల కోట్ల రూపాయలు ఇచ్చిన హెరిటేజ్.. టీడీపీకి చెందిన కీలకమైన వ్యక్తి వీఎస్ఆర్ ద్వారా రూ.650 కోట్లతో విమానం కొనుగోలు
- అందువల్లే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ఆ సంస్థను కాపాడే యత్నం
- విచారణ పూర్తవకుండానే వెనకేసుకొస్తూ వీఎస్ఆర్ తప్పు లేదని ఎలా చెబుతారు?
- అంత త్వరగా ఆ కంపెనీకి వకాలత్ పుచ్చుకోవాల్సిన అవసరం ఏమిటి?
- ప్రాథమిక రిపోర్టు రాకుండానే కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి ఇటువంటి స్టేట్‌మెంట్ ఇవ్వొచ్చా?
- వీఎస్ఆర్ యజమాని వీకే సింగ్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదు?
- ఆ కంపెనీ డైరెక్టర్ రోహిత్ సింగ్ వేడుకలో చాలా మంది టీడీపీ ముఖ్యులు కనిపించారు
- ఆ తర్వాత లోతుగా ఆరా తీస్తే చాలా విషయాలు వెలుగులోకి వచ్చాయి
- విమానంలో టాయ్‌లెట్ వెనుక పెట్రోల్ క్యాన్‌లు ఎందుకు ఉంచారు?
- సామర్థ్యానికి మించి ఎక్కువగా ఇంధనం ఎందుకు నింపారు?
- అందుకే ప్రమాద సమయంలో ఎక్కువ పేలుళ్లు జరిగాయి.. బ్లాక్ బాక్స్ కాలిపోయిందనడం పూర్తిగా అబద్ధం
- విచారణను ప్రభావితం చేసేలా రామ్మోహన్ మాట్లాడుతున్నారు
- వెంటనే ఆయన్ను ఆ పదవి నుంచి తప్పించి కుట్ర కోణంలో దర్యాప్తు చేయాలి.. అజిత్ పవార్ మృతిపై మోదీ, అమిత్‌షాలు న్యాయం చేయాలని విజ్ఞప్తి

2లో

## న్యూస్‌రీల్

### టీడీపీ నేత వెంకటేశ్వరరాజు కార్యాలయం, ఇల్లు కూల్చివేత

డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు అక్రమాలను బయటపెడతానని చెప్పిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు (బుడ్డియ్యరాజు)కు చెందిన కార్యాలయంతో పాటు ఆయన ఇంటిని పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో అధికారులు కూల్చివేశారు.

వివరాలు 10లో ▸

### విమాన సర్వీసు రద్దుతో ప్రయాణికుల ఆందోళన

షార్జాలో వాతావరణం అనుకూలించక పోవడంతో ఎయిరిండియా తన విమాన సర్వీస్‌ను రద్దు చేసింది. దీంతో తమకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రయాణికులు గన్నవరం విమానాశ్రయంలో ఆందోళనకు దిగారు.

వివరాలు 16లో ▸

### ఏయూలో మరోసారి ఉద్రిక్తత

ఆంధ్రా యూనివర్సిటీలో రెండు రోజుల క్రితం ఆర్ఎస్ఎస్ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ అడ్డుకోవడంతో మొదలైన వివాదం.. శనివారం ఏబీవీపీ నిరసనతో మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. తమపై దాడి చేసిన ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆందోళన చేపట్టింది.

వివరాలు 16లో ▸

### కేంద్రానికి 'స్వచ్ఛ భారత్' చెప్పింది నేనే

తాను ఇరవై ఏళ్ల ముందు జరగబోయే విషయాలను ఊహించి ఇప్పటి నుంచే నిర్ణయాలు తీసుకుంటానని, స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేస్తే బాగుంటుందని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది తానేనని సీఎం చంద్రబాబు చెప్పారు.

వివరాలు 10లో ▸


నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

| | | | | |
|---|---|---|---|---|
| 12 గుడ్ల రిటైల్ ధర ₹75 | ఫారం దగ్గర లైవ్ బర్డ్ | 115 కిలో | డ్రెస్డ్ స్కిన్‌తో | 206 కిలో |
| | రిటైల్ లైవ్ బర్డ్ | 142 కిలో | స్కిన్ లెస్ | 234 కిలో |

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది


## ఇలంటియాత్ర

### ఎన్నికల్లో పారదర్శకతకు

# పాతర!

- ఏపీలో అర్ధరాత్రి నుంచి నిమిషానికి మూడు ఓట్లు
- ఓట్లు ఎవరికి పడ్డాయో తెలీడంలేదు
- హిందూయేతరుల పౌరసత్వాన్ని చంపడమే ఎస్ఐఆర్
- ప్రజలు మేల్కోకపోతే ముప్పు తప్పదు
- రాజకీయ, సామాజిక, ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్

2లో

### ఇంటర్ ప్రశ్న పత్రాల చేరవేతలో

# గందరగోళం

ఒక సెంటర్ పేపర్లు మరో సెంటర్‌కు చేరవేత

బండిల్స్‌లో ఉన్న పేపర్లపైనా అనుమానాలు

16లో

### రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

హాజరుకానున్న 10.57 లక్షల మంది విద్యార్థులు

16లో

## 'అందరికీ కృత్రిమ మేధ సాంకేతికత'

'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్'కు ఆమోదం

86 దేశాల, రెండు అంతర్జాతీయ సంస్థల సంతకాలు

ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమమే ధ్యేయం

ఏడు కీలక మూలస్తంభాలే డిక్లరేషన్‌కు ఆధారం

ఏఐ టెక్నాలజీని పరస్పరం పంచుకోవాలని నిర్ణయం

- వివరాలు 6లో

## పని అయిపోయిందా..

# ఇది మరో కుట్రా?

### వాసుదేవరెడ్డి అరెస్టుపై బొత్స సత్యనారాయణ వ్యాఖ్య

- ఇన్నాళ్లూ వాసుదేవరెడ్డిని పావులా వాడుకున్న చంద్రబాబు ప్రభుత్వం
- అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకుల అరెస్టులతో కక్షసాధించారు
- చంద్రబాబు మద్యం కేసు మూసివేతకూ సహకరించిన వాసుదేవరెడ్డి
- ఇప్పుడు అకస్మాత్తుగా అరెస్టు చేయడం సందేహాస్పదం

10లో

### వాసుదేవరెడ్డి అరెస్ట్

- మద్యం అక్రమ కేసులో ఏ2గా ఉన్న అధికారి
- 27 వరకు రిమాండ్.. గుంటూరు జిల్లా జైలుకు తరలింపు
- ప్రాసిక్యూషన్‌కు సహకరిస్తున్నా అక్రమంగా అరెస్టు చేశారు
- వాసుదేవరెడ్డి తరఫు న్యాయవాది వాదన

10లో


అన్నింటి కన్నా ముందు లైఫ్ ఇన్సూరెన్స్

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA

ప్రతి క్షణం మీకు తోడుగా

100-సంవత్సరాల ప్లాన్!

ఎల్ఐసి వారి జీవన్ ఉమంగ్

యుఐఎన్ నం.: 512N312V03 ప్లాన్ నం.: 745

పార్, నాన్-లింక్డ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, హోల్ లైఫ్ జీవిత బీమా

ప్రీమియం చెల్లించు వ్యవధి ముగిసిన తరువాత, 99 సంవత్సరాలు వయస్సు వరకు, ప్రతి ఏడాది ప్రాథమిక బీమా సొమ్ముపై 8%కి సమానమైన గ్యారంటీడ్ సర్వైవల్ బెనిఫిట్ మరియు 100 సంవత్సరాల వయస్సు వరకు జీవించి వున్న మీదట ఏకమొత్తంగా మెచ్యూరిటీ బెనిఫిట్‌ని పొందుతారు

విశిష్టతలు:
- వయో పరిమితి : 30 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలు
- కనీస ప్రాథమిక బీమా సొమ్ము : ₹2,00,000/-
- గరిష్ట ప్రాథమిక బీమా సొమ్ము : పరిమితి లేదు
- ప్రీమియం చెల్లింపు వ్యవధి : 15, 20, 25 మరియు 30 సంవత్సరాలు
- పాలసీ వ్యవధి : (100 మైనస్ ప్రవేశించినప్పుడు వయస్సు) సంవత్సరాలు

ప్రత్యేక విశిష్టతలు:
- 100 సంవత్సరాల వయస్సు వరకు జీవితాంతం రిస్కు కవర్
- ప్రీమియం చెల్లింపు వ్యవధి అంతటా బోనస్
- ఫైనల్ అదనపు బోనస్ (ఏదైనా ఉంటే)
- లోన్ సదుపాయం

మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి/www.licindia.inని సందర్శించండి.

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital

కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827

LIC India Forever

IRDAI Regn No.: 512

LIC/P1/2025-26/32/Tel

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 2125 9899

## క్లుప్తంగా...

### మన సంస్కృతిని భావితరాలకు అందిద్దాం

**మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్**

**సాక్షి, అమరావతి:** అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మన మాతృభాష తెలుగును కాపాడుకుందాం.. మన సంస్కృతిని భావితరాలకు అందిద్దామంటూ ఆయన శనివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. తెలుగు భాష వైభవం, సంప్రదాయాలు, సాహిత్య సంపదను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని వైఎస్ జగన్ పేర్కొన్నారు. మాతృభాష మన గుర్తింపు, మన సంస్కృతికి మూలాధారం అని గుర్తు చేస్తూ.. భవిష్యత్ తరాలకు తెలుగు భాషను ప్రేమతో అందించాలనే సందేశాన్ని ఇచ్చారు.

### మన స్నేహాన్ని ఎప్పటికీ మర్చిపోలేను గౌతమ్

**మేకపాటి గౌతమ్‌ను స్మరించుకున్న వైఎస్ జగన్**

**సాక్షి, అమరావతి:** మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ భావోద్వేగంతో నివాళులర్పించారు. 'మన స్నేహం, మన అనుబంధం నింపిన మధుర జ్ఞాపకాలను నేను ఎప్పటికీ మర్చిపోలేను గౌతమ్. స్నేహితుడిగా, సోదరుడిగా నువ్వు ఎప్పటికీ మా హృదయాల్లో నిలిచి ఉంటావు' అంటూ వైఎస్ జగన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

### ఏఐ సదస్సులో 'యూత్ కాంగ్రెస్' తీరు సిగ్గుచేటు

**వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**

**సాక్షి, అమరావతి:** ఏఐ సదస్సులో శుక్రవారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు వ్యవహరించిన తీరును వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తప్పుపట్టారు. 'ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రవర్తించిన తీరు మనందరినీ సిగ్గుపడేలా చేసింది. అసలు రాజకీయాలు ఏ దిశగా వెళ్తున్నాయి? మన దేశాన్ని అవమానించేలా ఎవ్వరూ ప్రవర్తించకూడదు. రాజకీయ విభేదాలు ఎన్ని ఉన్నా.. ప్రపంచం ముందు అందరం ఐక్యంగా ఉండాలి' అని వైఎస్ జగన్ శనివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# పోర్టు మాటున భూ దుమారం!

**మచిలీపట్నంలో భూ దందాకు చంద్రబాబు సర్కారు బరితెగింపు!**

**అవసరం లేకున్నా 6,408 ఎకరాల సేకరణకు స్కెచ్**

'ఇది సర్కారు వారి పాట.. ఇక్కడ ఒకటోసారి.. రెండోసారి.. మూడోసారి అంటూ అడగడముండదు.. మాకు కావాల్సిన చోట, మాకు కావాల్సినంత భూమిని మేమిచ్చే రేటుకు వెంటనే ఇచ్చేయాల్సిందే.. అవి పట్టా భూములని, కోర్టుకెళతామని సాకులు చెబుతూ అడ్డుకుంటారో కబడ్దార్.. మీరలా చేస్తే ఏం చేయాలో మాకు తెలుసు.. ఆ భూమిని మేము ఎవరికి ఇచ్చుకుంటామో మీకు అనవసరం.. ఈ ప్రభుత్వం మాది.. అధికారులూ మేము చెప్పినట్లే వింటారు.. అంతా మా యిష్టం' అంటోంది చంద్రబాబు ప్రభుత్వం. మచిలీపట్నం పోర్టుకు సమీపంలో అత్యంత విలువైన భూములపై సర్కారు కన్నుపడింది. పోర్టుకు అవసరం లేకున్నా ప్రజోపయోగాలకు కాకున్నా.. కేవలం కావాల్సిన వారికి ధారాదత్తం చేయడానికి బరితెగించింది.. రైతుల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా ఆరు గ్రామాలను కనుమరుగు చేస్తూ వేలాది ఎకరాలు బలవంతంగా సేకరించడానికి రంగం సిద్ధం చేయడం కలకలం రేపుతోంది.

**సాక్షి ప్రతినిధి, విజయవాడ:** మచిలీపట్నంలో పోర్టు నిర్మాణానికి అవసరమైన మేరకు భూమిని వైఎస్ జగన్ ప్రభుత్వం సమకూర్చింది. పోర్టు కనెక్టివిటీ కోసం కూడా 200 ఎకరాలకు పైగా రైతులకు మంచి ధర ఇచ్చి అప్పట్లోనే సేకరించింది. ముందస్తు ఆలోచనలతో అన్ని విధాలా పోర్టు అభివృద్ధికి చక్కటి ప్రణాళిక సిద్ధం చేసింది. పోర్టుకు సమీపంలో వీలైనంత భూమిని గుప్పెట్లో పెట్టుకోవడానికి చంద్రబాబు స్కెచ్ వేశారు. వేలాది ఎకరాల భూములను రైతుల నుంచి లాక్కుని తనకు నచ్చిన వారికి పప్పు బెల్లాల్లా పంచిపెట్టి లబ్ధి చేకూర్చడానికి పథకం వేశారు. కరకట్ట ప్యాలెస్‌లో సమాలోచనల అనంతరం కొద్ది రోజుల క్రితం ఈ కుతంత్రానికి బాబు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో ప్రాథమికంగా రెండు దశల్లో దాదాపు ఆరున్నర వేల ఎకరాలు సేకరించేందుకు ఉన్నతాధికారులకు సర్కారు పెద్దలు దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో మచిలీపట్నం పోర్టుకు కూత వేటు దూరంలో 1,556.76 ఎకరాల ప్రభుత్వ భూమి, 4,851.3 ఎకరాల ప్రైవేట్ భూమిని ప్రభుత్వం లాక్కోవడానికి రంగం సిద్ధమైపోయింది. ఏకంగా 6,408.06 ఎకరాలు గుప్పెట్లో

పెట్టుకుని తన సంబంధీకులకు, బినామీలకు ధారాదత్తం చేసేందుకు కుతంత్రం రచించింది. రెండు దశల్లో ఆరు గ్రామాలను కాల గర్భంలో కలిపేయనుంది. చెన్నై లాంటి అంతర్జాతీయ నౌకాశ్రయం 553 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. కానీ పోర్టు పేరుతో చంద్రబాబు ప్రభుత్వం వేల ఎకరాలు సేకరించడం వెనుక బినామీలకు దోచిపెట్టాలన్న దుగ్ధ దాగి ఉందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

**ప్రైవేట్ బృందం సర్వే**

అసలే భూమి అవసరం లేని చోట ఎవ్వరికీ అర్థంకాని కారణాలు చెబుతూ మచిలీపట్నం పోర్టుకు కూత వేటు దూరంలో ఏకంగా 4,851 ఎకరాలు లాక్కోజూస్తుండటం రైతులను కలవరానికి గురి చేస్తోంది. రానున్న రోజుల్లో పోర్టు సమీప ప్రాంతంలో భూమి విలువ పెరుగుతుందని ప్రభుత్వ పెద్దలు అంచనా వేశారు. ఇదే అదనుగా వీలైనంత భూమిని చేజిక్కించుకుని తమ వారికి అప్పగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా కొద్ది రోజుల క్రితం ప్రైవేట్ వ్యక్తులతో కూడిన బృందాన్ని పోర్టు పరిసర ప్రాంతాలకు పంపారు. ఆ బృందం పలు గ్రామాలను, భూములను పరిశీలించి ప్రభుత్వ పెద్దలకు ఓ నివేదిక ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏ గ్రామ పరిధిలో ఎక్కడెక్కడ ఏ మేరకు భూమి కావాల్సి ఉంటుందో ఆ బృందం నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. ఆ విధంగానే భూ సేకరణ జరగాలని ప్రభుత్వ పెద్దలు ఈ నెల 12వ తేదీన ఇద్దరు ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. 'పరిశ్రమల కోసం' అనే ముసుగుతో భూ సేకరణ చేయాలని ఆదేశాలు అందడంతో ఉన్నతాధికారులు ఇద్దరూ మారు మాట్లాడకుండా ఆ దిశగా కింది స్థాయి యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. త్వరలో ఈ మేరకు నోటిఫికేషన్ కూడా వెలువడనున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆ నోట, ఈ నోట ఈ విషయం రైతుల దృష్టికి వెళ్లడంతో వారు తీవ్రంగా ఆందోళనకు గురవుతున్నారు.

**అవసరమైన మేరకు ఇప్పటికే సిద్ధం**

గత ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా కేవలం ప్రైవేటు భూమి 129.12 ఎకరాలు, అసైన్‌మెంటు భూమి 50 ఎకరాలు, ముడా (మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ) భూమి 50.85,



మూడు గ్రామాల భూములను సూచించే మ్యాప్

ప్రభుత్వ భూమి 5.40 ఎకరాలను మాత్రమే తీసుకుంది. ఈ భూమి సైతం పెడన నుంచి పోర్టు వరకు 40 మీటర్ల వెడల్పుతో రహదారి, రైల్వే ట్రాక్, గ్యాస్ ఆయిల్ పైపు లైను కోసం తీసుకున్నారు. మనిషికి భూమికి భావోద్వేగ బంధం ఉంటుందని, దాన్ని అధిగమించి ఊరికి, పోర్టు అవసరాలకు రైతులు భూమి ఇస్తున్నందున వారు నవ్వుతూ వెళ్లేలా బహిరంగ మార్కెట్ ధర కంటే ఎక్కువ మొత్తాన్ని ఇవ్వాలని నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అప్పటి కలెక్టర్‌కు సూచించారు. దీంతో అప్పట్లో రైతులు సంతోషంగా నాటి మంత్రి పేర్ని నాని ఆధ్వర్యంలో భూములు స్వచ్ఛందంగా అప్పజెప్పారు. దీంతో పాటు 1,780 ఎకరాల సముద్ర భూమిని పోర్టు నిర్మాణానికి అప్పజెప్పారు. పోర్టు నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు, కావాల్సిన వనరులన్నింటినీ గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమకూర్చి, శంకుస్థాపనలతో బందరు ప్రజలను మభ్య పెట్టకుండా నేరుగా పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. పోర్టుకు ఇంతకు మించి భూ అవసరం ఉండదని అధికార వర్గాలు చెబుతున్నాయి. అయినప్పటికీ ఇంకా పోర్టు, అభివృద్ధి అంటూ చంద్రబాబు ప్రభుత్వం రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**ముడా భూముల్లో భారీగా మట్టి తవ్వకాలు**

ఇప్పటికే ముడా (మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ) భూములను టీడీపీ నేతలు చెరబట్టారు. 700–800 ఎకరాల భూమిలో ఆరేడు అడుగుల లోతు వరకు మట్టి తవ్వి అమ్మకాలు చేపట్టారు. తద్వారా కోట్ల రూపాయలు దండుకొన్నారు. ఈ దందా అంతా ఓ మంత్రి కనుసన్నల్లో జరిగినట్లు ఆ ప్రాంతంలో చర్చ జరుగుతోంది. సదరు అమాత్యుడు తన ముఖ్య అనుచరుల ద్వారా ఈ దందా నడిపించినట్లు అధికార పార్టీ నేతలే చెబుతున్నారు. ముడా చైర్మన్‌గా బీజేపీ చెందిన వ్యక్తిని నియమించారు. పచ్చ నేతలతో వేగలేక ఆయన కొన్ని రోజులకే రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది.

**తొలి దశలో మూడు గ్రామాల్లో సేకరణ (ఎకరాల్లో)**

| గ్రామం | మొత్తం విస్తీర్ణం | ప్రైవేటు భూమి | ప్రభుత్వ భూమి |
|---|---|---|---|
| మంగినపూడి | 1977.07 | 946.84 | 1030.23 |
| తవిసిపూడి | 1,111.14 | 939.86 | 171.28 |
| గోపువానిపాలెం | 1079.87 | 918.94 | 160.93 |
| మొత్తం | 4,168.08 | 2,805.64 | 1,362.44 |

**రెండో దశలో మరో మూడు గ్రామాల్లో సేకరణ**

| గ్రామం | మొత్తం విస్తీర్ణం | ప్రైవేటు భూమి | ప్రభుత్వ భూమి |
|---|---|---|---|
| కొత్త పూడి | 682.09 | 637.72 | 44.37 |
| పొట్లపాలెం | 684.54 | 618.62 | 65.92 |
| గోకవరం | 873.35 | 789.32 | 84.03 |
| మొత్తం | 2,239.98 | 2,045.66 | 194.32 |

**ఇలా సేకరించాలంటూ బ్లూ ప్రింట్**

- మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో ఎక్కడెక్కడ ఎంత భూమి తీసుకోవాల్సి ఉంటుందో ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బందికి నివేదించారు. కాదు.. కూడదని ఎవరైనా కోర్టులకు ఎక్కే, రోడ్డెక్కి గొడవ చేసే వాళ్ల నోరు ఎలా మూయిస్తారో మీ ఇష్టం.. అవసరమైతే పోలీసు శాఖ సహాయం తీసుకోండని సూచించినట్లు తెలిసింది. అంటే అక్రమ కేసులు పెట్టి మరీ వేధించి భూములు లాక్కోవాలని ఆదేశాలిచ్చినట్లు స్పష్టమవుతోంది. ప్రశ్నించే వారి లోటు పాట్లు కనుక్కొని, అడ్డు రాకుండా ముందే జాగ్రత్త పడాలని సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.
- ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూమి కాకుండా ప్రైవేట్ భూమి తొలి దశలో 2805.64 ఎకరాలు, రెండో దశలో 2046.66 ఎకరాలు అంటున్నారంటే.. మూడో దశలో ఇంకెంత ఉంటుందోనని మచిలీపట్నం ప్రాంత రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఇదే చంద్రబాబు ప్రభుత్వం అభివృద్ధి పేరుతో భూములు లాక్కోజూసినా పప్పులు ఉడకలేదు. అది మనసులో పెట్టుకొని ఇప్పుడు పక్కా ప్లాన్‌తో సరికొత్త 'రియల్ వెంచర్'కు స్కెచ్ వేసినట్లు అధికార పార్టీకి చెందిన నేతల్లోనే చర్చ సాగుతోంది.
- ప్రభుత్వం భూ సేకరణ చేయనున్న మంగినపూడిలో 1,600 జనాభా, తవిసిపూడిలో 1,600, గోపువానిపాలెంలో 1,000.., కొత్త పూడిలో 800, పొట్లపాలెంలో 800, గోకవరంలో 1,800 జనాభా ఉంది. ప్రభుత్వ నిర్ణయంతో ఆయా గ్రామాల ప్రజలు ఇళ్లు ఖాళీ చేసి తట్టా బుట్టా చేత పట్టుకుని వలస వెళ్లాల్సి ఉంటుంది. వీరికి ఏ మేరకు పునరావాసం కల్పిస్తారో స్పష్టత లేదు.
- వాస్తవానికి పరిశ్రమల కోసం ప్రభుత్వ భూమి ఉంటే ఇవ్వొచ్చు. లేదంటే పరిశ్రమలు పెట్టాలనుకుంటున్న యజమానులే సొంతంగా భూమి కొనుగోలు చేస్తారు. కానీ వారి తరఫున ప్రభుత్వమే ఇలా బలవంతంగా భూ సేకరణ చేయడం విస్తుగొలుపుతోంది.

# ప్లేన్ క్రాష్‌పై దర్యాప్తుకు టీడీపీ బ్రేకులు

**మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి పట్ల అనేక అనుమానాలు**

**సమగ్ర ఆధారాలతో మీడియాకు వివరించిన ఎన్సీపీ నేత, ఎమ్మెల్యే రోహిత్ రాజేంద్ర పవార్**

**సాక్షి, న్యూఢిల్లీ:** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రమాదంలో మృతి పట్ల తమకు అనేక అనుమానాలున్నాయని, ఆయన ప్రయాణించిన విమానం వీఎస్‌ఆర్ కంపెనీతో టీడీపీ ముఖ్యులకు లోపాయికారీ ఒప్పందాలు, సంబంధాలు ఉన్నందునే దర్యాప్తు సవ్యంగా సాగడం లేదని ఎన్సీపీ (శరద్ పవార్) నేత, అజిత్ పవార్ మేనల్లుడు, ఎమ్మెల్యే రోహిత్ రాజేంద్ర పవార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్, వీఎస్‌ఆర్ కంపెనీల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలే ఇందుకు నిదర్శనమని స్పష్టం చేశారు. ఈ రెండు కంపెనీల మధ్య వందల కోట్ల రూపాయల లావాదేవీలు జరగబట్టే.. ప్రమాద ఘటన వ్యవహారంలో విచారణ పారదర్శకంగా సాగకుండా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తొక్కిపెడుతున్నారని మండిపడ్డారు. అందుకే విచారణ పూర్తి కాకుండానే వీఎస్‌ఆర్ కంపెనీ తప్పేమీ లేదని రామ్మోహన్ నాయుడు ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఎస్‌ఆర్ కంపెనీతో టీడీపీ పెద్దలకున్న ఆర్థిక లావాదేవీల కారణంగా విచారణ ప్రక్రియను రామ్మోహన్ నాయుడు ప్రభావితం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం ఆయన్ను కేంద్ర మంత్రి పదవి నుంచి తప్పించాలని, లేదా రామ్మోహన్ స్వయంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రమాదం జరిగిన తీరును, వీఎస్‌ఆర్ కంపెనీతో టీడీపీ

హెరిటేజ్.. వీఎస్‌ఆర్ సంస్థకు నిధులు ఇచ్చిందని నారా భువనేశ్వరీ, నారా బ్రాహ్మణి, ఎం సాంబశివరావుల ఫొటోలు సహా డాక్యుమెంట్ చూపిస్తూ మీడియాకు వివరించిన ఎమ్మెల్యే రోహిత్ పవార్

ముఖ్యులకు ఉన్న బంధాన్ని వివరిస్తూ, రామ్మోహన్ నాయుడు వ్యవహార శైలిపై ధ్వజమెత్తారు.

**హెరిటేజ్‌తో ఆర్థిక లావాదేవీలు**

చంద్రబాబు కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్, వీఎస్‌ఆర్ కంపెనీల మధ్య ఆర్థిక పరమైన లావాదేవీలు ఉన్నాయని రోహిత్ చెబుతూ.. ఈ రెండు కంపెనీల మధ్య 2023 మార్చి 30న జరిగిన 'హైపోథిటికేషన్' ఒప్పంద పత్రాన్ని చూపించారు. పక్కనే నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి, నారా బ్రహ్మణి, డాక్టర్ ఎం.సాంబశివరావుల ఫొటోలను చూపిస్తూ మీడియాకు వివరించారు. వీఎస్‌ఆర్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్ వ్యాపార కార్యకలాపాల నిమిత్తం.. ముఖ్యంగా విమానాల కొనుగోలు అవసరాల కోసం అంటూ హెరిటేజ్ ఫిన్‌లీజ్ సంస్థ నుంచి భారీ మొత్తంలో డబ్బు తీసుకుందని చెప్పారు. వీఎస్‌ఆర్ కంపెనీ వెనుక రాజకీయ, వ్యాపార వేత్తలు ఉన్నారని.. ఆ కంపెనీతో టీడీపీ అధినేతలకు, రామ్మోహన్‌నాయుడికి కూడా సంబంధాలు ఉన్నాయన్నారు. 'ఓ పక్క ప్రమాదం జరిగి అందరూ శోక సంద్రంలో ఉంటే.. మరో పక్క వీఎస్‌ఆర్ కంపెనీ తప్పేమీ లేదని కేంద్ర మంత్రి పదవిలో ఉన్న రామ్మోహన్ ప్రకటించడం ఏమిటి? అంత త్వరగా ఆ కంపెనీకి వకాలత్ పుచ్చుకోవాల్సిన అవసరం ఏమిటి? అసలు ప్రాథమిక రిపోర్టు రాకుండానే బాధ్యతాయుత పదవిలో ఉన్న వ్యక్తి ఇటువంటి స్టేట్‌మెంట్లు ఇవ్వొచ్చా? ఏడాది క్రితం రాజస్తాన్‌లో జరిగిన కంపెనీ డైరెక్టర్ రోహిత్ సింగ్ ఫంక్షన్‌కు టీడీపీలోని ప్రముఖ నేతలు హాజరు కావడంతో మాకు అనుమానాలొచ్చాయి. టీడీపీకి చెందిన ప్రముఖ నేతలు, రామ్మోహన్ వీఎస్‌ఆర్ కంపెనీతో సన్నిహితంగా ఉండబట్టే.. అజిత్ పవార్ ప్రమాద ఘటనకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కావడం లేదు. ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న రామ్మోహన్ ఆ పదవిలో ఉంటే విచారణను పక్కదారి పట్టించే అవకాశాలు ఉన్నాయి. తక్షణం కేంద్ర ప్రభుత్వం రామ్మోహన్‌ను ఆ పదవి నుంచి తప్పించాలి. అజిత్ పవార్ మృతిపై మోదీ, అమిత్ షాలు న్యాయం చేయాలి' అని కోరారు.

**హెరిటేజ్ నుంచి రూ.వందల కోట్లు**

'హెరిటేజ్ నుంచి వీఎస్‌ఆర్ కంపెనీకి రూ.200–300 కోట్ల ఫండింగ్ వచ్చింది. అందుకే వీఎస్‌ఆర్ కంపెనీని టీడీపీ, కేంద్ర మంత్రి రామ్మోహన్ కాపాడుతున్నారు. విచారణ ఎందుకు ఆలస్యం అవుతోందని లోతుగా పరిశీలిస్తే పలు విషయాలు తెలిశాయి. ఈ క్రమంలో హెరిటేజ్‌కు, వీఎస్‌ఆర్‌కు మధ్య ఉన్న ఒప్పందం వెలుగులోకి వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు ఎన్‌బీఎఫ్‌సీ (నాన్ బ్యాంక్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్)లో ఉన్నారు. మెజార్టీ షేర్ హోల్డర్లు వీళ్లవే ఉన్నాయి. వీళ్ల నుంచే వీఎస్‌ఆర్‌కు ఫండ్స్ వెళ్లాయి. వీళ్ల మధ్య ఇంతగా ఆర్థిక లావాదేవీలు ఉండబట్టే అజిత్ పవార్ ప్రమాద ఘటనపై విచారణ పారదర్శకంగా జరగట్లేదు. అందుకే రామ్మోహన్‌నాయుడిని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 1,100 డిగ్రీల వేడిలో ఉన్నా బ్లాక్ బాక్స్ కాలిపోవడం జరగదు. కానీ ఈ ఘటనలో బ్లాక్ బాక్స్ కాలిపోయిందని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పచ్చి అబద్ధం. టీడీపీకి చెందిన కీలక వ్యక్తి రూ.650 కోట్లతో దుబాయిలో వీఎస్‌ఆర్ కంపెనీ ద్వారా విమానం కొనుగోలు చేశాడు. ఇలా ఒకటి, రెండు విషయాలు కాదు.. చాలా ఆర్థికపరమైన వ్యవహారాలు టీడీపీ నేతలు, వీఎస్‌ఆర్ కంపెనీకి మధ్య ఉన్నాయి' అని రోహిత్ పవార్ చెప్పారు.

**కుట్ర కోణంలో దర్యాప్తు జరగాలి**

ప్రమాదం జరిగిన సమయంలో ఒకటి కంటే ఎక్కువ పేలుళ్లు జరిగాయని రోహిత్ పవార్ తెలిపారు. వీఎస్‌ఆర్ కంపెనీ వెనుక రాజకీయ పార్టీల నేతలు, వ్యాపార వేత్తలు ఉండటం వల్లే ఆ కంపెనీకి కొమ్ముకాస్తున్నట్లు చెప్పారు. 'డీజీసీఏలో కొంత మంది అధికారులు వీఎస్‌ఆర్ కంపెనీతో కుమ్మక్కయ్యారు. అందుకే ఇంత పెద్ద ప్రమాదం జరిగి, ఒక రాష్ట్ర డిప్యూటీ సీఎం దుర్మరణం చెందినా.. కంపెనీ యజమాని వీకే సింగ్‌ను అరెస్టు చేయలేదు. దీని వెనుక కేంద్ర మంత్రి రామ్మోహన్ హస్తం ఉందనే అనుమానాలు ఉన్నాయి. వీఎస్‌ఆర్ పైలెట్ కపూర్ లైసెన్స్‌పై కూడా అనుమానాలు ఉన్నాయి. పైలెట్ తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిలో ఉన్నట్లు తెలిసింది. పైలెట్లకు 12 గంటల విశ్రాంతి ఇవ్వాలన్న నిబంధనలకు వీఎస్‌ఆర్ తూట్లు పొడిచింది. రూ.35 కోట్లు విలువ గల విమానానికి రూ.265 కోట్లు (ఈ విమానం ప్రస్తుత మార్కెట్ విలువ రూ.10–15 కోట్లే. అయితే ఏకంగా రూ.55 కోట్ల ఇన్స్యూరెన్స్, రూ.210 కోట్ల లయబిలిటీ ఇన్స్యూరెన్స్) ఇన్స్యూరెన్స్ చేశారు. దీనిపై అనేక అనుమానాలు బయటకు వస్తున్నాయి. అనుమతి లేని కంపెనీకి చెందిన బ్లాక్ బాక్స్‌ను ఈ విమానంలో వినియోగించారు. బ్లాక్ బాక్స్ కాలిపోయిందని చెప్పడం చూస్తుంటే మరిన్ని అనుమానాలకు ఆజ్యం పోసినట్లు అవుతోంది. టాయిలెట్ వెనుక లగేజ్ పెట్టే ప్రాంతంలో కొన్ని పెట్రోల్ క్యాన్‌లను ఉంచారు. ఉండాల్సిన దానికంటే ఎక్కువ ఫ్యూయల్ నింపారు. అందుకే ఎక్కువ పేలుళ్లు జరిగాయి. ఒక క్రికెటర్ వీఎస్‌ఆర్ విమానంలో ప్రయాణిస్తున్నప్పుడు ఇంజిన్‌లో తీవ్రమైన సమస్య వచ్చింది. ఈ విషయాన్ని బయటకు రానివ్వలేదు. వీఎస్‌ఆర్ విమాన జీవిత కాలం 5 వేల గంటలు మాత్రమే. ప్రమాదం జరిగిన సమయానికి 85 గంటలు మాత్రమే మిగిలి ఉంది. డీజీసీఏ అధికారులను ప్రభావితం చేయగలిగే శక్తి సామర్థ్యాలు వీఎస్‌ఆర్ కంపెనీకి ఉన్నాయి. అందుకే క్యాబిన్ క్రూ సిబ్బందిని ప్యాసింజర్‌లా చూపించారు. ఈ ప్రమాదంపై కుట్ర కోణంలోనూ విచారణ జరగాలి' అని అన్నారు. తక్షణం రామ్మోహన్‌ను కేంద్ర మంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.

**రూ.10 కోట్ల నుంచి రూ.500 కోట్లకు..**

'అజిత్ పవార్ విమాన ప్రమాదం వెనుక రాజకీయ, కమర్షియల్ కుట్ర ఉంది. వీఎస్‌ఆర్ కంపెనీతో డీజీసీఏ అధికారి, కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు మంచి సంబంధాలున్నాయి. అందుకే ఆ కంపెనీని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఆ కంపెనీపై ఎన్ని ఆరోపణలు వచ్చినా.. ప్రమాదాలు, అవకతవకలు జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. ప్లేన్ క్రాష్ ఘటన కేసులో దర్యాప్తును తప్పుదోవ పట్టిస్తున్నారు. నిజాలను సమాధి చేస్తున్నారు. కంపెనీ డైరెక్టర్ రోహిత్ సింగ్‌ను పట్టుకోకుండా విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చారు. అసలు రోహిత్ సింగ్‌కు డీజీసీఏ ఎందుకు మద్దతిస్తోంది? రామ్మోహన్ నాయుడు మంత్రి పదవిలో ఉంటే దర్యాప్తు నిష్పాక్షికంగా జరగదు. 2016లో రూ.10 కోట్ల కంపెనీ 2025లో రూ.500 కోట్లకు చేరింది.'

# ఎన్నికల్లో పారదర్శకతకు పాతర!

- ఏపీలో అర్ధరాత్రి నుంచి నిమిషానికి మూడు ఓట్లు
- ఓట్లు ఎవరికి పడ్డాయో తెలీడంలేదు
- హిందూయేతరుల పౌరసత్వాన్ని చంపడమే ఎస్ఐఆర్
- ప్రజలు మేల్కొనకపోతే ముప్పు తప్పదు
- రాజకీయ, సామాజిక, ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్

**సాక్షి ప్రతినిధి కడప:** ఎన్నికల్లో పారదర్శకతకు పాతర వేశారని రాజకీయ, సామాజిక, ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ ఆరోపించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో అర్ధరాత్రి 11.45 గంటల నుంచి నిమిషానికి మూడుచొప్పున ఓట్లు పడ్డాయని, అర్ధరాత్రి 2 గంటల వరకు పోలింగ్ కొనసాగిందన్నారు. ప్రజలు తాము వేద్దామనుకున్న వారికే తమ ఓట్లు పడ్డాయో లేదో తెలీడం లేదన్నారు. ఎన్ని ఓట్లు ఉన్నాయో, ఎన్ని పడ్డాయో, ఓట్ల లెక్కింపు ఎలా జరిగిందో ఏవీ తెలీడం లేదని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. విజేతలను ప్రకటించిన రెండ్రోజుల తర్వాత ఎన్ని ఓట్లు పోలయ్యాయో ప్రకటించడాన్ని బట్టి చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యాన్ని నెమ్మదిగా కూలుస్తున్నారన్న విషయం అర్థమవుతోందన్నారు. ఇలాంటి వాటిని ప్రజలు ప్రశ్నించి నిలదీయాలని పరకాల కోరారు. 'కూలిపోతున్న ప్రజాస్వామ్యం –చెదిరిపోతున్న స్వప్నం' అనే అంశంపై కడప సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన మాటామంతీ కార్యక్రమంలో పరకాల ప్రభాకర్ ప్రసంగించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను ప్రమాదపూరిత చర్యగా అభివర్ణించారు. హిందూయేతరులను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకే ఆ ప్రక్రియను చేపడుతున్నారని విమర్శించారు. పౌరుడిని చంపకుండా పౌరసత్వాన్ని చంపడమే ఎస్ఐఆర్ అన్నారు. దేశాన్ని 600 సంవత్సరాల వెనక్కి తీసుకెళ్లేందుకే రాజ్యాంగాన్ని మార్చడం, ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపు వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని పరకాల విమర్శించారు. ప్రస్తుతం ప్రతీ విషయానికి మతాన్ని జోడిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ ఏడాది ఆగస్టు 15న ఎర్రకోటపై త్రివర్ణ పతాకం ఎగరొచ్చుగానీ వచ్చే ఏడాది అనుమానమేనన్నారు. రానున్న రోజుల్లో జనగణమన ఉండదన్నారు.

**ఉచితంగా ఆహార ధాన్యాలు ఎందుకిస్తున్నారు?**

దేశంలో ఉన్న యువ, మహిళ, శ్రామిక శక్తిని సద్వినియోగం చేసుకుంటేనే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని పరకాల అభిప్రాయపడ్డారు. విశ్వగురు చెబుతున్నట్లు ఇంగ్లండ్, జపాన్‌లను దాటుకుని ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తే, దేశంలో 80 కోట్ల మందికి ఆహార ధాన్యాలు ఉచితంగా ఎందుకు పంపిణీ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఆర్థిక అసమానతలు అత్యంత ఎక్కువగా ఉన్న దేశాల్లో భారత్ ఒకటన్నారు. దేశంలో పది శాతం మంది చేతుల్లో 58 శాతం సంపద ఉండగా, 90 శాతం జనాభా చేతుల్లో కేవలం 42 శాతమే ఉందని వివరించారు. జి.గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజా వెంగళరెడ్డి, పిళ్లా కుమారస్వామిరెడ్డి మాట్లాడారు. సభికులు అడిగిన పలు ప్రశ్నలకు పరకాల ప్రభాకర్ సమాధానం ఇచ్చారు.

# ఆ 52 లక్షల ఓటర్ల వివరాలను బయటపెట్టాలి

- అసలు దేశంలో ఎన్నికల కమిషన్ ఉందా?
- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్



**అనంతపురం:** '2024 ఎన్నికల్లో 52 లక్షల ఓట్ల వివరాలు ప్రశ్నార్థకమయ్యాయి. అవి ఎక్కడి నుంచి పుట్టుకొచ్చాయో ఎన్నికల కమిషన్‌తోపాటు కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం సమాధానం చెప్పాలి' అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు. పోలింగ్ బూత్‌లో ఒక ఓటు వేయడానికి నిమిషం నుంచి రెండు నిమిషాల సమయం అనివార్యమని, కానీ పోలింగ్ రోజు అర్ధరాత్రి 2 గంటల్లోనే 5 సెకన్లకు ఒక ఓటు చొప్పున పోల్ అయిందని, మెరుపు వేగంతో ఓట్లు వేసిన ఆ 52 లక్షల మంది వివరాలను బయటపెట్టాలన్నారు. శనివారం ఆయన అనంతపురం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అసలు దేశంలో ఎన్నికల కమిషన్ ఉందా అనే అనుమానాలు కలుగుతున్నట్లు ప్రజలు భావిస్తున్నారన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గంటకు 60 మంది చొప్పున ఓటు వేస్తే... రాత్రి 11.45 నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకు ఒక్కో బూత్‌లో గంటకు 491 మంది ఓట్లు ఎలా వేశారని నిలదీశారు. కేంద్రం చేతిలో ఎన్నికల కమిషన్ కీలుబొమ్మగా మారిందని ఆరోపించారు. మే 13న పోలింగ్ జరిగితే.. మే 17న పోలింగ్ శాతం ప్రకటించారన్నారు. అందులోనూ కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం చెప్పిన పోలింగ్ శాతంలోనూ ఒక శాతం తేడా ఉందన్నారు. అంటే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ 20 వేల ఓట్ల తేడా జరిగిందనే అనుమానాలు ఉన్నాయని చెప్పారు.

# నమస్తే ఇండియా!

## నేను శాంటోరిని – అత్యంత ప్రసిద్ధి గాంచిన గ్రీస్ యొక్క రత్నాన్ని.

గ్రీస్, కేవలం సందర్శించవలసిన ప్రదేశం కాదు. ఇక్కడ నుండే ప్రపంచం ఆలోచించడం, ప్రశ్నించడం, స్వప్నించడం నేర్చుకున్నది. ఇతిహాసాలు కలిగిన దైవ భూమి ఇది, సోక్రెటెస్, ప్లాటో, అరిస్టోటల్ మరియు ఆర్కిమెడీస్ లకు చెందినది, మేథమెటిక్స్, డెమొక్రసి, మొట్టమొదటి ఒలింపిక్స్ మరియు పార్థినన్ మరియు అక్రొపోలిస్ లాంటి అద్భుతాలెన్నో ఇప్పటికీ కాలాన్ని వదిలంగా ఉంచాయి. ఇంకా చూస్తే . . . . నేను కూడా ఉన్నాను – నీలం రంగులోని ఆజీయన్ జలాలు, తెల్ల హారిజాన్స్, ఆహ్లాదకరమైన సూర్యాస్తమయాలు. అందుకని, ఇండియా, మీరు కేవలం గ్రీసును సందర్శించడమే కాదు – మీరు దానిని అనుభవించి, ఆ మధురాను భూతులను మీ మనసులో వదిలంగా ఉంచుకోండి.

## గ్రీస్ దేశానికి, యూరప్‌కి వీణా వరల్డ్‌తో ఛలో, బ్యాగ్ భరో, నికల్ పడో

వీణ వరల్డ్

# యూరప్

## ప్రతి కుటుంబానికి మరియు కుటుంబంలో ప్రతి ఒక్కరికి!

ఇది మీ మొట్టమొదటి యూరప్ టూర్ అయినా లేదా ఐదవదయినా, కేవలం మీ కోసమే వీణ వరల్డ్‌తయారుచేసిన టూర్ ప్రోగ్రాం – ప్రతి కారణానికి, ప్రతి కాలానికి
5 రోజుల నుండి 30 రోజుల వరకు. ₹1.5 లక్షల నుండి ₹7 లక్షల వరకు. ఫ్యామిలి టూర్స్ నుండి సోలో ఎక్స్‌ప్లోరర్స్ వరకు. వుమెన్స్ స్పెషల్ నుండి సీనియర్స్ స్పెషల్ టూర్స్ వరకు. కస్టమైజ్డ్ హాలిడేస్ నుండి MICE కార్పొరేట్ టూర్స్ వరకు.
మీ ప్రాధాన్యత, బడ్జెట్ మరియు సమయానికి అనుకూలమైన టూర్‌ను ఎంచుకోండి.
వెస్టర్న్ లేదా ఈస్టర్న్ యూరప్, సెంట్రల్, బాల్టిక్ లేదా బాల్కన్, నార్దరన్ లేదా సదరన్ మెడిటేరియన్.. పలు రకాల ఎంపికలతో, మీ మనసు ఎంతో తేలికగా సంతోషించే కంటే కొంచెం ఆగండి.
మీకు నచ్చిన సరైన యూరప్ టూర్‌ని ఎంచుకోవడానికి వీణ వరల్డ్ ఇంకా సులభం చేస్తుంది.
మీ యూరప్ కలలను మాతో పంచుకోండి, ఆ కలని ఓ అందమైన కథగా మార్చి దాన్ని నిజం అయ్యేలా ఎప్పటికి మర్చిపోలేని మధురమైన జ్ఞాపకంగా గుర్తుండిపోయేలా మేము మీకు సహాయపడగలము.

Book Online 365 days 24x7 visit veenaworld.com

Travel Now Pay Later! EMI options available (3 to 24 months) subject to EMI partner approval. *T&C apply

Ask us for exclusive tours designed specially for your group of family and friends

A Surprise of Joyful Memories **Veena World Gift Cards!** veenaworld.com/gift-card

All-India One Price Benefit for tours from Mumbai, Kolkata, Bengaluru, Cochin, Hyderabad, Chennai, Indore, Delhi, Ahmedabad if booked before 28th February

Over 12 years **1,04,000+** guests have explored Europe with Veena World. **15,320+** in Financial Year 2025-2026

**Affordable** Western Europe or Eastern Europe starts from ₹ **1,75,000** Southern Europe ₹ **2,00,000** Northern Europe ₹ **2,50,000**

Veena World means **100% All-Inclusive Tours** No Discounts! No 'Free' Gimmicks! No Hidden Costs! No Optionals! No extra charges on tours. Breakfast-Lunch-Dinner, Maximum Sightseeing Veena World Treats Driver tips, Guide tips... included

**First time to Europe?** Then see it the classic way 8 Countries in 8 Days! 10 Countries in 10 Days! or 11 Countries in 11 Days!

**Start your visa process** Act now, book and process your visa before the crowds increase at consulates. Our 118+ in-house visa experts guiding you step by step

**VISA** Assistance in Your City at Special Promotional Service Charge Less Effort. More Comfort Contact Today! *T&C apply

**Ex-Destination** Direct Joining Leaving tour price available

**Pre & Post-Tour** Extend your journey with Pre & Post-Tour Holidays

**Full Payment Benefit** Advance full payment earns extra savings (minimum 3 to 12 months) save ₹3,000 to ₹15,000 pp

**FOREX** Buy Foreign Exchange at Veena World Forex

**Customized Europe** Get your private holiday designed with us

**MICE** Corporate Tours Contact us for incentive tours, offsites...

## Explore detailed information on 120+ all-inclusive Europe group tour options at veenaworld.com

Choose from Ex-Hyderabad/Mumbai... departures or Joining & Leaving (J&L) tours from any city in India or abroad. The price chart below lists: • Ex-Hyderabad/Mumbai... price (includes airfare, visa & insurance) • J&L price (excludes airfare, visa & insurance). Need help with your J&L travel? Our team is here to assist with flights, visas, and more.

**Euro is rising** tour prices are changing **Now is the Time!** Book today, pay in Indian ₹ and lock your tour price

### Western Europe - England to Italy

| Tour Name | Ex-Mumbai | J&L |
|---|---|---|
| Swiss Paris Austria Germany (6D) | 175K-190K | 110K-125K |
| European Panorama (8D) | 250K-260K | 180K-190K |
| European Splendours (10D) | 275K-285K | 205K-215K |
| London Paris Swiss Italy (9D) | 285K-295K | 205K-215K |
| European Highlights (11D) | 305K-320K | 225K-240K |
| European Delight (13D) | 370K-385K | 290K-305K |
| European Jewels (15D) | 410K-425K | 330K-345K |
| European Essence (15D) | 400K-425K | 330K-355K |
| Multi-Country Europe (17D-27D) | 465K-695K | 385K-615K |
| Amsterdam Brussels/Swiss Paris(7D/11D) | 230K-345K | 160K-275K |
| England Scotland /Ireland (10/15D) | 315K-440K | 245K-370K |
| Swiss Paris/French Riviera (8D/10D) | 285K-310K | 210K-240K |
| Swiss Paris London (11D) | 375K-400K | 290K-315K |
| Swiss Paris Italy (11D) | 320K-335K | 250K-265K |
| Swiss Austria/Italy(8D/11D) | 275K-335K | 205K-265K |
| Swiss Paris Austria (11D) | 330K-340K | 260K-270K |
| Italy (8D/15D) | 295K-465K | 230K-395K |
| Switzerland (7D/10D) | 275K-360K | 210K-290K |
| Best of Austria (8D) | 275K-290K | 205K-220K |
| Best of France (11D) | 325K-340K | 255K-270K |

### Northern Scandinavian Europe

| Tour Name | Ex-Mumbai | J&L |
|---|---|---|
| Highlights of Scandinavia (7D) | 250K-275K | 175K-200K |
| Best of Scandinavia (10D) | 335K-360K | 250K-275K |
| All of Scandinavia (15D) | 475K-500K | 385K-400K |
| Scandinavia Iceland (15D) | 565K-590K | 475K-500K |
| Scandinavia Eastern Europe (17D) | 525K-550K | 440K-465K |
| Scandinavia Russia (17D) | 435K-460K | 365K-390K |
| Scandinavia Midnight Sun (16D) | 535K-550K | 455K-470K |
| Scandinavia Midnight Sun (9D) | 375K-400K | 295K-420K |
| Scandinavia Iceland Midnight Sun (14D) | 625K-650K | 545K-570K |
| Scandinavia Northern Lights (9D) | 400K-425K | 310K-335K |
| Iceland Northern Lights (10D) Mar 12 | 515K-545K | 440K-465K |
| Scandinavia Iceland Northern Lights (14D) Mar 4 | 520K-545K | 430K-455K |
| Scandinavia Iceland Northern Lights+Icebreaker Cruise (15D) | 575K-600K | 480K-505K |
| Best of Greenland (9D) Aug 31 | 675K-700K | 585K-610K |
| Best of Russia (7D) | 175K-200K | 115K-140K |

### Southern Europe, Mediterranean Europe, Central, Eastern Europe

| Tour Name | Ex-Mumbai | J&L |
|---|---|---|
| Highlights of Spain (7D) | 200K-225K | 130K-155K |
| Best of Spain (10D/11D) | 265K-280K | 195K-210K |
| All of Spain (15D) | 375K-400K | 305K-330K |
| Spain Portugal (13D) | 335K-360K | 260K-285K |
| Spain Portugal Morocco (16D) | 375K-400K | 295K-320K |
| Greece Athens Santorini (5D) | 200K-225K | 135K-160K |
| Greece Athens Santorini Mykonos (7D) | 250K-275K | 185K-205K |
| Greece Athens Santorini Rhodes (9D) | 300K-315K | 235K-250K |
| Greece Athens Santorini Rhodes Mykonos (10D) | 325K-350K | 260K-285K |
| All of Greece (14D) | 425K-450K | 360K-385K |
| Egypt Greece Turkey (15D) | 425K-450K | — |
| Greece Turkey (12D) | 350K-375K | 270K-295K |
| Turkey (10D/15D) | 225K-350K | 155K-180K |
| Best of Egypt (9D) | 175K-200K | 115K-140K |
| Egypt Greece Cyprus (12D) | 390K-415K | 310K-330K |
| Greece Cyprus (9D) | 325K-350K | 245K-270K |
| Egypt Morocco (8D) | 240K-265K | 170K-195K |
| Egypt Jordan (10D) | 295K-320K | 230K-255K |
| Best of Jordan (7D) Mar 22 | 200K-225K | 135K-160K |

| Tour Name | Ex-Mumbai | J&L |
|---|---|---|
| Vienna Prague Budapest(8D) | 250K-275K | 175K-200K |
| Berlin Warsaw Krakow (8D) | 240K-265K | 170K-195K |
| Croatia Slovenia Slovakia Hungary (12D) | 330K-345K | 255K-270K |
| Central & Eastern Europe (17D) | 400K-425K | 325K-350K |
| Uzbekistan Kazakhstan Kyrgyzstan (9D) | 215K-230K | 160K-175K |
| Tashkent Samarkand (5D) Mar 17,24 | 81K-85K | 61K-65K |
| Georgia Armenia Baku (10D) | 225K-250K | 175K-200K |
| Georgia Armenia (8D) | 175K-200K | 125K-150K |
| Georgia (5D/8D) Mar 17 | 99K-175K | 49K-130K |
| Baku (5D/8D) | 99K-150K | 64K-110K |
| Baltic Europe Estonia Latvia Lithuania (8D) | 250K-275K | 180K-205K |
| Baltic Europe + Scandinavia (15D) | 500K-525K | 420K-445K |
| Baltic Berlin Warsaw Krako (15D) | 390K-415K | 330K-355K |
| Balkan Romania Bulgaria Serbia North Macedonia (15D) | 405K-430K | 335K-360K |
| Best of Morocco (8D) | 225K-250K | 155K-180K |
| Tunisia Malta Sicily (10D) | 375K-400K | 295K-320K |

### Unique Switzerland group tours

YOLO, Swiss by Rail, Swiss by Self-Drive Cars, Swiss for Students & Parents, Swiss 5 Star with Mercedes Van, Honeymoon Special Switzerland

### The Americas

**Tour price from 2,00,000 to 13,95,000**

South America (21D) 13,95,000 (J&L) 10,90,000
Antarctica The 7th Continent (13D) 13,35,000 (J&L) 11,35,000
USA East Coast (6D/7D/9D)
USA West Coast (7D)
USA East & West Coast + Chicago (13D)
USA East & West Coast + Orlando Disneyland & NASA (15D)
USA East & West Coast with Chicago & Death Valley Yosemite (18 Days)
USA East & West Coast + Orlando & Bahamas Cruise (19 Days)
USA East & West Coast with Chicago & National Parks (22 Days)
USA California Carnival with Death Valley & Yosemite (10 Days)
Alaska Canada (18D) | Best of Alaska (9D)
Best of Canada (11D) | Hawaii Mexico (11D)
Best of Mexico (7D)

**Main Hoon Na!**

Europe's vast beauty can feel overwhelming to navigate, but with a dedicated Veena World Tour Manager by your side, every moment of your journey becomes easy, stress-free, and truly enjoyable.

**Virtual Travel Conference** Expert-led short sessions to help you decide better • Call: 887 997 2223

Group tour price includes return airfare(Ex-Hyderabad/Mumbai), transport, accommodation, all meals: breakfast, lunch, dinner, sightseeing with entrance fees, driver-guide tips, services of a Tour Manager, VISA fee (except for Free Visa Countries & USA) and travel insurance*. J&L tours exclude airfare, visa & insurance. USA tours are for valid USA visa holders. The full payment benefit is valid only for a limited period* and does not apply to promotional tours EUGP, EUGV, EUHJ, EUGD, AMGP, ASPJ, ASZL... or their speciality tours.

**Shivalik Plaza, Road No. 1, Banjara Hills, Hyderabad 500 034 • Call: 887 997 9700 | Mon-Sun 10 to 7**

Rajahmundry, Vijaywada, Guntur, Nellore, Tirupati, Visakhapatnam, Warangal • Call: 865 575 5282

Applications invited for Sales Partners/Agents across Telangana and India WhatsApp on : 887 997 9733

**Book Online 24x7 from anywhere on veenaworld.com | Call: 1800 313 5555**

| | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Dadar | 887 997 2203 | Vile Parle | 887 997 2213 | Borivali | 887 997 2201 | Ghatkopar | 887 997 2226 | Thane 1 | 887 997 2205 | Pune | 887 997 2300 | Vashi | 887 997 2207 | Kolkata | 887 997 2288 |
| Girgaon | 887 997 2215 | Andheri | 887 997 2216 | Kandivali | 887 997 7500 | Chembur | 887 997 2202 | Thane 2 | 887 997 2204 | Baner | 887 997 9300 | Ahmedabad | 887 997 7200 | Bengaluru Jayangr | 887 997 2217 |
| Bandra | 887 997 2212 | Versova | 887 997 9100 | Bhayandar | 887 997 7400 | Mulund | 887 997 9600 | Dombivali | 887 997 2206 | Chinchwad | 887 997 2310 | New Delhi | 887 997 2700 | Bengaluru Indirangr | 887 997 9500 |
| Matunga | 887 997 2214 | Malad | 887 997 2219 | Vasai | 887 997 2209 | Vidyavihar | 887 997 2223 | Airoli | 887 997 9200 | Hadapsar | 887 997 7300 | Noida | 887 997 4100 | Hyderabad | 887 997 9700 |
| | | | | | | Indore | 887 997 9800 | Panvel | 887 997 3700 | Book Online | 887 997 2221 | Gurugram | 887 997 4300 | Chennai | 887 997 3500 |

**VEENA WORLD** Travel. Explore. Celebrate Life.

Tour price is per person and on twin sharing basis. These tour prices are nett and no discount is applicable. At the time of booking, tour price to be paid in full INR by UPI/NEFT/RTGS/Cheque, in the name of 'Veena Patil Hospitality Pvt. Ltd.' No cash transactions at Veena World. Government taxes apply. Any increase in YQ taxes, airport taxes, VISA fees, surcharges (if any) will have to be borne by the travellers. T&C apply.

గుంటను త్రవ్వువాడే అందులో పడును.
రాతిని పొర్లించువాని మీదికి అది తిరిగి వచ్చును.
– క్రైస్తవ ధర్మం



## గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, **తిథి:** శు.పంచమి ప.12.10 వరకు, తదుపరి షష్ఠి, **నక్షత్రం:** అశ్విని రా.7.02 వరకు, తదుపరి భరణి, **వర్జ్యం:** ప.3.13 నుండి 4.44 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.26 నుండి 5.12 వరకు, **అమృత ఘడియలు:** ప.12.10 నుండి 1.41 వరకు.

**సూర్యోదయం** : 6.29
**సూర్యాస్తమయం** : 5.59
**రాహుకాలం** : సా.4.30 నుంచి 6.00 వరకు
**యమగండం** : ప.12.00 నుంచి 1.30 వరకు

మణి శంకర్ అయ్యర్ (84)

## రాయని డైరీ

మాధవ్ శింగరాజు

"మౌనం రాజ్యం ఏలుతోంది..." అని కవులు, రచయితలు అభివర్ణిస్తుంటారు. నిజానికి, మౌనం రాజ్యం ఏలదు. మౌనం వెనుక నక్కి ఉండే మనుషులే రాజ్యం ఏలుతుంటారు.

ఆ రాజ్యంలో మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, మరో 81 మంది మాత్రమే ఉండరు. ఏదో ఒక మూల డబడబమని చప్పుడు చేస్తూ మణి శంకర్ అయ్యర్‌లు అనే నా వంటి గొడవ మనుషులూ ఉంటారు. గొడవ మనుషులు మౌనాన్ని – దాని పాటికి దాన్ని – ప్రశాంతంగా రాజ్యం ఏలనివ్వరు. "రాజ్యంలో మౌనానికి ఏం పని?!" అని మౌనాన్ని తరిమికొట్టటానికి వస్తారు.

కనీసం అప్పుడైనా ఖర్గే, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, ఆ మరో 81 మంది మౌనం వీడరు. పవన్ ఖేరా వైపు మౌనంగా చూస్తారు.

పవన్ ఖేరా బయటికి వచ్చి, "గౌరవనీయులు శ్రీ మణిశంకర్ అయ్యర్‌కూ, ఈ రాజ్యానికీ ఏ విధమైన సంబంధమూ లేదు..." అని ఒక ప్రకటన విడుదల చేసి, తిరిగి లోపలికి వెళ్లిపోతారు. వీళ్లంతా సీడబ్ల్యూసీ అనే రాజ్యంలోని మౌనవర్గ సభ్యులు. వాళ్లు మాట్లాడరు, ఎవరినీ మాట్లాడనివ్వరు.

విమర్శలకు సమాధానం చెప్పలేని అసమర్థులే మౌనం అనే పూలచొక్కాను ధరిస్తారు. అసమ్మతిని సహించలేని వాళ్లే, గొంతు విప్పేవాడిని తీసుకెళ్లి ఊరి చివర చెట్టుకు కట్టేసి వస్తారు.

ఆ చెట్టు పైన అప్పటికే ఉన్న ఒక పిట్ట ఏదైనా, ఆ సమయానికి ఏమీ తోచక కూసినా, ఆ కూయించింది ఈ మాట్లాడే మనిషే అయుంటాడని అనుమానపడతారు. మౌనానికి ఉండే దుర్లక్షణమే 'అనుమానం'.

మౌనంగా ఉండలేని వాడు చెట్టుకు కట్టేస్తే మాత్రం నోరు కట్టేసుకుంటాడా?! "కేరళలో ఈసారి కూడా కమ్యూనిస్టులదే అధికారం" అన్నానేను. అంతేకాదు, కేసీ వేణుగోపాల్‌ని "రౌడీ" అన్నాను. పవన్ ఖేరాను "పలుకుల చిలక" అన్నాను. ఖేరా బయటికి వచ్చి మణి శంకర్ అయ్యర్‌కూ, మాకూ సంబంధం లేదు అని లోకానికి చాటి చెప్పింది ఇందుకే.

మౌనం రాజ్యమేలే చోట, మనిషిని తప్పించటం కూడా చప్పుడు లేకుండానే జరిగిపోతుంది. "ఇక్కడ ఒక మనిషి ఉండాలే..." అనే సందేహం కూడా అక్కడెవరికీ రాదు!

నాకు బాగా గుర్తు. 2023 ఆగస్టు 20. ఖర్గేజీ పార్టీ అధ్యక్షుడు అయిన పది నెలలకు తొలిసారి ఆ రోజు ప్రకటించిన కొత్త సీడబ్ల్యూసీలో నా పేరు లేదు! రెగ్యులర్ మెంబర్స్ లిస్ట్‌లో లేదు. పర్మినెంట్ ఇన్వైటీస్ లిస్ట్‌లో లేదు. స్టేట్ ఇన్‌ఛార్జిల లిస్ట్‌లో లేదు. కనీసం, అప్పటివరకు నేనున్న స్పెషల్ ఇన్వైటీస్ లిస్ట్‌లో కూడా లేదు.

మాట్లాడే మనిషిని గొప్ప రాజనీతిజ్ఞతతో ఏమీ కాంగ్రెస్ తప్పించదు. నీతి లేనితనంగా తప్పిస్తుంది. "సీడబ్ల్యూసీలో ఉండే 25 మంది సభ్యుల సంఖ్యను 84కు పెంచి మరీ నిన్ను తొలగించామంటే, చోటు సరిపోక నిన్ను తీసేయటం కాదు, ఈ చోటుకు నువ్వు సరిపడవని తీసేయటమే..." అని చెప్పటమది!

నాటి గాంధీజీ సీడబ్ల్యూసీ, ఈనాటి గాంధీల సీడబ్ల్యూసీ ఒకటి కాదు. ఎదురు మాట్లాడేవాళ్లు విరగబూసిన సీడబ్ల్యూసీ అది. నెహ్రూ, సుభాస్ చంద్రబోస్ నేరుగానే గాంధీజీతో వాదించారు, నేరుగానే గాంధీజీని విమర్శించారు. వారి మాటలకు గాంధీజీ విలువ ఇచ్చారు. "ఈ పార్టీని తండ్రి, కుమారుడు, సీడబ్ల్యూసీ అనే ఒక పవిత్రాత్మ కలిసి నడిపిస్తున్నారు" అని సుభాస్ చంద్రబోస్ గాంధీనీ, నెహ్రూనూ ఇద్దర్నీ కలిపి అన్నారు. దైవదూషణ వంటి అంత పెద్ద మాటకు కూడా బోస్‌ను ఆనాడు బహిష్కరించలేదు.

వాదించేవాళ్ల వల్లే ఆవిర్భవించి, విభేదించే వాళ్ల వల్లే మనుగడ సాగించిన కాంగ్రెస్ పార్టీ... మాట్లాడక, మాట్లాడనివ్వక మౌనంతో రాజ్యం ఏలుతూ క్షీణదశకు చేరుకున్నట్లే ఉంది ఈనాటికి!!

మాట ఈదురుగాలి. గట్టిగా లేని ఆకుల్ని రాల్చేస్తుంది. మౌనం వేరుకు పట్టిన చీడ. చెట్టునే కూల్చేస్తుంది.

# జగన్ వర్సెస్ డర్టీ డజన్!

## జనతంత్రం

వర్ధెల్లి మురళి




ఒక లక్ష్యం, దాన్ని సాధించడానికి అనుసరించే మార్గం... ఈ రెంటినీ చెట్టూ, విత్తుతో పోల్చారు మహాత్మాగాంధీ. మంచి విత్తు నాటితే ఆరోగ్యకరమైన చెట్టు ఎదుగుతుంది. విషపూరిత విత్తనం నాటితే ఆ చెట్టూ విషపు కాతే కాస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ రాజకీయ పార్టీ ప్రధాన లక్ష్యమైనా అధికార సాధనే కావచ్చు. దాన్ని సాధించే ప్రయత్నం కూడా ప్రజాస్వామ్యబద్ధంగానే ఉండాలి. అడ్డదారిలో అధికారాన్ని అందుకునే ప్రయత్నాలను సహిస్తే కుక్క మూతి పిందెల పాలన చవిచూడవలసిన పరిస్థితి దాపురిస్తుంది. ఇప్పుడీ దౌర్భాగ్యానికి ఆంధ్రప్రదేశ్ కంటే పెద్ద ఉదాహరణ ఇంకేదీ లేదు!

అప్పటివరకూ తాము బండబూతులు తిట్టిన రాజకీయపక్ష నేతల చరణకమలాలనే కళ్లకద్దుకొని అవకాశవాద కూటమిని ఏర్పాటు చేసుకున్న సంగతి ప్రజలందరికీ తెలిసిందే. అంతటితో ఆగలేదు. అమలు చేయడం సాధ్యం కాదని తెలిసికూడా మోస పూరిత హామీలతో 'సూపర్‌సిక్స్' మేనిఫెస్టో ప్రకటించడం, ప్రజలను నమ్మించడం కోసం వీధివీధినా, గడపగడపనా గారడీ విద్యలు ప్రదర్శించడం కూడా తెలిసిన విషయాలే. వీటికంటే ఇంకో అతి భయంకరమైన విషయం కూడా ఉన్నదనే ఆరోపణలు, సహేతుకమైన అనుమానాలు క్రమక్రమంగా వెలుగు చూస్తున్నాయి.

ఓట్ల పండుగ నాటి నిశిరాత్రి చీకటిలో ప్రజాస్వామ్యంపై క్రూరమైన అత్యాచారం జరిగిందనడానికి తార్కికమైన ఆధారాలను ఎన్నికల సంఘం సమాచార స్రవంతిలో నుంచే విశ్లేషకులు వెలికి తీస్తున్నారు. పోలింగ్ రోజు ప్రకటించిన ఓట్ల శాతం కంటే ఆ తర్వాత అసాధారణంగా ఓట్ల శాతం పెరగడంలోని అసంగతత్వాన్ని 'వోట్ ఫర్ డెమొక్రసీ' (వీఎఫ్‌డీ) అనే స్వచ్ఛంద సంస్థ అప్పుడే ప్రశ్నించింది. ఈ ఓట్ల తేడా అన్ని రాష్ట్రాల కంటే అత్యధికంగా 12.5 శాతంగా ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండటాన్ని గురించి కూడా ప్రశ్నించింది. అంతేకాదు, మరో స్వచ్ఛంద సంస్థ 'అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రైట్స్' (ఏడీఆర్)తో కలిసి ఢిల్లీలో ఒక సెమినార్‌ను కూడా నిర్వహించి, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు కూడా చేసింది.

'ఓట్ చోరీ' అనే పేరుతో అడపాదడపా ప్రతిపక్ష పాత్ర పోషించే రాహుల్ గాంధీ కూడా వీఎఫ్‌డీ సమాచారంతో ఒకటి రెండుసార్లు హడావిడి చేశారు. అయితే ఆయన 'పోరాటం' నుంచి ఏపీని మాత్రం మినహాయించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాహుల్ గాంధీకి బలమైన బంధం ఉన్న కారణంగానే ఆయన ఓట్ చోరీ ఉద్యమంలోంచి ఏపీని డిలీట్ చేసి ఉంటారనే బలమైన అభిప్రాయం తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి బద్ధశత్రువైన బీజేపీ కూటమిలో భాగస్వామిగా కొనసాగుతూనే కాంగ్రెస్ అధినేతతో చుట్టరికం కొనసాగిస్తూ అవకాశవాదాన్ని కొత్త శిఖరాలకు చేర్చిన వ్యక్తి చంద్రబాబు.

వీఎఫ్‌డీ వెలికి తీసిన పోలింగ్ నాటి విడ్డూరాలపై ప్రముఖ రాజకీయ–ఆర్థిక వ్యవహారాల నిపుణుడు పరకాల ప్రభాకర్ మరింత లోతైన అధ్యయనం చేశారు. ఆయన పరిశీలనలో వెల్లడైన దిగ్భ్రాంతికరమైన అంశాలతో 'ది వైర్' అనే స్వతంత్ర వెబ్‌సైట్‌కు ఒక వ్యాసం రాశారు. ఇది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ వ్యాసాన్ని బలపరిచే విధంగా ప్రఖ్యాత జర్నలిస్ట్ కరణ్ థాపర్ అదే వెబ్‌సైట్ కోసం పరకాల ప్రభాకర్‌ను ఇంటర్వ్యూ చేశారు. తాను ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రకటనల్లోంచి తీసుకున్న సమాచారం ఆధారంగానే ఆనాటి ఎన్నికల విజయం సందేహాస్పదమైనదనే నిర్ధారణకు వచ్చినట్లు ప్రభాకర్ చెప్పారు. ఈ అంశాలను ప్రస్తావిస్తూ ఎన్నికల సంఘానికి లేఖ రాసినప్పటికీ అక్కడ నుంచి ఎటువంటి స్పందనా కనిపించలేదని ఆయన వెల్లడించారు.

పరకాల ప్రభాకర్ విశ్లేషించిన విషయాలు ఇలా ఉన్నాయి. 2024 మే 13వ తేదీన ఏపీలోని 25 లోక్‌సభ స్థానాలకు, 175 అసెంబ్లీ నియోజక వర్గాలకు పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పది గంటల వ్యవధిలో 68.04 శాతం ఓట్లు పోలయ్యాయని ఎన్నికల సంఘం ప్రకటించింది. 6 గంటలకు పోలింగ్ గడువు ముగిసింది. ఈ లోపల అంటే 5 గంటల 59 నిమిషాలు, అంతకంటే ముందే పోలింగ్ కేంద్రం ప్రాంగణంలో క్యూలైన్‌లో నిలబడిన వారికి స్లిప్పులు ఇచ్చి ఓటు ఓసే అవకాశాన్ని కల్పిస్తారు. రాత్రి 8 గంటల వరకు 68.12 శాతానికి పోలింగ్ పెరిగిందని ఈసీ ప్రకటించింది. ఇది 0.08 శాతం పెరుగుదల! ఓట్ల సంఖ్యలో చూస్తే 33,064 ఓట్లు. సాధారణంగా రాత్రి 8 గంటల తర్వాత ప్రకటించిన ఓట్ల శాతం దాదాపుగా ఫైనల్‌గా ఉంటుంది. మహా అయితే ఒకటీ, అర శాతం ఓట్ల పెరుగుదలతో మరుసటి రోజు ప్రకటించేవాళ్లు. కానీ, ఐదూ, ఎనిమిది గంటల మధ్య మహా మందకొడిగా అతి స్వల్పంగా ఓట్లు నమోదైనప్పటికీ ఇంకా పోలింగ్ కొనసాగుతున్నదని ఈసీ ప్రకటించింది.

రాత్రి 11.45 నిమిషాల వరకు ఓట్ల శాతం 76.50 శాతానికి పెరిగినట్టు చెప్పారు. అంటే, 8.38 శాతం. 34,63,767 ఓట్లు. ఇంత పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూలైన్లో ఉన్నప్పుడు 8 గంటల లోపల ఓట్లు వేయకుండా ఏ ముహూర్తం కోసం ఎదురుచూసి ఒకేసారి ఎగబడ్డారో ఎన్నికల సంఘం వివరించలేదు. ఇంకా విడ్డూరమేమిటంటే ఆ తర్వాత కూడా 3,500 పోలింగ్ బూతుల్లో ఓటర్లు బారులు తీరి ఉన్నారట! ఒక్కో నియోజక వర్గానికి 20 బూత్‌ల చొప్పున లెక్క వేసుకొని ఓటర్లు బారులుతీరి నిలబడ్డారనుకోవాలి. ఈ బూత్‌లలో చివరి ఓటు 2 గంటలకు రికార్డయిందట! రెండు గంటల 15 నిమిషాల వ్యవధిలో 17,19,482 మంది ఓటేశారట! ఈ ఓటర్లందరూ సాయంత్రం 6 గంటలలోపే పోలింగ్ కేంద్రంలోకి వచ్చి ఉండాలి. ఆ తర్వాత అనుమతించరు కనుక!

ఆ లెక్కన చివరి ఓటర్లు ఒకపూట ఉపవాసాన్ని పాటిస్తూ లఘుశంక కూడా తీర్చుకోకుండా 8 గంటలపాటు నడిరాత్రివేళ నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మరి వీరి వివరాలనూ, ఫొటోలనూ విడుదల చేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని రగిలించేందుకు ఎన్నికల సంఘం ఎందుకు ప్రయత్నించలేదో తెలియదు. చివరి రెండు గంటల పదిహేను నిమిషాల పాటు పోలింగ్ జరిగిన 3500 పోలింగ్ బూత్‌లలో సగటున 491 ఓట్లు పోలయ్యాయి. మొత్తం అన్ని బూత్‌లలో చూసుకుంటే సగటున 892 ఓట్లు పడ్డాయి. ఈ బూత్‌లలో నాలుగు వందల మంది ఓటర్లు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11.45 నిమిషాల మధ్యన ఓటు హక్కు వినియోగించుకుని 16 గంటల 45 నిమిషాల వ్యవధిలో ఓట్లు వేస్తే, 491 మంది మాత్రం నడిరేయి దాటిన తర్వాత రెండు గంటల పదిహేను నిమిషాల్లోనే ఓటేశారు. ఈ గారడీ లెక్కల్ని చూసిన తర్వాత కూడా ఎన్నికలు సక్రమంగానే జరిగాయని విశ్వసిద్దామా?

సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా పది రోజుల్లోనే వీవీ ప్యాట్లను ఎందుకు ధ్వంసం చేసినట్టు? ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటలదాకా, 11.45 వరకు, కొన్నిచోట్ల రాత్రి 2 గంటల వరకూ పని చేసినా కూడా వోటింగ్ మిషన్ల బ్యాటరీ కౌంటింగ్ రోజున 90 నుంచి 99 శాతంగా ఎందుకు మిగిలినట్టు? ఈ సందేహాలపై స్పందించకుండా ఎన్నికల సంఘం ఎందుకు మడి కట్టుకున్నట్టు? భారత ప్రజాస్వామ్యానికి అతి ప్రమాదకరమైన మంత్రాంగం ఏదో ఆనాటి అర్ధరాత్రి ప్రధానంగా ఏపీలోనే కేంద్రీకృతమై నడిచిందనడానికి ఇవన్నీ ఆధారాలు.

ఈ మంత్రాంగానికి సూత్రధారులు, పాత్రధారులు ఎవరైనప్పటికీ లబ్ధిదారులు మాత్రం ఏపీ కూటమి పార్టీలే! ఆ విషయం కూటమి నేతలకు స్పష్టంగా తెలుసు. ఆ రోజు రాత్రి 8 గంటల తర్వాత పోలైన 51,83,249 ఓట్లను 175 నియోజక వర్గాల నడుమ సమానంగా విభజిస్తే ఒక్కో సీటుకు 29,618 ఓట్లవుతాయి. ఇంతకంటే తక్కువ ఓట్ల తేడాతో వైసీపీ దాదాపు 80 సీట్లను కోల్పోయింది. వీటికి తోడు గెలిచిన సీట్లు 11. అన్ని నియోజక వర్గాల్లో ఇలా సమాన విభజన జరిగి ఉండకపోవచ్చు. అగ్ర నాయకులకు భారీ మెజారిటీల కోసం కొన్నిచోట్ల ఎక్కువ ఓట్లు, బాగా నమ్మకమున్న సీట్లలో తక్కువ ఓట్లు పడి ఉండవచ్చు. సీట్లు తక్కువైనా సరే, స్ట్రయిక్ రేట్ ఎక్కువ వుండాలనుకున్న సీట్లను కూడా దృష్టిలో పెట్టుకొని ఉండవచ్చు. మొత్తంగా ఈ గణాంకాలు చెప్పేదేమిటంటే కూటమి నేతలు ప్రచారం చేసుకుంటున్నట్టుగా వారికి ప్రజలు చరిత్రాత్మకమైన విజయాన్ని కట్టబెట్టలేదనీ, వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాకుండా తిరస్కరించలేదనీ! సందేహాలు నివృత్తి చేసే బాధ్యత నుంచి ఎన్నికల సంఘం తప్పించుకోవడం అనుమానాలకు మరింత ఆజ్యం పోస్తున్నది.

తాము ఓటమిని రుద్దినప్పటికీ జనంలో జగన్ మోహన్‌రెడ్డి బలంగానే ఉంటాడన్న అంచనాతోనే అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే కూటమి సర్కార్ ఒక త్రిముఖ వ్యూహాన్ని అమలు చేయడం ప్రారంభించింది. ఇందులో పాయింట్ నెంబర్ వన్ – జగన్ మోహన్‌రెడ్డి వ్యక్తిత్వ హననం. ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తే ఆటోమేటిక్‌గా పార్టీ బలహీనపడుతుందని ఈ వ్యూహం. ఆయన పార్టీ పెట్టిన తొలిరోజు నుంచి గడచిన పదిహేనేళ్లుగా దీన్ని అమలు చేస్తూనే ఉన్నారు. రెండో అంశం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు. దీని ద్వారా పార్టీ నాయకత్వం, కార్యకర్తల నైతికబలాన్ని దెబ్బతీసే ప్రణాళిక. ఈ ఇరవై మాసాల్లో రెండు డజన్ల మంది పార్టీ అభిమానులు రాజకీయ హత్యలకు గురయ్యారు. కీలక నాయకులతో సహా అనేక డజన్ల మంది జైళ్లకు వెళ్లారు. అనేకమంది పోలీసుల టార్చర్‌కు గురయ్యారు. వందలాది మంది అక్రమ కేసులను ఎదుర్కొంటున్నారు. 'సాక్షి' మీడియా సైతం నిర్బంధాన్ని ఎదుర్కొంటున్నది.

ఇక మూడో అస్త్రం – మతాన్నీ, దేవుడినీ రాజకీయ అవసరాలకు వాడుకొని మెజారిటీ ఓటర్లను జగన్‌కు దూరం చేయాలనే దిక్కుమాలిన ఎత్తుగడ. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలకు సరఫరా చేస్తూ అక్కడి నాణ్యతా పరీక్షలో విఫలమై వెనక్కు వెళ్లిన నెయ్యి ట్యాంకర్లను మళ్లీ రప్పించి వాటి శాంపిళ్ల ఆధారంగా జగన్‌మోహన్ రెడ్డి హయాంలో కల్తీ నెయ్యి వాడారని చేసిన అతి తెలివి ప్రచారం నెమ్మదిగా జనానికి అర్థమైంది. టీటీడీకి స్వయంగా నాణ్యతను పరీక్షించే యంత్రాంగం ఉన్నదనే సంగతి తెలిసినా, ఆ పరీక్షలో నెగ్గితేనే ట్యాంకర్లను అనుమతిస్తారని తెలిసినా రాజకీయ ప్రయోజనం కోసం పవిత్రమైన తిరుమల లడ్డూను వివాదాస్పదం చేశారు. మరీ దారుణంగా పంది కొవ్వు కలిసిందనే నీతిబాహ్య ప్రచారానికి పాల్పడ్డారు. వ్యూహం బెడిసికొట్టింది. బాణం ఎదురు తిరిగి ముఖ్యమంత్రి 'హెరిటేజ్' కాంపౌండ్‌లోకే వెళ్లింది. ఇంకేయే విషయాలు బయటపడతాయో చూడాలి. దైవదూషణ ఫలితం మామూలుగా ఉండదు కదా! ముంబైలో కూడా ఏవో 'హెరిటేజ్' పేలుళ్లు వినబడుతున్నాయి.

జగన్ మీద ఈ త్రిముఖ వ్యూహ దుష్ప్రచారంలో మూడు కూటమి పార్టీలు, ఒక పెంపుడు కాంగ్రెస్, నాలుగు ఛానెళ్లు, రెండు పత్రికలు, ఒక పెయిడ్ సోషల్ మీడియా, ఒక పేటీఎమ్ విశ్లేషణ బృందం చురుగ్గా పాల్గొంటున్నాయి. ఈ పన్నెండు శక్తుల దాడులను జగన్‌మోహన్ రెడ్డి నిబ్బరంగా ఎదుర్కొంటున్న తీరు వైసీపీలో నూతనోత్తేజాన్ని నింపుతున్నది. రెండు గంటలైనా సరే, అంతకంటే ఎక్కువైనా సరే! ఎక్కడా అలసట లేకుండా తొట్రుపడకుండా డాక్యుమెంటరీ సాక్ష్యాలతో కూటమి కుట్రలను ఆయన తుత్తునియలు చేయగలుగుతున్నారు. మొన్న ఒక్కరోజే త్రిముఖ వ్యూహపు పన్నాగాలతో పాటు బడ్జెట్ డొల్లతనాన్ని, మేనిఫెస్టో మోసాన్ని ఆయన ఎండగట్టారు. ఈమధ్య లడ్డూ బాణం ఎదురు తిరిగిన తర్వాత యావత్తు మంత్రిమండలి కొలువు తీరి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కనిపించిన విషణ్ణవదనాలను, ఆత్మవిశ్వాసంతో కూడిన జగన్ ప్రెస్‌మీట్లతో జనం పోల్చి చూస్తున్నారు. ఈ పోలిక చాలు... రాష్ట్ర రాజకీయాలు ఏ దిశలో పరుగు తీస్తున్నాయో తెలుసుకోవడానికి!

vardhelli1959@gmail.com

> మూడో అస్త్రం – మతాన్నీ, దేవుడినీ రాజకీయ అవసరాలకు వాడుకొని మెజారిటీ ఓటర్లను జగన్‌కు దూరం చేయాలనే దిక్కుమాలిన ఎత్తుగడ. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలకు సరఫరా చేస్తూ అక్కడి నాణ్యతా పరీక్షలో విఫలమై వెనక్కు వెళ్లిన నెయ్యి ట్యాంకర్లను మళ్లీ రప్పించి వాటి శాంపిళ్ల ఆధారంగా జగన్‌మోహన్ రెడ్డి హయాంలో కల్తీ నెయ్యి వాడారని చేసిన అతి తెలివి ప్రచారం నెమ్మదిగా జనానికి అర్థమైంది. టీటీడీకి స్వయంగా నాణ్యతను పరీక్షించే యంత్రాంగం ఉన్న దనే సంగతి తెలిసినా, ఆ పరీక్షలో నెగ్గితేనే ట్యాంకర్లను అనుమతిస్తారని తెలిసినా రాజకీయ ప్రయోజనం కోసం పవిత్రమైన తిరుమల లడ్డూను వివాదాస్పదం చేశారు. మరీ దారుణంగా పంది కొవ్వు కలిసిందనే నీతిబాహ్య ప్రచారానికి పాల్పడ్డారు. వ్యూహం బెడిసి కొట్టింది. బాణం ఎదురు తిరిగి ముఖ్యమంత్రి 'హెరిటేజ్' కాంపౌండ్‌లోకే వెళ్లింది. ఇంకేయే విషయాలు బయటపడతాయో చూడాలి. దైవదూషణ ఫలితం మామూలుగా ఉండదు కదా! ముంబైలో కూడా ఏవో 'హెరిటేజ్' పేలుళ్లు వినబడుతున్నాయి.

# ఆపలేం కానీ... బాధ్యత చూపాలి!

అభిప్రాయం

డానీ

మెగా కార్పొరేట్ల ధనదాహం తీర్చడానికి భూగోళం సరిపోయేలా లేదు. మరో ఏడాదిలో వైట్ కాలర్ జాబ్స్ చాలా వరకు కనుమరుగైపోయే అవకాశాలున్నాయని మైక్రోసాఫ్ట్ ఏఐ విభాగం చీఫ్ ముస్తఫా సులేమాన్ అంటున్నారు. మరో రెండు మూడేళ్లల్లో కంప్యూటర్లతో ఇంటర్ ఫేస్ (కీబోర్డ్స్) మారిపోతాయని ఎస్ఏపీ సంస్థ సీఈఓ క్రిస్టియన్ క్లైన్ అంటున్నారు. ఓ మూడేళ్లల్లో అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం వస్తుందని టెక్ జెయింట్ ఎలాన్ మస్క్ అంచనా.

సాంకేతిక విప్లవం అనగానే మనకు ముందుగా గుర్తొచ్చేది అభివృద్ధి, వేగం, సామర్థ్యాలు. కానీ ప్రతి సాంకేతిక మార్పు ఒక ప్రశ్నను కూడా రేపుతుంది. ఆ మార్పు ప్రయోజనం అందరికీ దక్కుతుందా? లేక కొందరికేనా? ప్రస్తుతం నడుస్తున్న ఏఐ విప్లవం ఈ ప్రశ్నను మరింత పదునుగా ముందుకు తెస్తోంది. ఎందుకంటే, ఇది మొత్తం పని స్వభావాన్నే మారుస్తోంది.

పారిశ్రామిక విప్లవం చేతిపనుల్ని యంత్రాలకు అప్పగించింది. కంప్యూటర్ విప్లవం కార్యాలయ వ్యవస్థను మార్చింది. కానీ, కృత్రిమమేధ విప్లవం నేరుగా మానవ బుద్ధిని సవాలు చేస్తోంది. డేటా విశ్లేషణ, నివేదికల తయారీ, ప్రాథమిక న్యాయ సలహా, కోడింగ్, మార్కెటింగ్ వ్యూహం – ఇవన్నీ ఇప్పుడు అల్గారిథమ్స్ చేసేయగలుగుతున్నాయి. ఈ మార్పులు మొదట ఉద్యోగుల సామర్థ్యాన్ని అనూహ్యంగా పెంచుతాయి. పది మంది చేసే పనిని ఒక్కడే చేయగలిగితే సంస్థలకు లాభాలు పెరుగుతాయి. కానీ, పదిమందిలో 9 మంది ఉపాధిని కోల్పోతారు. వాళ్లను ఎక్కడ సర్దుతారు? ఇది తప్పనిసరిగా సామాజిక ఉద్రిక్తతకు దారి తీస్తుంది.

కృత్రిమ మేధ మూలంగా ప్రస్తుతం ఎక్కువగా దెబ్బతింటున్న సమూహం ఎంట్రీ లెవల్ ఉద్యోగులు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికిచ్చే రొటీన్ పనులను కృత్రిమ మేధ వేగంగా చేసి పడేస్తోంది. ఇది తాత్కాలికంగా కంపెనీలకు ప్రయోజనం. కానీ దీర్ఘకాలంలో ప్రమాదం. ఎంట్రీ లెవెల్‌లో రిక్రూట్మెంట్ లేకుండా ఆ పైస్థాయి ఉద్యోగులకు నైపుణ్యం ఎలా అబ్బుతుందీ? ఇది కేవలం ఉపాధి సమస్య కాదు – సామాజిక శాంతికి సంబంధించిన సమస్య.

మధ్యతరగతి వర్గం సాధారణంగా విద్య, ఉద్యోగ భద్రత, స్థిర ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. కృత్రిమ మేధ కారణంగా స్థిర ఉద్యోగాల స్థానంలో అస్థిర ప్రాజెక్ట్ ఆధారిత ఒప్పందాలు పెరుగుతున్నాయి. దానితో కుటుంబ భవిష్యత్తు ప్రణాళికలు దెబ్బతింటాయి. ఫలితంగా అసంతృప్తి పెరుగుతుంది. అసంతృప్తి నుంచి సామాజిక ఉద్రిక్తతలు, రాజకీయ అశాంతి పుడతాయి. అప్పుడవి వ్యవస్థ ఉనికినే ప్రశ్నిస్తాయి.



◆ ఇది కేవలం ఉపాధి సమస్య కాదు – సామాజిక శాంతికి సంబంధించిన సమస్య. కృత్రిమ మేధ కారణంగా స్థిర ఉద్యోగాల స్థానంలో అస్థిర ప్రాజెక్ట్ ఆధారిత ఒప్పందాలు పెరుగుతున్నాయి.

### కార్పొరేట్ కేంద్రీకరణ

కృత్రిమ మేధ తయారీకి భారీ పెట్టుబడులు కావాలి. సహజంగానే వీటిని అతికొద్దిగా ఉండే భారీ టెక్నాలజీ కంపెనీలే రూపొందించగలుగుతాయి. ఆ కంపెనీల ఉత్పాదకత పెరుగుతుంది. లాభాలు పెరుగుతాయి. కానీ ఆ లాభాలు సమాజంలో సమానంగా పంపకం జరగవు. పెరుగుతున్న ఉత్పాదకత ఫలితాలు మెగా కార్పొరేట్ల స్థాయిలోనే నిలిచిపోతాయి. సంపద పంపకాల్లో అసమానత పెరిగిన ప్రతిసారీ చరిత్రలో సామాజిక అశాంతి చెలరేగింది. పోరాటాలు, ఉద్యమాలు, విప్లవాలు కూడా సాగాయి.

యువత జనాభా అధికంగా ఉన్న భారతదేశంలో ఈ పరిణామం మరింత తీవ్రంగానూ మారవచ్చు. ప్రతి సంవత్సరం కోటిమందికి పైగా పట్టభద్రులు ఉద్యోగ మార్కెట్‌లోకి వస్తున్నారు. ఎంట్రీ లెవల్ అవకాశాలు తగ్గిపోతే వాళ్ళకు ప్రత్యామ్నాయం ఏమిటి? ఉద్యోగం లేని విద్యావంతుల సమూహం ఏ దేశానికైనా పెద్ద సవాలు. వాళ్ళ అసంతృప్తి దేశ రాజకీయాలను కొత్త మలుపు తిప్పవచ్చు. కగార్ ఆపరేషన్‌తో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల్ని సమూలంగా అణచి వేస్తున్నామనే ఉత్సాహంలో కేంద్ర ప్రభుత్వం ఉంది. దాని కోరిక నెరవేరనూ వచ్చు. అయితే, నిరుద్యోగానికి గురైన విద్యావంతులైన యువతరం తిరగబడిన కారణంగానే 1960 లలో నక్సల్బరీ ఉద్యమం తలెత్తిన విషయం తెలిసిందే.

స్థిర ఉద్యోగాల స్థానంలో తాత్కాలిక పనులు, ప్రాజెక్ట్ ఆధారిత ఒప్పందాలు పెరుగుతున్నాయి. ఇది ఒక కొత్త పని సంస్కృతి; గిగ్ ఎకానమీ! బయటికి స్వేచ్ఛలా కనిపించినా, లోపల అనిశ్చితి కొనసాగుతుంటుంది. ఉద్యోగ భద్రత లేకుండా, సామాజిక భద్రత లేకుండా, వ్యక్తులు ఒంటరిగా పోరాడాల్సి వస్తుంది. ఇది వ్యక్తిగత స్థాయిలో ఒత్తిడినీ, సామాజిక స్థాయిలో వర్గ వైషమ్యాన్నీ పెంచుతుంది.

### సాంకేతిక విప్లవమా? సామాజిక పరీక్షా?

ఇప్పటి వరకు ఏ సాంకేతిక పరిజ్ఞానం కూడా ఆగలేదు. ఎవరు ఎన్ని అనుకున్నా ఇప్పుడు ఏఐని ఆపడం సాధ్యం కాదు. అది ముందుకు సాగుతూనే ఉంటుంది. ఏఐ సృష్టించే సంక్షోభాన్ని ఎలా అదుపు చేయాలి అనేదే అసలు ప్రశ్న. ప్రభుత్వాలు, విధాన నిర్ణేతలు ఇందులో బాధ్యతాయుత పాత్రను పోషించాలి. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, రీస్కిల్లింగ్ విధానాలు, సామాజిక భద్రతా వలయాలు, కార్పొరేట్ల నియంత్రణ చేపట్టాలి.

ఉత్పాదకత పెరిగితే పని గంటలు తగ్గాలి. జీవన ప్రమాణాలు మెరుగవ్వాలి. అందరికీ అవకాశాలు దక్కాలి. అలా జరగకపోతే, సాంకేతిక విప్లవాలు సాధించే ఉత్పత్తి పెరుగుదల కన్నా అవి సమాజంలో సృష్టించే అసమానతలు ప్రమాదకరంగా మారుతాయి. కాబట్టి అసలు చర్చ... టెక్నాలజీ మీద కాకుండా అది సృష్టించే లాభాలు, పంపకాల మీద సాగాలి. మనిషి సామర్థ్యాన్ని పెంచడానికి సాంకేతిక పురోగతి తోడ్పడాలి. అది ఏకంగా మనిషినే లేకుండా చేస్తే ఉపాధి రంగంలో ఒక ప్రళయం చెలరేగుతుంది.

వ్యాసకర్త సామాజిక, రాజకీయ విశ్లేషకులు

# నేతన్నను ఆదుకోవాలి!

మన సంస్కృతి, నాగరికతలకు ఎంతగానో దోహదపడిన, జాతీయోద్యమంలో కీలక పాత్ర పోషించిన చేనేత వృత్తి నేడు దారుణమైన కష్టాల్లో కూరుకుపోయింది. ఈ దుస్థితికి అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ గత 78 ఏళ్లుగా పరిపాలించిన ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు, ఆచరణలు ప్రధాన కారణాలు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లలో చేనేత రంగానికి అతి తక్కువ నిధులు కేటాయించడం వాటి నిర్లక్ష్య వైఖరిని బహిర్గతం చేస్తోంది.

చేనేత పరిశ్రమ రక్షణకీ, కార్మికుల మనుగడకీ తోడ్పడే న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వాలు నిరాకరిస్తున్నాయి. ఎన్నికల సందర్భాల్లో చేసిన వాగ్దానాలను నెరవేర్చడం లేదు. పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేతలకు అనుకూలంగా ఉన్నట్లు, అధికారం చేపట్టిన తర్వాత అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. ఫలితంగా చేనేతల న్యాయమైన డిమాండ్లు కేవలం డిమాండ్లుగానే దశాబ్దాలుగా మిగిలిపోతోన్నాయి. దీంతో చేనేత వృత్తి దారుణంగా నష్టపోయింది. నైపుణ్యం గల నేతన్నలు ఇతర అరకొర పనులు చేసుకుంటూ, కుటుంబాలను పోషించుకోవడం దుర్భరమైపోతోంది. ఆత్మహత్యలు, ఆకలి చావులు నేతన్నల వంతు అయ్యాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలోని అన్ని చేనేత సంఘాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విన్నపాలు సమర్పించారు. ఆందోళనలు చేశారు. అయినా, ప్రభుత్వాల వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదు. దీంతో 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ' మంగళగిరిలో ఫిబ్రవరి 22 ఆదివారం మహా ధర్నా చేయ సంకల్పించింది.



### ప్రధాన డిమాండ్లు

తమ తమ బడ్జెట్ల నుంచి కేంద్ర ప్రభుత్వం 25 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రెండు వేల కోట్లు చేనేత రంగ అభివృద్ధికి కేటాయించాలి. ఏపీ రాష్ట్ర అధినాయకత్వం వాగ్దానం మేరకు ప్రతి సంవత్సరం రూ. 25 వేల ఆర్థిక సహకారం నేతన్నలందరికీ, చేనేత ఉపవృత్తులు చేసుకునే కార్మికులకూ వెంటనే చెల్లించాలి. చేనేత అన్నలందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని వెంటనే అమలు పరచాలి.

సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించవలసిన రూ. 203 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి. సహకార సంఘాలకు ఉన్న రుణాలను రద్దు చేయాలి. చేనేత సహకార సంఘాలు డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ బ్యాంకుల నుండి తీసుకున్న ఆర్థిక రుణాలపైన కట్టవలసిన వడ్డీలో రాయితీగా... రాష్ట్ర ప్రభుత్వం పావలా వడ్డీ పథకాన్ని పునరుద్ధరించాలి. 'థ్రిఫ్ట్ ఫండ్' చెల్లించాలి. చేనేత వస్త్ర ఉత్పత్తికి వినియోగించే చిలప నూలు, పట్టు, రంగులు, రసాయనాలు చేనేత వస్త్రాలపై... భారత రాజ్యాంగ అధికరణ (ఆర్టికల్) 43కు వ్యతిరేకంగా విధించిన జీఎస్టీని తక్షణమే రద్దు చేయాలి. నేత కార్మికుల ఆకలి చావులకు, ఆత్మహత్యలకు రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. ప్రభుత్వాల, ప్రభుత్వ సంస్థల అవసరాలకు చేనేత వస్త్రాలనే కొనుగోలు చేసి వాడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మా ఈ డిమాండ్ల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలి.

– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ, మంగళగిరి । 98498 56568 (నేడు మంగళగిరిలో చేనేత సంఘాల మహాధర్నా)

## మిలాన్ సీ ఫేజ్ విన్యాసాలు ప్రారంభం

విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మిలాన్–2026 కీలక దశకు చేరుకుంది. శనివారం నుంచి సీ ఫేజ్ (సముద్రంలో) విన్యాసాలు ప్రారంభమయ్యాయి. తొలి రోజున భారత్‌తో పాటు 71 దేశాల రక్షణ దళ ప్రతినిధులు, 23 విదేశీ యుద్ధనౌకలు, 2 విదేశీ విమానాలు పాల్గొన్నాయి. భారత నౌకాదళం నుంచి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రాతినిధ్యంలో అత్యాధునిక యుద్ధనౌకలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. శత్రు విమానాలను ఎదుర్కోవడం, సముద్ర గర్భంలోని జలాంతర్గాములను వేటాడటంతో పాటు ఉపరితలంలో కాల్పుల విన్యాసాలు నిర్వహించారు. అదేవిధంగా.. ఒక నౌక నుంచి మరొక నౌక పైకి హెలికాప్టర్లు దిగే 'క్రాస్ డెక్' విన్యాసాలతో పాటు ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ ఆపరేషన్స్ అదరగొట్టాయి. నౌకలు సముద్రంలో వివిధ ఫార్మేషన్లలో కదులుతూ సమన్వయాన్ని ప్రదర్శించే 'టాక్టికల్ మాన్యువర్స్' ఆహా అనిపించాయి. సముద్రంలో ప్రమాదాలు జరిగినప్పుడు చేపట్టే 'సెర్చ్ అండ్ రెస్క్యూ' ఆపరేషన్లపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నడి సంద్రంలో జరిగింది. ఈ విన్యాసాలు 25వ తేదీ వరకూ జరగనున్నాయి. అనంతరం మిలాన్, ఐఎఫ్ఆర్–2026, ఐవోఎన్ఎస్‌ల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు నౌకాదళ వర్గాలు వెల్లడించాయి. – సాక్షి, విశాఖపట్నం

## తప్పని యూరియా ఇక్కట్లు..!

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని అనుపల్లి పంచాయతీ పరిధిలో ఎరువుల ఇక్కట్లు తారస్థాయికి చేరాయి. సాగు పనులు ముమ్మరమైన వేళ యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం స్థానిక పంపిణీ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు మధ్య ఎరువుల పంపిణీ జరగడం పరిస్థితికి అద్దం పడుతోంది.

**క్యూలో పాస్‌పుస్తకాలు**

ఎండ తీవ్రతను తట్టుకోలేక, గంటల తరబడి నిలబడలేక వృద్ధ రైతులు, మహిళలు తమ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులను క్యూ లైన్‌లో ఉంచి, సమీపంలోని చెట్ల నీడన నిరీక్షించారు. కేవలం ఒక్క బస్తా మాత్రమే ఇస్తుండటంతో అన్నదాతలు మండిపడ్డారు. ఎకరాకు పైగా సాగు చేస్తుంటే, ఒక బస్తా ఇస్తే పంటకు ఎలా సరిపోతుందని రైతులు అధికారులను అడగ్గా, అక్కడవున్న కూటమి నేతలు రైతులపై చిందులు తొక్కారు. – రామచంద్రాపురం

క్యూలో పాస్‌పుస్తకాలు పెట్టిన రైతులు

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు గ్రహణం

**ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన సహకార వ్యవస్థ**
**పట్టించుకోని బాబు సర్కార్**
**దీర్ఘకాలిక డిమాండ్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం**
**నిలిచిపోయిన వందల కోట్ల ఆర్థిక లావాదేవీలు**
**దిక్కుతోచని స్థితిలో రైతాంగం**

**రూ.400 కోట్ల ఆర్థిక లావాదేవీలకు విఘాతం**

| | |
|---|---|
| 2,051 | రాష్ట్రంలో పీఏసీఎస్‌లు |
| 6,252 | రెగ్యులర్ ఉద్యోగులు |
| 2,452 | అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు |
| రూ. 20 లక్షలు | ఒక్కో సొసైటీకి రోజుకు దాదాపు సగటు లావాదేవీల విలువ |
| రూ. 15 లక్షలు | రోజువారీ సగటు వసూళ్లు |
| రూ.400 కోట్లు | సమ్మె ప్రభావంతో రోజుకు సగటున రూ.400 కోట్లకు పైగా లావాదేవీలు నిలిచే పరిస్థితి |

సాక్షి, అమరావతి: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి గత ఐదు రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె కారణంగా రాష్ట్రంలో సహకార వ్యవస్థ స్తంభించింది. గ్రామ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలుగా నిలిచే పీఏసీఎస్‌లు మూతపడడంతో వందలకోట్ల ఆర్థిక లావాదేవీలు నిలిచిపోయాయి. దీర్ఘకాలిక డిమాండ్లను సామరస్యంగా పరిష్కరించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఓ వైపు ఉద్యోగులు, మరో వైపు రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. రుణాలు, డిపాజిట్ల వసూళ్లతో పాటు సాగు వేళ రైతులకు అవసరమైన ఆర్థిక చేయూత అందించడంలో పీఏసీఎస్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. దాదాపు రెండునెలలుగా వివిధ రూపాల్లో దశలవారీగా ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడంతో ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దీంతో రైతులకు ఆసరా కరువైపోయింది.

బాపట్ల జిల్లా రేపల్లె డీసీసీబీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సహకార సంఘాల ఉద్యోగులు

### 'దేశం' కార్యకర్తలను నింపుకోవాలన్న కుట్ర

సమ్మె నోటీసు ఫలితంగా హెచ్‌ఆర్ పాలసీ అమలు కోసం ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో ఆర్టీ నెం.112 ను ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ జీవో ఫలితంగా పీఏసీఎస్‌ల్లో పనిచేస్తున్న సుమారు 2,452 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. పీఏసీఎస్‌ల కంప్యూటరైజేషన్‌లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారిని రూ.10వేల నుంచి రూ.15 వేల వేతనంతో తీసుకోగా, ఏడేళ్లుగా వీరంతా పనిచేస్తున్నారు. పీఏసీఎస్‌లను పార్టీ కార్యకర్తలతో నింపుకోవాలన్న కుట్రతో ఏడేళ్లుగా పనిచేస్తున్న వీరిని సాగనంపాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2019 మార్చి1వ తేదీకి ముందు నియమితులైన వారిని మాత్రమే ఉద్యోగులుగా పరిగణిస్తామని ప్రకటించింది. దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఉద్యోగులు మండిపడుతున్నారు. ప్రభుత్వ మరికొన్ని ఉద్యోగ వ్యతిరేక విధానాలను పరిశీలిస్తే..

- పదవీ విరమణ వయసును 60 ఏళ్లకే పరిమితం చేయడాన్ని ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.
- ఇతర రాష్ట్రాల్లో లేదనే సాకుతో పీఏసీఎస్ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా 'వేజ్ రివిజన్ కమిటీ' వేయడం కుదరదని ప్రభుత్వం తేల్చి చెప్పింది.
- గ్రాట్యుటీ సీలింగ్ రూ.2లక్షలకు పరిమితం చేసింది.
- పీఏసీఎస్ ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపి ఏళ్లతరబడి పనిచేస్తున్న ఉద్యోగులకు హెల్త్ అండ్ టర్మ్ ఇన్సూరెన్స్ అమలు చేయలేమని తేల్చిచెప్పింది.

**సమ్మె అణచివేత కుట్రలు**

ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోగా సమ్మెను అణిచి వేయాలన్న ఆలోచనతో పీఏసీఎస్‌ల నిర్వహణ బాధ్యతలను డీసీసీబీ బ్రాంచ్ సూపర్‌వైజర్లకు అప్పగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనిపై ఉద్యోగ సంఘాలు మరింత మండిపడుతున్నాయి. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని, సమస్యలు పరిష్కరించకుండా సమ్మె విరమించబోమని ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు. సమ్మెలో భాగంగా శనివారం వివిధ జిల్లాల్లో డీసీసీబీ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

### సహకార రంగానికి జగన్ ప్రభుత్వం కొత్త ఊపిరులు

సహకార రంగానికి జవసత్వాలు కల్పించేందుకు వైద్యనాథన్ కమిటీ సిఫార్సుల మేరకు గతంలో రూ.1,851 కోట్ల సాయం అందించడమే కాకుండా పీఏసీఎస్‌లకు స్వయం ప్రతిపత్తి కల్పించారు. ఆ తర్వాత వైఎస్ జగన్ ప్రభుత్వం ఈ రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తూ షేర్ క్యాపిటల్ అసిస్టెన్స్ కింద రూ.295 కోట్ల ఆర్థిక చేయూతనిచ్చింది. ఈ రంగంలో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా 13 డీసీసీబీ బ్యాంకులతో పాటు 1,465 సొసైటీలు లాభాల బాటపట్టాయి. ఆప్కాబ్, డీసీసీబీలను కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ నెట్‌వర్క్ పరిధిలోకి తీసుకురావడంతో పీఏసీఎస్‌లను మైక్రో బ్యాంక్‌లుగా తీర్చిదిద్దారు. రూ.2,516 కోట్లతో పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణకు శ్రీకారం చుట్టారు. తద్వారా కంప్యూటరైజేషన్‌కు సంబంధించి సహకార వ్యవస్థను ఏపీని నెంబర్‌గా నిలిపిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కింది. పీఏసీఎస్‌లను బహుళ ప్రయోజన కేంద్రాలుగా కూడా తీర్చిదిద్దారు. ఏపీ స్ఫూర్తితో జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం కూడా పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణకు శ్రీకారం చుట్టింది. ఉద్యోగుల సంక్షేమం కోసం హెచ్‌ఆర్ పాలసీ అమలుకు శ్రీకారం చుట్టిన ఘనత కూడా జగన్ ప్రభుత్వానిది కావడం గమనార్హం.

### సమ్మెను ఆపే ప్రసక్తే లేదు



ప్రభుత్వ వైఖరికి నిరసనగానే సమ్మె చేపట్టాల్సి వచ్చింది. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు 62 ఏళ్లకు పదవీ విరమణ వయసు పెంపు, అందరికీ సమాన వేతన స్కేల్స్, బీమా సౌకర్యం కల్పించే వరకు నిరవధిక సమ్మె ఆపే ప్రసక్తే లేదు.
– ఎం. వెంకటేశ్వర రావు, రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల జేఏసీ అధ్యక్షులు

## విలువల నిర్దేశకుడు 'గజ్జెల'

**తెలంగాణ అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి**

గజ్జెల మల్లారెడ్డి జీవిత సాఫల్య పురస్కారాన్ని తెలకపల్లి రవికి అందజేస్తున్న ఆచార్య రాజశేఖర్

మాట్లాడుతున్న ఘంటా చక్రపాణి

కడప ఎడ్యుకేషన్: పాత్రికేయ రంగంలో విలువల నిర్దేశకుడు గజ్జెల మల్లారెడ్డి అని తెలంగాణ అంబేడ్కర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ.ఘంటా చక్రపాణి అభివర్ణించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం–గజ్జెల మల్లారెడ్డి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గజ్జెల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కార సభ శనివారం యోగి వేమన విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సెనెట్ హాల్లో నిర్వహించారు. వివిధ పత్రికలకు సీనియర్ సంపాదకులుగా పనిచేసిన కె. రామచంద్రమూర్తి (2024–25 సంవత్సరానికి), ప్రజాశక్తి పూర్వ సంపాదకులు తెలకపల్లి రవి (2023–24), ఆంధ్రజ్యోతి దినపత్రిక పూర్వ సంపాదకులు కందుకూరి శ్రీనివాస్ (2022–23)కు పురస్కారాలు అందజేసి దుశ్శాలువ, జ్ఞాపిక, రూ.50వేల నగదుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. గజ్జెల మల్లారెడ్డి మార్గదర్శకంలో తమతో పాటు కె.రామచంద్రమూర్తి ఇతర ప్రముఖులు కలిసి పనిచేశామని తెలిపారు. వైవీయూ వీసీ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ ప్రారంభోపన్యాసం చేస్తూ గజ్జెల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారాలను అందజేయడం ద్వారా యూనివర్సిటీ ప్రతిష్ట ఇనుమడిస్తోందన్నారు. అనంతరం కె. శ్రీనివాస్, కె.రామచంద్రమూర్తి, తెలకపల్లి రవి, ఆచార్య పద్మ, ఆచార్య ఎం.ఎం.వినోదిని మాట్లాడారు.

## నీటితొట్టెలో పడి బాలిక మృతి

**అవ్వాతాతల వద్ద ఉంటున్న బాలిక .. తల్లిదండ్రులు వలసకూలీలు**

కోడుమూరు రూరల్: కర్నూలు జిల్లా గూడూరు పట్టణంలో శనివారం నీటి తొట్టెలో ప్రమాదవశాత్తు పడి ఐదేళ్ల బాలిక మృతిచెందింది. గూడూరు కొట్టాల కాలనీకి చెందిన బోయ రేవుల గోపాల్, శ్రీదేవి దంపతులు బతుకుతెరువు కోసం గుంటూరు వలస వెళ్లారు. పిల్లలు గోపీచంద్, విజయలక్ష్మి (5)ను అవ్వాతాతల వద్ద వదిలిపెట్టారు. అవ్వాతాత ఇంటి పనుల్లో నిమగ్నమై ఉండగా, బాలిక విజయలక్ష్మి ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటితొట్టెలో పడి మృతిచెందింది. ఆడుకునేందుకు వెళ్లిన మనుమరాలు ఎంతకీ రాకపోవడంతో అవ్వాతాతలు చుట్టుపక్కల గాలించగా నీటితొట్టెలో శవమై కనిపించింది. దీంతో బోరున విలపిస్తూ జరిగిన ఘటనను బాలిక తల్లిదండ్రులకు తెలిపారు.

**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**
**మెడికల్ డిపార్ట్‌మెంట్**
**వాక్-ఇన్-ఇంటర్వ్యూ**

TTD హాస్పిటల్స్ తిరుమల / తిరుపతిలో ఒక సంవత్సరం కాలవ్యవధి కోసం పనిచేయుటకు కాంట్రాక్ట్ ప్రాతిపదికపై సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ నియామకానికి సెంట్రల్ హాస్పిటల్, TTD, తిరుపతిలో 05-03-2026న ఉ.10.00 గం.కు వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించబడును. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెంది ఉండి హిందూ మతస్తులైన MBBS డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన మరియు అర్హులైన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి. వయస్సు, విద్యార్హత, ROR మరియు అన్ని ఇతర సూచనల వివరాల కోసం TTD వెబ్‌సైట్ http://www.tirumala.org ని దర్శించండి. సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: 0877-2264371
TTD-40021/10/2025-PRO SEC (Adv.No.411) Dt: 21-02-2026 — ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

బ్యాంక్ ఆఫ్ బరోడా
జోనల్ కార్యాలయం, డి.నం. 3-6-289, 1వ అంతస్తు, ... ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్-500 029, తెలంగాణ రాష్ట్రం. ఫోన్: 040-23287213, 8897642759.

**ప్రతిపాదన కోసం అభ్యర్థన (RFP)**

క్రింద తెలిపిన సేవలు అందించేందుకు ప్రముఖ సర్వీస్ ప్రొవైడర్ల ఎంప్యానెల్‌మెంట్ / నియామకం కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ కార్యాలయం – హైదరాబాద్ వారు ప్రతిపాదన కోసం అభ్యర్థన (RFP) కోరుతున్నారు :
1) CCTV సిస్టమ్‌ల సరఫరా, స్థాపన, పరీక్షించుట, పని చేయించుట మరియు వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్ (AMC) కోసం.
2) కొత్త ఇంటిగ్రేటెడ్ అలారం / ఫైర్ అలారం / ఇంట్రూషన్ అలారం సిస్టమ్స్ సరఫరా, స్థాపన, పరీక్షించుట, పని చేయించుట మరియు ప్రస్తుతం గల సెక్యూరిటీ అలారం సిస్టమ్స్ మరియు ఫైర్ అలారం సిస్టమ్స్ యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్ (AMC) కోసం.
3) హైదరాబాద్ జోన్ (ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రంలో విస్తరించి ఉన్నవి)లోని వివిధ బ్రాంచ్‌లు / కార్యాలయాలు / ... వద్ద ప్రస్తుతం గల ఫైర్ ఎక్స్‌టింగ్విషర్స్ రీఫిల్లింగ్ మరియు కొత్తవి సరఫరా చేయుట కోసం.
దరఖాస్తు దాఖలు చేయుటకు ఆఖరి తేది మరియు సమయం : 16.03.2026న మ. 03.00 గం.లు.
వివరాలు మరియు టెండరు డాక్యుమెంట్ల కోసం, మా వెబ్‌సైట్ www.bankofbaroda.bank.in ...
సం/- జనరల్ మేనేజర్ & జోనల్ హెడ్, హైదరాబాద్ జోన్, బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ కార్యాలయం, హైదరాబాద్

## విశాఖ కేజీహెచ్‌లో శిశు మృతదేహం కలకలం

**సూపరింటెండెంట్ కార్యాలయం సమీపంలో వెలుగులోకి..**
**దుర్వాసనతో అప్రమత్తమైన సిబ్బంది**

శిశువు మృతదేహం

మహారాణిపేట (విశాఖ): నగరంలోని కేజీహెచ్‌లో శనివారం నవజాత శిశువు మృతదేహం గోనె సంచిలో లభ్యమైంది. సూపరింటెండెంట్ కార్యాలయం సమీపంలోని లిఫ్ట్ పక్కన, భవనాల వెనుక భాగంలో ఈ మృతదేహం కనిపించడంతో ఆస్పత్రి వర్గాల్లో కలకలం రేగింది. కొద్దిరోజులుగా అక్కడి నుంచి దుర్వాసన వస్తుండటంతో సిబ్బంది పరిశీలించగా, గోనె సంచిలో కుళ్లిన స్థితిలో శిశువు మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆస్పత్రిలోని పిల్లల విభాగం, ప్రసూతి వార్డుల్లో ఈనెల 12 నుంచి జన్మించిన శిశువుల వివరాలు, మరణాల వివరాలను సేకరిస్తున్నారు. ఈనెల 12 తరువాత వివిధ అనారోగ్య కారణాలతో మృతిచెందిన ఎనిమిది మంది శిశువుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, లభ్యమైన ఈ శిశువు మృతదేహం ఎప్పటినుంచి అక్కడ ఉందనే విషయంపై వైద్య సిబ్బంది, పోలీసులు ఆరా తీస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సీఐ పూడి వరప్రసాద్ తెలిపారు. ఆస్పత్రిలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

## కార్తికేయుని సేవలో హైకోర్టు న్యాయమూర్తి

మోపిదేవి: కృష్ణాజిల్లా మోపిదేవిలోని శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు దంపతులు శనివారం దర్శించుకున్నారు. నాగపుట్టలో పాలుపోసి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు ఇచ్చారు. ఆలయ డెప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదాలు అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

సైదాపురం: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సైదాపురం సమీపంలో శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు మృతి చెందారు. సైదాపురం మండలంలోని చాగణం గ్రామానికి చెందిన తోటకైరు సంతోష్(22), బంకాపూరి శశి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. రాపూరు సీఐ సత్యనారాయణ క్షతగాత్రులను 108లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు.

## మెడికల్ మాఫియాపై మెరుపు దాడులు

**మందులపై ఎక్స్‌పైరీ డేట్‌లను మార్చేస్తున్న ముఠా గుట్టురట్టు**

మందులపై తేదీ మారుస్తున్న నిందితునితో అధికారులు

లబ్బీపేట(విజయవాడ తూర్పు): గడువు తేదీ (ఎక్స్‌పైరీ డేట్)కి సమీపంలో ఉన్న 9 రకాల మందులపై, ఆ తేదీలను చెరిపేసి, మరో 6 నెలల గడువును పొడిగిస్తున్న ముఠాను ఔషధ నియంత్రణ శాఖ అధికారులు పట్టుకుని కేసులు నమోదు చేశారు. డ్రగ్స్ కంట్రోల్ డీజీ ఆదేశాల మేరకు..ఆ శాఖాధికారులు శనివారం విజయవాడలోని డీకాన్ హెల్త్‌కేర్‌లో తనిఖీ చేశారు. ఇందులో 9 రకాల మందుల గడువు తేదీలను నకిలీ రబ్బర్ స్టాంపుల సాయంతో మార్పిడి చేస్తున్నట్లు గుర్తించారు. గడువు ముగుస్తున్న మందులపై మరో 6 నెలలు గడువును పొడిగిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. దీంతో 22 నకిలీ స్టాంపులు, లేబుల్స్‌పై ఉన్న అసలు వివరాలను తొలగించేందుకు ఉపయోగిస్తున్న షీనలాక్ థిన్నర్ బాటిల్, మార్పిడి చేసిన రూ.4 లక్షల విలువైన మందులను స్వాధీనం చేసుకున్నారు.

మరో 3 ప్రాంతాల్లో: ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు ప్రాంతాల్లో అనధికారిక మందుల నిల్వలపై డ్రగ్స్ అధికారులు దాడులు నిర్వహించి రూ.4 లక్షల విలువైన మందులను స్వాధీనం చేసుకున్నారు. జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలో వల్లంకొండ గోపి వద్ద రూ.లక్ష విలువైన మందులను, పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామంలో బత్రా బాలకృష్ణ వద్ద రూ.లక్ష విలువైన మందులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, జగ్గయ్యపేటలోని తాజ్ క్లినిక్ నిర్వహిస్తోన్న షేక్ తాజుద్దీన్ వద్ద రూ.2 లక్షల విలువైన మందులు స్వాధీనం చేసుకున్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వులు, పాలన తెలుగులోనే ఉండాలి

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

భవానీపురం (విజయవాడ పశ్చిమ): తెలుగు భాషను సమగ్రంగా కాపాడుకుంటేనే మనుగడ సాధ్యమని, అందుకు ప్రభుత్వ ఉత్తర్వులు, పాలన తెలుగు భాషలోనే జరగాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం ప్రపంచ తెలుగు కవుల మహాసభలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్య మాట్లాడుతూ..సోషల్ మీడియా యాంటీ సోషల్ మీడియాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత అమ్మ భాషను గౌరవిద్దామని, ఆ తరువాత పరభాషలను నేర్చుకుందామన్నారు. రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమి చైర్మన్ ఆర్‌డీ విల్సన్ (శరత్‌చంద్ర) మాట్లాడుతూ..ప్రపంచ సాహిత్యంలో తెలుగుకు మించిన సాహిత్యం మరొకటి లేదన్నారు. తెలుగు భాషకు ప్రత్యామ్నాయం లేదని చెప్పారు. తమిళనాడు రాష్ట్రం అమలు చేస్తున్న వర్చువల్ అకాడమీ తెలుగు భాషలోకూడా తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## పాఠశాలల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలు!

**అరకు, పాడేరు ప్రాంతాల్లో విద్యార్థుల భద్రతపై జెడ్పీటీసీల ఆందోళన**
**చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం**

సమావేశంలో మాట్లాడుతున్న సుభద్ర

మహారాణిపేట: అరకు, పాడేరు ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు డ్రగ్స్, గంజాయి బారిన పడుతుండటంపై విశాఖ జెడ్పీటీసీ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన శనివారం నిర్వహించిన స్థాయీ సంఘ సమావేశాల్లో ఈ సమస్యపై వాడివేడి చర్చ జరిగింది. వైఎస్సార్‌సీపీ సభ్యులు చెట్టి రోష్ని (అరకు), సుర్ల గిరిబాబు (గొలుగొండ), సోము సత్యనారాయణ (మునగపాక), సీపీఎం సభ్యులు డి.గంగరాజు (అనంతగిరి) ఏజెన్సీ ప్రాంతాల్లోని విద్యా సంస్థల వద్ద గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాబు సర్కార్ నిర్లక్ష్యం వల్లే మాదకద్రవ్యాల సాగు, అమ్మకాలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై స్పందించిన చైర్‌పర్సన్ విద్యాశాఖ ఇతర విభాగాలతో కలిసి విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

**అల్లూరి జిల్లా డీఎంహెచ్‌ఓను సరెండర్ చేయాలి**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో అక్రమాలకు పాల్పడుతున్న డీఎంహెచ్‌ఓను తక్షణమే సరెండర్ చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఆ అధికారి వల్ల ప్రజలు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనంతగిరి, అరకు జెడ్పీటీసీలు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు రాత్రిళ్లు ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై చైర్‌పర్సన్ స్పందిస్తూ మహిళా సిబ్బంది పట్ల అగౌరవంగా ప్రవర్తించే అధికారుల వైఖరి మార్చుకోవాలని, ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు ఇవ్వాలని జెడ్పీటీసీ గిరిబాబు కోరారు. గత 19 నెలలుగా కొత్త పెన్షన్ల మంజూరు లేకపోవడంతో పేదలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ పి.నారాయణమూర్తి, డిప్యూటీ సీఈఓ కె.రాజ్‌కుమార్ అధికారులు పాల్గొన్నారు.

**భారత ప్రభుత్వం, MSME మంత్రిత్వ శాఖ**
**MSME అభివృద్ధి కార్యాలయం, విశాఖపట్నం**
నిర్వహించు
**PM విశ్వకర్మ ఎగ్జిబిషన్ కమ్ ట్రేడ్ ఫెయిర్, బాపట్ల**
**తేదీ: 23-25 ఫిబ్రవరి 2026 10 AM to 8 PM**
**స్థలం: టిటిడి కల్యాణ మండపం, బాపట్ల**

50 కంటే ఎక్కువ స్టాళ్లతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో విశ్వకర్మ కళాకారుల ఉత్పత్తులు మరియు కార్యకలాపాలను ప్రదర్శించనున్నారు. వడ్రంగి, స్వర్ణకారుడు, శిల్పి, ధోబీ, బొమ్మలు మరియు బొమ్మల తయారీదారు, కుమ్మరి, కమ్మరి మరియు పనిముట్ల తయారీదారు, తాళాల తయారీదారు, మేస్త్రీ, చెప్పుల తయారీదారు, గంపలు/ చాపలు/ చీపుర్లు తయారుచేసేవారు (మేదరి), కొబ్బరి పీచు నేతకారుడు, క్షురకుడు, పూల దండల తయారీదారు, పడవ తయారీదారు, చేపల వలల తయారీదారు వంటి వివిధ వృత్తులకు చెందిన కళాకారులు ఇందులో పాల్గొంటారు.
**మార్కెటింగ్ & వ్యాపార అవకాశాలు:** విశ్వకర్మ, హస్తకళల ఉత్పత్తుల తయారీదారులు/ చేతి వృత్తుల వారితో ప్రత్యక్ష సంభాషణ మరియు హస్తకళల ఉత్పత్తులను కొనడం/ అమ్మడం/ మార్కెట్ చేయడం కూడా.

**సాధారణ ప్రజలకు/ సందర్శకులకు/ MSME లకు/ చేతివృత్తులవారికి ప్రవేశం ఉచితం.**

స్టాల్ బుకింగ్ రిజిస్ట్రేషన్ లింక్: https://forms.gle/VL8yLjvQ5DsMRNAn6

ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వివరాలు
డాక్టర్ కెఎల్ఎస్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్
ఫోన్: 94209 21175, ఇమెయిల్: dcdi-vish@dcmsme.gov.in
దర్శకుడు, MSME -DFO, F.19-22, D-బ్లాక్, IDA ఆటోనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ – 530012
Registration Link
CBC 25113/11/0142/2526

# 10 కాదు.. 15 శాతం!

## సుంకాలపై మాట మార్చిన ట్రంప్

- సవరించిన తాత్కాలిక సుంకాలు వెంటనే అమల్లోకి
- విదేశాలపై చట్టబద్ధంగానే సుంకాలు పెంచానని అమెరికా అధ్యక్షుడి స్పష్టీకరణ
- తనకు 150 రోజులపాటు గడువు ఉందని వెల్లడి
- చట్టబద్ధమైన, నూతన టారిఫ్‌ల కోసం ప్రయత్నిస్తామని ఉద్ఘాటన
- దశాబ్దాలపాటు అమెరికాను దోచుకున్నాయని ఇతర దేశాలపై ఆగ్రహం



**వాషింగ్టన్/న్యూఢిల్లీ:** విదేశాలపై టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ప్రపంచ దేశాలపై విధించిన తాత్కాలిక టారిఫ్‌లను 10 శాతం నుంచి 15 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు శనివారం 'ట్రూత్ సోషల్'లో పోస్టుచేశారు. సవరించిన టారిఫ్‌లు వెంటనే అమల్లోకి వస్తాయని తేల్చిచెప్పారు. టారిఫ్‌లపై అమెరికా సుప్రీంకోర్టు శుక్రవారం ఇచ్చిన హాస్యాస్పదమైన, పేలవమైన, అసాధారణ అమెరికా వ్యతిరేక తీర్పు తర్వాత అన్ని అంశాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా అమెరికాను దోచుకుంటున్న దేశాలపై తొలుత 10 శాతం టారిఫ్‌లు ప్రకటించానని తెలిపారు. తాను అధికారంలోకి వచ్చేదాకా ఈ దోపిడీ యథేచ్ఛగా కొనసాగిందని మండిపడ్డారు. 10 శాతం టారిఫ్‌లను చట్టబద్ధంగా 15 శాతానికి పెంచుతున్నట్లు స్పష్టంచేశారు. అమెరికా ట్రేడ్ చట్టం–1974లోని సెక్షన్ 122 ప్రకారం ఇతర దేశాల ఉత్పత్తులపై 15 శాతం దాకా టారిఫ్‌లను 150 రోజుల పాటు విధించే అధికారం అధ్యక్షుడికి ఉంది. దీనికి అమెరికా కాంగ్రెస్ అనుమతి అవసరం లేదు. అయితే, ఇది న్యాయ సమీక్షకు అతీతం కాదు. 15 శాతం టారిఫ్‌లను సవాలు చేస్తూ ఎవరైనా కోర్టుకు వెళ్లొచ్చు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు చట్టవిరుద్ధం అంటూ అమెరికా సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. దీనిపై వెంటనే స్పందించిన ట్రంప్ విదేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. సంబంధిత కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం కూడా చేశారు. ఒక్కరోజులోనే ఆ సుంకాలను 15 శాతానికి పెంచేశారు. తనకు 150 రోజుల గడువు ఉందని, ఈలోగా చట్టబద్ధమైన, నూతన టారిఫ్‌లను విధించడానికి తమ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ట్రంప్ వెల్లడించారు. తాము విజయవంతంగా ప్రారంభించిన 'అమెరికాను మళ్లీ గొప్పగా తీర్చిదిద్దే(మాగా)' ప్రక్రియను కొనసాగించేలా ఈ టారిఫ్‌లు ఉంటాయన్నారు.

### భారత్‌పై సుంకాలు 18.5 శాతం?

ప్రపంచ దేశాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చెల్లుబాటు కావని అమెరికా సుప్రీంకోర్టు తేల్చిచెప్పడం, ఇతర దేశాలపై 15 శాతం సుంకాలు తాత్కాలికంగా విధిస్తున్నట్లు ట్రంప్ వెంటనే ప్రకటించిన నేపథ్యంలో భారత్‌పై టారిఫ్‌లు ఎంతశాతం అనేది చర్చనీయాంశంగా మారింది. భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లను ఇటీవలే 18 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. భారత్, అమెరికాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత భారత ఉత్పత్తులపై టారిఫ్‌లు భారీగా తగ్గిపోయాయి. ప్రపంచ దేశాలపై టారిఫ్‌లను సుప్రీంకోర్టు కొట్టిపారేసిన నేపథ్యంలో ట్రంప్ ప్రకటించినట్లు భారతదేశ ఉత్పత్తులపై 15 శాతం తాత్కాలిక సుంకాలు అమల్లోకి రాబోతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత సాంకేతికంగా చూస్తే భారత్‌పై 3.5 శాతం సుంకాలు అమల్లో ఉన్నాయి. సెక్షన్ 122 కింద ట్రంప్ విధించిన 15 శాతం తాత్కాలిక సుంకాలు కూడా కలిపితే మొత్తం సుంకాలు 18.5 శాతానికి చేరుకుంటాయి. అయితే, దీనిపై అమెరికా వైట్‌హౌస్ ఇంకా పూర్తి స్పష్టత ఇవ్వలేదు. భారత్‌పై మొత్తం సుంకాలు ఎంత అనేది అతి త్వరలో తేలిపోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

### కొన్ని ఉత్పత్తులకు మినహాయింపు

విదేశాల నుంచి అమెరికా దిగుమతి చేసుకొనే అన్ని ఉత్పత్తులపైనా 15 శాతం తాత్కాలిక సుంకాలు విధించే అవకాశం లేదు. కొన్నింటికి మినహాయింపు ఇవ్వబోతున్నారు. అరుదైన ఖనిజాలు, కరెన్సీ తయారీలో ఉపయోగించే లోహాలు, ఇంధనం, ఇంధన ఉత్పత్తులు, అమెరికాలోని లేని, తయారు చేసుకోలేని సహజ వనరులు, ఎరువులు, పశువుల మాంసం, టొమాటోలు, నారింజ పండ్లు, కొన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులు, ఫార్మా ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, ప్యాసింజర్ వాహనాలు, తేలికపాటి రవాణా వాహనాలు, బస్సులు, ప్యాసింజర్ వాహనాల విడిభాగాలపై పన్ను ఉండదు.

### ఇండియాతో ట్రేడ్ డీల్‌లో మార్పు ఉండదు: ట్రంప్

సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కూడా భారత్‌తో వాణిజ్య ఒప్పందం విషయంలో ఎలాంటి మార్పు ఉండదని ట్రంప్ శుక్రవారం మీడియా సమావేశంలో స్పష్టంచేశారు. వారు(భారత్) టారిఫ్‌లు చెల్లించాల్సిందేనని, తాము మాత్రం చెల్లించబోమని వెల్లడించారు. భారత్‌తో, భారత ప్రధాని మోదీతో అద్భుతమైన సంబంధాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. కోర్టు తీర్పు తమకు తీవ్ర అసంతృప్తి కలిగించిందని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు మూర్ఖులు, పెంపుడు శునకాల్లాంటి వారు అంటూ నిందించారు. అమెరికాకు ఏది అవసరమో అది చేసే ధైర్యం వారికి లేదని విమర్శించారు. కోర్టు తీర్పు అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. గత ఏడాది భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం తానే ఆపేశానని మరోసారి వ్యాఖ్యానించారు. మాట వినకపోతే భారీగా టారిఫ్‌లు విధిస్తానని బెదిరించడంతో ఆ రెండు దేశాలు దారికొచ్చాయని అన్నారు. భారత్, పాక్ ఘర్షణలు 10 యుద్ధ విమానాలు నేలకూలాయని తెలిపారు.

### అధ్యయనం చేస్తున్నాం..

ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లు చెల్లుబాటు కావంటూ అక్కడి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, అనంతరం ట్రంప్ ప్రకటించిన చర్యలను నిశితంగా పరిశీలిస్తున్నామని భారత ప్రభుత్వం వెల్లడించింది. సుప్రీంకోర్టు తీర్పు, ట్రంప్ చర్యల వల్ల తలెత్తే పరిణామాలను అంచనా వేస్తున్నామని పేర్కొంది. అమెరికా కొత్తగా విధించిన టారిఫ్‌లు, వాటి ప్రభావాలపై క్షుణ్నంగా అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. అన్ని అంశాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నట్లు తెలియజేసింది.

### రీఫండ్ సంగతేంటి?

ప్రపంచ దేశాలపై టారిఫ్‌లతో ట్రంప్ ప్రభుత్వం 133 బిలియన్ డాలర్లు ఆర్జించింది. ఈ టారిఫ్‌లు చట్టప్రకారం చెల్లుబాటు కావని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈ సొమ్ము సంగతేమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. సుప్రీంకోర్టు ఎలాంటి సమాధానం చెప్పలేదు. వసూలు చేసిన సొమ్మును ఆయా దేశాలకు వెనక్కి ఇస్తారా? అన్న దానిపై ట్రంప్ ఇంకా స్పందించలేదు. రీఫండ్ కోసం విదేశీ కంపెనీలు ఎదురుచూస్తున్నాయి. అయితే, అది అంత సులభం కాదని నిపుణులు చెబుతున్నారు. అందుకు చాలా సమయం పడుతుందని అంటున్నారు. రీఫండ్ చేయాలంటే చాలా సంస్థలు కలిసి పనిచేయాల్సి ఉంటుంది. అదొక సుదీర్ఘమైన ప్రక్రియ. చాలాకాలం వేచి చూడక తప్పదు. ఈలోగా ట్రంప్ ప్రభుత్వం గనుక చట్టంలో ఏవైనా మార్పులు చేస్తే సొమ్ము వెనక్కి వచ్చే అవకాశం ఉండదు.

# 'అందరికీ కృత్రిమ మేధ సాంకేతికత'

## న్యూఢిల్లీ 'ఏఐ ఇంపాక్ట్' డిక్లరేషన్‌కు ఆమోదం

- 86 దేశాలు, రెండు అంతర్జాతీయ సంస్థల సంతకాలు
- ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమమే ధ్యేయం
- ఏడు కీలక మూలస్తంభాలే డిక్లరేషన్‌కు ఆధారం
- ఏఐ టెక్నాలజీని పరస్పరం పంచుకోవాలని నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఆధునిక కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికతను ప్రపంచ దేశాలు పరస్పరం పంచుకొనే దిశగా కీలకమైన ముందడుగు పడింది. సర్వజన హితాయ, సర్వజన సుఖాయ(అందరికీ సంక్షేమం, అందరికీ సంతోషం) అనే స్ఫూర్తితో భారత్ రూపొందించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్'ను ప్రపంచ దేశాలు ఆమోదించాయి. ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు సందర్భంగా శనివారం ఈ డిక్లరేషన్‌పై 86 దేశాలు, రెండు అంతర్జాతీయ సంస్థలు సంతకాలు చేశాయి. అమెరికా, యూకే, చైనా, ఫ్రాన్స్ తదితర దేశాలు ఇందులో ఉన్నాయి. మానవాళి బాగు కోసం ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ఇదొక మైలురాయి అని నిపుణులు చెబుతున్నారు. కృత్రిమ మేధ ప్రయోజనాలను అందరూ సమానంగా పంచుకోవాలని న్యూఢిల్లీ డిక్లరేషన్ నిర్దేశిస్తోంది. అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేసుకోవడం, బహుళ భాగస్వాముల మధ్య అనుసంధానం, దేశాల జాతీయ సార్వభౌమత్వాన్ని గౌరవించడం, ఏఐని మరింత ముందుకు తీసుకెళ్లడం, ఏఐ టెక్నాలజీ వినియోగంలో భద్రమైన, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్ నిర్మించడం డిక్లరేషన్ ప్రధాన లక్ష్యం. ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ ఏఐ సాంకేతికతను అందించడమే ధ్యేయం.

### అంతర్జాతీయ సహకారమే పునాది

ఏడు కీలకమైన మూలస్తంభాల ఆధారంగా న్యూఢిల్లీ డిక్లరేషన్ రూపొందించారు. ఏఐ వనరుల ప్రజాస్వామీకరణ, ఆర్థిక వృద్ధి–సామాజిక సంక్షేమం, భద్రమైన–విశ్వసనీయమైన ఏఐ, శాస్త్రీయ విజ్ఞానం కోసం ఏఐ, సామాజిక సాధికారత సాధన, హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్, సుస్థిరమైన, ప్రభావవంతమైన, నూతన ఏఐ వ్యవస్థల నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్దేశించారు. డిక్లరేషన్‌కు అంతర్జాతీయ ఏఐ సహకారమే పునాదిగా నిలుస్తోంది. ఢిల్లీలో అట్టహాసంగా జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'శనివారం ఈ డిక్లరేషన్ ఆమోదంతో ముగిసింది. ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమం కోసం ఏఐ సాంకేతికతను వినియోగించుకోవాలని, ఈ విషయంలో పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగాలని సదస్సులో పాల్గొన్న దేశాలు నిర్ణయానికి వచ్చినట్లు అధికార వర్గాలు ఒక ప్రకటనలో వెల్లడించాయి. ప్రపంచ ఆర్థిక పరివర్తనలో ఏఐ పోషించబోయే పాత్రను డిక్లరేషన్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏఐ ఎకోసిస్టమ్స్‌ను అందుబాటులోకి తీసుకురావాల్సిన ఆవశ్యకతను వివరించారు. తక్కువ ఇంధనంతో పనిచేసే ఏఐ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైన్స్, పరిపాలన, ప్రజాసేవల పంపిణీలో ఏఐ వినియోగం పెంచుకోవాలని స్పష్టంచేశారు.

### ఈయూ, ఐఎఫ్ఏడీ ఆమోదం

న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన వాటిలో రష్యా, ఆస్ట్రేలియా, బెల్జియం, భూటాన్, బ్రెజిల్, కెనడా, డెన్మార్క్, ఇస్తోనియా, ఇథియోపియా, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్, ఐర్లాండ్, ఇండోనేసియా, ఇరాన్, హంగేరీ, గ్రీస్, జర్మనీ, ఫిన్‌లాండ్, మెక్సికో, యూఏఈ, ఉక్రెయిన్, సింగపూర్, దక్షిణ కొరియా, శ్రీలంక, స్వీడన్, టాంజానియా, స్విట్జర్లాండ్, నార్వే, ఒమన్, ఫిలిప్పైన్స్, పెరూ, రొమేనియా, నేపాల్, మయన్మార్, న్యూజిలాండ్ తదితర దేశాలున్నాయి. అంతర్జాతీయ సంస్థలైన యూరోపియన్ యూనియన్(ఈయూ), ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్(ఐఎఫ్ఏడీ) సైతం డిక్లరేషన్‌ను ఆమోదించాయి.

### సమతుల్యం అత్యంత కీలకం: అశ్వినీ వైష్ణవ్

ప్రధాని మోదీ ప్రతిపాదించిన 'మానవ కేంద్రీకృత ఏఐ దార్శనికత'ను ప్రపంచదేశాలు ఆమోదించాయని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. కృత్రిమ మేధ వనరులను ప్రజాస్వామీకరించడం వల్ల ఏఐ సేవలు, సదుపాయాలు, సాంకేతికత ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. ఆర్థిక ప్రగతి, సామాజిక సంక్షేమాన్ని సమతుల్యం చేసుకోవడం అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. ఆర్థిక ప్రగతిని మాత్రమే కాకుండా సామాజిక సామరస్యాన్ని దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ వినియోగంలో భద్రత, విశ్వాసం ముఖ్యమైన అంశాలేనని చెప్పారు. భద్రమైన, విశ్వసనీయ, బలమైన ఐఏ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న దేశాలన్నీ పరస్పరం కలిసి పని చేయడానికి ముందుకొచ్చాయని వైష్ణవ్ స్పష్టంచేశారు. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' సూక్తిని ప్రపంచ దేశాలు ఉమ్మడిగా ఆమోదించాయని స్పష్టంచేశారు.

# ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యం 30 బిలియన్ డాలర్లు

## వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేసుకుందాం

- భారత ప్రధాని మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా నిర్ణయం
- అరుదైన ఖనిజాల్లో సహకారానికి ఒప్పందంపై సంతకాలు
- అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమన్న ప్రధాని మోదీ

సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడుతున్న లూలా డా సిల్వా, నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ:** రాబోయే ఐదేళ్లలో వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 30 బిలియన్ డాలర్లకు చేర్చాలని భారత్, బ్రెజిల్ లక్ష్యంగా నిర్దేశించుకున్నాయి. అరుదైన ఖనిజాల విషయంలో పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయానికొచ్చాయి. ఈ మేరకు ఒప్పందంపై సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా శనివారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. రక్షణ, ఇంధనం, ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు తదితర కీలక రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్–బ్రెజిల్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లపై అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపైనా అభిప్రాయాలు పంచుకున్నారు. ఉగ్రవాదం విషయంలో భారత్, బ్రెజిల్ దేశాలది ఒకేమాట అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదులు, ఉగ్రవాద పోషకులు మానవాళికి అతిపెద్ద శత్రువులు అని తేల్చిచెప్పారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ల పరిష్కారం కావాలంటే అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరం అని పునరుద్ఘాటించారు. సంస్కరణలకు భారత్, బ్రెజిల్ మద్దతిస్తున్నాయని తెలిపారు. లూలా డా సిల్వాతో భేటీ అనంతరం మోదీ మీడియాతో మాట్లాడారు. లాటిన్ అమెరికాలో భారత్‌కు బ్రెజిల్ అతిపెద్ద వ్యాపార భాగస్వామి అని గుర్తుచేశారు. వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 30 బిలియన్ డాలర్లకు చేర్చడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టంచేశారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం అంటే కేవలం అంకెలు కాదని.. విశ్వాసానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. భారత్, బ్రెజిల్ మధ్య మొత్తం తొమ్మిది ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

### ఇరుపక్షాలూ లాభపడే భాగస్వామ్యం

భారత్, బ్రెజిల్ మధ్య దశాబ్దాలుగా వాణిజ్య బంధం కొనసాగుతోంది. 2024–25లో ద్వైపాక్షిక వాణిజ్యం 12 బిలియన్ డాలర్లకు చేరుకుంది. భారత్ నుంచి బ్రెజిల్‌కు ఎగుమతుల విలువ 6.77 బిలియన్ డాలర్లు కాగా, దిగుమతుల విలువ 5.43 బిలియన్ డాలర్లు. అరుదైన ఖనిజాల విషయంలో సహకారానికి బ్రెజిల్‌తో ఒప్పందం కుదిరిందని ప్రధాని మోదీ వెల్లడించారు. సుస్థిరమైన సప్లై చైన్స్ నిర్మించడానికి ఇదొక కీలకమైన చర్యగా అభివర్ణించారు. డిజిటల్ భాగస్వామ్యంపై భారత్, బ్రెజిల్ ఒక ఉమ్మడి డిక్లరేషన్‌ను ఆమోదించాయి. మైనింగ్, ఎంఎస్ఎంఈ, ఆరోగ్య సంరక్షణ, సంప్రదాయ విజ్ఞానంపై ఒక అవగాహనా ఒప్పందం(ఎంఓయూ)పై సంతకాలు చేశాయి. రక్షణ రంగంలో భారత్–బ్రెజిల్ భాగస్వామ్యం కొనసాగుతూనే ఉంటుందని ప్రధాన మంత్రి తేల్చిచెప్పారు. పరస్పర విశ్వాసం, వ్యూహాత్మక సహకారానికి ఇదొక గొప్ప ప్రతీక అని వెల్లడించారు. ఇరుపక్షాలూ లాభపడే భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. భారత్–బ్రెజిల్ ఒక్కటైతే గ్లోబల్ సౌత్ గొంతుక మరింత బలం పుంజుకుంటుందని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య దేశాలుగా కలిసికట్టుగా పనిచేస్తూ గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఏ సమస్యనైనా సరే చర్చలు, దౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలన్నదే తమ విధానమని పేర్కొన్నారు.

### భారత్, బ్రెజిల్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలి

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద దాడులను లూలా డా సిల్వా తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదాన్ని ఏ ఒక్క మతంతో గానీ, జాతితో గానీ ముడిపెట్టొద్దని అన్నారు. ప్రస్తుతం ప్రపంచ పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఈ తరుణంలో భారత్–బ్రెజిల్ మధ్య సహకారం, వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత పెరగాలని స్పష్టంచేశారు. గ్లోబల్ సౌత్‌లో భారత్, బ్రెజిల్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలని తెలిపారు. రెండు దేశాలు డిజిటల్ సూపర్ పవర్‌గా, పునరుత్పాదక ఇంధన రంగంలో సూపర్ పవర్‌గా మారాయని వెల్లడించారు. సంఘర్షణ కొనసాగుతున్న తరుణంలో సుస్థిరాభివృద్ధి, శాంతి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. 20వ శతాబ్దపు టైప్‌రైటర్లపై 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను నడిపించలేమంటూ గత ఏడాది బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను సిల్వా గుర్తుచేశారు. ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు చేపట్టాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఐరాస భద్రతా మండలిలో సంస్కరణలు అత్యంత కీలకమని చెప్పారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందడానికి భారత్, బ్రెజిల్‌కు సహజంగానే హక్కు ఉందని స్పష్టంచేశారు. గ్లోబల్ సౌత్ గొంతుకు బలంగా వినిపించాలంటే రెండు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్నారు.

# కేరళలో 9 లక్షల ఓటర్ల పేర్లు తొలగింపు

## ఎస్ఐఆర్ తర్వాత తుది జాబితా ముద్రించిన ఈసీ

- తాజా ఓటర్ల సంఖ్య 2.69 కోట్లుగా నిర్ధారణ

**తిరువనంతపురం:** కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వే తర్వాత తుది జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ముద్రించింది. 9 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగిస్తూ తుది జాబితాను ముద్రించారు. దీంతో తుది జాబితాలో స్థానం సంపాదించుకున్న మొత్తం ఓటర్ల సంఖ్య 2.69 కోట్లు దాటింది. http:// electoralsearch.eci.gov.in వెబ్‌సైట్‌లో కేరళ ఓటర్లు తమ పేరును సరిచూసుకోవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. గత ఏడాది అక్టోబర్‌లో ఎస్ఐఆర్ సర్వే మొదలెట్టక ముందు 2,78,50,855 ఓటర్లు ఉండగా తుది జాబితాలో 2,69,53,644 మందికి చోటు దక్కిందని ఈసీ పేర్కొంది. ఎస్ఐఆర్‌లో ఓట్ల ప్రక్షాళన తర్వాత 8,97,211 పేర్లు తొలగించారు. తాజాగా కేరళ మొత్తం ఓటర్లలో పురుషులు 1,31,26,048 మంది ఉండగా మహిళలు 1,38,27,319 ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు కేవలం 277 మంది ఉన్నారు. విదేశాల్లో ఉంటున్న ఓటర్ల సంఖ్య 2,23,558గా తేలింది. సర్వీస్ ఓటర్ల సంఖ్య 54,110కు చేరుకుంది. తప్పులు, సవరణలు, ఇతరత్రా కారణాలతో వివరణ కోరుతూ 36.88 లక్షల ఓటర్లకు నోటీసులు జారీచేశామని వీళ్లలో 53,229 మంది పేర్లను తనిఖీ తర్వాత చేర్చామని ఈసీ పేర్కొంది. తుది జాబితాను వెరిఫికేషన్ కోసం రాజకీయ పార్టీలకూ అందజేయనున్నారు. శాసనసభ ఎన్నికలకు నామినేషన్ల దాఖలుకు చివరితేదీలోపు వరకూ ఓటర్ల జాబితాలోకి కొత్త ఓటర్లను చేర్చేందుకు ఆస్కారముందని ఈసీ అధికారులు స్పష్టంచేశారు.

### మధ్యప్రదేశ్‌లో 34 లక్షల ఓట్లు తొలగింపు

మధ్యప్రదేశ్‌లో 5.39 కోట్ల ఓటర్లతో తుది జాబితాను ఈసీ శనివారం విడుదలచేసింది. పాత జాబితా నుంచి మరణాలు, వలసలు, డూప్లికేట్ల వంటి కారణాలతో 34,25,078 ఓట్లను ఈసీ తొలగించింది. దీంతో గతంలో 5,74,06,143గా ఉన్న ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 5,39,81,065కు దిగొచ్చింది. వీరిలో 2,79,04,975 మంది పురుషులుకాగా 2,60,75,186 మంది మహిళలు ఉన్నారు. మరోవైపు అండమాన్ నికోబార్‌లో ముసాయిదా జాబితా నుంచీ 5,269 ఓట్లను ఈసీ తొలగించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ తర్వాత 5,269 ఓట్లు తొలగించి 2,58,040 ఓట్లతో తుది జాబితాను ఈసీ శనివారం పబ్లిష్ చేసింది. వాస్తవానికి 2025 అక్టోబర్ 27 నాటికి ఇక్కడ 3,10,404 ఓటర్లు ఉండేవారు. ఎస్ఐఆర్ మొదలయ్యాక ముసాయిదా జాబితా తయారీ దశలోనే 64,014 ఓట్లు తొలగించారు. తాజాగా మరో 5,269 ఓట్లు తొలగించారు. తర్వాత మార్పులు చేర్పులతో చివరకు 2,58,040 ఓట్లతో తుది జాబితాను శనివారం ముద్రించింది.

# మేడిన్ ఇండియా చిప్.. దేశాభివృద్ధికి అత్యంత కీలకం

## ప్రధాని మోదీ ఉద్ఘాటన

- ఉత్తర ప్రదేశ్‌లో హెచ్‌సీఎల్, ఫాక్స్‌కాన్ ఉమ్మడి ఫ్యాక్టరీకి శంకుస్థాపన

**గ్రేటర్ నోయిడా:** దేశీయంగా సెమీకండక్టర్ల తయారీ వంటి స్వయం సమృద్ధి చర్యల ద్వారానే 'అభివృద్ధి చెందిన భారత్'కు పునాదులు పడతాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఉత్తర ప్రదేశ్‌లోని జెవార్‌లో దిగ్గజ సంస్థలు హెచ్‌సీఎల్ గ్రూప్, ఫాక్స్‌కాన్‌లు జాయింట్ వెంచర్ ద్వారా నిర్మించతలపెట్టిన 'ఇండియా చిప్ ప్రైవేట్ లిమిటెడ్'సెమీకండక్టర్ల తయారీ కర్మాగారానికి ప్రధాని మోదీ శనివారం శంకుస్థాపనచేశారు. ''కోవిడ్ మహాసంక్షోభ కాలంలో సూక్ష్మ చిప్‌ల సరఫరా గొలుసులు తెగిపోవడంతో పలు ఆర్థిక వ్యవస్థల అభివృద్ధి స్తంభించిపోయింది. పలు ఫ్యాక్టరీల పనులు పూర్తిగా ఆగిపోయాయి. భారత్ ఆత్మనిర్భరత సాధించినప్పుడే మన దేశం అభివృద్ధి చెందిన భారత్‌గా అవతరిస్తుంది. ఈ యజ్ఞంలో మేడిన ఇండియా చిప్ అనేది అత్యంత ముఖ్యం. ఈ దశాబ్దిలో సాంకేతికరంగంలో భారత్ ఏదైనా సాధిస్తుందో అదే 21వ శతాబ్దిలో మన శక్తిసామర్థ్యాలకు పునాదిగా మారుతుంది. చిప్‌లను దేశీయంగా తయారుచేసుకోవడం మొదలెడితే మన ఆధునిక పరికరాల తయారీ కోసం విదేశాలపై ఆధారపడాల్సిన అగత్యం తప్పుతుంది. కోవిడ్ వేళ భారత్‌లోకి చిప్‌ల సరఫరా దారుణంగా దెబ్బతినడంతో ఇక్కడి కర్మాగారాల్లో ఉత్పత్తి కుంటుబడింది. ఆర్థికంగా సంస్థలు దెబ్బతిన్నాయి. ఈ సంక్షోభం నుంచి భారత్ పాఠాలు నేర్చుకుంది. దీనిని సదవకాశంగా భావించింది. చిప్ తయారీలో స్వావలంబనే మన ధ్యేయం. అందుకే భారత్‌లో సెమీకండక్టర్ల తయారీరంగాన్ని ప్రోత్సహిస్తున్నాం''అని మోదీ అన్నారు. ''గ్రేటర్ నోయిడా సమీప జెవార్‌లో యమునా ఎక్స్‌ప్రెస్ ఇండస్ట్రియలడెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఔట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ ఫెసిలిటీని ఏర్పాటుచేస్తున్నాం. ఇది ఉత్తరప్రదేశ్‌కు సాంకేతిక శక్తిగా కొత్త గుర్తింపును తీసుకొస్తుంది. యూపీ నుంచి ఎంపీగా గెలిచిన నాకు ఇది ఎంతో గర్వకారణం. వచ్చే రెండేళ్లలో ఇండియాచిప్ ఫ్యాక్టరీలో డిస్‌ప్లే డ్రైవర్ చిప్‌ల ఉత్పత్తి మొదలవుతుంది. వచ్చే ఐదేళ్లలో రూ.3,700 కోట్ల పెట్టుబడులు ఈ కంపెనీలో పెట్టనున్నారు. కొత్త పెట్టుబడులతో 3,500కుపైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలొస్తాయి'' అని మోదీ అన్నారు.

# ఐదేళ్లలో తరిమేస్తాం

## చొరబాటుదారులను తొలుత ఓటర్ల జాబితా నుంచి తప్పిస్తాం

- మార్చి 31కల్లా నక్సలిజాన్ని అంతం చేస్తాం
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటన

**గువాహటి:** దేశంలోకి అక్రమంగా వచ్చిన చొరబాటుదారులను ఐదేళ్లలోపు దేశం నుంచి తరిమేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. అస్సాంలోని రాష్ట్ర పోలీసుల 10వ బెటాలియన్ కోసం రూ.270 కోట్లతో నిర్మించతలపెట్టిన కొత్త ప్రాంగణానికి అమిత్ షా శంకుస్థాపన చేశారు. తర్వాత 87వ సీఆర్‌పీఎఫ్ డే పరేడ్‌లో ప్రసంగించారు. ఈశాన్య రాష్ట్రాల్లో సీఆర్‌పీఎఫ్ డే పరేడ్‌లో జరపడం ఇదే తొలిసారి. ''అక్రమ వలసదారుల పేర్లు కేవలం ఓటర్ల జాబితాలో తీసేయడమేకాదు అసలు వాళ్లు దేశంలో ఉండకుండా చేస్తాం. అందరినీ స్వదేశాలకు సాగనంపుతాం. వచ్చే ఐదేళ్లలో దీనిని చేసి చూపిస్తాం. గిరిజనుల ప్రాంతంలో చొరబాటుదారుల దురాక్రమణ చెర నుంచి వందల ఎకరాల భూములకు విముక్తి కల్పించాం. అలా విముక్తి పొందిన ఈ 347 ఎకరాల భూమిలోనే కొత్త బెటాలియన్ క్యాంపస్‌ను నిర్మించుకోబోతున్నాం. చొరబాటుదారులను ఏరిపారేస్తామని గతంలో రాహుల్‌గాంధీ పెద్ద ప్రతిజ్ఞలుచేశారు. అవన్నీ అబద్ధాలు. చొరబాటుదారులే కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఓటుగా తయారయ్యారు. చొరబాటుదారులను గుర్తించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వే జరుగుతోంది. దీనికి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ ఆందోళనలు చేస్తున్నారు. ఆరోపణల బాంబులు ఒకదానివెంట మరోటి విసురుతున్నారు. అవి కనీసం బాణాసంచా అంతటి స్థాయిలో అయినా పేలట్లేవు''అని అమిత్ షా ఎద్దేవాచేశారు.

### కీలకపాత్ర పోషించిన మన బలగాలు

''జమ్మూకశ్మీర్‌లో సీఆర్‌పీఎఫ్ బలగాలు కీలకపాత్ర పోషించాయి. రాళ్లు రువ్వే ఘటనలు ఆగిపోయాయి. ఇక మణిపూర్‌లో జాతుల మధ్య విద్వేషం ఘటనలను తగ్గించడంలోనూ సీఆర్‌పీఎఫ్ అద్భుతంగా పనిచేసింది. కేవలం మూడేళ్లలో మావోయిస్టుల వెన్నువిరిచారు. 12 రాష్ట్రాల్లో, దేశవ్యాప్తంగా అసంఖ్యాక జిల్లాల్లో విస్తరించిన నక్సలిజంను సీఆర్‌పీఎఫ్, కోబ్రా బలగాలు కూకటి వేళ్లతో పెకిలిస్తున్నాయి. సీఆర్‌పీఎఫ్ బలం కారణంగానే మార్చి నెల 31వ తేదీకల్లా దేశం నుంచి నక్సలిజాన్ని శాశ్వతంగా సమూలంగా తుడిచేస్తానని చెప్పగల్గుతున్నా. సీఆర్‌పీఎఫ్ 86 ఏళ్ల చరిత్రలో సీఆర్‌పీఎఫ్ రైజింగ్–డే వేడుకలు ఈశాన్య రాష్ట్రాల్లో జరగడం ఇదే తొలిసారి. ఇది ప్రతి ఒక్కరు, దేశం గర్వించదగ్గ విషయం''అని షా అన్నారు.

సాక్షి
గుంటూరు
ఆదివారం । 22 । ఫిబ్రవరి । 2026



## నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.8000, గరిష్ట ధర రూ.9000, మోడల్ ధర రూ.8500 వరకు పలికింది.



## సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురి సౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 540.80 అడుగులకు చేరింది. కుడి కాలువకు 8,831, ఎడమ కాలువకు 9,076 క్యూసెక్కులు వదిలారు.

## ప్రసన్నాంజనేయస్వామి గ్రామోత్సవం



గోళ్లపాడు(ముప్పాళ్ల): మండలంలోని గోళ్లపాడు గ్రామంలో వేంచేసియున్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అఖండ నామసంకీర్తనం అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

### రంజాన్ వేళలు

| | ఇఫ్తార్ (శని) | సహరి (సోమ) |
|---|---|---|
| గుంటూరు | 6.26 | 5.17 |
| నరసరావుపేట | 6.20 | 5.14 |
| బాపట్ల | 6.18 | 5.12 |

# జెడ్పీటీసీలకు విలువెక్కడ ?

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ఆమోదించేందుకు శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా వైఖరితో విభేదించిన వైఎస్సార్ సీపీకి చెందిన జెడ్పీటీసీ సభ్యులు అర్ధాంతరంగా వెళ్లిపోయారు. అజెండాను ఆమోదించడానికి తగిన బలం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేశారు.

- ముందస్తు అనుమతులపై జెడ్పీ సమావేశంలో రగడ
- ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం ఇవ్వని తీరుపై మండిపాటు
- ఆమోదానికి నోచుకోని ఆర్థిక సంవత్సర బడ్జెట్
- నిధులు లేకుండా అనుమతులపై వైఎస్సార్‌సీపీ సభ్యుల వ్యతిరేకత
- చైర్ పర్సన్ తీరుతో సమావేశ బహిష్కరణ

సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు చైర్‌పర్సన్‌కు చెబుతున్న జెడ్పీటీసీ సభ్యులు

గుంటూరు ఎడ్యుకేషన్ : జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన జెడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియాతోపాటు ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, సీఈవో వి.జ్యోతిబసు, ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన జెడ్పీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

### నిధులు లేకుండా కేటాయింపులా?

సమావేశపు అజెండాలో పొందుపర్చిన అంశాల్లో ఆర్థిక సంవత్సర బడ్జెట్‌తో అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు, చైర్‌పర్సన్ ముందస్తుగా ఇచ్చిన అనుమతులను ఆమోదించాల్సిందిగా సభ్యుల ముందు ఉంచారు. దీనిపై వైఎస్సార్ సీపీకి చెందిన రొంపిచర్ల జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ అజెండాలో పొందుపర్చిన అంశాల్లో బడ్జెట్ మినహా, చైర్‌పర్సన్ ముందస్తుగా ఇచ్చిన అనుమతులను వైఎస్సార్ సీపీ పరంగా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. జెడ్పీ ఆదాయ వనరులను దృష్టిలో ఉంచుకోకుండా ఏకపక్షంగా రూ.కోట్లాది పనులకు అనుమతులు ఇచ్చేస్తే, పనులు పూర్తయ్యాక బిల్లులు ఏ విధంగా చెల్లిస్తారో చెప్పాలన్నారు. జెడ్పీ సాధారణ బడ్జెట్ నిధుల నుంచి రూ.8.84 కోట్లు ఉన్నట్లు చూపారని, 15వ ఆర్థిక సంఘ నిధులను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి రూ.31.25 కోట్లకు అదనంగా మరో రూ.5.22 కోట్లు కేటాయింపులు జరిపారని చెప్పారు. అయితే జెడ్పీకి వచ్చే ఆదాయాన్ని, గ్రాంట్లను పరిగణనలోకి తీసుకోకుండా రూ.30 కోట్లకు పైగా పనులకు అనుమతులు ఇచ్చేశారని పేర్కొన్నారు. సంబంధిత పనులకు చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా ఏకపక్షంగా ఇచ్చిన అనుమతులను జెడ్పీటీసీలుగా తాము గుడ్డిగా ఆమోదిస్తే.. కాంట్రాక్టర్లకు బిల్లులు ఏ విధంగా చెల్లిస్తారని ప్రశ్నించారు. స్టాంప్ డ్యూటీ సర్‌చార్జి రూపంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.18 కోట్లలో రూ.1.40 కోట్ల మినహా మిగిలిన నిధులు తెచ్చుకోలేకపోయారని అన్నారు. మరో ఆర్నెల్లలో జెడ్పీ పాలకవర్గ పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో రూ.కోట్లాది విలువైన పనులకు ఇనుమతులు ఇవ్వడం సమంజసం కాదని, భవిష్యత్తులో బిల్లులు చెల్లించే బాధ్యతను అధికారులు తీసుకుంటారా? అని నిలదీశారు. దీనిపై చైర్‌పర్సన్‌తోపాటు సీఈవో సూటిగా సమాధానం చెప్పలేకపోయారు.

మాట్లాడుతున్న పిల్లి ఓబుల్‌రెడ్డి

### పక్కన పెట్టేస్తున్నారు..

గుంటూరు జిల్లా ప్రజా పరిషత్‌కు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉందని, ప్రజల ఓట్లతో గెలిచిన జెడ్పీటీసీ సభ్యులకు జెడ్పీలో సముచిత గౌరవం దక్కడం లేదని ఆరోపించారు. సభ్యులతో చర్చించి, ఆమోదం తెలపాల్సిన పనులను ఏకపక్షంగా ఆమోదించేస్తూ జెడ్పీటీసీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే, తమపై ఎదురుదాడికి దిగుతున్నారని అన్నారు. 2025–26, 2026–27 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన బడ్జెట్‌ను ఆమోదించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే నిధులు లేకుండా ముందస్తు అనుమతులు ఇచ్చిన పనులకు ఎట్టి పరిస్థితుల్లోనే అంగీకారం తెలిపేది లేదని స్పష్టం చేశారు.

- ఇదే అంశంపై పిడుగురాళ్ల జెడ్పీటీసీ సభ్యుడు జంగా వెంకట కోటయ్య మాట్లాడుతూ జెడ్పీకి వచ్చే నిధులకు, కేటాయిస్తున్న పనులకు మధ్య పొంతన ఉండటం లేదన్నారు. జెడ్పీటీసీలకు తెలియకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిధుల లభ్యత లేకుండా పనులు కేటాయిస్తే, బిల్లులు ఏ విధంగా చెల్లిస్తారో చెప్పాల్సిన బాధ్యత చైర్‌పర్సన్‌తో పాటు అధికారులకు కూడా ఉందన్నారు.

### జెడ్పీటీసీలనూ కలుపుకొని పోవాలి

మాట్లాడుతున్న చంద్రగిరి ఏసురత్నం

ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలతో నిత్యం మమేకమై ఉంటున్న జెడ్పీటీసీలను తమ గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని ప్రజలు నిలదీస్తున్న పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. వారి అంగీకారం లేకుండా ఏకపక్షంగా పనుల ఆమోదం వద్దని, అజెండాలోని అంశాలపై సమగ్రంగా చర్చించేందుకు జెడ్పీటీసీలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. జెడ్పీటీసీలకు తెలియకుండా, వారి ఆమోదం పొందకుండా అజెండాలను ఆమోదించేందుకు తాము సిద్ధంగా లేమని స్పష్టం చేశారు.

### జెడ్పీటీసీలకు సరైన సమాధానం ఇవ్వండి

ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలు తీర్చేందుకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వచ్చే వేసవి దృష్ట్యా దీనికే అత్యధిక ప్రాధాన్యమివ్వాలని, నిధులు లేకుండా రోడ్లు, కాలువల నిర్మాణాలను చేపట్టాల్సిన అవసరం లేదన్నారు. జెడ్పీటీసీ సభ్యులు లేవనెత్తిన అభ్యంతరాలపై సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరమందని పేర్కొన్నారు. అజెండాను తిరస్కరించడం కాకుండా వాయిదా కోరాలని వైఎస్సార్ సీపీ సభ్యులకు సూచించారు. నిధుల లభ్యత లేకుండా అజెండాలో పొందుపర్చిన పనులకు బిల్లులు చెల్లించే బాధ్యతను చైర్‌పర్సన్‌తోపాటు అధికారులు కూడా తీసుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు. దీనిపై చైర్‌పర్సన్‌తోపాటు అధికారులు కూడా సరైన సమాధానం ఇవ్వలేదు.

### పత్రికలకు ఎక్కుతున్నారని ఆక్రోశం

నిధులు లేకుండా పనుల కేటాయింపులపై వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీలు మూకుమ్మడిగా ప్రశ్నలు సంధించడంతో ఇరకాటంలో పడిన చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా నేరుగా సమాధానం చెప్పకుండా, తనకు వ్యతిరేకంగా పత్రికల్లో వార్తలు రాయిస్తున్నారని ఎదురుదాడికి దిగారు. జెడ్పీలో జరుగుతున్న వ్యవహారాలపై పత్రికల్లో వార్తలు రాస్తున్నారని, ఇందులో తమ ప్రమేయం లేదని జెడ్పీటీసీలు సమాధానం ఇచ్చారు. చైర్‌పర్సన్ తీరును తీవ్రంగా వ్యతిరేకించిన పిల్లి ఓబుల్‌రెడ్డి, బత్తుల అనూరాధ, శొంటిరెడ్డి నర్సిరెడ్డి, ఈడ్పుగంటి కరుణకుమారి, తుమ్మా విజయప్రతాప్, తుర్లపాటి చౌడయ్య, ఎం.పెదమల్లుస్వామి, జంగా వెంకట కోటయ్య, కాట్రగడ్డ మస్తాన్‌రావు, పదముత్తం చిట్టిబాబు, జున్నెబోయిన హరీష్, కంకణాల స్వర్ణకుమారి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్ హష్మి తదితరులు సమావేశంలో నుంచి బయటకు వెళ్లిపోయారు. దీంతో అజెండాలోని అంశాలను ఆమోదించేందుకు కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు హెనీ క్రిస్టినా ప్రకటించారు.

లీజుకు కావలెను
ప్రముఖ పాఠశాల కొరకు
గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రాంతాల్లో పాఠశాలలు నడుస్తున్న భవనాలు లేదా పాఠశాల నిర్వాహణకు అనుకూలమైన భవనాలు లీజుకు కావలెను.
లీజుకు ఇవ్వదలచిన భవన యజమానులు క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9985537617

## న్యూస్‌రీల్

### జిల్లా జైలు సందర్శన

నగరంపాలెం: గుంటూరు నగరంలోని జిల్లా జైలును శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కల్యాణ్‌చక్రవర్తి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు సందర్శించారు. జైలు పరిపాలన, భద్రత చర్యలు, ఖైదీలకు సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్య ప్రమాణాలు, జైల్లో కుల వివక్షకు సంబంధించి అంశాలపై సమీక్ష చేపట్టారు. జైలు బ్యారక్స్, వంటశాల, ఆసుపత్రి విభాగం, బేకరీ యూనిట్, సందర్శకుల గది, ఇతర విభాగాలను పరిశీలించారు. ఖైదీలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్‌లు మాట్లాడారు. వారి అభిప్రాయాలు, అభ్యర్థనలు, సూచనలు నమోదు చేసుకున్నారు. జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎ.బి.కాంతరాజ్ తదితరులు ఉన్నారు.

### నృసింహుని ఏకాదశ మాలధారణ దీక్ష స్వీకరణ

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎగువ సన్నిధిలోని పానకాల స్వామి వారి ముఖ మండపంలో శనివారం భక్తులు నృసింహుని ఏకాదశ మాలధారణ దీక్ష స్వీకరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు గురుస్వామి మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు భక్తులకు మాల వేసి దీక్షలు ఇచ్చారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్ల సేవ ట్రస్ట్ చైర్మన్ తోట శ్రీనివాసరావు సుమారు 250 మంది భక్తులకు ఉచితంగా భక్తులకు దీక్షా వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు వీరేంద్ర, రాఘవేంద్ర, భక్త బృందం ప్రతినిధులు కృష్ణ, రుద్రువినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పశ్చిమ డెల్టాకు నీటి విడుదల

దుగ్గిరాల: ప్రకాశం బ్యారేజ్ నుంచి 2,212 క్యూసెక్కులు విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 12 అడుగుల నీటిమట్టం స్థిరంగా ఉంది.

# జెడ్పీలో టీడీపీ నేత మంతనాలు

**స్థాయీ సంఘ అజెండా ఆమోదానికి వైఎస్సార్ సీపీ సభ్యులపై ఒత్తిడి**

గుంటూరు ఎడ్యుకేషన్ : ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ రాజకీయాలకు వేదికగా మారింది. ప్రభుత్వ పాలకవర్గంలో భాగస్వాములైన జెడ్పీటీసీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు అధికారులకు సంబంధించిన ప్రభుత్వ కార్యకలాపాలకే పరిమితం కావాల్సిన జెడ్పీ కార్యాలయంలో టీడీపీ నేత హల్‌చల్ చేశారు.

చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఏకపక్షతీరును వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీకి చెందిన జెడ్పీటీసీ సభ్యులు ఇటీవల స్థాయీ సంఘ సమావేశాన్ని బహిష్కరించడంతో శనివారం మరలా ఒకటో స్థాయీ సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రణాళిక–ఆర్థిక అంశాలపై సదరు స్థాయీ సంఘ ఆమోదం పొందిన తరువాతే, సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టేందుకు అవకాశం ఉండటంతో స్థాయీ సంఘ సభ్యుల అంగీకారం కీలకంగా మారింది. దీంతో శనివారం ఉదయం జెడ్పీ కార్యాలయానికి వచ్చిన పల్నాడు జిల్లా టీడీపీ నేత జాన్‌సైదా ఒకటో స్థాయీ సంఘంలో సభ్యులుగా ఉన్న పల్నాడు జిల్లాకు చెందిన వైఎస్సార్‌సీపీ సభ్యులు కాట్రగడ్డ మస్తాన్‌రావు, పదముత్తం చిట్టిబాబు, పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, తుమ్మా విజయప్రతాప్‌రెడ్డితో స్టేషనరీ రూమ్‌లో మాట్లాడారు. అజెండా అమోదానికి సహకరించాలని వారికి నచ్చచెప్పేందుకు ప్రయత్నించారు. అయితే తమ అంగీకారం లేకుండా ప్రవేశపెట్టిన అంశాలను తాము వ్యతిరేకిస్తున్నామని జెడ్పీటీసీ సభ్యులు తేల్చి చెప్పారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ చాంబర్‌కు వెళ్లిన జాన్‌సైదా అక్కడ కొద్దిసేపు ఉన్నారు. సమావేశంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, సభ్యులు ఈడ్పుగంటి కరుణకుమారి, జంగా వెంకట కోటయ్య, కందుల సిద్దయ్య పాల్గొన్నారు.

స్థాయీ సంఘ సమావేశంలో చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, సీఈవో జ్యోతిబసు, సభ్యులు

నిర్యాణము
ప్రముఖ పారిశ్రామికవేత్త,
కీ॥శే॥ భావన రామచంద్రరావు (రాము) గారు
ది: 09-02-2026న స్వర్గస్తులైనారు.
పెద్దకర్మ: ది: 23.02.2026 (రేపు)
సోమవారం తెనాలి సుల్తానాబాద్‌లోని ఫంక్షన్ హాల్ నందు జరుగును.
కావున తెలియపరచుటమైనది.
B.SRINIVASARAO
POWER CONSTRUCTIONS PVT.LTD.
Autonagar, TENALI


# కుట్రలు చేసి జైలుకు పంపారు

- ఎమ్మెల్యే, ఆమె భర్త స్వయంగా దాడులను ప్రోత్సహించడం సమంజసమా?
- చంద్రబాబు, లోకేష్, పవన్‌ల కుట్రతోనే దాడులు
- చంద్రబాబు ప్రభుత్వానికి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారు
- వైఎస్సార్ సీపీ పల్నాడు, గుంటూరు జిల్లాల నేతలు, కాపు నేతల ఆగ్రహం
- మాజీ మంత్రి అంబటి రాంబాబుకు పరామర్శ



అంబటి రాంబాబుని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, పొన్నూరు ఇన్‌చార్జి అంబటి మురళీకృష్ణ తదితరులు

నగరంపాలెం: మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబుని పరామర్శించేందుకు పార్టీ పల్నాడు, గుంటూరు జిల్లాలకు చెందిన నియోజకవర్గాల సమన్వయకర్తలు, నాయకులు, కార్యకర్తలు, కాపు నాయకులు గుంటూరు సిద్ధార్థనగర్‌లోని ఆయన నివాసానికి శనివారం పెద్ద ఎత్తున తరలివచ్చారు. జై జగన్.. జై అంబటి అంటూ నినాదాలు చేస్తూ, స్వర్గీయ వంగవీటి మోహనరంగా, అంబటి రాంబాబుల ప్లకార్డులు, ఫొటోలతో, పార్టీ జెండాలతో తరలి వచ్చారు. ఇటీవల అంబటి రాంబాబుపై, ఆయన ఇల్లు, కార్యాలయంపై టీడీపీ మూకలు దమనకాండ జరిపిన విషయం విదితమే. ఈ క్రమంలో రాజమండ్రి కేంద్ర కారాగారం నుంచి విడుదలైన అంబటిని పలకరించేందుకు వందలాదిగా తరలిరావడంతో ఆ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం అంబటి రాంబాబుని పూలబొకేలు, శాలువాలతో సత్కరించారు. తదుపరి ఆయన ఇల్లు, కార్యాలయాన్ని పరిశీలించారు.

- అనంతరం మీడియాతో వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి అంబటి రాంబాబుపై అక్రమ కేసులు బనాయించి, జైలుకు పంపడం చంద్రబాబు కుటిల నీతికి నిదర్శనమన్నారు. టీడీపీ మూకలు అంబటి రాంబాబుపై, ఆయన ఇల్లు, కార్యాలయంపై విధ్వంసకాండ జరపడం హేయమైన చర్య అని చెప్పారు. ఇటువంటి దుశ్చర్యలకు ప్రజాస్వామ్యంలో తావులేదని స్పష్టం చేశారు. అంబటి రాంబాబుపై ఇప్పటికీ టీడీపీ శ్రేణులు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. టీడీపీ అంతు చూసే వరకు నిద్రపోయే పరిస్థితుల్లేవని, వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేవరకు పోరాడతామన్నారు. అంబటి రాంబాబు మునపటి కంటే మరింత ఉత్సాహం, ధైర్యంతో ఉన్నారని చెప్పారు.
- వినుకొండ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక ఎమ్మెల్యే, ఆమె భర్త స్వయంగా అంబటి రాంబాబు ఇల్లు, కార్యాలయం వద్దకు వచ్చి దాడులకు తెగబడటం ఏంటని, చంద్రబాబు ప్రభుత్వానికి సిగ్గు ఉండాలని మండిపడ్డారు. ఇటువంటి దాడులతో యువతకు ఎటువంటి సంకేతాలు ఇస్తున్నారని ప్రశ్నించారు. అంబటి రాంబాబుపై, ఆయన ఇల్లు, కార్యాలయంపై దాడి జరగాక ఆయన్ను అరెస్ట్ చేయడంతో అనేక మంది కన్నీరు పెట్టుకున్నారన్నారు. అంబటిపై దాడి కుట్రలో చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌ల పాత్ర ఉందని ఆరోపించారు.
- పెదకూరపాడు సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ సీనియర్ నాయకుడు, మంత్రిగా పని చేసిన అంబటి రాంబాబుపై దాడి గర్హనీయమన్నారు.

సుమారు ఏడు గంటలకుపైగా కర్రలు, మరణాయుధాలతో దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇటువంటి దుశ్చర్యలను పరిశీలిస్తే ప్రజాస్వామ్యంలో ఉన్నామా, రాక్షసపాలనలో ఉన్నామా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అడ్డగోలుగా టీడీపీ ముద్రించిన ఫ్లెక్సీల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఫొటో ముద్రించడం ఏంటని ప్రశ్నించారు. లడ్డూకి మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏం సంబంధం అని అన్నారు. ఇళ్లు, కార్యాలయాలపై దాడులకు తెగబడే సంస్కృతులకు చంద్రబాబు ప్రభుత్వం స్వస్తి చెప్పాలని హితవు పలికారు. సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్ రెడ్డి, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


LIC HFL
LIC HOUSING FINANCE LTD
with you, for your dream home

## ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విజయవాడ ఏరియా ఆఫీస్: #27-10-1/1, ఫస్ట్ ఫ్లోర్, ఉమియా నివాస్, అత్తారత్తయ్య స్ట్రీట్, గవర్నర్‌పేట, విజయవాడ-520002.

### ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద భౌతికముగా స్వాధీనము చేసికొనియున్నారు.

| లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు | ఫ్లాట్ ఏరియా / స్థలములో అవిభాజ్యపు భాగము మరియు ఆస్తి చిరునామా | రిజర్వు ధర (రూ.) | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) | బ్యాంక్ వివరములు (ధరావత్తు జమచేయవలసిన) |
|---|---|---|---|---|
| లోన్ అకౌంట్ నెం. 711400004002 శ్రీమతి లీలాకుమారి చీతిరాల & శ్రీ హేమంత్ కుమార్ చీతిరాల విజయవాడ ఏరియా ఆఫీస్, సంప్రదించవలసిన నెం. 9951534212, 9704020357 | ఆస్తి చిరునామా: షెడ్యూల్-ఎ: సేల్ డీడ్ నెం: 3233/2016 ప్రకారము ఆస్తి. గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డివిజన్, పెదకాకాని మండలం, అగతవరప్పాడు గ్రామపంచాయతీ ఏరియా, అగతవరప్పాడు గ్రామము, డి.నెం.84, UDA లేఅవుట్ ప్లాన్ యల్.పి. నెం.8/2005 ప్రకారము య॥ 8.68 సెంట్లలో E.V.R. గార్డెన్స్ నందు 1367 చ॥గ॥ లేదా 1142.94 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.71, 72, 73, 74 నందు "సంకురాత్రి రెసిడెన్సీ" పేరుతో నిర్మించిన రెసిడెన్షియల్ స్థిరాస్తి మరియు మొత్తం విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 68.35 చ॥గ॥ లేదా 57.14 చ॥మీ॥ల స్థలము ఈ దిగువ హద్దులలో: తూర్పు: 40 అ॥ వెడల్పుగల రోడ్డు, | రూ. 31,50,000/- | రూ. 3,15,000/- ; బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- | Beneficiary Name: LIC HOUSING FINANCE LIMITED COLLECTION A/C VIJAYAWADA. Branch Name: HDFC BANK Account Number: LHFLVW711400004002 IFSC Code: HDFC0000109 |

దక్షిణం: ప్లాట్ నెం.70 & 75 హద్దు, పడమర: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు. షెడ్యూల్-బి: "సంకురాత్రి రెసిడెన్సీ", 2వ అంతస్తులో కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ కలుపుకొని 1450 చ.అ విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.304 (3 బెడ్‌రూమ్ ఫ్లాట్)తో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.304 మరియు ఫ్లాట్ నెం.305 మధ్యలోని లిఫ్ట్ & శూన్యాకాశము, దక్షిణం: ఉమ్మడి వరండా మరియు మెట్లు, పడమర: శూన్యాకాశము, ఉత్తరం: శూన్యాకాశము.

| | |
|---|---|
| ఇ-వేలం యొక్క వెబ్‌సైట్ | https://bankauctions.in |
| ఆస్తి తనిఖీ కొరకు & ఆస్తి డాక్యుమెంట్స్ యొక్క ఫోటోకాపీల తనిఖీ కొరకు తేది & సమయం | 17.03.2026 ఉ॥ 10.30 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు |
| టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది | 24.03.2026 సా॥ 05.00 గం॥ల లోపు |
| ఇ-వేలం తేది మరియు సమయం | 25.03.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు |

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నాము.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s.4 Closure వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankauctions.in నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితంగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తిగల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు M/s.4Closure, సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి.జయప్రకాష్‌రెడ్డి, ఫోన్: 8142000064, ఇ-మెయిల్ ఐడి: prakash@Bankauctions.in & info@bankauctions.in నందు సంప్రదించగలరు. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s.4Closure వారి https://bankauctions.in వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) మరిన్ని వివరముల కోసం దయచేసి సంప్రదించండి: 9951534212, 9704020357.

వేలం యొక్క ఇతర అన్ని నియమ నిబంధనలు అధికారిక వెబ్‌సైట్: https://online.lichousing.com/eauction/ లో అనుబంధం 2 గా పేర్కొనబడ్డాయి.

తేది: 21.02.2026, ప్రదేశము: విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఫీజులతో నిమిత్తం లేకుండా హాల్ టికెట్లు ఇవ్వాలి

లక్ష్మీపురం: హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండారపు యశ్వంత్ రఘువీర్ అన్నారు. కొత్తపేట మల్లయ్య లింగం భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియెట్ పరీక్షలకు జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు చెల్లించని, అదేవిధంగా అటెండెన్స్ లేదని విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. విద్యాశాఖ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని అరికట్టాలన్నారు.


### రేపల్లె పురపాలక సంఘం
### "ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు"

(ఆర్.సి.నెం.416/2024/ఇ1)

రేపల్లె పురపాలక సంఘములో SAC Grant, BPS, & LRS Grant, MP Lads 2025-26 & Urban Clinics Grant నుండి 12పనులు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానము ద్వారా షార్ట్ టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండర్లకు సంబంధించిన వివరములు www.apeprocurement.gov.in వెబ్‌సైట్ నందు చూడవచ్చును.

| | |
|---|---|
| ఎస్టిమేట్ విలువ | : రూ.246.00లక్షలు |
| బిడ్ డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ ప్రారంభం తేది | : 21.02.2026 సా గం 07.00ల నుండి |
| బిడ్ డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ ముగింపు తేది | : 07.03.2026 సా గం 03.00ల వరకు |
| బిడ్ దాఖలు ముగింపు తేది | : 07.03.2026 సా గం 03.30ల వరకు |
| బిడ్ ఓపెన్ చేయు తేది | : 07.03.2026 సా గం 03.40ల నుండి |

సంప్రదించవలసిన చిరునామా: కమీషనర్, రేపల్లె పురపాలక సంఘము, రేపల్లె, బాపట్ల జిల్లా

కమీషనర్, రేపల్లె పురపాలక సంఘము



ఇండియన్ బ్యాంక్ Indian Bank

**పొన్నూరు బ్రాంచి**
రింగ్ రోడ్డు,వార్డు నెం.16, పొన్నూరు, గుంటూరు జిల్లా,
ఫోన్: 08643-242036, 9346805953, ఇ-మెయిల్: ponnur@indianbank.co.in

### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

"APPENDIX - IV-A" [See proviso to rule 8(6) / 9(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/9(1) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, పొన్నూరు బ్రాంచ్‌కి తనఖా/ఛార్జ్‌గా ఉంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము ది.21-02-2026 నాటికి రూ.44,46,630/- (అక్షరాల నలభైనాలుగు లక్షల నలభైఆరు వేల ఆరు వందల ముప్పై రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్, పొన్నూరు బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని భౌతిక స్వాధీనం చేసుకున్నారు. మరియు సదరు ఆస్తిని ది.11-03-2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని శ్రీ యార్లగడ్డ సుబ్రహ్మణ్యం (ఋణగ్రహీత/తనఖాదారు) మరియు శ్రీమతి యార్లగడ్డ ప్రసన్న రాణి (సహ-ఋణగ్రహీత) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరములు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: ఐటమ్ నెం.1: దస్తావేజు నెం.5496/2015 ప్రకారం: గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, పొన్నూరు గ్రామం, సర్వే నెం.406/9ఏ నందలి 201.25 చ॥గ॥లు లేదా 169.05 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందులోని 1420 చ॥అ॥ల విస్తీర్ణంతో డోర్ నెం.17-6-29, అసెస్‌మెంట్ నెం.1026000145, అన్ని ఉపకరణములతో గల ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: షేక్ జానీ యొక్క స్థలం- 43-9 అ॥లు, దక్షిణం: మీర్జా అబ్దుల్ వహీద్ యొక్క స్థలం మరియు ఇల్లు- 42 అ॥లు, పడమర: సయ్యద్ సిలేమాన్ ఇతరులకు అమ్మిన స్థలం- 42.6 అ॥లు, ఉత్తరం: మునిసిపల్ రోడ్డు- 42 అ॥లు.

| | |
|---|---|
| ఆస్తిపై ఎన్‌కంబరెన్స్ | బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏమీ లేవు |
| రిజర్వు ధర | రూ.42,16,000/- |
| ధరావత్తు సొమ్ము | రూ.4,21,600/- |
| బిడ్ పెంపుదల మొత్తం | రూ.10,000/- |
| ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం | తేది: 11-03-2026 ఉ॥10.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల వరకు |
| ఆస్తి ఐడి నెం. | IDIB6687427562 |

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించవలెనని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220కు మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను మరియు ఐయండి స్థితి కోసం support.baanknet@psballiance.com ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సంప్రదించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్: 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటీ, ఐటిటి ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టబద్ధమైన/ చట్టబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.

స్థలం: పొన్నూరు, తేది: 21-02-2026 — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, పొన్నూరు బ్రాంచి, గుంటూరు జిల్లా.


## రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు..

మాట్లాడుతున్న ఆర్‌వైఎస్ఎస్ సీఈఓ రామారావు, చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు తదితరులు

కొరిటెపాడు(గుంటూరు): వ్యవసాయం లేనిదే భారతదేశం ముందుకు సాగదు.. అందుకే రైతు సంక్షేమంగా ఉంటే మానవాళి అందరూ క్షేమంగా ఉంటారని రైతు సాధికార సంస్థ కార్యనిర్వహణాధికారి(సీఈఓ) బి.రామారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతోపాటు, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) కార్యక్రమంలో భాగంగా రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) ఆధ్వర్యంలో గుంటూరులోని ఓ కల్యాణ మండలంలో 'కొనుగోలుదారులు, అమ్మకందారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రసాయన వ్యవసాయం వల్ల వాతావరణంలో అనేక మార్పులు ఏర్పడుతున్నాయని, వాటిని అధిగమించాలంటే ప్రకృతి వ్యవసాయం ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తున్నారని, అలాగే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా 6 లక్షల 25 వేల మంది రైతులు కొత్తగా ప్రకృతి వ్యవసాయంలోకి అడుగుపెడుతున్నారని తెలిపారు. పంట కోత అనంతర యాజమాన్య పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తుల ప్యాకేజింగ్, లేబులింగ్, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా మార్కెటింగ్ చేసే విధానాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఎంత కీలకమో వివరించారు. స్టాల్స్‌ను రైతు సాధికార సంస్థ కార్యనిర్వహణ అధికారి రామారావు సందర్శించారు. సీనియర్ కన్సల్టెంట్ ప్రణవ్ భార్గవ్ , మార్కెటింగ్ థీమాటిక్ లీడ్ భీజేష్, రైతు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వై.వెంకటేశ్వరరావు, వివిధ జిల్లాల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు కె.రాజకుమారి, సుభాషిని, షణ్ముఖ, సయ్యద్ హుస్సేన్ షా పాల్గొన్నారు.

## పాల డెయిరీల్లో తనిఖీలు నిర్వహించాలి

**జాతీయ వినియోగదారుల సమాఖ్య సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ చదలవాడ హరిబాబు**



గుంటూరు మెడికల్: తెల్లనివన్నీ పాలు కావని, పాలడెయిరీల్లో వెంటనే శాంపిల్స్ తీసి పరీక్షలు చేయాలని జాతీయ వినియోగదారుల సమాఖ్య సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ చదలవాడ హరిబాబు బాబు డిమాండ్ చేశారు. శనివారం పాత గుంటూరులోని గర్తపురి కన్స్యూమర్స్ కౌన్సిల్ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పాల ఉత్పత్తులకు సంబంధించి గత ఏడాది ప్రతి వంద శాంపిల్స్‌లో 38 శాతం పరీక్షల్లో విఫలం అవడం ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన విషయమన్నారు. ప్రతి మూడు శాంపిల్స్‌లో ఒకటి కల్తీ రావడం చాలా బాధాకరమన్నారు. బడికి వెళ్లే పిల్లలు ఉదయం, సాయంత్రం గ్లాసు పాలు తాగుతుంటారని, పాలు నిత్యవసర వస్తువుల్లో ఒకటిగా మారాయన్నారు. అందరూ పాలల్లో పోషక విలువలు ఉంటాయని తాగితే ఆరోగ్యకరమని అనుకుంటారని పేర్కొన్నారు. కాని, నేడు పాలు తాగాలంటే భయమేస్తుందన్నారు. మనం తాగుతుంది విషమా, పాలా అనే ఆలోచనలో అందరూ ఉన్నారన్నారు. ఐపీఎం డైరెక్టర్ నీలకంఠారెడ్డి దీనిపై దృష్టి సారించి, 26 జిల్లాల్లో ఉన్న పాలడెయిరీలపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, శాంపిల్స్ సేకరించి ఫలితాలు బహిరంగంగా ప్రకటించాలని కోరారు. దీనిపై తక్షణమే స్పందించాలని కోరుతూ వినియోగదారుల సంఘం తరపున లేఖ పంపుతున్నట్లు వెల్లడించారు. జిల్లా వినియోగదారుల రక్షణ సమితి సభ్యుడు బి.నాగేశ్వరరావు, మునిపల్లి కవిత, బేబి సరోజిని, జొన్నలగడ్డ వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003.
మొబైల్ : 98312 00669, 96409 33383

### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, గుంటూరు (057010) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ దేవి ఇండియన్ ఎంపోరియం (ఖాతా నెం.05704015002978) (ప్రొప్రయిటర్ : శ్రీమతి అనూరాధ (గ్రంధి) (గ్రంధి కాంప్లెక్స్, డి.నెం.5-38-55/2, 5/1, బ్రాడీపేట, గుంటూరు - 522002. శ్రీమతి అనూరాధ గ్రంధి, ఫ్లాట్ నెం.3, రోహిణి అపార్ట్‌మెంట్, 2/3, బ్రాడీపేట, గుంటూరు - 522002 & వేరొక చిరునామా: శ్రీమతి అనూరాధ గ్రంధి , ఫ్లాట్ నెం.8, 1వ ఫ్లోర్, రామచంద్ర రెసిడెన్సీ, ఎస్.నెం. టిఎస్ నెం.626, బ్లాక్ -9, వార్డు -3, డి.నెం. 5-4-7 &8, 2/3వ లాన్స్, బ్రాడీపేట, గుంటూరు - 522002. హామీదారు: శ్రీ జి. శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం.3, రోహిణి అపార్ట్‌మెంట్, 2/3, బ్రాడీపేట, గుంటూరు - 522002 డిమాండ్ నోటీసు తేది.01-02-2024, బకాయి మొత్తం: తేది.31-01-2024 నాటికి రూ.5,99,161.26/- మరియు తేది.01.02.2024 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనత తేది : 03-05-2024

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 27-03-2026, మధ్యాహ్నం 3 గం॥ల వరకు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 27-03-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| ఎమ్ఓడి నెం.4655/2016, తేది.14.10.2016తో గల రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1162/2011, తేది.31.03.2011 ప్రకారం శ్రీమతి గ్రంధి అనూరాధ (భర్త : గ్రంధి శ్రీనివాస రావు) గారి పేరున గల ఆస్తి : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, యడ్లపాడు మండలం, ఉన్నవ గ్రామ పంచాయితీ, రాయల్ సిటీ ఫేజ్-2, నెం.Cno.1011/2010-G1 లోని కెపి ఎస్టేట్స్ డెవలపర్స్ ద్వారా ఆమోదం పొందిన లే అవుట్ నెం.9/2010/GNT ప్రకారం ప్లాట్ నెం.15ఎ, మర్రిపాలెం గ్రామం, డి.నెం.50 వద్ద 177 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణంతో గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.18 స్థల భాగం - 30 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.15 స్థలం - 53 అ॥లు, పడమర : 33 అ॥ల వెడల్పు రోడ్డు - 30 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.16 స్థలం - 53 అ॥లు., | రూ. 9.00 లక్షలు | రూ. 0.90 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.27.03.2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 18-02-2026, ప్రదేశం : విశాఖపట్నం — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్



**పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank** (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచి
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్.వి.ఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వి.ఐ.పి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్: 98312 00669, 96409 33383.

### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ఆర్/డబ్ల్యు 9(1) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికంగా/లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్ తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఏది ఉన్నదో" "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది"** అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదీలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వుధర, జమ చేయవలసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

బ్రాంచి పేరు: 051420, గుంటూరు.

ఈ-వేలం తేది మరియు సమయం: 27-03-2026, ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 27.03.2026 మ. 3.00 గం.ల వరకు

ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీ గుర్రం విజయభాస్కర్ రెడ్డి, తండ్రి: గుర్రం మోహనకృష్ణ రెడ్డి, ఫ్లాట్ నెం. 101, శ్రీవారి ఎన్‌క్లేవ్, ఎఈసిఎస్ లేఅవుట్, ఎ బ్లాక్, కుందలహళ్లి, బెంగళూరు-560037. & శ్రీ గుర్రం రవి శంకర్ రెడ్డి, తండ్రి: గుర్రం మోహనకృష్ణ రెడ్డి, పాత డోర్ నెం. 13-8-93, 7వ లైన్, కొత్త డోర్ నెం. 13-8-96, గుంటూరు వారి తోట, గుంటూరు-522001. & శ్రీమతి గుర్రం శివ పార్వతి, భర్త: గుర్రం మోహనకృష్ణ రెడ్డి, పాత డోర్ నెం. 13-8-93, 7వ లైన్, కొత్త డోర్ నెం. 13-8-96, గుంటూరు వారి తోట, గుంటూరు - 522001. & శ్రీమతి కొండా శాంతి శ్రీ, తండ్రి: గుర్రం మోహనకృష్ణ రెడ్డి, పాత డోర్ నెం. 13-8-93, 7వ లైన్, కొత్త డోర్ నెం. 13-8-96, గుంటూరు వారి తోట, గుంటూరు - 522001. (అకౌంట్ నెం: 0514210307481).

డిమాండ్ నోటీసు తేదీ: 11-07-2024, బకాయి మొత్తం: ది. 30.09.2024 నాటికి రూ. 51,86,462.25 + వర్తించే వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుములు కలిపి డిమాండ్ నోటీసు తేదీ తర్వాత చెల్లించిన మొత్తం ఏదైనా ఉంటే దానిని మినహాయించి. స్వాధీన నోటీసు తేదీ: 04-10-2024, స్వాధీన స్వభావం: లాంఛనాత్మక స్వాధీనం.

తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరణ/ యజమాని పేరు (ఆస్తి(ల) తనఖాదారులు):
లేట్ శ్రీ గుర్రం మోహనకృష్ణ రెడ్డి, తండ్రి: జి. నాగి రెడ్డి గారి పేరు మీద ఉన్న ఆస్తి వారి చట్టపరమైన వారసులు శ్రీ గుర్రం విజయభాస్కర్ రెడ్డి, శ్రీ గుర్రం రవి శంకర్ రెడ్డి, శ్రీమతి గుర్రం శివ పార్వతి, శ్రీమతి కొండా శాంతి శ్రీ వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1637/1990, తేదీ: 06.03.1990, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3431/1994, తేదీ: 31.05.1994 మరియు రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4830/2003, తేదీ: 31.05.2003 ద్వారా సంక్రమించినది.
గుంటూరు, గుంటూరువారి తోట, కొత్త బస్టాండ్ ఎదురుగా, మయూరి లాడ్జ్ (ప్రస్తుతం మమత గ్రాండ్ అని పిలవబడుతుంది) డోర్ నెం. 13-8-179 & 13-8-179-బి, అసెస్‌మెంట్ నెంబర్ 12994, బ్లాక్ నెం. 1, వార్డు నెం. 13 (కొత్తది) నందు గల వద్ద గల గ్రౌండ్ + 4 అంతస్తుల వాణిజ్య భవనం నిర్మాణం ఈ క్రింది విధంగా ఉంది.
ఐటమ్ 1: గుంటూరువారి తోట, గుంటూరు-విజయవాడ ఎన్.హెచ్ 5 రోడ్డుపై (గతంలో దీనిని మయూరి లాడ్జ్ అని పిలిచేవారు) ప్రస్తుతం మమత గ్రాండ్ అని పిలవబడుతుంది మరియు కొత్త ఆర్.టీ.సి బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న పాత వార్డు నెం. 8, కొత్త వార్డు నెం. 13లోని బ్లాక్ నెం. 1, టి.ఎస్.నెం. 4 నందు, డోర్ నెం. 13-8-179 మరియు 13-8-179-బి, అసెస్‌మెంట్ నెంబర్ 12994 కలిగి, గుంటూరు-విజయవాడ రోడ్డుకు పశ్చిమ దిశలో ఉన్న 166 చదరపు గజాల స్థలం మరియు అందులోని వాణిజ్య భవనం, గుంటూరు-విజయవాడ రోడ్డుకు పశ్చిమ వైపున ఉన్న ఈ ఆస్తికి హద్దులు: తూర్పు: గుంటూరు-విజయవాడ ప్రధాన రహదారి (ఎన్‌హెచ్-5), దక్షిణం: వినయాశ్రమం ఆస్తి మరియు ఈ ఆస్తి యొక్క కాంపౌండ్ గోడ, పడమర: ఉమ్మడి గోడ, ఉత్తరం: అబ్దుల్ మునాఫ్ గారి మిగిలిన ఆస్తి మరియు ఇతరుల స్థలం.
ఐటమ్ 2: గుంటూరువారి తోట, గుంటూరు-విజయవాడ ఎన్.హెచ్ 5 రోడ్డుపై (గతంలో దీనిని మేయూరి లాడ్జ్ అని పిలిచేవారు) ప్రస్తుతం మమత గ్రాండ్ అని పిలవబడుతుంది మరియు కొత్త ఆర్.టీ.సి బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న పాత వార్డు నెం. 8, కొత్త వార్డు నెం. 13లోని బ్లాక్ నెం. 1, టి.ఎస్.నెం. 4 నందు, డోర్ నెం. 13-8-179 మరియు 13-8-179-బి, అసెస్‌మెంట్ నెంబర్ 12994 కలిగి, గుంటూరు-విజయవాడ రోడ్డుకు పశ్చిమ దిశలో ఉన్న 154.50 చదరపు గజాల స్థలం మరియు అందులోని వాణిజ్య భవనం, గుంటూరు-విజయవాడ రోడ్డుకు పశ్చిమ వైపున ఉన్న ఈ ఆస్తికి హద్దులు: తూర్పు: గుంటూరు-విజయవాడ రోడ్డు, దక్షిణం: గుర్రం మోహనకృష్ణ రెడ్డి గారి ఆస్తి, పడమర: వినయాశ్రమం యొక్క ఆస్తి, ఉత్తరం: పెద్దన్న మరియు ఇతరుల ఆస్తి.

రిజర్వుధర: రూ.388.00 లక్షలు, ధరావత్తు: రూ.38.80 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం: రూ.0.25 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు: బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు.

నియమాలు మరియు నిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. 1) ఆస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో" "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" విక్రయించబడతాయి. 2) అధీకృత అధికారి గారి వద్ద గల పైన తెలిపిన షెడ్యూల్ లోని సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కానీ సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. 3) అమ్మకం ఈ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేదీ. 27.03.2026 న ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు నిర్వహించబడును. 4) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in. వెబ్‌సైట్ లు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూల్ 8(6) R/W9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేదీ: 17-02-2026, ప్రదేశము: విశాఖపట్నం — అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్



**పంజాబ్ నేషనల్ బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : విశాఖపట్నం
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్, విశాఖపట్నం-530003.
మొబైల్ నెం.: 98312 00669, 96409 33383

### స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 27-03-2026
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది: 27.03.2026, మధ్యాహ్నం గం॥ 03.00ల లోపు
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వెంకట భార్గవి కాటన్ కార్పొరేషన్, (ఖాతా సంఖ్య: 05704011000930, 05707121000074, 05708191000018) డి.నెం.5-47, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఏటుకూరు, గుంటూరు-522017.
ప్రొప్రయిటర్ : శ్రీమతి ప్రి.కోటేశ్వరమ్మ, డి.నెం.5-47, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఏటుకూరు, గుంటూరు-522017, హామీదారు : శ్రీ ప్రతివాద వెంకట రవికుమార్, డి.నెం.5-47, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఏటుకూరు, గుంటూరు-522017.
బ్రాంచ్ ఆఫీస్ : గుంటూరు (ఇ-ఒ.బి.సి-057010) డిమాండ్ నోటీసు తేది : 18-05-2021
బకాయి మొత్తం: తేది.31-03-2025 నాటికి బకాయి రూ.1,46,22,646.11 పై. + తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు. డిమాండ్ నోటీసు తేదీ తరువాత చెల్లించిన మొత్తం మినహాయించబడుతుంది.
స్వాధీనత తేది: 16.08.2021 — స్వాధీనతా స్వభావం: లాంఛనాత్మక స్వాధీనత
తనఖా చేసిన సెక్యూరిటీ / ఆస్తి వివరాలు / యజమాను(లు) పేరు (తనఖా చేసిన ఆస్తి(లు)):
తేది.25-01-2020 నాటి డాక్యుమెంట్ నెం.835/2020 ప్రకారం, శ్రీమతి ప్రతివాద కోటేశ్వరమ్మ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ జిల్లా, ముసునూరి పొదవరం పంచాయితీ పరిధి, ప్రస్తుత గుంటూరు క్రొత్త మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పొదవరం గ్రామంలోని డి.నెం.199/బి లో ఎ.0.38 సెంట్లు అందలి ఎ.0.25 సెంట్లు డి.నెం.199/సి లోని ఎ.0.36 సెంట్లు, డి.నెం.199/డి లోని ఎ.1.99 సెంట్లు అందలి ఎ.0.11 సెంట్లు, డి.నెం.202/4 లోని ఎ.0.42 సెంట్లు భూమి కొనసాగింపుతో కొనుగోలుదారు పొందిన ఎ.1.59 సెంట్లు విస్తీర్ణం గల భూమి ప్లాట్లు గా ఏర్పడిన దానిలోని అమ్మకందారులు విక్రయించిన ప్లాటు నెం.30 యొక్క విస్తీర్ణం 361.66 చ.గ.లు విస్తీర్ణం గల స్థలమునకు హద్దులు: తూర్పు: ఇతరుల ఆస్తి, పడమర: 26 అడుగులు వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇతరుల ఆస్తి, దక్షిణం: ప్లాటు నెం.35 స్థలము.

రిజర్వు ధర : రూ.14,00,000/- — ధరావత్తు : రూ.1,40,000/-

ఐటమ్ నెం.1 : పార్టిషన్ డాక్యుమెంట్ నెం.4298/2018, తేది.22-09-2018 ప్రకారం శ్రీమతి ప్రతివాద కోటేశ్వరమ్మ మరియు శ్రీ ప్రతివాద వెంకట రవికుమార్ గార్ల పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ జిల్లా, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామ పంచాయితీ పరిధి, ప్రత్తిపాడు గ్రామం, డి.నెం.114/3, ఎ.6.14 సెంట్లు విస్తీర్ణం మరియు అందలి ఎ.1.25 సెంట్లు 6050 చ.గ.లు మరియు దక్షిణం వైపు 5566 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: సర్కారు డొంక, ఉత్తరం: ప్రతివాద వెంకట రవికుమార్ గారి స్థలము, పడమర: గోవు జయప్రకాష్ గారి భూమి, దక్షిణం : ఆలపాటి సుబ్బారావు గారి స్థలము,
ఈ హద్దుల మధ్య 5566 చ.గ.లు లేదా 4653.7 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము మాత్రమే
ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ జిల్లా, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామ పంచాయితీ పరిధి, ప్రత్తిపాడు గ్రామం, డి.నెం. 114/3, ఎ.6.14 సెంట్లు విస్తీర్ణం మరియు అందలి ఎ.1.25 సెంట్లు 6050 చ.గ.లు మరియు దక్షిణం వైపు 484 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: సర్కారు డొంక, పశ్చిమం: ప్రతివాద కోటేశ్వరమ్మ గారి స్థలము, పడమర: గోవు జయప్రకాష్ గారి భూమి, ఉత్తరం: కోట కృష్ణవేణి గారి స్థలము.
ఈ హద్దుల మధ్య 484 చ.గ.లు లేదా 404.67 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము మాత్రమే.
ఈ పై రెండు ఐటమ్‌లు 5566 చ.గ.లు + 484 చ.గ.లు = 6050 చ.గ.లు విస్తీర్ణం.
(కోర్టు పిల్లాటు చేసిన తరువాత మిగిలిన ఏరియా 3630 చ.గ.లు)
లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ 16.15035, 80.334914

రిజర్వు ధర : రూ.61,80,000/- — ధరావత్తు : రూ.6,18,000/-

సెక్యూర్డ్ రుణదాతలకు తెలిసిన మేరకు గల ఋణ వివరాలు : బ్యాంకు వారి రికార్డుల ప్రకారం ఋణభారాలు లేవు.

ఇ-వేలం నియమ నిబంధనలు : 1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై' విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https:// BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.27-03-2026, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00ల వరకు నిర్వహించబడును.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https:// BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 20-02-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్


## కేంద్రియ విద్యాలయంలో ఉద్యోగాలకు దరఖాస్తులు

తెనాలిఅర్బన్: తెనాలి జగ్గడిగుంట పాలెంలోని కేంద్రియ విద్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రిన్సిపల్ శ్రీకాంత్ శనివారం ప్రకటనలో తెలిపారు. పీజీటీలో హిందీ, ఇంగ్లీషు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలాజీ, టీజీటీలో హిందీ, ఇంగ్లీషు, సంస్కృతం, సోషల్, సైన్స్, మ్యాథ్స్, పీఆర్టీ స్టాఫ్ నోర్స్, కోచ్ ఫర్ స్పోర్ట్స్, కౌన్సిలర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, ఒకేషనల్ ల్యాబ్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 23వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంపికైన వారందరూ 2026-27 విద్యా సంవత్సరంలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. అర్హులైన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, బయోడేటాతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం https://tenali.kvs.ac.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

## జిల్లాలో శనగ కొనుగోలు ప్రక్రియ ప్రారంభం

గుంటూరు వెస్ట్: జిల్లాలో శనగ కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రబీ- 2025 - 26లో శనగ సాగు చేసిన రైతులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరగా రూ.5,875 ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో 9 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 13 మండలాల్లో సుమారు 16,600 హెక్టార్లలో శనగ పంట సాగు చేయగా, 45 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందని తెలిపారు. రైతులు పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించాలని కోరారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో సీఎం యాప్‌లో నమోదు చేసు కోవాలన్నారు. నమోదుకు సాగు చేసిన రైతే తప్పనిసరిగా రైతుసేవా కేంద్రానికి వెళ్లి తమ బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆధార్‌కు అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబర్ ఉన్న పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ ప్రతులు సమర్పించాలని పేర్కొన్నారు.


# సాక్షి సండే క్లాసిఫైడ్స్

**REAL ESTATE**

■ NH-16 చిలకలూరిపేట దగ్గర DTCP ప్లాట్స్ (ఆఫర్) బ్యాంక్ లోను సౌకర్యం కలదు. బుకింగ్స్ జరుగుతున్నవి. సంప్ర॥ 8801545629, 9398873045

**BUILDINGS FOR SALE**

■ పాత గుంటూరు ఏరియాలో నాలుగు స్టేర్లు బిల్డింగు అమ్మకానికి కలదు. నెలకు 60 వేలు అద్దె వచ్చును. డైరెక్ట్ పార్టీ సంప్ర నో బ్రోకర్స్: 78933 54446

■ 80 bed Hospital building for sale in old club road, Guntur, 5 storied With cellar, 15000sq ft built in area, contact 9394101911, 9346119595.

**FLAT FOR SALE**

■ శ్యామలనగర్ 8వలైను, శ్రుతి కళ్యం హోమ్స్ 3వఫ్లోర్, 3 BHK, 1500Sft, E/F 2A/c కార్ పార్కింగ్, 55వ॥గ॥ ప్లాట్ అమ్మకం. సంప్ర॥ 95159 40259

■ గుంటూరు నగరంపాలెం మెయిన్‌రోడ్ opp రిలయన్స్ స్మార్ట్ ముఖ్యపూడి ఎన్‌క్లేవ్ ఫ్లాట్ నెం. 304 అమ్మకమునకు కలదు. 9603053455, 9177399776

■ గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్, పలకలూరు రోడ్డుకి ఆనుకొని 2 BHK ఫ్లాట్స్ రెడీ టూ ఆక్యుపై అమ్మకమునకు కలదు. సంప్ర: 9000054902, 9154261480

■ గుంటూరు, నల్లపాడు రోడ్డులోని సీతారామ టౌన్‌షిప్‌లో తూర్పు ముఖంగా కొన్ని లగ్జరీ ఫ్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి. 7893817275, 9849115045

**HOUSE FOR SALE**

■ అపూర్వ అవకాశం: క్రొత్తగా జిల్లా అయిన నరసరావుపేట పట్టణానికి కలెక్టర్ ఆఫీసుకు, పెద్ద ఆసుపత్రికి చేరువలో రెండు అంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. 3 సెంట్లు 2గ॥ 9912536911

■ చీరాల కొత్తపేట RTC కాలనీలో 9సెంట్లు విస్తీర్ణములో కల 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. వివరాలకు సం॥ ✆ 91776 44898, 70933 21399.

■ గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీ నల్లపాడు రోడ్డులో వెస్ట్ ఫేసింగ్ 217 Sq.yd ఇల్లు అమ్మకానికి ఉంది. కాల్: 6302549602.

**LAND FOR SALE**

■ కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, BPCL పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు అమ్మకానికి భూమి. ఫోన్ నంబర్ : 9553322091, 9553322081.

**OLD BUILDINGS**

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

**PLOT FOR SALE**

■ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు, 3వ ఫేజ్‌లో భాష్యం, నారాయణ, మాదాల జయశ్రీ స్కూల్స్ & కాలేజీలకు దగ్గరలో సన్‌సిటి ప్రాజెక్ట్ వారి CRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. 9177265959

■ నల్లపాడు మరియు కొప్పురావూరు రోడ్లలో ప్లాట్స్ అమ్మకానికి కలవు. కొప్పురావూరులో చ॥గ॥ 14,000 & నల్లపాడులో 17000 అమ్మకానికి కలవు. డైరెక్ట్ పార్టీ సంప్ర॥ 9347815466

■ GMC లిమిట్స్‌లో వెంచర్, RTO ఆఫీస్ నుండి 3కి.మీ. 40అ.రోడ్ ఆనుకొని దామరపల్లిలో తారురోడ్లు, డ్రైనేజ్, ప్రహరీ, తియ్యని నీరు. చ.గ. రూ.11,000/- స్పా. రి. 83175 28192

■ గుంటూరు 16వ డివిజన్లో వెంచర్, నారాకోడూరు వెళ్లే రోడ్డుకి దగ్గర్లో, 30 అ. రోడ్లు, ఫెన్సింగ్, ఎంట్రన్స్ గేట్లు. చ. గజం రూ. 13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192

■ తెనాలి, బుర్రిపాలెం రోడ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా 180 చ.గ., 17000 రూ. సంప్రదించండి. 9491626027

**TO-LET**

■ IJM రెయిన్‌ట్రీ పార్కులో 5 B/R డూప్లెక్స్ విల్లా అద్దెకు. విశాలమైన లే-అవుట్, ప్రైవేట్ టెర్రస్, 24x7 భద్రత, VJA-GNT హైవే ప్రక్కన, నంబూరు ✆ 77024 75525.

**TO-LET COMMERCIAL**

■ 3000చ॥అ॥ల కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు / హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. రిషీ వాల్యు హోమ్స్, జి.టి.రోడ్. ✆9394101244, 9390827957

**SERVICES**

**ACCOMMODATION**

■ ప్రయాగ కాశీలో నిమజ్జనం చేయు వారికి ఒక రోజు ఉచితముగా ఇరువురికి వసతి సౌకర్యం ఏర్పాటు చేయగలము. కాశీ రాము. ✆ 95328 46616

**MARRIAGE SERVICES**

■ పెళ్లి సంబంధాలు. సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI, బిజినెస్, హై ప్రొఫైల్స్ ఫస్ట్, డివోర్స్, విడో, లేట్ Matches సకాలంలో సెట్ చేయబడును. WhatsApp: 6304826162

**వధువు కావలెను**

■ BCదూదేకుల 32సం॥, 5.6, ఫెయిర్, మార్బుల్ వర్క్స్ మేస్త్రి, సొంత ఇల్లు గల 2వ మ్యారేజ్ వరునికి తగిన వధువు కావలెను. (దూదేకుల /ముస్లిం) సంప్ర॥ 9440806115, 888686771

**WANTED**

■ Wanted B or D Pharmacy Candidates to work in a Pharmacy in Guntur City. PCI Registration mandatory. 6300975241

■ Wanted B.Com or MBA Candidates to work as an Accountant in Medical distribution firm in Guntur City. Contact : 6300975241

■ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో డేటా ఎంట్రీ ఆపరేటర్ (ఇంగ్లీష్) కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సాయిబాబా రోడ్, గుంటూరు. ఫోన్ : 9618352666

■ ఇంగ్లీషు, కంప్యూటర్, మాథ్స్, హిందీ టీచర్స్ & లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. ఫ్రీలకు స్పోకెన్ ఇంగ్లీషు & కంప్యూటర్ కోర్సు ఫ్రీగా నేర్పి జాబ్స్ ఇవ్వబడును. గుంటూరు, మంగళగిరి, చెరుకుపల్లి, వినుకొండ, తెనాలి. 8639024439

■ నరసరావుపేటలో పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగి, కంప్యూటర్ అనుభవం ఉన్న అభ్యర్థి కారు డ్రైవర్‌గా కావలెను. నరసరావుపేట మరియు పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 9347313558

■ గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్‌లోని ప్రముఖ స్వీట్ షాప్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన సేల్స్ వర్కర్స్ కావలెను. సంప్ర॥ 9866515695

■ గుంటూరులోని నెట్‌వర్లర్ట్ నందు పని చేయుటకు అనుభవమున్న లేడీ వర్కర్ కావలెను. మంచి జీతం. సంప్ర॥ 99511 58485

■ సేల్స్‌మెన్స్ కావలెను. జీ: 18వేలు + కమీషన్ అ: 10th, ఆసక్తి, అనుభవం గలవారు సంప్ర: 98484 14482 శివ కిషోర్ ఇండ ఫ్రీస్, మార్వాడి గుడి ఎదురు నందు తెనాలి.

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం: 20,000 - 31,000/- భో + వసతి + ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671

■ ఆఫీస్ స్టాఫ్, నర్సెస్ (MPHW) కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 92464 27459

■ విజయవాడ, గుంటూరు ప్రాంతాలలో పేషంట్‌లని, పెద్దవారిని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కాంపౌండర్లు, నర్సులు (M/F) కేర్‌టేకర్స్ కావలెను. Sal: 24K. వాట్సప్ / కాల్. ✆ 98850 25559, 91608 35559

**WANTED**

తాడేపల్లి, విజయవాడలో నూతనంగా ప్రారంభమవుతున్న 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు నర్సింగ్ స్టాఫ్, టెక్నీషియన్స్, ఫ్యార్మాసిస్ట్, అవసరమైన ఇతర డిపార్ట్‌మెంట్స్ కొరకు స్టాఫ్ కావలెను. ఇంటర్వ్యూ తేది: 25,26,27 ఫిబ్రవరి
సెల్: 9053 755 999

■ శ్రీ త్రినేత్ర టీవీ ఛానల్‌లో పని చేయుటకు సిబ్బంది కావలెను. యాంకర్లు, కెమెరామెన్, టెలికాలర్లు, స్క్రిప్ట్ రచయితలు, విలేఖరులు గ్రాఫిక్ డిజైనర్లు, జిల్లా వారీగా మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి. సెల్ : 93928 04200.

■ Security Guards, Electricians, Pro, DTP Operator, Fire Technicians, Parking Boys, Parking Manager, House Keeping, Office Staff. Contact: 7981800435, 9963936116, 9849303869

■ వారాహి మోటార్స్ ఆథరైజ్డ్ డీలర్స్ ఐషర్ ట్రాక్టర్స్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఈ క్రింది మండలాల్లో గుంటూరు, మంగళగిరి, పొన్నూరు, తాడేపల్లి, మేడికొండూరు, కాకుమాను, రేపల్లె, చెరుకుపల్లిలో పని చేయుటకు కావలెను. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంప్ర: Ph: 8374550999, 9778959999. అడ్రస్: వారాహి మోటార్స్ ఆథరైజ్డ్ డీలర్స్, ఐషర్ ట్రాక్టర్స్, NH-5,ఆటోనగర్, గుంటూరు.

■ జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Sr అకౌంటెంట్స్, Jr అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వైజర్స్, PDI ఇంచార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555

■ Saripudi Suzuki, Guntur - Hiring Managers, Cashier, CRM, CRE's and Service Advisors. Both freshers and experienced candidates can apply. Attractive Salary + incentives. Interview on 23-02-2026. ✆ 7799960199, 149

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు స్టోర్ కీపర్‌గా పనిచేయుటకు డిగ్రీ వుండి కంప్యూటర్ నాలెడ్జి ఉన్న పురుషులు కావలెను. జీతము: 15,000/- వర్క్ చేయు ప్లేస్: గుంటూరు, పెదపలకలూరు. ఫోన్ నెంబర్ : 8978480429

■ Wanted Experienced Accountant in a company at Autonagar, Guntur. Salary Package Follows Experience. 9063183834

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్-2లో గల విద్యా స్కూల్ - IIT అకాడమీలో పనిచేయుటకు లేడీ టీచింగ్(ప్రైమరీ) 2 లేడీ నాన్ టీచింగ్ స్టాఫ్ కావలెను. 8897885686(W) 6300875733

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ లేడీ టెలికాలర్స్, లేడీ మేనేజర్స్ జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ 9398873045, 8801545629

■ మెస్ ఇన్‌ఛార్జ్‌లు కావలెను. కనీసం మూడు సంవత్సరములు హోటల్ మరియు కాలేజి మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. వంటకు ఉపయోగించే ఆధునిక పరికరాలు అయిన గ్యాస్ స్టీమ్ తరిగే పరికరాలు గ్రైండర్‌లు చపాతి తయారీ యంత్రాలు వాడటం తెలిసి ఉండాలి. పనిచేయు ప్రదేశం: గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి జీతము: 25,000/- వరకు ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 8978480435

■ 1. సీనియర్ సేల్స్ ఇంజినీర్స్ / సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, అర్హత: డిగ్రీ / డిప్లొమో / ITI ఏదైనా ఇంజినీరింగ్ బ్రాంచ్‌లో 2. సీనియర్ సర్వీస్ ఇంజినీర్స్ & సర్వీస్ టెక్నీషియన్స్ అర్హత: డిగ్రీ / డిప్లొమో / ITI ఎలక్ట్రికల్, మెకానికల్ లేదా ఏదైనా ఇంజినీరింగ్ బ్రాంచ్‌లో అనుభవం గలవారు / ఫ్రెషర్స్ ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్ కంపెనీ వారికి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో పనిచేయుటకు కావలెను. మెయిల్ : coastguru@gmail.com సంప్రదించండి: 98481 13083

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి కేర్‌టేకర్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్,హౌస్‌కీపింగ్, వాచ్‌మెన్ & బార్యాభర్తలుకావలెను.Ph:8985114453, 9391036931

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను,పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం:17K.Ph:9640648899, 9848999184.

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు, ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని కొవ్వొత్తులు, పెన్సిల్స్ తయారు చేసి మాకు ఇవ్వండి. వీక్లీ పేమెంట్. 9640729906.

■ తెనాలి & వినుకొండలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Qly: 10th పాస్, వ. 45 సం. లోపు, జీతం + ESI + PF. సంప్ర: 8019678204/ 9866814495.

■ టెలికాలర్స్ కావలెను. మహిళలు మాత్రమే. అ: 10th-డిగ్రీ, జీ: 10,000-15,000, వ: 35 సం.లోపు గుంటూరు జిల్లా అభ్యర్థులు సంప్ర:90191 26128.

ఈ శీర్షికలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

**గమనిక**
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని విరివిగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం చెయ్యాలని మా పాఠకులకు కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంకి అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## క్లుప్తంగా

### శెనగ పంటపై రైతులకు అవగాహన

**ఫిరంగిపురం:** మండలంలోని మేరికపూడి గ్రామంలో రైతులకు శనివారం శెనగ పంటపై తెగుళ్లు వాటి నివారణ గురించి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించారు. పంటలో వచ్చే ఎండుతెగుళ్లు, చీడపీడల నివారణ గురించి రైతులకు వివరించారు. పంట సాగుచేసిన రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. దీని ద్వారా మద్దతు ధరకు తమ పంటను అమ్ముకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు వి.మల్లిక, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం

**తాడేపల్లి రూరల్:** స్థానిక ప్రకాష్‌నగర్‌లో శనివారం మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్‌బాషా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ సెంటర్లో పొడి వ్యర్థాలను సేకరించి వాటిని వర్గీకరించి రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ కాలుష్య నివారణకు తోడ్పడుతుందని తెలిపారు. వ్యర్థాలను బేలింగ్ చేసి కొత్త ఉత్పత్తుల తయారీకి అవసరమైన ముడి పదార్థాలుగా మార్చుస్తారని పేర్కొన్నారు. ఈ సెంటర్ ప్లాస్టిక్ రహిత నగరాల నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించామని అన్నారు. రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ అవ్వారు భూలక్ష్మి, ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, డి.ఇ రాము, స్థానిక టీడీపీ నాయకులు ముమ్మిడి సత్యనారాయణ, దారా దాసు పాల్గొన్నారు.

### 24న చలో విజయవాడ

**తాడేపల్లి రూరల్:** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బూరగ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని కృష్ణానగర్‌లో ఉన్న మర్కర్ పూర్ పార్కు వద్ద కార్మికుల గ్రూప్ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈనెల 24వ తేదీన చలో విజయవాడ కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులు తరలిరావాలని కోరారు.

### ఔషధాల వినియోగంపై అవగాహన

**మేడికొండూరు:** పేరిచర్ల జంక్షన్‌లోని విశ్వభారతి ఫార్మసీ కళాశాలలో కృత్రిమ మేధ ఏఐ పాత్ర పరిశోధన పోటీ పరీక్ష అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అవెద ఇన్నోవేషన్స్ సీఈవో డాక్టర్ కార్తీక్ రఖమ్ వరం ఔషధాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ ఓంకారం శ్రీశంకర్ సూచించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి బసు అధ్యక్షత వహించారు. విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### చిరస్మరణీయులు మేకపాటి గౌతమ్‌రెడ్డి

**మంగళగిరి టౌన్:** దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి చిరస్మరణీయులని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ పరిధిలోని ఆటోనగర్ వద్ద గల ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌతమ్‌రెడ్డి రాజకీయాల్లో అజాత శత్రువుగా నిలిచారని పలువురు నాయకులు అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మేకా వెంకటరామిరెడ్డి, పులివర్తి రాంబాబు, ఈపూరి ఆదాం, కొల్లిశేషిరెడ్డి, బేతపూడి సాంబయ్య, కుంచాల కృష్ణకిషోర్, రాజ్యలక్ష్మి, నందిగం ఆకాష్, రత్నం, దాసు, నాగేశ్వరరావు, నీలిమ, శ్రీకాంత్, బుజ్జిబాబు, ఆరంజ్ ఆంజనేయులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి నృసింహుని బ్రహ్మోత్సవాలు

ఆలయ గాలిగోపురం

- మార్చి 1న పొన్న వాహనం
- మార్చి 2న కల్యాణ మహోత్సవం

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారు

**మంగళగిరి టౌన్:** మంగళాద్రిలోని లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి 5వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. మార్చి 6 నుంచి 18 వరకు అస్థాన అలంకారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు స్వామివారి పెళ్లి ఉత్సవం, సాయంత్రం గ్రామోత్సవం, 23వ తేదీ ధ్వజారోహణం, గరుడపతక ఆవిష్కరణ, గరుడ ముద్దల ప్రసాదం పంపిణీ, 24వ తేదీ హనుమంత వాహనం, 25న రాజాధిరాజ వాహనం, 26 ఉదయం ముత్యాల పల్లకీ వాహనం, సాయంత్రం యాలి వాహనం, 27వ తేదీ ఉదయం విన్నశేష వాహనం, రాత్రి సింహ వాహనం, 28న హంస వాహనం, రాత్రి గజవాహనం, మార్చి 1వ తేదీ ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి పొన్నవాహనం, 2వ తేదీ ఉదయం అశ్వవాహనం, అర్ధరాత్రి 12 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. మార్చి 3వ తేదీ తెల్లవారుజామున 2 గంటలకు బంగారు గరుగ ఉత్సవం, సాయంత్రం 7 గంటలకు శ్రీవారి దివ్య రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మార్చి 1వ తేదీ ఉదయం కల్యాణం, రాత్రి జరిగే పొన్నవాహన సేవ తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. మార్చి 3వ తేదీ జరిగే రథోత్సవం గ్రహణం కారణంగా ఆలయ మాడవీధుల్లో ఉదయం బంగారు గరుడ వాహనంపై ఊరేగి స్వామిని, మధ్యాహ్నం జరుగనున్న రథోత్సవాన్ని రద్దు చేసి ఉదయం 7 గంటకు స్వామి, అమ్మవార్లను అలంకరించిన రథంపై అధిష్టింపజేసి భక్తులకు దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.సునీల్‌కుమార్ తెలిపారు.

# వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి



వనమాకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పలు విభాగాల నాయకులు రాయపూడి చైతన్య, షేక్ మీర్జావలి, ఎ.సాదిక్, గోల్డ్ బాబు

**తాడికొండ:** పదవులు అలంకార ప్రాయంగా కాకుండా కష్టపడి పనిచేసి పార్టీ విజయానికి బాటలు వేసేలా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు తెలిపారు. తాడికొండ మండలంలో జిల్లా ఐటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా రాయపూడి చైతన్య, మండల ఉపాధ్యక్షులుగా షేక్ మీర్జావలి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శిగా అవుతుపల్లి షేక్ సాదిక్, జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీగా గోల్డ్ బాబు, జిల్లా చేతి వృత్తుల విభాగం జనరల్ సెక్రటరీగా చుక్కా ఇమ్మాన్యుయేల్ పదవులు పొందిన నేపథ్యంలో శనివారం వనమాను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ.. పార్టీ పదవుల ఎంపికలో సమర్థులకు ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పటికే నియోజకవర్గంలో మండల, గ్రామ, నియోజకవర్గ, రాష్ట్రస్థాయి కమిటీల ఎంపిక పూర్తయిందని, గ్రామస్థాయి కమిటీల నియామకం తుది దశకు చేరుకుందని తెలిపారు.

**పెరుగుతున్న ఆదరణ..**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తాడికొండ నియోజకవర్గంలో మంచి ఆదరణ వస్తుందని, రాజధాని పేరుతో బాబు చేస్తున్న మోసాల దెబ్బకు రైతులు, సామాన్యులు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే విజయం సునాయాసం అవుతుందని వనమా పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంగా పోలారెడ్డి, వివిధ విభాగాల నాయకులు దాసరి రాజు, చుండు వెంకటరెడ్డి, షేక్ అజీస్, షేక్ సాదిక్, షేక్ సలీమ్, ఫిరోజ్ ఖాన్, నూర్జహాన్, సుబ్బారెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి ఆయుధం కమ్యూనిస్టు ప్రణాళిక

రెడ్‌బుక్ డే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**తాడేపల్లి రూరల్:** ప్రపంచ కార్మిక వర్గానికి ఆయుధం వంటిది కమ్యూనిస్టు ప్రణాళిక అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరం కేబీ భవన్‌లో సీఐటీయూ తాడేపల్లి మండల కార్యదర్శి పల్లెకృష్ణ అధ్యక్షతన రెడ్‌బుక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషిని మనిషి దోచుకు తినే వ్యవస్థ అంతం కావాలని కార్మిక వర్గ రాజ్యస్థాపనకు కారల్ మార్క్స్, ఫెడ్రిక్ యంగిల్స్ 1848 ఫిబ్రవరి 21న అందించిన కమ్యూనిస్టు ప్రణాళికే రెడ్‌బుక్ డే గా దేశవ్యాప్తంగా జరుపుకొంటున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ.. దేశభక్తి ముసుగులో భారతదేశం సంపదనంతా మోడీ ప్రభుత్వం గుత్త సంస్థలకు కట్టబెట్టి కార్మికవర్గ శ్రమను కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి శివనాగరాణి, రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కేవీపీఎస్ నాయకులు నాగపోగు విజయరాజు, రైతు సంఘం ఉండవల్లి నాయకులు వీరాస్వామి, పార్వతి, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్‌లు విడుదల చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**తాడేపల్లి రూరల్:** చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదని సీపీఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తాడేపల్లిలో దొంతిరెడ్డి శ్రీనివాస కుమారి అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వం వెంటనే సామాజిక పెన్షన్ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి అర్హులైన అందరికీ పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి కేఎల్ రావు కాలనీలో నిర్మిస్తున్న సీడ్ యాక్సెస్ రోడ్‌కు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న స్టీలు బ్రిడ్జి కోసం ఇల్లు తొలగించిన పేదలకు ఇంత వరకు స్థలాలు కేటాయించలేదని విమర్శించారు. ప్రభుత్వం స్థలాలు కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే విజయం సొంతం

**తాడికొండ:** విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తే విజయం సాధించవచ్చని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ముగిసిన ఉద్ఘోష్–2026 నేషనల్ లెవల్ టెక్నో కల్చరల్, స్పోర్ట్స్ మీట్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, మిర్చి యార్డు చైర్మన్ కుర్రా అప్పారావులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు దేశ విదేశాల్లో ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు, సెక్రటరీ సుజిత్, ప్రిన్సిపల్ డాక్టర్ నాగ శ్రీనివాసరావు, డైరెక్టర్ డి.వినయ్‌కుమార్, సొసైటీ సభ్యులు జి.సుబ్బారావు, డీన్‌లు డాక్టర్ కె.కిరణ్‌కుమార్, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ పి.రత్నబాబు, ప్రొఫెసర్ జి.రామచంద్రరావు, వివిధ శాఖాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన పరిసరాలే మన లక్ష్యం

మేడికొండూరు: పరిశుభ్రమైన పరిసరాలే మన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. మేడికొండూరు మండలం పేరేచర్లలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని శుభ్రతకు చేతులు కలిపారు. ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 10 సూత్రాల కార్యక్రమంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర ఒకటన్నారు. జిల్లా పంచాయతీ అధికారి బీవీ నాగ సాయికుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్‌లు మాట్లాడుతూ స్వచ్ఛ రథం ఇంటికి వస్తే దానికి పొడిచెత్త, తడిచెత్త వేరు చేసి అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ కందుల సిద్ధయ్య, పరిషత్ అధ్యక్షులు స్వప్న, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, ఎంపీటీసీ ఎం.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కిల్కారీ సేవలను వినియోగించుకోవాలి

**ఫిరంగిపురం:** మండలంలోని మునగపాడులో నుదురుపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు అందుతున్న కిల్కారీ సేవల వివరాలను శనివారం ఆరోగ్య సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. కిల్కారీ సేవల ఉపయోగాలు, మొబైల్‌లో కిల్కారీ సేవలు అందించే విధానం, కాల్ నంబరును సేవ్ చేసుకునే విధానం గురించి వివరించారు. కిల్కారీ సేవలు తిరిగి వినాలనుకుంటే 14423 లేదా 1800 532 1255 నంబరుకు డయల్ చేయవచ్చని చెప్పారు. దానితో పాటు గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, టీకాలు, ఫ్యామిలీ ప్లానింగ్, రక్తహీనత నివారణ వంటి విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటలక్ష్మి, పీహెచ్‌ఎన్ శోభారాణి, హెచ్‌ఎస్ కె.సుదర్శనరాజు, సీహెచ్‌వో లింగరాజు యాదవ్, ఏఎన్ఎం అరుణ, ఆశాలు అరుణ, రమణ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలపై అధికారుల కొరడా

**తాడికొండ:** రాజధాని అమరావతి నగర పరిధిలో అనుమతులు లేకుండా చేసే నిర్మాణాలు, ఆక్రమణలు, ఆమోదించిన ప్లాట్లకు విరుద్ధంగా భూమి లేదా భవనాల వినియోగం పూర్తిగా నిషేధమని సీఆర్‌డీఏ అధికారులు శనివారం తెలిపారు. ప్రణాళికా బద్ధమైన రాజధాని అమరావతి నగర అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన చట్టపరమైన నిబంధనలను ప్రజలంతా పాటించాలని కోరారు. ఏపీ సీఆర్డీఏ చట్టం–2014లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా చేపట్టే నిర్మాణాలపై రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించిన భూమి విలువలో 20 శాతం వరకు జరిమానా, ఈ విధమైన ఆక్రమణ చర్యలు కొనసాగినట్లయితే నిబంధనలు పాటించే వరకు రోజూ భూమి విలువలో 1 శాతం వరకు సదరు వ్యక్తులపై అదనపు జరిమానా విధించనున్నట్లు పేర్కొన్నారు.

## 23, 24న కేఎల్‌యూలో మహిళా సమ్మిట్

**తాడేపల్లి రూరల్:** వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో ఈనెల 23, 24 తేదీల్లో అంతర్జాతీయ మహిళా సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు వర్సిటీ ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూతురమ్య శనివారం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న సమ్మిట్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సీతాశర్మ, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ, డాక్టర్ నాన్సీ జునెజతో పాటు పలువురు ప్రముఖ మహిళా పారిశ్రామిక వేత్తలు హాజరు కానున్నారని తెలిపారు.

## ఉచిత అడ్మిషన్‌లకు దరఖాస్తుల స్వీకరణ

**దుగ్గిరాల:** ఒకటో తరగతిలో ప్రవేశం పొందడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో–2 బీవీ కృష్ణారావు శనివారం తెలిపారు. 2026–27 విద్యా సంవత్సరానికి అనాథలు, విభిన్న ప్రతిభావంతులకు 5 శాతం, ఎస్సీ సామాజిక వర్గానికి 10 శాతం, ఎస్టీ సామాజిక వర్గానికి 4 శాతం, బీసీ, మైనార్టీ వర్గాలకు 6 శాతం రిజర్వేషన్‌ల ప్రకారం పిల్లలు ఒకటో తరగతి ప్రవేశం పొందడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

## నూతన ఓటర్లు సవరణలు సరిచూసుకోవాలి



**తాడికొండ:** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా చేరాలని.. సవరణలు, మార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్‌ల వద్ద దరఖాస్తు చేసి వెంటనే చేయించుకోవాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.గంగరాజు సూచించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. అసిస్టెంట్ ఎలక్టోరల్ ఆఫీసర్ మెహర్‌కుమార్, పలువురు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన రెండో అంతర్జాతీయ సదస్సు

విద్యార్థులతో పలు కళాశాలల ప్రతినిధులు

**మంగళగిరి టౌన్:** మంగళగిరి మండల పరిధిలోని ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాలలో సీఎస్‌ఐఆర్ సహకారంతో నిర్వహిస్తున్న రెండో ఇంటర్నేషనల్ సింపోజియం ఆన్ సబ్‌సైటనబుల్ డ్రగ్ డిజైన్ అండ్ ఇన్నోవేటివ్ నానో పర్టిక్యులేట్ డెవలప్‌మెంట్ ప్రోటీన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్–2026 (ఎస్‌డీడీఎన్‌పీటీ–2026) అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. రెండో రోజు సదస్సుకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.తేజోమూర్తి, ఎయిమ్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అరూప్ కుమార్ మిశ్రా ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ.. నానో టెక్నాలజీ, ప్రోటీన్ ఆధారిత డోసేజ్ అభివృద్ధి, ఏఐ ఆధారిత ఔషధ పరిశోధనలు భవిష్యత్ ఫార్మసీ రంగాన్ని మలుపుతిప్పనున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకుని అంతర్జాతీయ స్థాయిలో పోటీపడాలని సూచించారు. ఫార్మా రంగంలో తాజా సాంకేతికతలు, పలు పరిశోధనలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం పరిశోధనా పత్రాలు సమర్పించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి ఉత్తమ పరిశోధనా పత్రాలకు ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హిందూ కాలేజ్ ఆఫ్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగభూషణం, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్‌బాబు, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మలజ్యోతి, కళాశాల ప్రిన్సిపల్ పాములు రెడ్డి, ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ హరేకృష్ణ రాయ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేఎల్‌యూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**తాడేపల్లి రూరల్:** కేఎల్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల విభాగం ఆధ్వర్యంలో మెగా స్థాయి క్లస్టర్ బేస్డ్ ఆత్మీయ సమావేశం వేడుకలను శనివారం వర్సిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు 2012–16 బ్యాచ్, 1996–2000 బ్యాచ్‌ల కార్యక్రమాలను మైటీ మెకానికల్ విభాగంలో ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి దశ జ్ఞాపకాలను పంచుకుంటూ ఉద్యోగ రంగంలో తమ ప్రయాణం, సాధించిన విజయాలు, ఎదురైన సవాళ్ల గురించి ప్రస్తుత విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి కన్వీనర్‌గా పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సీహెచ్ శ్రీకావ్య, కో–కన్వీనర్‌గా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోనీ వ్యవహరించారు.

కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఐక్యూఏసీ–క్వాలిటీ డీన్ డాక్టర్ కె.రామకృష్ణ, స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ టి.విజయ్‌కుమార్, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కేఆర్‌ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన విటోపియా–2026

వివిధ దేశాలకు చెందిన చిహ్నాలతో విద్యార్థులు

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వివిధ సంస్కృతీ సంప్రదాయాలతో విద్యార్థులు

**తాడికొండ:** వీటటీ–ఏపీ విశ్వవిద్యాలయంలో శనివారం నుంచి వార్షిక క్రీడా, సాంస్కృతిక ఉత్సవం విటోపియా–2026 ఘనంగా ప్రారంభమైంది. వర్సిటీ ఆవరణలో సాయంత్రం 5 గంటలకు వసుదైకం పేరుతో అనేక దేశాలతో పాటు మన దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించే సాంప్రదాయ ర్యాలీతో కార్యక్రమం ప్రారంభమైంది. వీఐటీ–ఏపీ విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.అరుల్మోళివర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ సాంస్కృతిక ఉత్సవం విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందించుకోవడానికి దోహదం చేస్తుందన్నారు. అనంతరం విటోపియా–2026 వార్షిక క్రీడల సాంస్కృతిక ఉత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డాక్టర్ ఎస్.గోపికృష్ణన్(విటోపియా కన్వీనర్), డాక్టర్ ఖాదీర్ పాషా(స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్), విద్యార్థులు, అధ్యాపకులు, ఆహ్వానితులు, అతిథులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు వేమారెడ్డి పరామర్శ

విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దొంతిరెడ్డి వేమారెడ్డి

**తాడేపల్లి రూరల్:** డిగ్రీ విద్యార్థిని మరో విద్యార్థి వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకుందని సమాచారం అందుకున్న మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఎయిమ్స్ హాస్పిటల్‌లో మార్చురీ వద్దకు వెళ్లి విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేసు పూర్వపరాల గురించి తాడేపల్లి సీఐ వీరేంద్రను అడిగి తెలుసుకున్నారు. వేమారెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు ప్రేమ పేరుతో జరగడం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. విద్యార్థినికి న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని.. అవసరమైన అన్ని సహాయ సహకారాలు వైఎస్సార్ సీపీ నుంచి అందిస్తామని మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి వేమారెడ్డి భరోసా ఇచ్చారు. అలానే విద్యార్థిని మృతి పట్ల ఐద్వా నాయకురాలు శ్రీనివాసకుమారి, గిరిజ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# విజయవంతంగా గుండె మార్పిడి శస్త్ర చికిత్స

విలేకరుల సమావేశంలో మణిపాల్ వైద్యులు

**తాడేపల్లి రూరల్:** తాడేపల్లి పట్టణ పరిధిలోని మణిపాల్ హాస్పిటల్‌లో మొట్టమొదటి సారిగా తొలి గుండె మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతమైనట్లు మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ జి.రామాంజనేయ రెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణిపాల్ ఫౌండేషన్, ముఖ్యమంత్రి సహాయనిధి సహకారంతో విజయనగరం జిల్లాకు చెందిన యువతి కె.సత్యవతికి పునర్జన్మ ప్రసాదించినట్లయిందని పేర్కొన్నారు. కన్సల్టెంట్ సీటీవీఎస్ డాక్టర్ దిలీప్ రత్తి మాట్లాడుతూ.. సత్యవతి డైలేటెడ్ కార్డియో మయోపతి అనే తీవ్రమైన గుండె సమస్యతో బాధపడుతూ తమ ఆసుపత్రిలో చేరారని అన్నారు. హార్ట్ ఫెయిల్యూర్ దశకు చేరుకున్న ఆమెకు సమగ్ర ట్రాన్స్‌ప్లాంట్ ఈవేల్యూషన్ చేశామని పేర్కొన్నారు. ఐదేళ్లుగా గుండె వ్యాధితో బాధపడుతున్నాని.. చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినందుకు మణిపాల్ వైద్య బృందానికి రుణపడి ఉంటానని సత్యవతి తెలిపారు. సమావేశంలో జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ కె.రాంబాబు, డాక్టర్లు వరుణ్ పామిడి, శంకరరావు, అనిల్‌కుమార్, ఏవీఎస్ఎస్ఎన్ శ్రీధర్, ఎస్.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## క్లుప్తంగా...

### లోకాయుక్తకు చిక్కిన బీజేపీ ఎమ్మెల్యే

**కర్ణాటకలో రూ.5 లక్షలు తీసుకుంటుండగా దాడి**

**హుబ్లీ:** కర్ణాటకలో సంచలనం చోటుచేసుకుంది. అవినీతి, లంచం కేసుల్లో దాడులు నిర్వహించే లోకాయుక్తకు ప్రతిపక్ష బీజేపీ శాసనసభ్యుడు చిక్కారు. లంచం తీసుకుంటూ గదగ్ జిల్లా సిరహట్టి బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లామాణి పట్టుబడ్డారు. శనివారం మధ్యాహ్నం గదగ్ జిల్లా లక్ష్మేశ్వర పట్టణంలోని ఎమ్మెల్యేకు చెందిన బాలాజీ ఆస్పత్రిపై లోకయుక్త అధికారులు దాడి చేశారు. కాంట్రాక్టర్ నుంచి రూ.5 లక్షలు డబ్బులు తీసుకుంటున్న ఎమ్మెల్యే చంద్రుని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎమ్మెల్యేతోపాటు ఆయన ఇద్దరు పీఏలు మంజునాథ వాల్మీకి, గురు నాయక్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. చిన్ననీటి పారుదల పనులకు సంబంధించి కాంట్రాక్టర్ విజయ్ పూజార్‌ని ఎమ్మెల్యే రూ.11 లక్షలు డిమాండ్ చేశారని, అందులో రూ.5 లక్షలు తీసుకుంటుండగా దాడి చేసినట్లు లోకాయుక్త అధికారులు తెలిపారు. ఈ సమయంలో ఓ పీఏ రూ.50 వేల నగదున్న కవరును బయటకు విసిరేయగా దానిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

### కాంగ్రెస్ కార్యాలయాలపై బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ దాడి

**ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ తీరుపై మండిపాటు**

గుంటూరులో కాంగ్రెస్ కార్యాలయం ముందు దాడికి యత్నిస్తున్న కార్యకర్తలు

**లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్)/కర్నూలు(సెంట్రల్)/నెల్లూరు (వీఆర్సీసెంటర్):** ఢిల్లీలో జరుగుతున్న ఏఐ అంతర్జాతీయ సదస్సులో శుక్రవారం యూత్ కాంగ్రెస్ వ్యవహరించిన తీరుపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ మండిపడ్డాయి. రాష్ట్రంలోని పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై కాషాయసేన దాడి చేసింది. గుడ్లు, రాళ్లు, పెట్రోల్ విసిరి నిరసన తెలిపింది. కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా కార్యాలయంపై బీజేపీ యువ మోర్చా, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శనివారం దాడి చేశారు. ఫ్లెక్సీలు చింపి పెట్రోలు పోసి నిప్పు అంటించారు. మాజీ ఎమ్మెల్యే, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి దాడిని ఖండించారు.

- కర్నూలులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపైకి కోడిగుడ్లు, టమాటాలు విసిరారు. రాహుల్ ఫ్లెక్సీలను కాల్చేశారు.
- నెల్లూరులోని కాంగ్రెస్ కార్యాలయంపైనా బీజేపీ నేతలు దాడి చేశారు. కార్యాలయంలో అద్దాలు ధ్వంసం చేసి, ఫ్లెక్సీలు చించివేశారు. రాహుల్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

### ‘ఈగల్’తో డ్రగ్స్ నియంత్రిస్తున్నాం

**ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ**

**సాక్షి, అమరావతి:** గతేడాది ప్రారంభించిన ‘ఈగల్’ విభాగంతో డ్రగ్స్ కార్యకలాపాలను నియంత్రిస్తున్నామని ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. శనివారం విజయవాడలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గంజాయికి కేంద్రంగా ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆపరేషన్ చైతన్యం పేరుతో ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించి గంజాయి సాగును నిర్మూలించగలిగామన్నారు. ఓపియాడ్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ‘ఆపరేషన్ గరుడ’ అమలు చేస్తున్నామని తెలిపారు. ఈగల్ ఆన్ ట్రైన్స్ ద్వారా 21 రకాల రైళ్లలో ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నట్టు చెప్పారు. ఈగల్ క్లబ్స్ ద్వారా డ్రగ్స్ వల్ల అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకొస్తున్నట్టు వివరించారు. 40 వేల విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

# క్లిక్కంటేనే చిక్కు!

**ఒక్క క్లిక్‌తో ప్రపంచాన్ని ఇంటి ముందుకు తెస్తున్న ఈ-కామర్స్ రంగంలో ఇప్పుడు వినియోగదారులు సరికొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వస్తువుల ఎంపికలో గందరగోళం, రేటింగ్స్‌లో నిజానిజాలు, ధరల వ్యత్యాసాలతో 69 శాతం మంది నెటిజన్లు సతమతమవుతున్నట్లు ‘లోకల్ సర్కిల్స్’తాజా సర్వే బాంబు పేల్చింది. అయితే, ఈ చిక్కుముడులను విప్పేందుకు 64 శాతం మంది కొనుగోలుదారులు ఇప్పుడు ‘ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్’వైపు మొగ్గుచూపుతుండటం విశేషం.**

ఆన్‌లైన్ షాపింగ్ అంత ఈజీ కాదు?

భవిష్యత్తులో ఏఐ చిక్కులకు చెక్ పెట్టేలా నెటిజన్ల ఆలోచన

లోకల్ సర్కిల్స్ సంస్థ సర్వేలో ఆసక్తికరమైన అంశాలు

వస్తువుల కొనుగోళ్లకు ఎక్కువ మంది ఇప్పుడు ఈ-కామర్స్ వెబ్‌సైట్లను వినియోగిస్తున్నారు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో వంటి వెబ్‌సైట్లలో ఎలక్ట్రానిక్ వస్తువులు, దుస్తులు, గృహోపకరణాలు ఇలా ఏ వస్తువునైనా ఇంటి వద్దే కూర్చుని కొనుగోలు చేయవచ్చు. అయితే వస్తువుల ఎంపిక, నాణ్యత, ధరల్లో వ్యత్యాసం ఇలా ఎన్నో అంశాలను వినియోగదారుడు పరిశీలించుకోవాలి. అప్పుడే మన్నికైన, తక్కువ ధరలో వస్తువు పొందగలుగుతారు. అయితే ఈ పోలికల్లో చిక్కులు తప్పడం లేదని, ఆన్‌లైన్ షాపింగ్ కూడా అంత ఈజీ కాదన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌ను వాడేందుకు ఆసక్తి పెరుగుతోంది. లోకల్ సర్కిల్స్ సంస్థ ఇటీవల దేశవ్యాప్తంగా 332 జిల్లాల నుంచి 75 వేల మంది వినియోగదారులతో నిర్వహించిన సర్వేలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. రానున్న ఏడాదిలోపు చాట్‌జీపీటీ, గ్రోక్, మెటా, జెమిని వంటి ఏఐ టూల్స్ వాడతామని వారు పేర్కొన్నారు.

**- సాక్షి, హైదరాబాద్**

**సర్వేలో వెల్లడైన కీలక అంశాలు**

| | |
|---|---|
| సరైన వస్తువు ఎంపికలో ఎక్కువ సమయం పడుతోంది.. | 69% |
| రానున్న ఏడాదిలో షాపింగ్ కోసం ఏఐ టూల్స్ వాడతామంటున్నారు | 64% |
| బెస్ట్ ప్రైస్, డెలివరీ సమయం గుర్తించడంలో ఇబ్బందిపడుతున్నారు | 49% |
| విక్రేత రేటింగ్, రివ్యూలు గుర్తించడం కష్టమవుతోందని చెప్పారు | 40% |

**ఆన్‌లైన్ షాపింగ్‌లో ఇబ్బందులు**

| | |
|---|---|
| విక్రేత వివరాలు తెలుసుకోవడం: | 43 శాతం |
| ఇతర అంశాలు: 6 శాతం /ఏమీ చెప్పలేం: | 6 శాతం |

**ఏఐ టూల్స్ ఎందుకు వాడాలనుకుంటున్నారు ?**

| అమ్మకందారుల ప్రామాణికత తనిఖీకి.. | సమయం ఆదా చేయడానికి.. | రివ్యూలు, రేటింగ్స్ విశ్లేషణకు.. | సందేహాల నివృత్తికి | ధరల మార్పులు గుర్తించేందుకు.. | కొనుగోళ్ల ప్లానింగ్ కోసం.. |
|---|---|---|---|---|---|
| 68% | 64% | 56% | 46% | 36% | 22% |

# పని అయిపోయిందా.. ఇది మరో కుట్రా.?

**వాసుదేవరెడ్డి అరెస్టుపై బొత్స సత్యనారాయణ వ్యాఖ్య**

- ఇన్నాళ్లూ వాసుదేవరెడ్డిని పావులా వాడుకున్న చంద్రబాబు ప్రభుత్వం
- అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల అరెస్టులతో కక్షసాధించారు
- చంద్రబాబుపై మద్యం కేసు మూసివేతకీ సహకరించిన వాసుదేవరెడ్డి
- ఇప్పుడు అకస్మాత్తుగా అరెస్టు చేయడం సందేహాస్పదం

**సాక్షి, అమరావతి :** మద్యం అక్రమ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏపీ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీబీసీఎల్) అప్పటి మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవరెడ్డిని ఇప్పటి వరకు వాడుకున్న చంద్రబాబు ప్రభుత్వం, ఇప్పుడు అరెస్ట్ చేసిందని, ఆయనతో పని అయిపోయిందా లేక ఇది మరో కుట్రా అని శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. జరగని మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్‌సీపీ నేతలను లక్ష్యంగా చేసుకున్న కూటమి ప్రభుత్వం, ఇందుకు వాసుదేవరెడ్డిని ఓ పావుగా వాడుకుందని, ఆయన్ను హింసించి, ప్రలోభపెట్టి వారికి కావాల్సిన విధంగా ఆయన్నుంచి వాంగ్మూలాలు తీసుకుందని బొత్స శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏ స్కీమ్ ప్రకారం ఇంత బురదజల్లారని ఆయన ప్రశ్నించారు.అన్యాయంగా ఆఫీసర్లను, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి జైలులో నిర్బంధించారని, వారందరినీ న్యాయస్థానాలు విడుదల చేయడంతోనే ఈ కేసులో అసలు స్కామ్ లేదని అర్థమవుతోందని బొత్స వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ ఏ2ను బయట ఉండనిచ్చి, తాము ఎంచుకున్న అధికారులను, నాయకులను అరెస్టులు చేయడాన్ని బట్టే ఇందులో ఏ స్కామ్ లేదని అందరికీ అర్థమయ్యిందని, ఇదంతా సర్కారు జల్లిన బురదేనని అర్థమవుతోందని అన్నారు. వరుసగా లడ్డూ కల్తీ వివాదంలో దొరికిపోవడం, హెరిటేజ్ – ఇందాపూర్ బంధం బయటపడడం, శాసనమండలిలో కనీసం సమాధానం చెప్పలేని దుర్గతి పట్టడంతో.. ఇపుడు ఏదో కొత్త కుట్రకు పదును పెడుతున్నట్లు అర్థమవుతోందని బొత్స వ్యాఖ్యానించారు. చంద్రబాబు సాగించిన మద్యం దోపిడీపై ఫిర్యాదు చేసిన అప్పటి బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి తాను గతంలో ఇచ్చిన వాంగ్మూలానికి పూర్తి భిన్నంగా అబద్ధపు వాంగ్మూలం ఇచ్చి చంద్రబాబు మద్యం కేసు మూసివేతకు సహకరించిన విషయమూ తెలిసిందేనన్నారు. బొత్స ఇంకా ఏమన్నారంటే..

‘‘వాసుదేవరెడ్డిని అడ్డం పెట్టుకుని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలను, అప్పటి ప్రభుత్వ హయాంలోని కీలక అధికారులను అక్రమంగా అరెస్ట్ చేసి నెలల పాటు జైల్లో ఉంచింది. అయితే న్యాయస్థానాలు బెయిల్ ఇవ్వడంతో వారందరూ జైలు నుంచి విడుదలయ్యారు. ఇన్ని రోజులు ఏ2గా ఉన్న వాసుదేవరెడ్డి స్వేచ్ఛగా బయట తిరుగుతున్నప్పుడు కనీస స్థాయిలో కూడా అభ్యంతరం చెప్పని చంద్రబాబు ప్రభుత్వం, ఇప్పుడు తన నిజ స్వరూపాన్ని బయట పెట్టింది. వాసుదేవరెడ్డి బయట ఉండటానికి వీల్లేదని, ఆయన సాక్ష్యాలను తారుమారు చేస్తారని, అందువల్ల ఆయన్ను అరెస్ట్ చేసినట్లు సన్నాయి నొక్కులు నొక్కుతోంది. వాస్తవానికి ఇదంతా కూడా ఓ నాటకంలా కనిపిస్తోంది. ఇన్ని రోజులు తమ చెప్పు చేతల్లో ఉన్న వాసుదేవరెడ్డి నుంచి వారికి కావాల్సిన విధంగా వివరాలు తెలుసుకున్న సిట్, ఇప్పుడు అదే వ్యక్తి నుంచి కొత్తగా రాబట్టాల్సిన వివరాలు ఏముంటాయి? అరెస్ట్ సమయంలో ఆయన్ను మధ్యవర్తుల సమక్షంలో విచారించామని, అయితే ఆయన కేసుకు సంబంధించి ఎలాంటి వివరాలు చెప్పలేదని సిట్ తన రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొనడం హాస్యాస్పదంగా ఉంది. ముందస్తు బెయిల్ కోసం వాసుదేవరెడ్డి ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పుడు, ఇదే సిట్ అప్పుడు ఎలాంటి ఆరోపణలు చేయలేదు. ప్రస్తుతం రిమాండ్ రిపోర్ట్‌లో చేసిన ఏ ఆరోపణను కూడా ఏసీబీ కోర్టు ముందు ప్రస్తావించలేదు. పైపెచ్చు వాసుదేవరెడ్డి తమకు పూర్తిగా సహకరిస్తున్నారని చెప్పింది. హైకోర్టులో కూడా ఇదే రీతిలో చెప్పింది.

**భయపెట్టి.. ప్రలోభపెట్టి వాసుదేవరెడ్డిని లొంగదీసుకున్న చంద్రబాబు ప్రభుత్వం..**

చంద్రబాబు అధికారంలోకి రాగానే వైఎస్సార్‌సీపీ కీలక నేతలపై దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మద్యం కుంభకోణమంటూ ఓ తప్పుడు కేసు తెరపైకి తెచ్చారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశారు. ఈ సిట్ పలువురు వైఎస్సార్‌సీపీ నేతలను, అప్పటి అధికారులను నిందితులుగా చేర్చింది. ఇందులో వాసుదేవరెడ్డి రెండో నిందితునిగా ఉన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలను అరెస్ట్ చేసేందుకు వాసుదేవరెడ్డిని వేధింపులకు గురి చేసి సిట్ తన చెప్పు చేతల్లోకి తెచ్చుకుంది. అరెస్ట్ బూచిని చూపి ఆయన్ను భయపెట్టింది. ఇలా వాసుదేవరెడ్డిని దార్లోకి తెచ్చుకున్న సీఐడీ, ఆయనకు ప్రలోభాలు చూపింది. ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోబోమని, రాష్ట్రం నుంచి రిలీవ్ చేసి తిరిగి మాతృశాఖ అయిన రైల్వేకు పంపుతామని హామీ ఇచ్చింది. అరెస్ట్ చేయబోమని, అప్రూవర్‌గా మారి తాము చెప్పినట్లు చేస్తే చాలని వాసుదేవరెడ్డికి చెప్పింది. దీంతో వాసుదేవరెడ్డి పూర్తిగా చంద్రబాబు అండ్ కోకు లొంగిపోయారు. ఇచ్చిన హామీ మేర ఆయన్ను మాతృశాఖ అయిన రైల్వేకు పంపేసింది. ఇదే సమయంలో చంద్రబాబు ప్రభుత్వం వాసుదేవరెడ్డిని అడ్డం పెట్టుకుని వైఎస్సార్‌సీపీ నేతలను, విశ్రాంత అధికారులను అరెస్ట్ చేయడం మొదలు పెట్టింది. వాసుదేవరెడ్డి వాంగ్మూలాలను ముందు పెట్టి వారికి బెయిల్ రాకుండా అడ్డుకుంటూ వచ్చింది. చివరకు వాసుదేవరెడ్డి ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయగా, ఆయనకు మద్దతుగా వాదనలు వినిపించింది. వాసుదేవరెడ్డిని అప్రూవర్‌గా మార్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం సిట్ ద్వారా శతవిధాలా ప్రయత్నించింది. ముందస్తు బెయిలిస్తే అప్రూవర్‌గా మారుతానంటూ ఏసీబీ కోర్టులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సిట్ వ్యతిరేకించలేదు. అయితే ముందస్తు బెయిల్ ఇస్తే అప్రూవర్‌గా మారుతానన్న షరతును ఏసీబీ కోర్టు తప్పుపట్టింది. అప్రూవర్‌గా మారే వ్యక్తి కేసు విచారణ మొత్తం పూర్తయి తీర్పు వెలువడేంత వరకు జైల్లోనే ఉండాల్సి ఉంటుందని, ముందస్తు బెయిల్ అన్న ప్రశ్నే తలెత్తదని ఏసీబీ కోర్టు తేల్చి చెబుతూ, ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో వాసుదేవరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అప్రూవర్‌గా మారతానని, ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మద్యం కేసులో సహ నిందితునిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అభ్యంతరం చెబుతూ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. వాస్తవానికి కీలక నిందితుడిగా ఉన్న వాసుదేవరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించాల్సిన సిట్, విస్మయకరంగా చెవిరెడ్డి దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను వ్యతిరేకించింది. తద్వారా పరోక్షంగా వాసుదేవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సమర్థించినట్లయింది.’’ అని బొత్స పేర్కొన్నారు.

# వాసుదేవరెడ్డి అరెస్ట్

- మద్యం అక్రమ కేసులో ఏ2గా ఉన్న అధికారి
- 27 వరకు రిమాండ్ విధించిన ఏసీబీ కోర్టు
- గుంటూరు జిల్లా జైలుకు తరలింపు..
- ప్రాసిక్యూషన్‌కు సహకరిస్తున్నా అక్రమంగా అరెస్టు చేశారు
- హైకోర్టులో బెయిల్ తీర్పు పెండింగ్‌లో ఉంది
- వాసుదేవరెడ్డి తరఫు న్యాయవాది వాదన

**విజయవాడ లీగల్:** మద్యం అక్రమ కేసులో ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేసిన ఏ2 నిందితుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డిని సిట్ అధికారులు శనివారం విజయవాడలో అరెస్టు చేశారు. అధికారులు విచారణ కోసం శనివారం సిట్ కార్యాలయానికి పిలిచి, మద్యం అక్రమ కేసుకు సంబంధించిన వివరాలు కాకుండా వేరే కేసుకు సంబంధించిన వివరాలు సేకరించారని తెలిసింది. అనంతరం వాసుదేవరెడ్డిని సాయంత్రం అరెస్టు చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. విజయవాడ ఏసీబీ న్యాయస్థానం వాసుదేవరెడ్డికి ఈ నెల 27వ తేదీ వరకు రిమాండ్ విధించింది. ఏసీబీ కోర్టులో వాసుదేవరెడ్డి తరఫు న్యాయవాది కావూరి గోపీనాథ్ వాదనలు వినిపిస్తూ, సిట్ విచారణకు వాసుదేవరెడ్డి సహకరించారని, ఈ కేసులో ఆయన అప్రూవర్ గా మారారని, ఈ సమయంలో అత్యవసరంగా అరెస్టు చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. ఏసీబీ కోర్టులో వాసుదేవరెడ్డి విచారణకు సంబంధించిన స్టేట్‌మెంట్‌ను సిట్ సమర్పించిందని, హైకోర్టులో వాసుదేవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ తీర్పు పెండింగ్‌లో ఉందన్నారు. ప్రాసిక్యూషన్‌కు పూర్తిగా సహకరిస్తున్నందున సెక్షన్ 35 నోటీసులు జారీ చేసి రిమాండ్‌ను తిరస్కరించాలని న్యాయమూర్తిని కోరారు. సిట్ తరఫు న్యాయవాది రాజేంద్రప్రసాద్ వాదనలు వినిపిస్తూ ఈ కేసులో వాసుదేవరెడ్డి కీలకపాత్ర వహించారని, ఆయనకు తెలిసే ఈ అక్రమాలు జరిగాయన్నారు. ప్రభుత్వ ఖజానాకు రూ.192 కోట్లు నష్టం చేకూర్చారని, ప్రైవేటు వ్యక్తులకు సహకరించారని పేర్కొన్నారు. ప్రతి నెల రూ.60 కోట్లు వరకు దారి మళ్లించారని పేర్కొన్నారు. అప్రూవర్‌గా మారినంత మాత్రాన నిర్దోషిగా చూడలేమని, అతన్ని కస్టడీలోకి తీసుకుని మరింత సమాచారం సేకరించాల్సి ఉన్నందున రిమాండ్ విధించాలని వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనల అనంతరం న్యాయమూర్తి భాస్కరరావు ఈనెల 27వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ, గుంటూరు జైలుకు తరలించాలని ఆదేశించారు. శనివారం రాత్రి 9 గంటల సమయంలో వాసుదేవరెడ్డిని గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

**ధనుంజయ్‌రెడ్డి, ఇతరుల బెయిల్‌పై విచారణ వాయిదా**

ఈ కేసులో బెయిల్‌పై ఉన్న ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్పలు విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో దాఖలు చేసిన బెయిల్ పిటీషన్లపై విచారణను న్యాయమూర్తి భాస్కరరావు ఈ నెల 27వ తేదీకి వాయిదా వేశారు.

# భర్త అసౌకర్యం కంటే భార్య సౌకర్యానికే ప్రాధాన్యత

**వైవాహిక వివాదాల కేసుల బదిలీపై హైకోర్టు తీర్పు**

**సాక్షి, అమరావతి:** వైవాహిక వివాదాల కేసుల్లో భర్తకు కలిగే అసౌకర్యం కంటే భార్య సౌకర్యానికే ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. విడాకుల నిమిత్తం భర్త పిటిషన్ దాఖలు చేసిన ప్రదేశానికి వెళ్లడానికి భార్యకు తగినంత ఆర్థిక స్తోమత లేనప్పుడు, ఆ పిటిషన్‌ను తనకు సౌకర్యంగా ఉండే చోటుకు బదిలీ చేయాలని కోరుతూ ఆమె దాఖలు చేసిన బదిలీ పిటిషన్‌ను అనుమతించవచ్చని హైకోర్టు తెలిపింది. వైవాహిక వివాదాల కేసుల్లో బదిలీ పిటిషన్లను పరిశీలించేటప్పుడు కోర్టులు ఇరుపక్షాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను, వారి జీవన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. రెండు వేర్వేరు విడాకుల కేసుల్లో ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వేణుతురుమల్లి గోపాలకృష్ణారావు ఇటీవల ఆదేశాలు ఇచ్చారు. తన భర్త మోహన మురళీ దాఖలు చేసిన విడాకుల పిటిషన్‌ను రేపల్లె నుంచి ఒంగోలుకు బదిలీ చేయాలని కోరుతూ భార్య రాజేశ్వరి దాఖలు చేసిన పిటిషన్‌ను, అలాగే తన భర్త పవన్ దాఖలు చేసిన విడాకుల పిటిషన్‌ను తిరుపతి నుంచి ఆదోనికి బదిలీ చేయాలని ఐశ్వర్య అనే మరో మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి అనుమతించారు. కాగా, విడాకుల కోసం పిటిషన్లు దాఖలు చేసిన భర్తలను తప్పనిసరిగా కోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కావాల్సిందేనంటూ ఒత్తిడి చేయవద్దని న్యాయమూర్తి సూచించారు. భర్తల తరఫున న్యాయవాదులు హాజరవుతున్నంత కాలం వారి వ్యక్తిగత హాజరు అవసరం లేదని పేర్కొన్నారు. అయితే క్రాస్ ఎగ్జామినేషన్ లేదా ఇతర ప్రత్యేక పరిస్థితుల్లో వ్యక్తిగత హాజరుకు ఆదేశాలు ఇవ్వవచ్చని స్పష్టం చేశారు.

### కనీస గుర్తింపు లేదని జనసేన నేత ఆగ్రహం

దేవర మనోహర్

**చంద్రగిరి:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో కూటమి పార్టీల్లో విభేదాలు మరోసారి తారస్థాయికి చేరుకున్నాయి. టీడీపీ నేతలు చేస్తున్న అవినీతి, అక్రమాల్లో జనసేన నేతలెవరూ లేరంటూ టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నానిపై జనసేన నేత దేవర మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ‘ప్రభుత్వ కార్యక్రమాలకు మేము ఏనాడూ హాజరు కాలేదు. అయినా మేము హాజరైనట్లు ప్రకటనలు ఇస్తున్నారు. మీ గెలుపు కోసం కష్టపడి పనిచేశాం. జనసేన పార్టీ సహాయ సహకారాలతోనే మీరు గెలిచారు. కష్టపడిన మాకు ఎక్కడా న్యాయం జరగలేదు. కనీసం గుర్తింపు కూడా లేకుండా చేశారు. నియోజకవర్గంలో అవినీతికి పాల్పడుతున్న వారిపై మాట్లాడకుండా ఇతర పార్టీల నాయకులు, కూటమి నేతలు అంటూ మమ్మల్ని నిందించడం సరికాదు... అని వ్యాఖ్యానించారు.

# కేంద్రానికి ‘స్వచ్ఛ భారత్’ చెప్పింది నేనే

- వచ్చేనెల నుంచి అన్ని గ్రామాల్లో చెత్త సేకరించి సంపదగా మారుస్తాం
- జపాన్ మాదిరిగా ఏపీని చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- వినుకొండ స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**వినుకొండ :** తాను ఇరవై ఏళ్ల ముందు జరగబోయే విషయాలను ఊహించి ఇప్పటి నుంచే నిర్ణయాలు తీసుకుంటానని, స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేస్తే బాగుంటుందని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది తానేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వినుకొండలో ఆయన పర్యటించారు. తొలుత చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించారు. స్థానిక ఎన్ఎస్‌పీ కాలనీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఏఐ ద్వారా వ్యవసాయం అందుబాటులోకి తెస్తామన్నారు. మార్చి నుంచి అన్ని గ్రామాల్లో చెత్తను సేకరించి సంపదగా మారుస్తామన్నారు. జపాన్ మాదిరిగా ఏపీని చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

**కల్తీపై చంద్రబాబు పొంతన లేని మాటలు..**

తిరుపతి వెంకన్న లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతు కొవ్వు ఉందని ఎన్‌డీడీబీ రిపోర్ట్ వచ్చిందని.. అలాగే, సిట్ నివేదికలో మాత్రం నెయ్యి లాంటి కెమికల్ వాడారని ఉందని చంద్రబాబు పొంతనలేని మాటలు చెప్పారు. రౌడీయిజానికి పాల్పడే వారిపై, సంఘవిద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఢిల్లీలో శుక్రవారం ప్రధాన మంత్రి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ ఏఐ సదస్సులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సభలో దుస్తులు విప్పి నిరసన తెలియజేయడాన్ని ఖండించారు. 2014లో ముఖ్యమంత్రిగా వినుకొండకు వచ్చిన చంద్రబాబు అప్పుడిచ్చిన హామీలే మళ్లీ ఇచ్చారు.

నిరసన తెలియజేస్తున్న జలసాధన సమితి నేతలు

**సీఎం పర్యటనకు నిరసన సెగ..**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వినుకొండ పర్యటన సందర్భంగా ఆయనకు నిరసన సెగ తగిలింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న వరికపూడిశెల ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ వరికపూడిశెల జలసాధన సమితి నాయకులు ఆందోళన చేపట్టి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రాజెక్టుకు 1996లో చంద్రబాబే శంకుస్థాపన చేశారని.. కానీ మూడు దశాబ్దాలు గడిచినా అడుగు ముందుకు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడం పల్నాడు ప్రజలను వంచించడమేనని వారు మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేస్తామని సభావేదికలోనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

# ఏఎన్‌యూలో రెచ్చిపోయిన టీఎన్‌ఎస్‌ఎఫ్ గూండాలు

**వైఎస్సార్‌సీపీ నేతలపై దాడి**

- వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల పేరు తొలగింపుపై వర్సిటీకి వెళ్లిన ప్రతిపక్ష నేతలు
- కారు అడ్డుకుని దాడికి పాల్పడిన తెలుగునాడు విద్యార్థి మూకలు
- నిరసనగా ధర్నాకు దిగిన వైఎస్సార్‌సీపీ నేతలు
- వైఎస్సార్ పేరు తొలగించిన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందే
- వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ హెచ్చరిక

ఏఎన్‌యూ ఎదుట ధర్నా చేస్తున్న అంబటి మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ శ్రేణులు

**పెదకాకాని:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలకు మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించడంపై ప్రశ్నించేందుకు శనివారం వర్సిటీకి వచ్చిన వైఎస్సార్‌సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, ఇతర నేతలపై తెలుగునాడు విద్యార్థి విభాగం (టీఎన్ఎస్ఎఫ్) గూండాలు దాడికి పాల్పడ్డారు. అంబటి కారు లోపలికి చేరుకోగానే ప్రధాన గేటు మూసివేశారు. కారుకు అడ్డంగా కూర్చున్నారు. వైస్ చాన్సలర్ కార్యాలయానికి వెళ్లే తలుపులు మూసేశారు. పది నిమిషాల తర్వాత పోలీసులు తలుపులు తెరిపిస్తే వీసీ గదిలో లైట్లు ఆఫ్ చేసుకుని పది మంది అధికారులు కూర్చున్నారు. అధికారులకు వినతిపత్రం ఇచ్చిన వైఎస్సార్‌సీపీ నేతలు ఆ తర్వాత టీఎన్ఎస్ఎఫ్ వికృత చేష్టలు, అధికారుల తీరుకు నిరసనగా ఏఎన్‌యూ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా చేశారు.

**వీసీని కలిసేందుకు వస్తే దాడులు చేస్తారా..?**

ఏఎన్‌యూలోని ఇంజినీరింగ్ కళాశాలకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు తొలగించడంపై వీసీని కలిసేందుకు వస్తే దాడులకు తెగబడటం వర్సిటీ దిగజారుడు పాలనకు నిదర్శనమని వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ధ్వజమెత్తారు. ధర్నా సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆచార్య నాగార్జున యూనివర్సిటీని పూర్తిస్థాయిలో విస్తరించి ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ కళాశాలలను మంజూరు చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఇంజినీరింగ్ కళాశాలకు వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు పెట్టాలని తీర్మానించారని గుర్తు చేశారు. తెలుగునాడు విద్యార్థులు వినతిపత్రం ఇచ్చిన 24 గంటల్లోనే ప్రస్తుత అధికారులు ఇంజినీరింగ్ కళాశాలపై వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు తొలగించడం చంద్రబాబు ప్రభుత్వ కుట్రలు, కుతంత్రాలకు నిదర్శనమని విమర్శించారు. దీనిపై ప్రశ్నించేందుకు వస్తే ఉన్నతాధికారులు తలుపులు మూయించి, లైట్లు తీయించి మాట్లాడుకోవడం, తమను లోపలికి వెళ్లనీయకుండా తెలుగునాడు విద్యార్థులు అరాచకాలు సృష్టించడంపై అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వర్సిటీ వైఎస్సార్ సీపీ విద్యార్థి సంఘం నాయకులు షేక్ ఆసిఫ్, పంతగాని రమేష్, చందు, అర్జున్, పెనుమాల అరుణ్‌కుమార్, బండ్లమూడి భానుకిరణ్, పార్టీ మండల అధ్యక్షుడు ముడియాల మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

# టీడీపీ నేత వెంకటేశ్వరరాజు కార్యాలయం, ఇల్లు కూల్చివేత

**డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుపై విమర్శలు చేసినందుకు కక్ష సాధింపు**

వెలివర్రులో వెంకటేశ్వరరాజు కార్యాలయం, ఇల్లు కూల్చివేస్తున్న దృశ్యాలు

**ఉండి:** పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో పొక్లెయిన్ పరిపాలన కొనసాగుతోంది. ఆక్రమణలకు పాల్పడ్డారంటూ ఎన్నో ఏళ్ల కిందట నిర్మించిన ఇళ్లు, చర్చిలు, మసీదులు, దుకాణాలను ఇష్టానుసారం కూల్చివేసిన టీడీపీ ప్రభుత్వం.. మరోసారి వార్తల్లో నిలిచింది. డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు అక్రమాలను బయటపెడతానని మీడియా సాక్షిగా మాట్లాడిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు (బుడ్డియ్యరాజు)కు చెందిన కార్యాలయంతో పాటు ఇంటిని అధికారులు శనివారం ఉదయం కూల్చివేశారు. శుక్రవారం సోషల్ మీడియాలో హల్‌చల్ చేసిన వీడియోలో ‘శనివారం ఉదయం 10 గంటలకు నా ఇల్లు, కార్యాలయం కూల్చేస్తానని డీసీ సంఘ నాయకులు హెచ్చరించారు’ అంటూ వెంకటేశ్వరరాజు చెప్పారు. ‘నాకు సహాయం చేయండి’.. డిప్యూటీ స్పీకర్‌కు వ్యతిరేకమైన వారంతా కలసి వస్తే అమరావతికి పాదయాత్రగా వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబుకు రఘురామకృష్ణరాజు అక్రమాలను వివరిద్దామంటూ ఆయన పిలుపునిచ్చారు. అలా పిలుపునిచ్చిన మరునాడే ఆయన ఇంటిపైకి పొక్లెయిన్‌తో దండయాత్ర చేశారు. అధికారులు ఉదయం 10 గంటలకు ముందే కూల్చివేతలను ప్రారంభించారు. భారీ స్థాయిలో పోలీసులు మోహరించి వెంకటేశ్వరరాజు ఇంటి ముందు ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డుపై ఒక్కరిని కూడా నిలవనీయకుండా చేశారు. మీడియాను కూడా అనుమతించ లేదు. తహసీల్దార్, డీసీ (వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ) సంఘ నాయకులు దగ్గరుండి కార్యాలయంతోపాటు ఇంటిని కూల్చివేశారు. ఈ దమన కాండను చూసిన వారంతా అనుకున్నంత పని చేశారని చర్చించుకోవడం కనిపించింది.

**అనారోగ్యం పాలైన వెంకటేశ్వరరాజు**

ఈ హఠాత్పరిణామంతో ఆందోళన చెందిన వెంకటేశ్వరరాజు ఆరోగ్య పరిస్థితి విషమించింది. ఆయన్ను హుటాహుటిన భీమవరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు.

# Find the area of the shaded region in figure...

## AREAS RELATED TO CIRCLES

- The angle at the centre is θ and r is the radius of the circle then




1) Area of the sector $= \frac{\theta}{360} \times \pi r^2$

2) Length of an arc of a sector $l = \frac{\theta}{360} \times 2\pi r$

- **If θ is the angle of a sector of a circle of radius r, then the area of sector is —— Ans: B**

A) $\frac{\pi r\theta}{360°}$ B) $\frac{\pi r^2\theta}{360°}$

C) $\frac{\theta}{360°} \times 2\pi r^2$ D) $\frac{2\pi r\theta}{360°}$

- **The region enclosed by an are and a chord is called the —— of the circle**

*Sol:* Segment

- **Parallelogram circumscribing a circle is a —— (B)**

A) Circle B) Rhombus
C) square D) none

- **Find the area of a quadrant of a circle whose circumference is 22 cm**

*Sol:* Given circumference of circle 2πr = 22cm

$2 \times \frac{22}{7} \times r = 22$

$r = 22 \times \frac{7}{22} \times \frac{1}{2} = \frac{7}{2} cm$

Area of a quadrant circle = ¼ πr²

$= \frac{1}{4} \times \frac{22}{7} \times \frac{7}{2} \times \frac{7}{2}$

$= \frac{77}{8} = 9\frac{5}{8} cm$

- **Find the area of a sector of a circle with radius 21cm, if angle of the sector is 120°.**

*Sol:* Given that

Radius of circle r = 21cm

Angle of the sector = 120°

Area of the sector $= \frac{\theta}{360} \times \pi r^2$

$= \frac{120}{360} \times \frac{22}{7} \times 21 \times 21 = 462 cm^2$

- **The length of the minute hand of a clock is 7 cm. Find the area swept by the minute hand in 5 minutes.**

*Sol:* Length of the minute hand r = 7 cm

Angle made by minute hand in 1 minute

$= \frac{360}{60} = 6°$

Angle made by minute hand in 5 minutes

= 5×6 = 30°

Area swept $= \frac{\theta}{360°} \times \pi r^2$

$= \frac{30}{360} \times \frac{22}{7} \times 7 \times 7 = 12.83 cm^2$

- **In a circle of radius 21 cm, an arc subtends an angle of 60° at the centre. Find the length of the arc.**

*Sol:* radius r = 21 cm

angle θ = 60°

length of arc $= \frac{\theta}{360} \times \pi r^2$

$= \frac{60}{360} \times \frac{22}{7} \times 21 \times 21$

= 11 × 21 = 231 cm

### 8 MARKS QUESTIONS

1. **A horse is tied to a peg at one corner of a square shaped grass field of side 15m by means of a 5 m long rope. Find the area of that part of the field in which the horse can graze.**

*Sol:*




Side of the square field = 15m

length of the rope = radius of sector = 5m

sector angle θ = 90o

Area of that part of the field in which the horse can graze

$= \text{Area of sector} = \frac{0}{360} \times \pi r^2$

$= \frac{90}{360} \times \pi \times 5 \times 5 = \frac{25\pi}{4} sq.m$

2. **Find the area of the shaded region in figure, if ABCD, is a square of side 7 cm and APD and BPC are semi circles *(use π = 22/7)***

*Sol:*




Area of the square ABCD = 7× 7 = 49 cm²

radius of the circle r $= \frac{7}{2} cm$

Area of 2 semi circles =

$= 2 \times \frac{\pi r^2}{2} = \pi r^2 = \frac{22}{7} \times \frac{7}{2} \times \frac{7}{2} = 38.5 cm^2$

Area of shaded region = area of square– area of 2 semi circles

= 49 – 38.5 = 10.5 cm²

3. **An umbrella has 8 ribs which are equally spaced. Assuming umbrella to be a flat circle of radius 45 cm. Find the area between the two consecutive ribs of the umbrella**

*Sol:*



radius of the circle r = 45cm

Area between the two consecutive ribs

= area of the sector

Angle made by two consecutive ribs at the centre $= \frac{360}{8} = 45°$

θ = 45°

Area between the two consecutive ribs

= Area of sector

$= \frac{\theta}{360} \times \pi r^2$

$= \frac{45}{360} \pi \times 45 \times 45 = \frac{225}{8} \pi \ sq.cm$

4. **A brooch is made with silver wire in the form of a circle with diameter 35mm. The wire is also used in making 5 diameters which divide the circle into 10 equal sectors as shown in figure. Find**
**i) the total length of the silver wire required**
**ii) the area of each sector of the brooch**

*Sol:*



Given diameter of circle (d) = 35mm

$\text{radius of the circle} = \frac{35}{2} mm$

i) The total length of the silver wire required

= circumference of a circle + length of 5 diameters

= 2πr + 5 × d

$= 2 \times \frac{22}{7} \times \frac{35}{2} + 5 \times 35$

= 110 + 175 = 285 mm

ii) The circle is divided in to 10 equal sectors

Area of each sector

$= \frac{1}{10} \times \text{area of circle} = \frac{1}{10} \times \pi r^2$

$= \frac{1}{10} \times \pi \times \frac{35}{2} \times \frac{35}{2}$

$= \frac{1}{10} \times \frac{22}{7} \times \frac{35}{2} \times \frac{35}{2} = \frac{385}{4} mm^2$

5. **A chord of a circle of radius 15cm subtends an angle of 60° at the centre. Find the areas of the corresponding minor, major segments of the circle.**
(Use π = 3.14, √3 = 1.73)

*Sol:*




Radius of circle r = 15cm, θ = 60°

Area of the minor sector

$= \frac{\theta}{360°} \times \pi r^2 = \frac{60}{360} \times \frac{22}{7} \times 15^2 = 117.75 cm^2$

Area of ΔAOB

Draw OM ⊥ AB

In right triangles OMA, OMB

OA = OB (∵ Radii of the same circle are equal

OM = OM (∵ Common side)

∴ ΔOMA ≅ ΔOMB

(R.H.S. Congruence criterion)

∴ AM = BM

AM = BM = also $\angle AOM = \angle BOM$

$\angle AOM = \angle BOM = \frac{1}{2} \angle AOB = \frac{1}{2} \times 60° = 30°$

Continued on next page..

$\therefore$ In right triangle OMA

$\cos 30° = \frac{OM}{OA} \Rightarrow \frac{\sqrt{3}}{2} = \frac{OM}{15}$

$\Rightarrow OM = \frac{15\sqrt{3}}{2}$ cm

$\sin 30° = \frac{AM}{OA} \Rightarrow \frac{1}{2} = \frac{AM}{15} \Rightarrow AM = \frac{15}{2}$ cm

$AB = 2AM = 2 \times \frac{15}{2} = 15$cm

$\therefore$ Area of $\Delta AOB$

$= \frac{1}{2} \times AB \times OM = \frac{1}{2} \times 15 \times \frac{15\sqrt{3}}{2}$

$= \frac{225}{4} \times 1.73 = 97.31 cm^2$

$\therefore$ Area of the corresponding minor segment of the circle

= Area of the minor sector – Area of $\Delta AOB$

$= 117.75 - 97.31 = 20.44\ cm^2$

Area of the corresponding major segment of the circle

$= \pi r^2$ – Area of minor segment

$= 3.14 \times 15 \times 15 - 20.44 = 686.06\ cm^2$

6. **A chord of a circle of radius 10cm subtends a right angle at the centre. Find the area of the corresponding** (use $\pi = 3.14$ )

i) minor segment ii) major segment

*Sol:* AB is the chord that subtends a right angle at the centre




Sector angle $\theta = 90°$

radius of the circle = 10 cm

Area of the sector

$= \frac{\theta}{360} \times \pi r^2 = \frac{90}{360} \times 3.14 \times 10 \times 10 = 78.5\, cm^2$

Area of triangle $\Delta OAB$ = ½ × base × height

= ½ × 10 × 10 = 50 $cm^2$

Area of minor segment = Area of sector – Area of $\Delta OAB$ =78.5 – 50 = 28.5 $cm^2$

Area of major segment = Area of circle – area of minor segment

$= \pi r^2 - 28.5$

$= 3.14 \times 10 \times 10 - 28.5 = 285.5\ cm^2$

7. **A round table top has six equal designs shown in figure. If the radius of the table top is 14 cm. find the cost of making the designs with paint at the rate of Rs. 5 per $cm^2$ (use $\sqrt{3} = 1.732$)**

*Sol:*




Each side of regular hexagon = 14 cm

Area of circle $= \pi r^2 = \frac{22}{7} \times 14 \times 14$

$= 616\ cm^2 \rightarrow (1)$

Area of regular hexagon

$= 6 \times \frac{\sqrt{3}}{4} a^2 = 6 \times \frac{\sqrt{3}}{4} \times 14 \times 14$ (cancelled: $\frac{\sqrt{3}}{2} \times 7 \times 7$)

$= 294\sqrt{3} = 294 \times 1.732$

$= 509.2\ cm^2 \rightarrow (2)$

From (1), (2)

Area of six designs = Area of circle – area of regular hexagon

$= 616 - 509.2 = 106.79\ cm^2$

Cost of painting the design at the rate of Rs. 5 per $cm^2$

$= 106.79 \times 5$ = Rs. 533.95

## CIRCLES

### 4 MARKS QUESTIONS

1. **Two tangents AP, AQ are drawn to a circle with centre O from an external point A. If $\angle PAQ = 80°$ then Find $\angle OPQ, \angle OQP$**

*Sol:* Given that $\angle PAQ = 80°$




AP = AQ

($\because$ The lengths of the tangents drawn from an external point to a circle are equal)

$\Delta APQ$ is an isosceles triangle

i.e. $\angle APQ = \angle AQP$ .......... (1)

also $\angle APQ + \angle AQP + \angle PAQ = 180°$

$\angle APQ + \angle APQ + 80° = 180°$ ($\because$ from 1)

$\Rightarrow \angle APQ = 50°$ .......... (2)

i.e. $OP \perp AP$

$\angle OPA = 90°$

$\Rightarrow \angle OPQ + \angle APQ = 90°$

$\angle OPQ + 50° = 90°$ ($\because$ from 2)

$\angle OPQ = 40°$

similarly we can prove that

$\angle OQP = 40'$

2. **In the figure, a circle touches all the four sides of a quadrilateral ABCD with AB= 6cm, BC=7cm CD= 4cm. Find AD.**

*Sol:* Given that AB = 6cm, BC = 7cm CD= 4cm.




Since tangents drawn from an exterior point to a circle are equal in length.

$\therefore$ AP = AS, BP = BQ,

CR= CQ, DR= DS Adding

(AP+BP) + (CR+DR) = AS+BQ+CQ+DS

AB + CD = (AS+DS)+(BQ+CQ)

AB + CD = AD+ BC

6+4 = AD+7 ($\because$ Given)

AD = 3cm.

3. **Two concentric circles are of radii 13cm, 12cm. Find the length of the chord of the larger circle which touches the smaller circle.**

*Sol:* Let 'O' be the centre of the concentric circles of radii 13cm, 12cm respectively. Let AB be a chord of the larger circle which touches the small circle at P. Then AP = PB, $OP \perp AB$




Applying Pythagoras Theorem in $\Delta OPA$, we have

$OA^2 = OP^2 + AP^2$

$\Rightarrow 13^2 = 12^2 + AP^2$

$\Rightarrow AP = \sqrt{13^2 - 12^2} = 5$cm

$\therefore$ AB=2AP = 2×5=10cm.

4. **Prove that the parallelogram circumscribing a circle is a rhombus.**

*Sol:* Given a circle with centre 'O'

A parallelogram ABCD, circumscribing the given circle

Let P, Q, R, S be the points of contact

we know that tangents drawn from an internal point to a circle are equal




$\therefore$ AP = AS $\rightarrow$ (1)

BP = AQ $\rightarrow$ (2)

CR = CQ $\rightarrow$ (3)

DR = DS $\rightarrow$ (4)

Adding (1), (2), (3), (4) we get

AP + BP + CR + DR = AS + BQ+CQ + DS

(AP + BP) + (CR + DR) = (AS + DS) + (BQ + CQ)

AB + CD = AD + BC

AB + AB = AD + AD

(... In a parallelogram opposite sides are equal)

2AB = 2AD

AB = AD

Hence AB = AD = BC = CD

$\therefore$ ABCD is a rhombus

**Y. Vanamraj**
Subject Expert
Kurnool

## Daily Quiz

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. **Country with unitary form of government:**
   A. Belgium
   B. Sri Lanka
   C. Pakistan
   D. Nigeria
   C. USA
   D. India

2. **Example of 'holding together' federations.**
   A. India
   B. USA
   C. Switzerland
   D. Sri Lanka.

3. **Example of 'coming together' federations.**
   A. Spain B. Belgium
   C. USA
   D. India

4. **Union List:**
   A. Banking
   B. Foreign Affairs
   C. Defence
   D. All the above

5. **Identify the wrongly matched pair:**
   A. Union List: Communications
   B. State List: Police
   C. Concurrent List: Adoption
   D. State List: Currency

● పురస్కారం

**‘పిల్లలందరూ ఆర్టిస్ట్‌లే. ఆర్టిస్ట్‌లందరూ పిల్లలే’ అనే మాట ఉంది. రూబుల్ నాగి ప్రసిద్ధ మ్యూరల్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు. పిల్లల మనసు చిత్రం తెలిసిన మనసెరిగిన మహిళ. ‘రూబుల్ నాగి ఫౌండేషన్’ ద్వారా దేశవ్యాప్తంగా వందలాది మంది పేదింటి పిల్లలకు విద్య అందిస్తోంది. తన కృషికి గుర్తింపుగా ప్రతిష్ఠాత్మకమైన ‘గ్లోబల్ టీచర్ ప్రైజ్-2026’ అందుకుంది. ‘గ్లోబల్ టీచర్ ప్రైజ్’ అనేది యునెస్కో సహకారంతో యూకేలోని వర్కీ ఫౌండేషన్ ఇచ్చే వన్ మిలియన్ డాలర్‌ల అవార్డ్...**

‘రూబుల్ నాగి విద్యావేత్త. అణగారిన వర్గాల పిల్లలకు అక్షరాన్ని చేరువ చేసిన మార్గదర్శి’ అని ‘గ్లోబల్ టీచర్ ప్రైజ్’ అవార్డు కమిటీ అభివర్ణించింది. 130 దేశాల నుండి వచ్చిన 5,000 నామినేషన్‌ల నుండి నాగిని అవార్డు కోసం ఎంపిక చేశారు. జమ్మూకశ్మీర్‌లో పుట్టిన నాగి రాజకీయ శాస్త్రంలో అండర్ గ్రాడ్యుయేషన్ చేసింది. తరువాత లండన్‌లోని స్లేడ్ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో చదువుకుంది. సోథెబీస్ లండన్‌లో యూరోపియన్ ఆర్ట్‌ను అభ్యసించింది.

# కథల కళల బండిలో బడిబాటకు...

చదువు పూర్తయిన తరువాత ‘న్యూ డిజైన్ స్టూడియో’ ప్రారంభించి ఆర్టిస్ట్‌గా మంచి పేరు తెచ్చుకుంది. 800 మ్యూరల్స్ వేసింది. 150పైగా ఆర్ట్ ఎగ్జిబిషన్‌లు నిర్వహించింది. రాష్ట్రపతి భవన్ మ్యూజియంలో నాగి కళాకృతులను ప్రదర్శించారు. వీటిని రాష్ట్రపతి స్వయంగా ఎంపిక చేయడం విశేషం.

### కళ పేదల కోసం

‘కళ కళ కోసమే’ అనేది ఒక వాదం. ‘కళ ప్రజల కోసం’ అనేది మరో వాదం. నాగి రెండో మార్గాన్ని ఎంచుకుంది. ఆర్టిస్ట్‌గా ఏకాంత దీవిలో, ఊహల మధ్య మాత్రమే ఉండిపోలేదు ఆమె. సామాన్య ప్రజల మధ్యకు వచ్చింది. ‘సమాజం కోసం ఏం చేయగలను?’ అని ఆలోచించింది. తన దగ్గర ‘కళ’ అనే శక్తి ఉంది. ఆ శక్తిని ఉపయోగించి చదువుకు దూరం అయిన పేద పిల్లలకు చదువును దగ్గర చేయాలని నిర్ణయించుకుంది.

### లెర్నింగ్ సెంటర్‌లతో...

దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాలలో, ఎన్నో గ్రామాల్లో 800 లెర్నింగ్ సెంటర్‌లను ప్రారంభించింది. ‘కళ’ అనే మాధ్యమంతో వందలాది మంది పేద పిల్లలకు చదువుకునే అవకాశం కల్పించింది. ఈ విద్యాకేంద్రాలకు ముందు పిల్లలెవరూ బడి ముఖం చూడలేదు. అక్షరం ముక్క రాదు. అలాంటి పిల్లలు కూడా లెర్నింగ్ సెంటర్‌లో చేరిన తరువాత చదువులో అద్భుత ప్రతిభ చూపుతున్నారు. పెద్ద స్కూల్స్‌లో చదివేవారితో సమానంగా పోటీ పడుతున్నారు.

లెర్నింగ్ సెంటర్‌లు ప్రారంభించడానికి ముందు ‘పిల్లలు బడికి ఎందుకు దూరం అవుతున్నారు?’ అనే కోణంలో అధ్యయనం చేసింది నాగి. పేదరికం, ఇంటిపనులు, పొలం పనులు, బాల కార్మిక వ్యవస్థ... ఇలా ఎన్నో కారణాలు కనిపించాయి. ఈ కారణాలను అడ్డంకులుగా భావించలేదు. ప్రత్యామ్నాయ మార్గాలు, స్ఫూర్తిదాయకమైన మాటలతో ఎంతోమంది పేద పిల్లలు బడి బాట పట్టేలా చేసింది. విద్యారంగంలో నాగి చేసిన రెండు దశాబ్దాల కృషికి గుర్తింపుగా ‘గ్లోబల్ టీచర్ ప్రైజ్’ దక్కింది.

### సవాళ్లు ఉన్నాసరే...

మురికివాడల్లో మేము గోడలపై పెయింటింగ్ వేస్తున్నప్పుడు పిల్లలు గుమిగూడేవారు. ‘మీలో ఎవరికైనా కథ వినాలని ఉందా?’ అని అడిగితే ‘నేను వింటాను’ అంటూ అందరూ ఉత్సాహంగా స్పందించేవారు. అలా కథలు, బొమ్మల ద్వారా వారు బడిలోకి అడుగుపెట్టే ప్రయత్నం చేశాం. మా ప్రయత్నం విజయవంతం అయింది. ఆర్ట్-బేస్డ్ లెర్నింగ్ ప్రక్రియ ద్వారా పిల్లలు పాఠాలను సులభంగా అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాం. నాలుగు గోడల మధ్యే పాఠాలు చెప్పాలనుకోలేదు. ఆసక్తిగా చెబితే పిల్లలు ఆరుబయట కూర్చొనైనా వింటారు. రెండు మూడు రోజులు లెర్నింగ్ సెంటర్‌కు వచ్చిన విద్యార్థి మరుసటి రోజు రాకపోతే మా వాలెంటీర్‌లు ఆ విద్యార్థి ఇంటికి వెళతారు. కారణం ఏమిటో తెలుసుకుంటారు. ఆ విద్యార్థి రోజూ స్కూల్‌కు వచ్చేలా చేస్తారు. లెర్నింగ్ సెంటర్‌ల నిర్వహణ అనేది సులువైన విషయమేమీ కాదు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ వాటిని నిర్వహిస్తున్నాం.

– రూబుల్ నాగి

### పిల్లలతో కలిసిపోయి...

రూబుల్ నాగి దేశమంతటా విస్తృతంగా ప్రయాణిస్తుంటుంది. విద్యాకేంద్రాలలో పిల్లలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటుంది. ఆరువందల మందికి పైగా స్వచ్ఛంద సేవకులు ఆమె సైన్యం. విద్యాకేంద్రాల ద్వారా ఎంతోమంది ఉపాధ్యాయులకు ఉపాధి కల్పిస్తోంది.

### ఆ మాటే మంత్రంగా...

కొన్ని సంవత్సరాల క్రితం ముంబైలోని నాగి ఆర్ట్ స్టూడియోకు దగ్గరలోని మురికివాడ నుంచి ఒక పిల్లాడు వచ్చి ఆర్ట్ వర్క్స్‌ను ఆసక్తిగా చూస్తున్నాడు. ‘ఏ క్లాసు చదువుతున్నావు?’ అని అడిగింది నాగి. ‘చదవడం లేదు’ అన్నాడు. ‘ఎందుకు?’ అని అడిగితే ‘మా దగ్గర డబ్బులు లేవు’ అన్నాడు. ఆ మాట నాగిని బాగా ఆలోచించేలా చేసింది. స్టూడియో అనే నాలుగు గోడలకే పరిమితం కావద్దు అని నిర్ణయించుకుంది. మరుసటి రోజే మురికి వాడకు వెళ్లి అక్కడి పరిస్థితులను తెలుసుకుంది. తన ఆర్ట్‌తో మురికివాడలలోని గోడలను అందంగా కనిపించేలా చేసింది. రెండో అడుగుగా లెర్నింగ్ సెంటర్‌లను ప్రారంభించింది. ‘క్లాస్‌రూమ్‌లో మాత్రమే పాఠాలు’ అని కాకుండా చెట్ల కింద, ప్రకృతి మధ్య పిల్లలకు పాఠాలు చెబుతున్నారు.

‘విద్యా కార్యక్రమాలు మరింతగా విస్తరించడానికి, నైపుణ్య ఆధారిత, డిజిటల్ అభ్యాస కార్యక్రమాలపై దృష్టి పెట్టడానికి ఈ ప్రైజ్‌మనీ వినియోగిస్తాను’ అని చెప్పింది రూబుల్ నాగి.

● వీకెండ్ విశేషం

**47 సంవత్సరాల తర్వాత కమల్, రజనీ కలిసి నటిస్తున్నారు. ఈ ఇద్దరు తమిళ నటులు తెలుగువారికి ప్రీతిపాత్రులు. తెలుగు కుటుంబాల గుండెల్లో పాగా వేసిన సూపర్‌స్టార్లు. ఈ ఇద్దరూ కలిసి నటిస్తున్నారంటే తెలుగువారికి ఇద్దరి కథలెన్నో గుర్తుకు వస్తాయి. ఒక నోస్టాల్జియా...**

# మనసు పిలిచింది

47 సంవత్సరాల తర్వాత రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి నటిస్తున్నారు. ‘జైలర్’ ఫేమ్ నెల్సన్ డైరెక్టర్. దాని గ్లింప్స్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా తమిళ, తెలుగు, భారతీయ ప్రేక్షకులను ఉర్రూతలూపుతోంది. నెల్సన్ వారిద్దరి మధ్య పోటీని అలాగే ఉంచుతూ కమలహాసన్‌కు సీనియారిటీ ఇస్తూ తీసిన ‘కెహెచ్ అండ్ ఆర్‌కె’ స్పెషల్ గ్లింప్స్ అభిమానులను ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. తమిళంలోనే ఈ సినిమా తీస్తున్నా తెలుగువారికి స్ట్రయిట్ పిక్చర్‌తో సమానం. ఎందుకంటే వాళ్లిద్దరూ తెలుగువారికీ సూపర్‌స్టార్లే కదా.

●●●

తెలుగువారికి రామారావు, నాగేశ్వరరావు ఎలా ఇష్టమో తమిళంలో ఎం.జి.ఆర్, శివాజీ గణేశన్ కూడా అలాగే ఇష్టం. ఎం.జి.ఆర్ తెలుగు ప్రేక్షకులకు నేరుగా తెలియకపోయినా డబ్బింగ్ సినిమాల ద్వారా తెలుసు. అలాగే తెలుగువారికి కృష్ణ, శోభన్‌బాబు ఎలా ఇష్టమో రజనీకాంత్, కమలహాసన్ కూడా అంతే ఇష్టం. వీరిద్దరూ తెలుగువారితో పాటే తమ కెరీర్‌ను కొనసాగించారు. తెలుగువారు తమను మరువకుండా చూశారు. వారికి అలా కలిసొచ్చింది.

‘అంతులేని కథ’ (1974)లో ఇద్దరూ యుక్త వయసులో తొలిసారి తెలుగు తెర మీద కనిపించినా ఆ తర్వాత రకరకాల దారుల్లో తెలుగువారికి దగ్గరవుతూ వచ్చారు. కమలహాసన్ ‘మరో చరిత్ర’తో సూపర్‌హిట్ కొట్టి తెలుగులో ఎస్టాబ్లిష్ అయిపోయాడు. అయితే రజనీకాంత్ ‘చిలకమ్మ చెప్పింది’, ‘అన్నదమ్ముల సవాల్’ చేసినా సరైన దగ్గరితనం ‘వయసు పిలిచింది’ (1978)తోనే వచ్చింది. కమల్, రజనీ కలిసి నటించిన ఈ సినిమా తెలుగునాట మహిళా ప్రేక్షకులు రజనీకాంత్‌ను అభిమానించేలా చేసింది. అతని చిక్‌లెట్ మేనరిజం యూత్‌కు నచ్చింది. ఆ రోజుల్లో రజనీ పుణ్యమా అని అందరూ చిక్‌లెట్‌లు తినడమే. మేడ మెట్లు ‘అలా కూడా ఎక్కుతారా’ అని రజనీని చూసి నోరెళ్లబెట్టారు. స్టయిల్‌ను తెలుగువారికీ రజనీయే పరిచయం చేశాడు. ఆ తర్వాత ‘సొమ్మొకడిది సోకొకడిది’, ‘ఆకలి రాజ్యం’ తదితర సినిమాలతో కమల్– ‘టైగర్’, ‘రామ్ రాబర్ట్ రహీం’ సినిమాలతో రజనీ తెలుగు థియేటర్లలో ఆడారు. ఈలోపు వీరి డబ్బింగ్ సినిమాలు వచ్చి పోతూ వీరినీ తెలుగు హీరోలుగా వుంచాయి.

‘సాగర సంగమం’ కమల్ హాసన్‌కు తెలుగులో శాశ్వత స్థానం సంపాదించి పెట్టింది. ఈ బంగారానికి ‘స్వాతిముత్యం’ తావి మాత్రమే. ఈ సమయంలో రజనీ తెలుగుకు కొంత ఎడంగా ఉన్నా ఒక్కసారిగా ‘ముత్తు’ ఆ తర్వాత ‘బాషా’ సినిమాలతో ‘నేను ఒక్క సినిమా తీస్తే వంద సినిమాలు తీసినట్టే’ అన్నట్టుగా సూపర్ హిట్ కొట్టారు. ‘అందమైన అనుభవం’, ‘అల్లావుద్దీన్ అద్భుత దీపం’ (1979) తర్వాత కలిసి నటించడం మానుకున్న కమల్, రజనీ తమ స్టార్‌డమ్, అభిమానుల ఘర్షణల వల్ల ఎడాన్ని కొనసాగిస్తూనే వచ్చారు. నేడు రజనీ 75కు, కమల్ 71కి చేరుకున్నా ప్రేక్షకులు వారిని సూపర్ స్టార్లుగానే తప్ప క్యారెక్టర్ ఆర్టిస్టులుగా చూడ నిరాకరిస్తున్నారు.

●●●

కాలం మనుషుల్ని దగ్గర చేస్తుంది తప్పదు. ఇన్నాళ్ల తర్వాత ఇద్దరూ ఒకేసారి పక్క పక్కన తెర మీద కనిపించబోతున్నారు. నెల్సన్ దర్శకుడు కాబట్టి కామెడీ కూడా ఉంటుంది. ఇద్దరూ కామెడీ చేయడంలో మేటి కదా. ఈ వంకన ఈ రోజు నుంచే సినీ ప్రేక్షకులు వీరి సినిమా కోసం ఎదురు చూడటం మొదలుపెడతారు.

ఏ సంక్రాంతికో, దీపావళికో ఈ డబుల్ ధమాకా దద్దరిల్లనుంది.

## హెల్త్

డాక్టర్ ప్రత్యూష
సీనియర్ కన్సల్టెంట్
డెంటల్ & కాస్మెటిక్ సర్జన్

**ఎప్పుడైనా మీ పంటిచిగురు దగ్గర తెల్లగా... చిన్న ఉండలాంటి సంచిలో కాస్త చీము నిండినట్టుగా చిన్న తిత్తి మాదిరిగా కనిపించిందా? కొద్దిగా వాచినట్టుగా, నొప్పిగా, బాధగా ఏదో చిగుర్లకు వచ్చిన సమస్యగా అనిపించిందా? దాన్ని ‘డెంటల్ యాబ్సెస్’ అంటారు. అంటే నోటి పుండు. ఒక్కసారి అది బాగా పొడుస్తున్నట్టుగా తీవ్రమైన నొప్పి రావచ్చు. జ్వరం కూడా కనిపించవచ్చు. కారణం అదో బ్యాక్టీరియల్ సమస్య. ఈ డెంటల్ యాబ్సెస్ అంటే ఏమిటీ, అదెందుకు వస్తుంది, చికిత్స ఏమిటన్న అనేక విషయాలను తెలుసుకుందాం...**

● డెంటల్ యాబ్సెస్!

# చిగురుబాధ పంటిబిగువున

పంటి చిగురుకు ఏదైనా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వచ్చి దాన్నిండా చీము చేరడం వల్ల వచ్చే సమస్యే ‘పంటి యాబ్సెస్’. నిజానికి పంటిచిగురు దగ్గర చీము చేరడం వల్ల ఈ సమస్య వస్తుంది. ఏదైనా ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు దాన్ని ఎదుర్కోడానికి తెల్ల రక్తకణాలు రంగంలోకి దిగడం తెలిసిందే. ఇలా యుద్ధానికి సన్నద్ధమైన ఈ తెల్లరక్తకణాలు... బ్యాక్టీరియాతో జరిగిన పోరాటంలో నశించాక... ఆ తెల్లరక్తకణాల తాలూకు మృతకణాలన్నీ చీము రూపంలో అక్కడ ఓ తిత్తి (పాకెట్)లాగా ఉండిపోతాయి. దాంతో నోరు తెరచి చూసుకున్నప్పుడు ఓ తెల్లటి చీము ఉండ కనిపిస్తుంది.

### తగ్గినట్టు ఉన్నా ఉపేక్షించడం సరికాదు...

పంటి చిగురు దగ్గర కనిపించిన ఆ ఇన్ఫెక్షన్ చిగురుకు పాకే అవకాశముంది. అంతేకాదు... అది పంటిని వదులు చేసేందుకూ ఛాన్స్ ఉంది. ఒక్కోసారి ఆ గడ్డ చిదిమినట్లవుతుంది. ఇది జరిగినప్పుడు నొప్పి కాస్తా అకస్మాత్తుగా చేత్తో తీసేసినట్లు అవుతుంది. మొదట ఉన్న తీవ్రమైన నొప్పి అకస్మాత్తుగా లేకుండా పోయి, నొప్పి లేదంటే సమస్య తగ్గిపోయిందని కాదు. సాధారణంగా డెంటల్ యాబ్సెస్ అన్నది దానంతట తగ్గిపోవడం కాస్త అరుదే. అందుకే అలా పంటి చిరుగు ప్రాంతంలో తెల్లటి చీము ఉండ కనిపించిందంటే తప్పక చికిత్స తీసుకోవడం అవసరం.

### ఇతర అవయవాలకూ పాకవచ్చు

డెంటల్ యాబ్సెస్‌కు తగిన చికిత్స తీసుకోకపోవడం వల్ల ఒక్కోసారి ఆ సూక్ష్మజీవులు రక్తప్రవాహంలో కలిసి ఇతరచోట్లకూ పాకే అవకాశముంది. ఒకవేళ ఇన్ఫెక్షన్ దవడకూ, తలకూ, మెడకు కూడా పాకితే ఆ ప్రాంతాల్లోనూ తీవ్రమైన నొప్పి రావచ్చు. ఒక్కోసారి భరించలేనంత నొప్పిగా కూడా ఉండవచ్చు.

### చికిత్స

పంటి యాబ్సెస్‌కు డాక్టర్లు సాధారణ యాంటీబయాటిక్స్‌తో చికిత్స అందిస్తారు. మరీ అవసరమైన వారికి ఆ చీముపాకెట్‌ను తొలగించడంతో పాటు రూట్‌కెనాల్ అవసరం పడవచ్చు.





### లక్షణాలు

సాధారణంగా నోట్లో పేరుకుపోయే బ్యాక్టీరియా సంఖ్య చాలా ఎక్కువ. దీన్నే ఓరల్ బ్యాక్టీరియా, ఒరో-ఫ్యారింజియల్ బ్యాక్టీరియా అంటారు. వీటిలో చాలావరకు నిరపాయకరమైనవే ఎక్కువ. అయితే హానికరమైన బ్యాక్టీరియాతో ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు నోరు బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదంచేసే భాగం అయినందున అవి వేగంగా పెరుగుతాయి. పలువరసలో ఏదైనా భాగం దెబ్బతిని ఉంటే అక్కడ బ్యాక్టీరియా విస్తరించేందుకు అవకాశాలు మరింతగా పెరుగుతాయి. దాంతో చీముగడ్డ (పస్ పాకెట్) ఏర్పడటంతో మరికొన్ని లక్షణాలూ కనిపిస్తుంటాయి. అవి... ● మాటిమాటికీ పొడిచినట్లుగా తీవ్రమైన నొప్పి ● చల్లటి లేదా వేడి ప్రదార్థాలు తీసుకున్నప్పుడు జిల్లుమనడం. ● ఏదైనా వస్తువు నమలగానే పొడుచుకువచ్చినట్టుగా నొప్పి కలగడం. ● గొంతులోని గ్రంథులు వాచడం. ● నోటిలో దుర్వాసన వస్తున్న భావన లేదా దుర్వాసన రావడం. ● ఏదైనా తినేపదార్థం నోట్లోకి తీసుకుంటే దాని రుచి మారినట్లు అనిపించడం. (ఇలా అనిపిస్తుందంటే అది చీముగడ్డ పగిలినందుకు సూచన. అయితే అప్పటికీ ఇన్ఫెక్షన్ మాత్రం శరీరంలోనే ఉంటుంది. కాబట్టి అది శరీరంలోని ఇతర ప్రాంతాలకు పాకే అవకాశమున్నందున... అలా జరగడం మరింత ప్రమాదానికి దారితీసే ముప్పున్నందున... తప్పనిసరిగా డెంటల్ డాక్టర్‌ను కలిసి తగిన సూచనలూ, చికిత్స తీసుకోవాలి.

### నివారణ

● ప్రతిరోజూ క్రమంతప్పకుండా ఉదయం, రాత్రి బ్రషింగ్ చేసుకోవడం. ● బ్రషింగ్ కోసం మృదువైన బ్రిజిల్స్ ఉన్న టూత్‌బ్రష్‌నే వాడటం. ● పైన చిగుళ్లూ, పళ్లూ కలిసే చోటి నుంచి కింద మళ్లీ చిగుళ్లూ, పళ్లూ కలిసే చోటు వరకు గుండ్రంగా బ్రష్ చేసుకోవడం. ● పంటికి బయటివైపే కాకుండా లోపలి వైపునా బ్రష్ చేసుకోవడంతో పాటు నమిలే ప్రదేశాలల్లో... అంటే పంటిపైన వెడల్పుగా ఉంటే ప్రాంతంలోనూ చక్కగా బ్రష్ చేసుకోవడం. ● బ్రషింగ్ టైమ్ రెండు లేదా మూడు నిమిషాలకు మించకుండా చూసుకోవడం. ● నాలుకపైనున్న బక్టీరియాను తొలగించుకోడానికి కనీసం 30 సెకన్ల పాటు స్క్రబ్ చేసుకోవడం. ● చిగుర్ల ఆరోగ్యం కోసం బ్రషింగ్ తర్వాత చేత్తో చిగుళ్లపై మృదువుగా మసాజ్ చేసుకోవడం. ● ప్రతి ఆర్నెల్లకోసారి క్రమంతప్పకుండా దంత పరీక్షలు చేయించుకోవడం.

# పిల్లల్లో ‘డబ్ల్యూ’ సిట్టింగ్‌ను ప్రోత్సహించవద్దు!

ఏఐ చిత్రం

**పిల్లలు తమ కాళ్లను ఇంగ్లిషు అక్షరం ‘డబ్ల్యూ’ ఆకృతిలో ఉంచి కూర్చోవడం వాళ్ల కీళ్ల ఆరోగ్యానికీ, కండరాలకూ అంత మంచిది కాదంటూ సూచిస్తున్నారు పిల్లల డాక్టర్లు. పిల్లలు మోకాళ్లను ముందు పెట్టి... మిగతా కాళ్ల భాగాన్ని వెనకకు నెట్టి ఉంచడంతో చూడ్డానికి ఆ భంగిమ ‘డబ్ల్యూ’ లాగా ఉంటుంది కాబట్టి దాన్ని డబ్ల్యూ సిట్టింగ్ అంటారు. పిల్లలు ఈ భంగిమలో కూర్చోడానికి అలవాటైతే దాని వల్ల కలిగే అనేక అనర్థాలేమిటన్నది తెలుసుకుందాం...**

డా. శివనారాయణ రెడ్డి వెన్నపూస
సీనియర్ నియోనేటాలజిస్ట్ & పీడియాట్రీషియన్

కూర్చునే వయసుకు వచ్చాక చిన్నారులు నేల మీద డబ్ల్యూ ఆకృతిలో కాళ్లుంచేలా కూర్చుండిపోయే భంగిమను ‘రివర్స్ టైలరింగ్ సిట్టింగ్’ అనీ లేదా ‘ఫ్రాగ్ సిట్టింగ్’ అని కూడా అంటారు. ఇలా క్యూట్‌గా కనిపించేలా మోకాళ్లను ముందువైపునకూ, అరికాళ్లు రెండూ వెనక్కు ఉంచుతూ కూర్చుండిపోవడం వల్ల ముమ్ముందు అనేక సమస్యలొస్తాయంటూ పేర్కొంటున్నారు.

### డబ్ల్యూ సిట్టింగ్‌తో అనర్థాలివే...

● ఇలా కూర్చున్నప్పుడు తొడ ఎముక (ఫీమర్)తో పాటు, మోకాలి కిందివైపున ఉండే ప్రధాన ఎముక ‘టిబియా’పై ఒత్తిడి పడటం వల్ల చిన్నారుల పాదాలు ఉండాల్సినట్లుగా కాకుండా లోపలివైపునకు తిరగడం (ఇన్ టోయింగ్) జరగవచ్చు.

● ఇలాగే కూర్చుండిపోవడం అలవాట్లయ్యాక వాళ్ల కాళ్ల కదలికలు... కదలాల్సినంతగా కాకుండా కాస్త పరిమితంగా కదిలే అవకాశముంది. ఆ తర్వాత వీళ్లు బాసిపట్లు (సక్లంముక్లం) వేసినట్లుగా కూర్చోవడమూ కష్టమవుతుంది.









● **కండరాలు బలహీనపడటం :** ఈ డబ్ల్యూ సిట్టింగ్‌లో దీర్ఘకాలం కూర్చుండే వారి కాలి కండరాలు బలహీనంగా మారే అవకాశమూ ఉంటుంది.

● **బాలెన్స్ తప్పడం, మైల్‌స్టోన్స్ ఆలస్యం కావడం :** కండరాలు బలహీనం కావడంతో నిలబడినప్పుడు వారు బ్యాలెన్స్ సరిగ్గా నిలపలేకపోవడం వంటి అనర్థాలూ ఉండవచ్చు. దీనివల్ల వారి వయసుకు తగ్గట్లుగా చోటుచేసుకోవాల్సిన క్రమబద్ధమైన అభివృద్ధి (డెవలప్‌మెంటల్ మైల్‌స్టోన్స్) ఆలస్యం కావచ్చు.

● **మోకాళ్లు, కీళ్ల నొప్పులు :** డబ్ల్యూ సిట్టింగ్స్ బాగా అలవాటైన పిల్లల్లో మోకాళ్ల, కీళ్ల నొప్పులు చాలా త్వరగా వచ్చే అవకాశం ఉంది. అలాగే ఆర్థ్రైటిస్ సమస్య కూడా వచ్చే అవకాశాలు ఎక్కువ.

● **పోష్చర్ సరిగా లేకపోవడం :** ఈ పిల్లల్లో భవిష్యత్తులో పాదాలు లోపలివైపునకు తిరిగే ‘ఇన్ టోయింగ్’తో పాటు వెన్ను సరైన భంగిమలో లేకపోవడంతో వాళ్ల దేహం పోష్చర్‌లో కూడా మార్పులు వచ్చే అవకాశముంది.

క్రాస్ లెగ్‌డ్ సిట్టింగ్

లెగ్స్ స్ట్రెయిట్ సిట్టింగ్

సైడ్ సిట్టింగ్

### సరిదిద్దడమిలా...

● **బాసిపట్లు వేసినట్లుగా (సక్లం ముక్లం) కూర్చోబెట్టడం :** దీన్నే ఇంగ్లిష్‌లో క్రిస్‌క్రాస్ సిట్టింగ్ అని కూడా అంటారు. డబ్ల్యూ సిట్టింగ్‌లో ఉండే పిల్లలను ఆ భంగిమలో బదులు క్రిస్ క్రాస్ భంగిమలో కూర్చుబెడుతూ... క్రమంగా డబ్ల్యూ సిట్టింగ్‌కు దూరం చేయడం.

● **కాళ్లు రెండూ సాచినట్లుగా (లాంగ్ సిట్టింగ్) కూర్చోబెట్టడం :** చిన్నారులు కాళ్లను డబ్ల్యూ ఆకృతిలో ముడిచి ఉన్నప్పుడు వాళ్లను రెండు కాళ్లూ సాచినట్లుగా లాంగ్ సిట్టింగ్‌లో కూర్చోబెట్టడం.

● డబ్ల్యూ సిట్టింగ్ భంగిమలో కాకుండా కరెక్ట్ పోష్చర్‌లో కూర్చుండేలా సైడ్ సిట్టింగ్‌లాంటివీ ప్రోత్సహించడం.

● డబ్ల్యూ సిట్టింగ్‌కు బదులు ఇతరత్రా పోష్చర్లలో కూర్చున్నప్పుడు వాళ్లను మెచ్చుకుంటూ ఉండటం.

పై అలవాట్లను ప్రోత్సహించడం వల్ల డబ్ల్యూ సిట్టింగ్‌తో కలిగే అనర్థాలు తొలగిపోవడంతోపాటు భవిష్యత్తులో ఎముకలూ, కీళ్లు, కండరాలు ఆరోగ్యకరంగా ఉండేందుకు ఇది దోహదపడుతుంది.

నిర్వహణ: యాసీన్

## పాకిస్తాన్, న్యూజిలాండ్ 'సూపర్-8' మ్యాచ్ రద్దు

టి20 వరల్డ్ కప్ 'సూపర్ ఎయిట్స్' దశ పోటీలు వర్షం ప్రభావంతో మొదలయ్యాయి. గ్రూప్-2లో భాగంగా శనివారం పాకిస్తాన్, న్యూజిలాండ్ మధ్య కొలంబోలో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా పూర్తిగా రద్దయింది. టాస్ నెగ్గిన పాకిస్తాన్ బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత సమయానికే మ్యాచ్ ఆరంభమవుతున్నట్లు కనిపించిన దశలో ఒక్కసారిగా వాన ముంచెత్తింది. స్వల్పంగా చినుకులతో మొదలైన వర్షం ఆ తర్వాత జోరందుకుంది. ప్రేమదాస స్టేడియంలో సుమారు రెండు గంటల పాటు వేచి చూసినా వాన తెరిపినివ్వకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. సూపర్-8లో పాక్ తమ తర్వాతి మ్యాచ్‌లో మంగళవారం ఇంగ్లండ్‌తో... న్యూజిలాండ్ బుధవారం శ్రీలంకతో తలపడతాయి.

**నేటి సూపర్ - 8 మ్యాచ్‌లు**

శ్రీలంక X ఇంగ్లండ్
వేదిక: పల్లెకెలె; మ.3.00 గంటల నుంచి

భారత్ X దక్షిణాఫ్రికా
వేదిక: అహ్మదాబాద్; రాత్రి గం. 7 నుంచి

స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

# మన మహిళలదే సిరీస్

- మూడో టి20లో భారత్ విజయం
- 17 పరుగులతో ఓడిన ఆస్ట్రేలియా
- స్మృతి, జెమీమా అర్ధసెంచరీలు

జెమీమా

స్మృతి

**అడిలైడ్:** ఆస్ట్రేలియా గడ్డపై దశాబ్దం తర్వాత భారత మహిళల జట్టు టి20 సిరీస్ గెలిచింది. శనివారం జరిగిన ఆఖరి మూడో టి20లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత్ 17 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టుపై గెలిచింది. తద్వారా ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో పైచేయి సాధించింది. టాస్ నెగ్గిన భారత్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' స్మృతి మంధాన (55 బంతుల్లో 82; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధనాధన్ ఆటతో ఆసీస్ బౌలర్లపై చెలరేగింది. జెమీమా రోడ్రిగ్స్ (46 బంతుల్లో 59; 4 ఫోర్లు) అర్ధసెంచరీతో రాణించింది. ఆతిథ్య బౌలర్లలో అనాబెల్ సదర్లాండ్‌కు 2 వికెట్లు దక్కాయి. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసి ఓడింది. ఒక్క యాష్లే గార్డ్‌నర్ (45 బంతుల్లో 57; 5 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే పోరాడింది. స్పిన్నర్లు శ్రేయాంక పాటిల్ (3/22), శ్రీచరణి (3/32) ప్రత్యర్థి బ్యాటర్లను తిప్పేశారు. చివరిసారిగా భారత అమ్మాయిల జట్టు 2016లో కంగారూ గడ్డపై టి20 సిరీస్ నెగ్గింది. ఇప్పుడు మూడు ఫార్మాట్ల (టి20, వన్డే, టెస్టు)లకు కలిపి ఓవరాల్ చాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నారు. మ్యాచ్ గెలిస్తే రెండు పాయింట్లు, ఏకైక టెస్టు నెగ్గితే 4 పాయింట్ల ఆధారంగా ఓవరాల్ విజేతను ఖరారు చేస్తారు. దీంతో ఈ టి20ల్లో భారత్ 4–2 పాయింట్లతో పైచేయి సాధించింది.

### చెలరేగిన మంధాన

ఆట మొదలైన మూడో ఓవర్లోనే షఫాలీ వర్మ (7) అవుటైంది. క్రీజులోకి వచ్చిన జెమీమాతో కలిసి స్మృతి మంధాన కంగారూ బౌలర్ల భరతం పట్టింది. దీంతో పవర్ ప్లేలో భారత్ 54/1 స్కోరు చేసింది. స్మృతి జోరు కొనసాగడంతో 38 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకుంది. అంతర్జాతీయ టి20 క్రికెట్లో ఆమెకిది 33వ అర్ధసెంచరీ కావడం విశేషం. మరో వైపు జెమీమా సైతం ధాటిగా పరుగులు సాధించడంతో ఈ భాగస్వామ్యాన్ని విడగొట్టేందుకు ఆతిథ్య బౌలర్లు ఎంతోసేపు శ్రమించాల్సివచ్చింది. ఎట్టకేలకు 17వ ఓవర్లో స్టార్ ఓపెనర్ మంధాన దూకుడుకు అనాబెల్ బ్రేకులేసింది. దీంతో రెండో వికెట్‌కు 121 పరుగుల భారీభాగస్వామ్యం ముగిసింది. చివర్లో హిట్టర్ రిచా ఘోష్ (7 బంతుల్లో 18; 2 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా పరుగులు రాబట్టింది.

### గార్డ్‌నర్ పోరాటం వృథా

భారత బౌలర్ల పవర్‌కు ఆసీస్ బ్యాటింగ్ 'పవర్ ప్లే' టాపార్డర్ కుదేలైంది. రెండో ఓవర్లోనే బౌలింగ్‌కు దిగిన శ్రేయాంక తన వరుస ఓవర్లలో జార్జియా వోల్ (10), ఎలైస్ పెరి (1)లను అవుట్ చేసింది. రేణుక... బెత్ మూని (6) పనిపట్టడంతో ఆస్ట్రేలియా ఒక దశలో టాపార్డర్ వికెట్లను కోల్పోయి 32/3 స్కోరు వద్ద కష్టాల్లో పడింది. ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (17 బంతుల్లో 26; 4 ఫోర్లు), యాష్లే గార్డ్‌నర్ కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. అయితే ఆంధ్ర లెఫ్టార్మ్ స్పిన్నర్ శ్రీ చరణి రెడ్డి (3/32), హైదరాబాదీ పేసర్ అరుంధతి రెడ్డి (2/35)లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన ఆసీస్ లక్ష్యానికి దూరమైంది. జట్టును గెలిపించేందుకు గార్డ్‌నర్ చేసిన పోరాటానికి అరుంధతి చెక్ పెట్టడంతోనే మ్యాచ్ భారత్ చేతుల్లోకి వచ్చేసింది.

# పునరావృతమా... ప్రతీకారమా...

నేడు దక్షిణాఫ్రికాతో భారత్ 'సూపర్-8' పోరు

సూర్యకుమార్

**రెండేళ్ల క్రితం టి20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్... ఉత్కంఠభరితంగా సాగిన పోరులో భారత్ 7 పరుగులతో దక్షిణాఫ్రికాను ఓడించి విజేతగా నిలిచింది. అభిమానులెవరూ దీనిని మరచిపోలేదు. ఆ తర్వాత ఇరు జట్ల మధ్య ఎనిమిది మ్యాచ్‌లు జరిగినా...వరల్డ్ కప్ లెక్కే వేరు. నాటి ఫైనల్ తర్వాత ఇప్పుడు రెండు టీమ్‌లు అదే వరల్డ్ కప్ అసలు మ్యాచ్‌లో సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి. ఫైనల్ కాని ఫైనల్ లాంటి మ్యాచ్‌లో 2024 ఫలితాన్ని భారత్ పునరావృతం చేస్తుందా లేక దక్షిణాఫ్రికా ప్రతీకారం తీర్చుకుంటుందా ఆసక్తికరం.**

**జోరుమీదున్న ఇరు జట్లు**
- టి20 ప్రపంచకప్
- రాత్రి గం 7 నుంచి 'స్టార్‌స్పోర్ట్స్', 'జియో హాట్‌స్టార్'లలో ప్రసారం

**5-2** టి20 వరల్డ్ కప్‌లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య 7 మ్యాచ్‌లు జరగ్గా భారత్ 5 గెలిచి 2 ఓడింది

**అహ్మదాబాద్:** సొంతగడ్డపై జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లో భారత్ ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు ఆడింది. అన్నింటా గెలిచి లీగ్ దశను అజేయంగా ముగించింది. కానీ ఎదురుపడిన జట్లు అమెరికా, నమీబియా, నెదర్లాండ్స్ గట్టి ప్రత్యర్థులైతే కానే కావు. దాయాది పాకిస్తాన్ అయినా పోటీ ఇస్తుందనుకుంటే ఆ మూడింటి సరసనే నిలిచింది. ఈ నేపథ్యంలో ఆడిన అన్ని గెలిచాం. అజేయమని ఆదమరిస్తే మాత్రం టీమిండియా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. 'సూపర్ ఎయిట్స్' దశలో భాగంగా నేడు (ఆదివారం) జరిగే పోరులో దక్షిణాఫ్రికాను భారత్ ఎదుర్కొంటుంది. దక్షిణాఫ్రికా కూడా తమ గ్రూప్‌లో ఆడిన నాలుగూ గెలిచి టాపర్‌గా ముందంజ వేసింది. బలాబలాలను బట్టి చూస్తే సమ ఉజ్జీలుగా కనిపిస్తున్న నేపథ్యంలో ఇరు జట్ల మధ్య హోరాహోరీ పోరు ఖాయం.

మార్క్‌రమ్

**అభిషేక్ 'జీరో' నుంచి 'హీరో' అయ్యేనా...**

సూపర్ హిట్టర్, స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మపై భారత్ గంపెడాశలు పెట్టుకుంది. మెరుపులతో మురిపిస్తాడని, మ్యాచ్‌లను ఏకపక్షంగా మలిచేస్తాడని భావించింది. కానీ ఈ ప్రపంచకప్‌లోనే అభిషేక్ ఖాతా తెరువలేదు. అన్ని 'జీరో'లే! భారత్ స్థాయికి తగని ప్రత్యర్థులతోనే అతను ఆడలేకపోవడం జట్టు మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతుంది. నేడు దక్షిణాఫ్రికాతో కీలకమైన సూపర్ పోరులో అయినా ఖాతా తెరవాలని, సఫారీ బౌలింగ్‌పై మెరిపించాలని జట్టే కాదు యావత్ దేశం గట్టిగా కోరుకుంటుంది. నిజం చెప్పాలంటే ఇప్పటివరకు భారత్ ఈ మెగా ఈవెంట్‌లో గొప్ప మ్యాచ్ అయితే ఆడలేదు. అమెరికాతో జరిగిన పోరులో ఒకే ఒక్కడు సూర్యకుమార్ మెరిపించాడు. ఇంకెవరూ 30 పరుగులైనా చేయలేదు. నమీబియాలాంటి ప్రత్యర్థిపై కూడా ఆడింది ఇద్దరే! ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యాలు ఫిఫ్టీలు చేశారు. పాక్‌తో కీలకమైన పోరు జరిగినా దంచింది మాత్రం ఇషాన్ కిషన్ ఒక్కడే! నెదర్లాండ్స్‌తో జరిగిన ఆఖరి పోరులోనూ భారత ఇన్నింగ్ ఒక్కడి ఫిఫ్టీపైనే ఆధారపడింది. శివమ్ దూబే రాణించాడు. క్రికెట్ కూనలే ఎదురైనా, పాక్‌తో జాగ్రత్తగా ఆడాల్సివున్నా... ప్రతీ మ్యాచ్‌లో ఏ ఒకరో లేదంటే ఇద్దరో ఆడారు. ఇకపై కూడా ఎవరో ఒకరిద్దరు ఆడితే గెలిచే యొచ్చనుకుంటే భారత్ కథ ఈ సూపర్–8కే పరిమితమవుతుంది. స్పీడ్‌స్టర్ బుమ్రా, ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, స్పిన్ ద్వయం అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తిలు భారత టీమ్ మేనేజ్‌మెంట్ నమ్మకాన్ని ప్రతి మ్యాచ్‌లోనూ నిలబెడుతున్నారు.

**దుర్భేద్యంగా దక్షిణాఫ్రికా**

ఈ ప్రపంచకప్‌లో గత ఫైనలిస్టు దక్షిణాఫ్రికా పట్టుదలతో ఆడింది. ప్రధాన బ్యాటర్లే కాదు.... లోయర్ మిడిలార్డర్‌లోనూ దంచేసిన ఆటగాళ్లున్నారు. అమెరికాపై 200 పైచిలుకు చేసిన సఫారీ... అఫ్గాన్‌పై 187/6 స్కోరు చేసింది. ఇక కివీస్‌పై అయితే 176 పరుగుల లక్ష్యాన్ని 17.1 ఓవర్లలోనే ఛేదించింది. యూఏఈని తక్కువ స్కోరు (122/6)కే కట్టడి చేసిన దక్షిణాఫ్రికా 13.2 ఓవర్లలోనే ఛేదించింది. కెప్టెన్ మార్క్‌రమ్, డికాక్, రికెల్టన్, బ్రెవిస్, స్టబ్స్, మిల్లర్, యాన్సెన్ ఇలా అందరూ ఫామ్‌లో ఉన్నారు. అంతకుమించి సమష్టిగా రాణిస్తున్నారు. ఏ ఒక్క మ్యాచ్‌లోనూ ఒకరిద్దరితో గెలిచిన సందర్భాలే లేవు. ఇక బౌలింగ్ బలం గురించి చెప్పాల్సిన పనిలేదు. రబడా, ఎన్‌గిడి, కేశవ్ మహరాజ్, కార్బిన్ బాష్, యాన్సెన్ ప్రత్యర్థి బ్యాటర్లను వణికించగలరు.

### పిచ్-వాతావరణం

అహ్మదాబాద్ వికెట్ బ్యాటింగ్‌కే అనుకూలం. ప్రత్యేకించి టి20లైతే ధనాధన్ షో గ్యారంటీ. ఈ మైదానంలో ఛేదన సులువు కాబట్టి టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవడం ఖాయం. మ్యాచ్‌కు వర్షం ముప్పయితే లేదు.

**తుది జట్లు (అంచనా)**

**భారత్:** సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ, అక్షర్ పటేల్, వరుణ్, బుమ్రా, అర్ష్‌దీప్.

**దక్షిణాఫ్రికా:** మార్క్‌రమ్ (కెప్టెన్), డికాక్, రికెల్టన్, బ్రెవిస్, స్టబ్స్, మిల్లర్, యాన్సెన్, బాష్, రబడా, ఎన్‌గిడి, కేశవ్ మహరాజ్.

# సాక్షి సినిమా

## పార్టీ టైమ్

అల్లు శిరీష్ – నయనికల వివాహం మార్చి 6న జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి పనులు ఊపందుకున్నాయి. ఇటీవలే ఫ్రెండ్స్‌తో కలిసి దుబాయ్‌లో బ్యాచిలర్ పార్టీ చేసుకున్నారు అల్లు శిరీష్. సోదరుడి వివాహం సందర్భంగా తెలుగు చిత్ర పరిశ్రమలోని ప్రముఖుల కోసం అల్లు అర్జున్ తన నివాసంలో ఓ గ్రాండ్ పార్టీని నిర్వహించారు. ఈ పార్టీకి రామ్‌చరణ్ దంపతులతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు.

స్నేహా, అల్లు అర్జున్, అల్లు శిరీష్, నయనిక, ఉపాసన, రామ్‌చరణ్

## ఫైట్ సెట్

శర్వానంద్

శర్వానంద్ హీరోగా, అనుపమా పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్ నంది దర్శకత్వంలో లక్ష్మీ రాధామోహన్ సమర్పణలో కేకే రాధామోహన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమా తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఓ భారీ సెట్‌లో శర్వానంద్ పాల్గొంటుండగా స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ నేతృత్వంలో రెండు భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ భారీ షెడ్యూల్ పూర్తయ్యేవరకు ఈ షూట్‌లోనే శర్వానంద్ పాల్గొంటారు. ''1960 నేపథ్యంలో సాగే సినిమా ఇది. ఈ చిత్రంలో శర్వానంద్ సరికొత్త మేకోవర్‌లో కనిపిస్తారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తాం'' అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో.

## ఆ కోవలో ది రైజ్ ఆఫ్ అశోక నిలుస్తుంది

– హీరో సత్యదేవ్


రవిశంకర్, సత్యదేవ్, సతీష్ నీనసం, సప్తమీ గౌడ

సతీష్ నీనసం, సప్తమీ గౌడ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'ది రైజ్ ఆఫ్ అశోక'. వినోద్ .వి. దుండలే దర్శకత్వంలో వర్ధన్ హరి, జైష్ణవి, సతీష్ నీనసం నిర్మించిన ఈ సినిమా కన్నడ, తెలుగు, తమిళ భాషల్లో ఈ నెల 27న విడుదల కానుంది. కళాకృష్టి ఇంటర్నేషనల్ పతాకంపై రవిశంకర్ ఈ సినిమాను తెలుగులో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో యూనిట్ నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై, ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేసిన హీరో సత్యదేవ్ మాట్లాడుతూ– ''కన్నడ పరిశ్రమ నుంచి వచ్చే రూటెడ్ సినిమాలంటే తెలుగు ప్రేక్షకులకు ఇష్టం. ఈ కోవలో 'ది రైజ్ ఆఫ్ అశోక' సినిమాని కూడా ఇష్టపడతారని ఆశిస్తున్నాను. షూటింగ్ సమయంలో ఈ సినిమా దర్శకుడు మరణిస్తే, సతీష్ ఈ చిత్రాన్ని పూర్తి చేసి, ఈ స్టేజ్‌కు తీసుకు వచ్చారు'' అని తెలిపారు. ''తెలుగు సినిమాలు చూస్తుంటాను. తెలుగు భాషంటే నాకు గౌరవం. ఇప్పుడిప్పుడే భాష నేర్చుకుంటున్నాను. తెలుగు ప్రేక్షకులు మా సినిమాను ఆదరిస్తారని ఆశిస్తున్నాను. ఇది కమర్షియల్ సినిమా మాత్రమే కాదు... డిఫరెంట్ ఫిల్మ్ కూడా'' అని సతీష్ నీనసం పేర్కొన్నారు. 'తెలుగు ప్రేక్షకులకు నచ్చే చిత్రమిది'' అన్నారు నిర్మాతలు. ''ఏపీ, తెలంగాణతో పాటు ఒరిస్సాలో మా సంస్థ ద్వారా ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాం'' అన్నారు రవిశంకర్. ''ది రైజ్ ఆఫ్ అశోక' అనేది ఓ గ్రామం గురించి, ఓ కమ్యూనిటీ గురించిన కథ. ఈ సినిమాలో చాలా ఎమోషన్స్ ఉన్నాయి'' అని పేర్కొన్నారు సప్తమీ గౌడ.

## కసితో తీసిన సినిమా కల్ట్

– విశ్వక్ సేన్

విశ్వక్ సేన్, గాయత్రి

''ప్రేక్షకులు ఏం కోరుకుంటున్నారు? ఏం మిస్ అవుతున్నారు? అని గమనిస్తుంటాను. అవన్నీ కలిపి '#కల్ట్' సినిమా తీశాను. 'ఫలక్‌నుమా దాస్' మూవీ తీయక ముందు నాలో ఒక కసి, ఆకలి ఉండేది. '#కల్ట్' తీసే ముందు ఆ కసి పదింతలు పెరిగింది. అంత కసిగా ఈ సినిమా తీశాను. పిల్లలు, సున్నిత మనస్కులను ఈ సినిమాకి దూరంగా ఉంచండి'' అని హీరో విశ్వక్ సేన్ చెప్పారు. ఆయన హీరోగా నటించి, స్వీయ రచన, దర్శకత్వంలో రూపొందించిన చిత్రం '#కల్ట్'. గాయత్రీ భరద్వాజ్, తారక్ పొన్నప, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, కార్తికేయ, అనిరుధ్ భాస్కర్ ప్రధాన పాత్రలు పోషించారు. తారక్ సినిమాస్ బ్యానర్‌పై సందీప్ కాకరాల నిర్మించారు. ఈ సినిమా తెలుగు, హిందీ, జపనీస్, స్పానిష్, ఇంగ్లిష్ భాషల్లో రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌లో విశ్వక్ సేన్ మాట్లాడుతూ– ''ఈ సినిమాకి ఒక కన్ను తరుణ్ భాస్కర్ అయితే మరొక కన్ను రవి బస్రూర్ సార్. రవి బస్రూర్‌గారికి చిన్న కానుకగా రోలెక్స్ వాచ్‌ని గిఫ్ట్‌గా ఇస్తున్నాను. ఈ సినిమాలో దాదాపు వంద మంది కొత్త నటీనటులు ఉన్నారు'' అని తెలిపారు. ''ఈ ఈవెంట్‌ని చూస్తుంటే మళ్లీ కాలేజీకి వచ్చినట్టు అనిపిస్తోంది. ఈ సినిమా కోసం అందరూ చాలా కష్టపడ్డారు'' అని నటుడు, దర్శకుడు తరుణ్ భాస్కర్ పేర్కొన్నారు. ''నేను చనిపోదామని అనుకున్న సమయంలో ఓ వ్యక్తి నా గురించి తెలిసి కీ–బోర్డ్ కొనుక్కునేందుకు రూ. 35వేలు ఇచ్చాడు. అతని పేరు రవి. అప్పటి నుంచి నా సొంత పేరును తీసేసి రవి బస్రూర్‌గా మార్చుకున్నాను'' అని సంగీత దర్శకుడు రవి బస్రూర్ చెప్పారు. ''#కల్ట్' మూవీ అందరికీ కనెక్ట్ అవుతుంది'' అన్నారు కెమెరామేన్ అరవింద్.

## ఇండస్ట్రీలో అమ్మాయిలు ఎదగడానికి సహాయం చేయండి

– వరలక్ష్మీ శరత్‌కుమార్

''సరస్వతి' ఉమెన్ సెంట్రిక్ స్టోరీ మాత్రమే కాదు... ఈ కథలో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. ఒక అమ్మాయిగా ఈ ఇండస్ట్రీలో ఉండాలంటే చాలా కష్టం. కష్టాలను ఎదుర్కొంటూ, ఇండస్ట్రీలో రాణించేందుకు కష్టపడుతున్న ప్రతి సింగిల్ ఉమన్‌కు నేను అండగా ఉండాలనే ప్రయత్నం చేస్తున్నాను... పోరాడుతున్నాను. 'సరస్వతి' సినిమాను అందరూ సపోర్ట్ చేసి, అమ్మాయిల్ని ఇంకా ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను. ఇండస్ట్రీలో అమ్మాయిలు ఎదగడానికి సహాయం చేయండి'' అని భావోద్వేగంతో మాట్లాడారు వరలక్ష్మీ శరత్‌కుమార్. ఆమె నటించి, దర్శకత్వం వహించిన తొలి సినిమా 'సరస్వతి'. పూజా శరత్ కుమార్,

బన్నీ వాసు, వరలక్ష్మి, గోపీచంద్, పూజా శరత్‌కుమార్

వరలక్ష్మీ శరత్‌కుమార్ నిర్మించిన ఈ సినిమా మార్చి 6న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ– ''సావిత్రి, శారదగార్లు ఎంత మంచి ఆర్టిస్టులో, అలాంటి మంచి నటి వరలక్ష్మి. ఆమె క్లారిటీ ఉన్న డైరెక్టర్ కూడా. అందుకే ఇంత త్వరగా సినిమాను పూర్తి చేశారు. 'సరస్వతి' సినిమా కథ విన్నప్పుడు షాక్ అయ్యాను. సినిమా చూసి ఆడియన్స్ కూడా షాక్ అవుతారు. ప్రతి తల్లిదండ్రులు చూడాల్సిన సినిమా ఇది'' అని అన్నారు. ''బన్నీ వాసుగారు సినిమా చూసి, అభినందించారు. అదే నా ఫస్ట్ సక్సెస్‌గా భావిస్తున్నాను. తెలుగులో నన్ను రీ లాంచ్ చేసిన గోపీగారు ఈ వేడుకకు రావడం హ్యాపీ'' అని చెప్పారు వరలక్ష్మీ శరత్‌కుమార్. ''ఈ సినిమాని ఆడియన్స్ థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను'' అన్నారు పూజా శరత్‌కుమార్. ''ఇది సాధారణ సినిమా కాదు. ఈ చిత్రంతో వరలక్ష్మీగారికి మంచి పేరు వస్తుంది'' అన్నారు బన్నీ వాసు.

## ఆకర్షిత ఆరంభం

త్రిగుణ్, పదినే కుమార్ హీరో హీరోయిన్లుగా నటించనున్న చిత్రానికి 'ఆకర్షిత' అనే టైటిల్ ఖరారైంది. ఈ సినిమాలో రాజ్ కుమార్ కసిరెడ్డి, అదుర్స్ రఘు, సత్యం రాజేష్, రవివర్మ, ప్రియ ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. సూరిశెట్టి కిషోర్ దర్శకత్వంలో కోరె సందీప్ యాదవ్, శ్రీకాంత్ బట్టు నిర్మిస్తున్న ఈ సినిమా శనివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి బేబీ ఆష్కా, కీర్తన స్విచ్చాన్ చేయగా, నిర్మాత సి. కల్యాణ్ క్లాప్ ఇచ్చారు. వేణు స్వామి యూనిట్‌కు స్క్రిప్ట్‌ను అందించారు. ప్రియ టైటిల్‌ను రివీల్ చేశారు. ఈ సందర్భంగా త్రిగుణ్ మాట్లాడుతూ– ''ఈ చిత్రంలో నేను హీరో కాదు... కసిరెడ్డి హీరో. త్వరలోనే షూట్ స్టార్ట్ చేస్తాం'' అన్నారు. ''మా సినిమా కొత్తగా ఉంటుంది'' అని చెప్పారు సూరిశెట్టి కిషోర్, సందీప్ యాదవ్. ''ఈ సినిమా కథ విని షాక్ అయ్యాను'' అన్నారు రాజ్‌కుమార్. ఈ సినిమాకు సంగీతం: రోహిత్ బాబు, కెమెరా: షేక్ హజరత్.

త్రిగుణ్, రాజ్‌కుమార్

## ఓటీటీ – ఇది చూడొచ్చు

### మూడు రోజుల పసికందు ఎక్కడ?

**ఓటీటీలో ఇది చూడొచ్చు అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో మలయాళ చిత్రం బేబీ గర్ల్ ఒకటి. ఈ చిత్రం గురించి తెలుసుకుందాం.**

నిజ జీవితంలో ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే పరిష్కారం కోసం పరితపిస్తుంటారు. కానీ సినిమాల్లో మాత్రం మనం చూసే సమస్యకు ముందే పరిష్కారం ఎంచుకుని ఉంటాడు దర్శకుడు. సినిమాలో ఆ పరిష్కార సన్నివేశం వచ్చేంతవరకు చూసే ప్రేక్షకులలో ఉత్కంఠ అలాగే ఉంటుంది. సినిమా కథలో చూపించే సమస్యపై ప్రేక్షకుడు ఎంత ప్రేరేపితమవుతాడో అంతగా ఆ సినిమా విజయవంతమవుతుంది. ఆ కోవకు చెందినదే తాజా సినిమా 'బేబీ గర్ల్'. ఇదో మలయాళ సినిమా. బాబీ సంజయ్ అందించిన కథను అరుణ్ వర్మ తెరకెక్కించారు. నివిన్ పోలీ ప్రధాన పాత్రను పోషించి, మెప్పించారు. ఈ సినిమాలో దర్శకుడు ఎంచుకున్న అంశం వాస్తవ ఘటనల ఆధారంగా ఎంచుకున్నట్లు అనిపిస్తుంది. అందుకే ఈ సినిమాని ప్రేక్షకులు అమితంగా ఇష్టపడుతున్నారు. అంతగా ఏముందో ఈ సినిమాలో ఓసారి చూద్దాం. ఈ సినిమా కథంతా ఓ మూడు రోజుల పసికందు చుట్టూ నడుస్తుంది.

కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో ఓ ఆసుపత్రి నుండి మూడు రోజుల పసికందు అనుకోకుండా మాయమవుతుంది. ఇప్పుడిప్పుడే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అణువణువు జల్లెడపట్టేలా ఎదిగిన టెక్నాలజీ ఈ మూడు రోజుల పసి కందు ఎటు పోయిందో మాత్రం కనిపెట్టలేదు. పాప మాయమైన రోజున డ్యూటీలో ఉన్న అటెండర్ సనల్ మాథ్యూ పైనే లేట్‌గా రావడంతో అందరికీ అనుమానం కలుగుతుంది. దాంతో సనల్ తాను చేయని తప్పుకు చాలా బాధ పడతాడు. పోలీసులు, ఆసుపత్రి సిబ్బంది చేసే విచారణ నత్తనడకన సాగడంతో సనల్ తానే స్వయాన పాప కోసం వెతుకుతూ ఉంటాడు. సనల్ చేసిన వెతుకులాటలో దిగ్భ్రాంతి కలిగించే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఇక సినిమా మొత్తంలో అటు పోలీసులకు గాని, ఇటు ఆసుపత్రి యాజమాన్యానికి గానీ కనిపించని ఆ పసికందును సనల్ కనుక్కొని తన మీద వేసిన నిందను పోగొట్టుకుంటాడా? లేదా అన్నది మాత్రం సోనీలివ్‌లో స్ట్రీమ్ అవుతున్న 'బేబీ గర్ల్' సినిమాలో చూడాల్సిందే. ఇది ఓ మంచి థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా. వీకెండ్ వాచబుల్. ఇంకెందుకు ఆలస్యం ట్యూన్ చేసి, ఆ 'బేబీ గర్ల్'ని సనల్ కనిపెట్టాడో? లేదో తెలుసుకోండి.

– హరికృష్ణ ఇంటూరు

## గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.


### వధువు కావలెను

రెడ్డి/34/6'/CA in Australia in Auditor Practice, వెల్ సెటిల్డ్ వరునికి, వధువు (Prefer Doctors) ఆస్ట్రేలియాలోనే ఉండేటట్లుగా కావలెను. డైరెక్ట్ ఫోన్: 9652778110 [HA-15939]

రజక/కట్నప్రసక్తి లేదు/B.Tech/ Govt. AE/ఇరిగేషన్ Dept/90,000/- PM/ 5'10"/ఎత్తు/28 సం.ల వరునికి వధువు కావలెను. ఫోన్: 7075953400 [HA-15823]

38 సం.గల బిజినెస్ చేసే వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు కుల ప్రసక్తి లేదు నో డౌరి. ఫోన్: 8008440189, 6301943220 [HA-15823]

SC మాల & క్రిస్టియన్ కట్న ప్రసక్తి లేదు/ M.Tech, IIT/Govt. AEE/ట్రాన్స్‌కో/20 Lakhs. PA/5'8" ఎత్తు/28 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9676995093 [HA-15823]

BC/2nd మ్యారేజ్/ 38Y/ బిజినెస్ / 40,000/- PM/ పిల్లలు ఉన్న వరునికి తగిన సాంప్రదాయ వధువు కావలెను డైరెక్ట్ నో బ్రోకర్స్ ఫోన్: 8331856846 [HA-801315]

CNB/ రీసెంట్‌గా రిటైర్డ్ గవర్నమెంట్ Bank Manager, (Pensioner) కి, విడో Family Pension వచ్చే వ్యక్తి కావలెను. Age: 41-50 Details. ఫోన్: 9849072372 [HA-801315]

★★

డైరెక్ట్ : 39, Reddy / 5.6 / IT Software Employee వరుడుకి, కుల, మత, వయస్సు ప్రసక్తి లేని అందమైన అమ్మాయి తోడుకు లేదా పెళ్లికి కావలెను. Contact : 91826 43651. [SCA26011830]

### వరుడు కావలెను

పద్మశాలి/45Y/5'3"/BSc ANM నర్సు/ సొంత ఇల్లు/అగ్రికల్చర్ ల్యాండ్ వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. 9502169643 [HA-821234]

నాయుడు/50Y/విడో/5'3"/Govt. లెక్చరర్ /1L/- PM/సొంత ఇల్లు /కోచింగ్ సెంటర్ 1L/- PM/అందమైన వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు.7331146405 [HA-821234]

రెడ్డి/48Y/విడో/Govt. Rtd రైల్వే/పెన్షనర్/ V.Fair/ సొంత అపార్ట్‌మెంట్, గ్రానైట్ బిజినెస్/28 ఎకరాల పొలం/ 5L/- PM/ గల పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 9030200295 [HA-821234]

వైశ్య/50Y/విడో/DRDO జాబ్/సొంత విల్లా/కోట్ల ప్రాపర్టీ/సొంత రిసార్ట్స్/ 55L Income P/A/FC/BC వరుడు కావలెను. 7601079508 [HA-821234]

కుల పట్టింపు లేదు/40Yrs/Fair/సొంత ఇల్లు/Pvt స్కూల్ టీచర్/ 20K/- PM పంట పొలాలు కలిగిన వధువుకి తగిన వరుడు కావలెను. 7842013796 [HA-821234]

BC-C-క్రిస్టియన్/M.Tech, IIT/C.Govt/ డిప్యూటీ మేనేజర్/SBI/65000/-PM వెల్ సెటిల్డ్/5'4" ఎత్తు/26 సం.ల అందమైన వధువుకి BC-C, NRI వరుడు కావలెను. ఫోన్: 9676995093 [HA-15823]

యాదవ/B.Tech/SWE/60,000/- PM/ 5'4"/ ఎత్తు/25 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7075953400 [HA-15823]

రెడ్డి/2nd మ్యారేజ్/కుల, ఆస్తి పట్టింపు లేదు/45Yrs, డిగ్రీ/బిజినెస్ & స్థిర ఆస్తి గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) 1st & 2nd అన్ని వయస్సులు వారికి సంబంధాలు మా వద్దన కలవు. ఫోన్: 9063623252 [HA-801315]

రెడ్డి/2nd (కుల-ఆస్తి) పట్టింపు లేదు/Age: 32, Q: Pharmacy/Own Business & Property's గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) అన్ని వయస్సుల వారికి 1వ & 2వ సంబంధాలు కలవు ఫోన్: 9100502526 [HA-801315]

### అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills ( TV - 9, Opp: Colony ) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

#### వధువు కావలెను

రెడ్డి Business, BE, MBA (ISB), 29, 5' 7", Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 8", SDE, 200 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 10", SWE, 160 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

#### వరుడు కావలెను

రెడ్డి Business, BS, 25, 5' 6", Hyderabad, Very Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 24, 5' 4", 5 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 27, 5' 6", SWE, Amazon, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 11", Amazon, 200 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి BE, PGDM, 32, 5' 8", Manager, 61 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, MCH, 27, 6' 2", Doctor, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, MS, 33, 5' 8", Engineer, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 5", Sr. SWE, 120 K, 4 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 28, 5' 8", SWE, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి MBBS, Residency Doctor, 25, 5' 2", USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, Business, Post Graduation, 29, 5' 4", Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

### శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యాట్రిమోని

The Ultimate Reddy's [VIPS & ELITE Matches]
Pro : G.P.R - 9966808059, 9059189869
– రెడ్డీస్ ప్రత్యేకం –

#### వధువు కావలెను

రెడ్డి : 1998/ 5'9"/ B.Tech/MS UK/80Crs Own Business గల వరుడుకి Business Family నుండి వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1999/ 5'8"/ IIT Madras/ 100Crs Soft Ware Job/ Salary 5Cr P/A గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1998/ 5'7"/ B.Tech-VIT/ MBA/200Crs/Own Business గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 2000/ 6'1"/ MS Clinical Embryology Own Hospital/ 300Crs ప్రాపర్టీ గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 2003 /5'9'/ B.Tech/200 Crs/Own Business గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1998/ 5'11"/ B.Tech/MBA/ 400Crs/Own Business గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1992/ 5'10/DM Gastro/ 200 Crs/ Own Pharma Company గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి : 1995 / 5'10/B.Tech IIT/ 30 Crs /Soft Ware Job/50 LPA/ గల వరుడుకి తగిన Soft Ware వధువు కావలెను. 9059189869.

రెడ్డి USA: 1995 /6 feet/ MS Engg/ USD 250K/30 Crs ప్రాపర్టీ గల వరుడుకి USAలో వున్న వధువు కావలెను. 9059189869.

రెడ్డి డైవర్సీ : 1986/5'11/ MCH, Doctor/50Crs ప్రాపర్టీ గల వరుడుకి డైవర్సీ వధువు కావలెను. 9059189869.

[D-000]

#### వరుడు కావలెను

రెడ్డి: 1997/5'4" /MD Raidilogy/150 Crs/ Business Family గల వధువుకి Well Settled Business or Doctor వరుడు కావలెను. 9059189869.

రెడ్డి : 2002 / MS/5'5"/USA/ 400Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి: 1999/ 5'5"/ MD Dermatology/ 50Crs ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9177950666.

రెడ్డి :1998/ 5'6" / MSOBG/ 100 Crs ప్రాపర్టీ గల వధువుకి Doctors family నుండి వరుడు కావలెను. 9059189869.

రెడ్డి : 2003/5'2"/B.Tech/100 Crs ప్రాపర్టీ గల వధువుకి Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి : 1996 / 5'4" / B.Tech/300Crs/ Own Business గల వధువుకి తగిన వరుడు కావలెను. 9059189869.

రెడ్డి USA:1997 / 5'5"/MS Engg/ USD / 150K/ 50Crs ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9059189869.

రెడ్డి: 1996 /5'9"/ MBBS/150 Crs/ ప్రాపర్టీ గల వధువుకి IIT & IAM చేసిన వరుడు కావలెను. 9059189869.

రెడ్డి : 1998 /5'4" / M.Tech, Soft Ware Job/ 30 LPA/ 10 Crs ప్రాపర్టీ గల వధువుకి Soft Ware job వరుడు కావలెను. 9059189869.

రెడ్డి డైవర్సీ : 1992/ 5'4"/ MD General Medicine/10Crs ప్రాపర్టీ గల వధువుకి Doctor or Business వరుడు కావలెను. 9059189869.

కుల ప్రసక్తి లేదు/విడో/55Y/ గుంటూరు/HYD లో Own House (rents) Well Settled పిల్లలు లేని ఏ బాధర బంధీలేని అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. (ఇల్లరికం OK) ఫోన్: 8519803423 [HA-801315]

వయస్సు 47 పెళ్లికాని / 5'4'' ఫెయిర్‌గా ఉన్న అమ్మాయికి కుల పట్టింపులేని రెండవ వివాహం / లేటు మ్యారేజ్ అయిన. Govt. / బిజినెస్ చేస్తున్న వరుడు కావలెను. ఫోన్ : 90526 74713 [SCA26011822]

★★

Alliance invited for well-settled, Good Looking, Healthy, Educated Post-Graduate girl (HIV+ve)Height - 5.3, Age - 26, from Healthy background. Seeking Suitable HIV+ve Groom, well-settled, active, and from good Background. Please contact : 96037 44555. Mail id : nageshraob21@gmail.com [B-1280888]

### వేదికలు

ఆంధ్ర, తెలంగాణ, రజక వివాహ పరిచయ వేదిక 22.03.2026 రజక సంఘం కమ్యూనిటీ హాల్ మూసారంబాగ్, హైదరాబాద్ ముందుగా ఫోన్ చేసి మీరు పేరు నమోదు చేసుకోగలరు. 7660803720, 9515607936 [HA-15824]

కమ్మ, కాపు, రెడ్డి/ పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 8522047149/Blue Trend Matrimonial(P) Ltd. [HA-15822]

USA, UK, CANADA, AUS పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 8522047149/Blue Trend Matrimonial (P) Ltd. [HA-15822]

DIVORCEE & WIDOWED పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 8522047149/Blue Trend Matrimonial (P) Ltd. [HA-15822]

CHRISTIAN పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 8522047149/Blue Trend Matrimonial (P) Ltd. [HA-15822]

మాదిగ-మాల పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 8522047149/Blue Trend Matrimonial (P) Ltd. [HA-15822]

అతి తక్కువ ఖర్చుతో My Wedding Help Forever మ్యాట్రిమోనీ సేవలతో మీకు సరైన జోడీని కనుగొనండి. 100% నిజమైన ప్రొఫైల్స్. ఫోన్ : 93800 01648, 81869 47035, e-mail : myweddinghelpforever@gmail.com [SCA26011756]

★★

వడ్డెర వధువు, వరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి. ఫ్రీ రిజిస్ట్రేషన్. లక్ష్మి శ్రీనివాస మ్యారేజెస్, సెల్: 8985394744. [T-789169]

# అప్పుల్లో ఫస్ట్.. పాలనలో లాస్ట్

## ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్

**సాక్షి, అమరావతి:** చంద్రబాబు ప్రభుత్వం అప్పుల విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతూ సభా హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని, ఈ సర్కారు రుణాల్లో మొదటి ర్యాంకులో.. పాలనలో ఫెయిల్ అయిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అప్పులపై తప్పుడు సమాచారమిచ్చిన వారిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. సాధారణంగా బడ్జెట్‌తో పాటు ఇచ్చే 'వాల్యూమ్ 6' బుక్‌లెట్‌లో అప్పుల పూర్తి వివరాలు ఉంటాయని, కానీ ఈ సర్కారు చేసే విచ్చలవిడి అప్పులు బయటపడకూడదనే ఉద్దేశంతో ఈసారి ఆ బుక్‌లెట్‌నే ప్రభుత్వం అచ్చు వేయలేదన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. ''రాష్ట్ర విభజన తర్వాత 2014 వరకు అన్ని రకాల అప్పులు చూస్తే రూ.1,40,717 కోట్లు కాగా, 2014–19 వరకు విజనరీ అని చెప్పుకునే చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి అప్పులను రూ.3,90,247 కోట్లకు పెంచారు. అంటే చంద్రబాబు తన హయాంలో 2014–19 మధ్య రూ.2,49,530 కోట్లు అప్పు చేశారు. అదే వైఎస్సార్‌సీపీ హయాంలో చేసిన అప్పు రూ.3,31,670 కోట్లు. ఇవి కాగ్ లెక్కలు, స్టేట్ గవర్నమెంట్ గణాంకాలు, బడ్జెట్ డాక్యుమెంట్లలోనూ కనిపిస్తాయి. కానీ గత ప్రభుత్వంలో అప్పులపై చంద్రబాబు సర్కారు గోబెల్స్ ప్రచారం చేస్తోంది. 2024లో గద్దెనెక్కిన బాబు ఈ 20 నెలల్లోనే మళ్లీ ఏకంగా రూ.3,17,448 కోట్లు అప్పు చేశారు'' అని అరుణ్‌కుమార్ విమర్శించారు.

# కేంద్రం నిధులపై బాబు పెత్తనం

## కేంద్రం కరుణించినా పంచాయతీలకు దక్కని వరం

- స్థానిక సంస్థలకు జనవరి 29న కేంద్రం రూ.410 కోట్లు
- ఫిబ్రవరి 19న మరో రూ. 616 కోట్లు
- విడుదలైన 10 రోజుల్లో ఖాతాల్లో జమకావాల్సిన నిధులు
- నిర్ణీత గడువులో విడుదల చేయని బాబు ప్రభుత్వం
- దారిమళ్లింపు, రాజకీయాలే సర్కార్ ప్రాధాన్యతలు
- తొలి విడతలో విడుదలైన రూ.1,026 కోట్లు
- ఈ నిధుల వినియోగంపైనా తీవ్ర ఆంక్షలు



**సాక్షి, అమరావతి:** గ్రామ స్వరాజ్యానికి చంద్రబాబు సర్కారు గ్రహణం కొనసాగుతోంది. పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులను అడ్డుకుని దొడ్డిదారిన మళ్లించే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు విడుదలైన రూ.వందల కోట్ల నిధులను ఆయా స్థానిక సంస్థలు అక్కడ అవసరాలకు ఖర్చు పెట్టనివ్వకుండా బాబు సర్కార్ అడ్డుపడుతోంది. కేంద్రం మార్చితో ముగియనున్న ప్రస్తుత 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు నేరుగా 15వ ఆర్థిక సంఘం రెండవ విడత నిధులు గత నెల 29న రూ.410 కోట్లు విడుదల చేసింది. నిబంధనల ప్రకారం ఆ నిధులను కేంద్రం విడుదల చేసిన తర్వాత పది పని దినాలుగా ఆయా గ్రామీణ స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. అయితే 20 రోజులు పూర్తయినా, రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను ఆయా ఖాతాల్లో జమ చేయలేదు. కాగా ఈ నెల 19న మరో రూ. 616 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం విడుదల చేసింది. ఇవి కూడా రాష్ట్రప్రభుత్వం వద్ద ఉన్నాయి. ఈ నిధులు స్థానిక సంస్థలకు ఎప్పుడు అందుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. తొలి విడతగా అక్టోబర్‌లో విడుదలైన రూ.1,026 కోట్లను కూడా రెండు నెలల ఆలస్యంగా స్థానిక సంస్థలకు బదలాయించిన బాబు సర్కార్, వాటి వినియోగంపైనా పలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. బాబు ప్రభుత్వ ఏర్పాటు నుంచి కేంద్రం రాష్ట్రానికి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిన ప్రతిసారీ నిర్ణీత కాలంలో కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నెలల తరబడి రాష్ట్ర ఖజానాలో ఉంచి ఆలస్యంగా విడుదల చేస్తోంది. రాజకీయ కారణాలతోపాటు నిధులను ఇతర అవసరాలకు వినియోగించుకుని, వెసులుబాటును చూసుకొని ఆలస్యంగా స్థానిక సంస్థలకు విడుదల చేస్తోంది.

### ప్రస్తుత సర్పంచులకు వ్యయ అవకాశం లేకుండా చేయడానికే: సర్పంచుల సంఘాలు

ప్రస్తుత సర్పంచుల పదవీ కాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియనుంది. అంటే మరో 40 రోజుల్లో గ్రామ పంచాయతీల్లో అక్కడి ప్రజలెన్నుకున్న స్థానిక ప్రభుత్వ పాలన ముగిసిపోనుంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే ప్రత్యేకాధికారుల పాలన (ఎన్నికలు జరగని పక్షంలో) వస్తుంది. ప్రత్యేకాధికారుల పాలనకే ఎక్కువగా అవకాశం ఉంటుందని, ఆ సమయంలో, గ్రామ పంచాయతీలకు కేంద్రం నేరుగా అందజేసే ఈ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రభుత్వ ప్రాధాన్యత కోసం ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఖర్చు చేసే వీలుంటుందని చర్చ ఉంది. ప్రస్తుత సర్పంచుల పదవీకాలంలో ఆర్థిక సంఘం నిధులను ఖర్చు పెట్టుకోవడానికి అవకాశం లేకుండా చేయడానికే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను ఆలస్యంగా విడుదల చేసే ఆలోచన చేస్తోందని సర్పంచుల సంఘాలు విమర్శిస్తున్నాయి. ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో సర్పంచులుగా గెలిచిన వారిలో అత్యధికులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులే కావడంతో ఆఖరిలో సర్పంచులు తాము చేసిన పనులకు బిల్లులు చేసుకునే పరిస్థితి లేకుండా చేయడం ప్రభుత్వ ఉద్దేశంగా ఉందని సర్పంచుల సంఘాల ప్రతినిధులు విమర్శిస్తున్నారు.

# ఏయూలో రూ.4 కోట్లతో అంతర్జాతీయ మేకపాటి మెడిటేషన్ సెంటర్

దివంగత మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

- మహాబోధి సొసైటీకి అప్పగింత
- సమాజంలో శాంతిసంతోషాలను అందించే వేదికగా నిర్మాణం
- మెడిటేషన్ ప్రారంభోత్సవంలో మేకపాటి కుటుంబం

మేకపాటి గౌతంరెడ్డి ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్

**విశాఖ సిటీ:** ఆంధ్రా యూనివర్సిటీలో 'మేకపాటి గౌతంరెడ్డి ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్–దమ్మ' సెంటర్‌ను ఆయన కుటుంబ సభ్యులు శనివారం ఘనంగా ప్రారంభించారు. పార్లమెంట్ మాజీ సభ్యుడు మేకపాటి రాజమోహన్ రెడ్డి, మణిమంజరి దంపతులు రూ.4 కోట్లతో ఈ అంతర్జాతీయ మెడిటేషన్ సెంటర్‌ను నిర్మించి మహాబోధి సొసైటీ, ఏయూకు బహూకరించారు. తమ కుమారుడు మాజీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జ్ఞాపకార్థంగా దీనిని నిర్మించినట్లు వారు చెప్పారు. సమాజంలో శాంతి, సంతోషాలను అందించే వేదికగా నిలవాలని ఆకాంక్షిస్తూ విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు, ప్రజలకు ఉపయుక్తంగా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దామన్నారు. దీనికి సహకారం అందించిన ఏయూ అధికారులకు, మహాబోధి సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మహాబోధి సొసైటీ–ఆంధ్రవిశ్వవిద్యాలయం చేసుకున్న ఒప్పందంలో భాగంగా దాదాపు 15 వేల చ.అ.విస్తీర్ణంలో దమ్మ(ధ్యాన) హాల్, మొదటి అంతస్తులో విపాసన మెడిటేషన్ హాల్, బౌద్ధ భిక్షువులు ఉండడానికి 5 గదులు, విపాసన మెడిటేషన్‌కు వచ్చే మహిళలు, పురుషులకు వేర్వేరుగా రెండు డార్మెటరీలు నిర్మించినట్లు వెల్లడించారు. ఇందులో త్రిపిటిక లైబ్రరీని సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహాబోధి సొసైటీ అధ్యక్షుడు కశ్యప మహాథేర(గురు భంతేజీ), కార్యదర్శి ఆనందథేర, ఇన్‌చార్జ్ బిక్కు ధర్మదత్త ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో దివంగత మాజీమంత్రి మేకపాటి గౌతం రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మేకపాటి గౌతంరెడ్డి సతీమణి కీర్తి రెడ్డి, కుమార్తె అనన్య రెడ్డి, కుమారుడు కృష్ణార్జున రెడ్డి, సోదరులు విక్రమ్‌రెడ్డి, పృథ్వీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందాపూర్ డెయిరీపై చర్చకు భయమెందుకు?

## ప్రభుత్వానికి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సూటి ప్రశ్న

**సాక్షి, అమరావతి:** ఇందాపూర్ డెయిరీ ముసుగులో హెరిటేజ్‌కి టీటీడీ నిధులు దోచిపెట్టింది నిజం కాకపోతే, ఇందాపూర్ కోసం టీటీడీ టెండర్ నిబంధనలు మార్చింది అబద్ధమైతే, సభలో ప్రభుత్వం చర్చకు రావాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సవాల్ చేశారు. అసలు హెరిటేజ్ కోసం అవినీతి చేయకపోయి ఉంటే, ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ఆయన సూటిగా ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సోమవారమైనా చర్చకు సిద్ధం కావాలని స్పష్టం చేశారు. ఇందాపూర్, హెరిటేజ్ సంబంధంపై సభలో చర్చ జరపడానికి మండలి చైర్మన్ వద్ద అంగీకరించి, మళ్లీ ఎందుకు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. కట్టుకథలు, అబద్ధాలతో ఎంతోకాలం నిజాన్ని దాచలేరని, డైవర్షన్ కోసం దేవుడిని రాజకీయాల్లోకి లాగడం ఇకనైనా ఆపాలని ఆయన తేల్చి చెప్పారు. దేవుడి పేరుతో చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని అప్పిరెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ విలేకరుల సమావేశంలో ఇందాపూర్ డెయిరీ ముసుగులో టీటీడీ సొమ్మును హెరిటేజ్‌కి మళ్లించడానికి తెర వెనుక చంద్రబాబు సాగించిన అవినీతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా చూపారన్నారు.

# శ్రీరామ సైనిక్ స్కూల్‌కు భారత రక్షణ శాఖ గుర్తింపు

## దేశ వ్యాప్త సైనిక్ స్కూల్ అడ్మిషన్ కౌన్సెలింగ్‌కు ఎంపిక

తులసి విష్ణు ప్రసాద్

**కొల్లూరు:** దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ అడ్మిషన్ కౌన్సెలింగ్‌కు బాపట్ల జిల్లా కొల్లూరు మండలం చిలుమూరులోని శ్రీరామ సైనిక్ స్కూల్ ఎంపికైనట్లు పాఠశాల అధ్యక్షులు కొలసాని తులసి విష్ణుప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరంలో భారత రక్షణ శాఖ నుంచి శ్రీరామా సైనిక్ స్కూల్ అధికారిక గుర్తింపు పొందినట్లు వెల్లడించారు. ప్రైవేట్, పబ్లిక్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో దేశ వ్యాప్తంగా ఎంపికైన 79 పాఠశాలల్లో శ్రీరామా సైనిక్ స్కూల్ ఒకటని వివరించారు. ప్రిన్సిపాల్ కె.శ్రీకాంత్ మాట్లాడుతూ సైనిక్ స్కూల్ అభివృద్ధిలో భాగంగా అదనంగా సైనిక్ భవనం (సేనా భవన్), ఆధునిక సదుపాయాలతో ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై పోరుబాట

## ఈ నెల 23న అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతులు

- 28 నుంచి మార్చి 31 వరకు వివిధ దశల్లో ఆందోళనలు
- ఏప్రిల్ 4న విజయవాడలో మహాధర్నా
- బహుజన టీచర్స్ ఫెడరేషన్ వెల్లడి



**సాక్షి, అమరావతి:** చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కావొస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూపతి రామారావు, చిట్టేటి రమేష్ ఆక్షేపించారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీటీఏ ఆధ్వర్యంలో దశలవారీగా చేపట్టనున్న పోరాటాల కార్యాచరణను శనివారం వెల్లడించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలుపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని వారు మండిపడ్డారు. పీఆర్సీ కమిషన్ నియమించకపోవడం, మధ్యంతర భృతి ప్రకటించకపోవడం, 4 పెండింగ్ డీఏల మంజూరు, తమకు ఇవ్వాల్సిన రూ.34,000 కోట్ల బకాయిల విడుదలపై ప్రభుత్వం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటితో పాటు ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యక్ష ఆందోళనకు కార్యాచరణ ప్రకటించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జిల్లా స్థాయిలో అధికారులకు, అనంతరం ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందిస్తామన్నారు. అనంతరం ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని వెల్లడించారు. ఈ నెల 28 నుంచి మార్చి31 వరకు వివిధ దశల్లో నిరసనలు చేపట్టనున్నట్టు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 4న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం

- చంద్రబాబు మోసపూరిత నైజాన్ని ఎండగడతాం
- మార్చి 1 నుంచి మహోద్యమం చేపడతాం
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి:** రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. అన్నమయ్య జిల్లా రాయచోటి లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చంద్రబాబు చేతులు కలిపి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపి వేసి రాష్ట్రానికి, రాయలసీమకు మరణ శాసనం రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు వల్లే రాష్ట్రానికి ఆల్మట్టి రూపంలో ఒక శాపం వచ్చిందని, కేంద్రం కట్టాల్సిన పోలవరం ప్రాజెక్టును కమీషన్లు దోచుకోవడానికి చంద్రబాబు ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఇవాళ రాయలసీమ ఎత్తిపోతలనూ తన స్వార్థం కోసమే చంద్రబాబు అటకెక్కించారని దుయ్యబట్టారు. రాయలసీమలో తాగు, సాగునీటి తీవ్ర కొరతను, అలాగే రాయలసీమ ప్రయోజనాలను కాపాడేందుకు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మొదలు పెట్టినట్టు శ్రీకాంత్‌రెడ్డి గుర్తుచేశారు.

### ప్రజలకు అవగాహన కల్పిస్తాం

రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై కడపలో గ్రేటర్ రాయలసీమస్థాయి సమావేశం నిర్వహించి మార్చి 1 నుంచి మహోద్యమానికి శ్రీకారం చుడతామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించి, ఉద్యమ కార్యాచరణపై చర్చిస్తామన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాజంపేట పార్లమెంటు పరిశీలకుడు కొత్తమద్ది సురేష్ బాబు, హిందూపురం పరిశీలకుడు ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి, మదనపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్ అహ్మద్ తదితరులు మాట్లాడారు.

# శ్రీవారి భక్తులకు 'ఆప్కో' వస్త్రాలు

## టీటీడీతో కుదిరిన ఒప్పందం

**సాక్షి, అమరావతి:** తిరుమల శ్రీవారిని దర్శించుకునే వీఐపీ భక్తులకు వేదాశీర్వచనంలో అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజులు టీటీడీకి సరఫరా చేయడానికి ఆప్కో ఒప్పందం కుదుర్చుకున్నట్లు రాష్ట్ర మంత్రి ఎస్.సవిత శనివారం తెలిపారు. టీటీడీ నుంచి ఆప్కోకు ఇటువంటి ఆర్డర్ రావడం ఇదే తొలిసారని పేర్కొన్నారు. తొలి విడతగా 3 వేల కండువాలు, 5 వేల దుపట్టాలు, 90 వేల కాటన్ అప్పర్‌లు, 75 వేల కాటన్ బ్లౌజులు టీటీడీకి ఆప్కో సరఫరా చేయనున్నట్లు తెలిపారు. వీటిపై ఓం నమో వేంకటేశాయ అని తెలుగు, సంస్కృత భాషల్లో ముద్రించనున్నట్లు చెప్పారు.

# పోలవరం 41.15 మీటర్లే!

## నీటి నిల్వ ఎత్తుపై 2025-26 వార్షిక నివేదికలో కేంద్ర జల్ శక్తి శాఖ పునరుద్ఘాటన

### ప్రాజెక్టు పూర్తికి రూ.12,157.53 కోట్లు మాత్రమే ఇచ్చేందుకు 2024 ఆగస్టు 28 కేంద్ర కేబినెట్ ఆమోదం

**సాక్షి, అమరావతి:** రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నీటి నిల్వ ఎత్తు 41.15 మీటర్లేనని 2025–26 వార్షిక నివేదికలో కేంద్ర జల్‌శక్తి శాఖ పునరుద్ఘాటించింది. 41.15 మీటర్ల ఎత్తు వరకే నీటిని నిల్వ చేసేలా ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూ.12,157.53 కోట్లు ఇచ్చేందుకు 2024 ఆగస్టు 28న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని గుర్తు చేసింది. ఇందులో రూ.5,052.71 కోట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 2024–25లో అడ్వాన్సుగా ఇచ్చామని వెల్లడించింది. అంటే.. ఇక రూ.7,104.82 కోట్లు మాత్రమే పోలవరానికి కేంద్రం ఇవ్వనుంది. గోదావరి ట్రిబ్యునల్ అనుమతి మేరకు.. సీడబ్ల్యూసీ(కేంద్ర జలసంఘం) అటవీ పర్యావరణ సహా అన్ని అనుమతులు సాధించి.. 45.72 మీటర్ల గరిష్ట నీటి మట్టం, 194.6 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో 2005లో జలయజ్ఞంలో భాగంగా పోలవరం నిర్మాణాన్ని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు ద్వారా కుడి, ఎడమ కాలువల కింద 7.20 లక్షల ఎకరాలు.. కృష్ణా డెల్టాకు 80 టీఎంసీలు మళ్లించి 13.08 లక్షల ఎకరాలను స్థిరీకరించడం, గోదావరి డెల్టాలో 10.13 లక్షల ఎకరాలకు రెండో పంటకు సమృద్ధిగా నీళ్లందించి స్థిరీకరించడం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా 8 లక్షల ఎకరాలకు నీళ్లందించేలా అప్పట్లో ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం కరోనా ప్రతికూల పరిస్థితుల్లోనూ 2021 జూన్ 11 నాటికే 45.72 మీటర్ల ఎత్తుతో నీటిని నిల్వ చేసేలా పోలవరం స్పిల్ వేను వైఎస్ జగన్ సర్కార్ పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో 45.72 మీటర్ల ఎత్తుతో నీటిని నిల్వ చేసేలా ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు 2020 మార్చి 17న కేంద్రం అంగీకరించింది. కానీ.. అనంతరం చంద్రబాబు సర్కారు అధికారంలోకి వచ్చాక 2024 ఆగస్టు 28న కేంద్ర కేబినెట్‌లో పోలవరం నీటి నిల్వ ఎత్తును 41.15 మీటర్లకు పరిమితం చేసి ఆ మేరకు రూ.12,157.53 కోట్లు మాత్రమే ఇచ్చేలా తీర్మానాన్ని ఆమోదిస్తే.. ఆ కేబినెట్‌లో ఉన్న టీడీపీ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు అభ్యంతరం చెప్పకపోవడం గమనార్హం. ఇక దానిపై చంద్రబాబు సర్కార్ కనీసం నోరు విప్పలేదు. దీన్ని బట్టి రాష్ట్ర హక్కులను తాకట్టు పెట్టేసినట్లు స్పష్టమవుతోంది.

**రిజర్వాయర్ నుంచి బ్యారేజ్‌గా..!**

పోలవరంలో 41.15 మీటర్ల ఎత్తుకే నీటి నిల్వను పరిమితం చేస్తే 119.4 కేవలం టీఎంసీలు మాత్రమే ఉంటాయి. ఆ స్థాయికే నీటి నిల్వను పరిమితం చేస్తే.. పోలవరం కుడి, ఎడమ కాలువల కింద 1.98 లక్షల ఎకరాలకే.. అదీ గోదావరి వరద రోజుల్లో మాత్రమే నీళ్లందించడానికి అవకాశం ఉంటుందని అధికారులే స్పష్టం చేస్తున్నారు. ఇక కృష్ణా డెల్టాకు 80 టీఎంసీలు మళ్లింపు.. గోదావరి డెల్టా ఆయకట్టు స్థిరీకరణ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి నీళ్లందించే అవకాశాలే ఉండవని తేల్చి చెబుతున్నారు. అలాంటప్పుడు పోలవరం–బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు నిష్ఫలంగా అవుతుందని పేర్కొంటున్నారు. ఇక ఏడాది పొడవునా 960 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న విద్యుత్కేంద్రంలోనూ గోదావరికి వరద వచ్చే రోజుల్లో మాత్రమే అరకొరగా కరెంట్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందంటున్నారు. అంటే– పోలవరం రిజర్వాయర్‌ను ఓ బ్యారేజీగా మార్చేశారన్నది స్పష్టమవుతోంది.

**పోలవరం పనుల పురోగతి ఇలా..**

| పనులు | 2024 ఫిబ్రవరికి పూర్తయిన పనుల శాతం | 2025 డిసెంబర్‌కి పూర్తయిన పనుల శాతం | 20 నెలల్లో పనుల శాతం |
|---|---|---|---|
| హెడ్‌వర్క్స్(జలాశయం) | 70.91 | 81.61 | 10.7 |
| కుడి కాలువ | 92.75 | 92.79 | 0.04 |
| ఎడమ కాలువ | 72.84 | 73.40 | 0.56 |
| మొత్తం ప్రాజెక్టు | 74.60 | 81.45 | 6.85 |
| భూసేకరణ, నిర్వాసితులకు పునరావాసం | 22.47 | 27.40 | 4.93 |
| భూసేకరణ, పునరావాసంతో కలిపి మొత్తం ప్రాజెక్టు పనులు | 49.74 | 60.40 | 10.66 |

### గత 20 నెలల్లో చేసిన పనులు 6.85 శాతమే..

- పోలవరం పనుల్లో 2024 ఫిబ్రవరి నాటికే 74.60 శాతం పూర్తయ్యాయి. 2025 డిసెంబర్ నాటికి 81.45 శాతం పనులు పూర్తయినట్లు వార్షిక నివేదికలో కేంద్ర జల్ శక్తి శాఖ పేర్కొంది. అంటే.. చంద్రబాబు సర్కార్ అధికారంలోకి వచ్చాక 20 నెలల్లో చేసిన పనులు కేవలం 6.85 శాతం మాత్రమేనని స్పష్టమవుతోంది.
- ప్రాజెక్టుకు మొత్తం 1,55,464.88 ఎకరాల భూమిని సేకరించాలి. ఇందులో 1,27,262.79 ఎకరాల భూసేకరణకు 2020 మార్చి 17న కేంద్రం అంగీకరించింది. 2024 ఫిబ్రవరి నాటికి 1,13,124.17 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. ఇందులో లక్ష ఎకరాలను 2009 నాటికే వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సేకరించారు. 2025 డిసెంబర్ నాటికి 1,16,711.44 ఎకరాల భూసేకరణ జరిగింది. అంటే.. 20 నెలల్లో చంద్రబాబు సర్కార్ సేకరించిన భూమి కేవలం 3,587.27 ఎకరాలు మాత్రమే. ఇది కూడా 2024కు ముందు సేకరించిన భూమే. 2024–25లో కేంద్రం రూ.5,052.71 కోట్లు అడ్వాన్సు ఇవ్వడంతో అప్పట్లో సేకరించిన భూమికి ఇప్పుడు పరిహారం అందించారు.
- ప్రాజెక్టుతో 8 మండలాల్లోని 373 గ్రామాలు ముంపునకు గురవుతాయి. ఆ గ్రామాల్లోని 1,06,006 నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించాలి. తొలి దశలో 41.15 మీటర్ల వరకూ 172 గ్రామాల్లోని 38,060 నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించాలని.. ఆ తర్వాత సీడబ్ల్యూసీ మార్గదర్శకాల మేరకు నీటిని నిల్వ చేసే ఎత్తు పెంచుతూ 45.72 మీటర్ల కాంటూర్ పరిధిలోని 201 గ్రామాల్లోని 67,946 నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించాలని 2020లో కేంద్రం నిర్దేశించింది. ఆ మేరకు 2024 ఫిబ్రవరి నాటికే 38 గ్రామాల్లోని 12,797 నిర్వాసిత కుటుంబాలను 26 కాలనీల్లో నిర్మించిన ఇళ్లలోకి తరలించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పునరావాసం కల్పించింది. 2025 డిసెంబర్ నాటికి 14,371 కుటుంబాలకు పునరావాసం కల్పించారు. చంద్రబాబు సర్కారు ఒక్కటంటే ఒక్క పునరావాస కాలనీని కూడా పూర్తి చేయలేదు. అంటే.. 20 నెలల్లో కేవలం 1,574 నిర్వాసిత కుటుంబాలకు మాత్రమే పునరావాసం కల్పించారు. అదీ కూడా గత ప్రభుత్వం పూర్తి చేసిన ఇళ్లలో.. కేంద్రం అడ్వాన్సుగా ఇచ్చిన రూ.5052.71 కోట్ల నుంచి పరిహారం చెల్లించి పునరావాసం కల్పించడం గమనార్హం. దీన్ని బట్టి కేంద్రం అడ్వాన్సుగా ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుని పోలవరం పనులను పరుగులెత్తించడంలో చంద్రబాబు సర్కార్ ఘోరంగా విఫలమైందన్నది స్పష్టమవుతోంది.

## ఇంటర్ ప్రశ్న పత్రాల చేరవేతలో గందరగోళం

- ఒక సెంటర్ పేపర్లు మరో సెంటర్‌కు చేరవేత
- బండిల్స్‌లో ఉన్న పేపర్లపైనా అనుమానాలు

**సాక్షి, అమరావతి:** ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లలో గందరగోళం తలెత్తింది. ఒక సెంటర్‌కు వెళ్లాల్సిన పేపర్లు మరో సెంటర్‌కు పంపారని ఆయా కేంద్రాల అధికారుల్లో ఆందోళన నెలకొంది. సోమవారం నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నుంచి జిల్లా స్టోరేజ్ కేంద్రాలకు పేపర్లు తరలించారు. వాటిని అక్కడి నుంచి పరీక్షల నిర్వహణ సెంటర్లకు అందించేందుకు శుక్ర, శనివారాల్లో స్థానిక పోలీస్ స్టేషన్ల (కస్టోడియన్)కు చేరవేశారు. ఇక్కడి పేపర్లను ఆయా సెంటర్ల కస్టోడియన్స్, చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సెంటర్ ఆధారంగా డేటాను పరిశీలించగా, ఒక సెంటర్‌కు ఇవ్వాల్సిన పేపర్ బండిల్స్ స్థానంలో మరో సెంటర్‌వి వచ్చాయని గుర్తించారు. ఎన్టీఆర్ జిల్లా, అనంతపురం, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఇలా జరిగినట్టు స్థానిక ఆర్ఐవోలు గుర్తించారు. అలాగే, ఈ పేపర్ల సంఖ్య కూడా మారిపోయి ఉంటుందని అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా శనివారం వచ్చిన సెట్–3 పేపర్లలో తప్పులు ఉన్నట్టు, బండిల్స్ మారిపోయాయని గుర్తించినట్టు చెబుతున్నారు. మొదటి రెండు సెట్స్ సరిగానే ఉన్నాయని, చివరిగా వచ్చిన సెట్–3లోనే బండిల్స్ మారిపోయినట్టు సమాచారం. సోమవారం జరిగే పరీక్షల్లో సెట్–3 పేపర్లు ఇవ్వాల్సి వస్తే.. పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన బండిళ్లల్లో సెంటర్‌కు అవసరమైనన్ని పేపర్లు ఉన్నాయో లేదోనని అధికారులే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు స్పందిస్తూ దీనివల్ల ఎలాంటి సమస్యా లేదని పేర్కొన్నారు.

## రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

### నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

**సాక్షి, అమరావతి:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. సోమవారం మొదటి ఏడాది, మంగళవారం రెండో ఏడాది విద్యార్థులకు పరీక్షలు మొదలవుతాయి. ఈ ఏడాది మొదటి, రెండో ఏడాది పరీక్షలకు 10,57,312 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. వీరికోసం రాష్ట్రవ్యాప్తంగా 1,537 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో తాగునీరు, విద్యుత్ తదితర సదుపాయాలు కల్పించినట్లు బోర్డు కార్యదర్శి పి.రంజిత్ బాషా చెప్పారు. పరీక్షలు జరిగే గదుల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ల పర్యవేక్షణలో జిల్లా పరీక్ష కమిటీలు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లు తనిఖీలు చేస్తాయని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అదనపు బస్సు సర్వీసులు నడపాలని ఆర్టీసీని కోరామని చెప్పారు. విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. గంట ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ఏమైనా సందేహాలు, సమస్యలుంటే విద్యార్థులు 1800–425–1531(టోల్ ఫ్రీ) నంబర్‌ను ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చని సూచించారు.

## 24న విజయవాడలో 'ఇన్వెస్ట్‌మెంట్ బజార్'

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడి

**సాక్షి, అమరావతి:** ఇంధన సంరక్షణ రంగంలో పెట్టుబడులను విస్తరించేందుకు ఈ నెల 24న విజయవాడలో 'ఇన్వెస్ట్‌మెంట్' బజార్' నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణపై సీఎస్ శనివారం వర్చువల్‌గా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరిశ్రమలు, బ్యాంకులు, సాంకేతిక సంస్థలు, విధాన నిర్ణేతలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రాజెక్టుల్లో మరిన్ని పెట్టుబడి అవకాశాలను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని వెల్లడించారు. 50కి పైగా పరిశ్రమల ప్రతినిధులు, బ్యాంకర్లు, ఉన్నతాధికారులు పాల్గొననున్నట్లు ఏపీఎస్ఈసీఎం సీఈవో పి. పుల్లారెడ్డి తెలిపారు.

## ఏపీలో రెండు ఫేక్ వర్సిటీలు: యూజీసీ

**సాక్షి, న్యూఢిల్లీ:** రాష్ట్రంలో రెండు నకిలీ వర్సిటీలు ఉన్నట్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) తెలిపింది. అవి గుంటూరులో క్రైస్ట్ న్యూ టెస్ట్‌మెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖలోని బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా అని పేర్కొంది. ఈ వర్సిటీలు జారీ చేసే డిగ్రీలకు చట్టపరమైన చెల్లుబాటు లేదని స్పష్టం చేసింది. దేశం మొత్తమ్మీద ఇలాంటివి 32 విశ్వవిద్యాలయాలు ఉన్నట్లు యూజీసీ వెల్లడించింది.

## పీఏసీఎస్ ఉద్యోగులకు వేతన సవరణ చేపట్టండి

**సాక్షి, అమరావతి:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్) ఉద్యోగులకు వేతన సవరణ వెంటనే చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య శనివారం సీఎం చంద్రబాబుకు రాసిన లేఖలో డిమాండ్ చేశారు. జీవో 36ను అమలు చేయాలని కోరారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చి 20 నెలలవుతున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఉద్యోగులు సమ్మెబాట పట్టారన్నారు.

## క్లుప్తంగా...

### విమాన సర్వీసు రద్దుతో ప్రయాణికుల ఆందోళన

- ప్రతికూల పరిస్థితుల కారణంగా షార్జా సర్వీసు రద్దు చేసినట్టు వెల్లడి

గన్నవరం విమానాశ్రయంలో ఆందోళన చేస్తున్న ప్రయాణికులు

**విమానాశ్రయం(గన్నవరం):** షార్జా వెళ్లాల్సిన విమాన సర్వీస్ రద్దు కావడంతో ప్రయాణికులు శనివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం(గన్నవరం)లో ఆందోళనకు దిగారు. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన విమానం ప్రతి మంగళ, శనివారాల్లో షార్జా నుంచి ఉదయం 11 గంటలకు ఇక్కడికి చేరుకుని మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి వెళ్తుంది. షార్జాలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా శనివారం విమానం బయలుదేరలేదు.అప్పటికే షార్జా వెళ్లేందుకు 163 మంది ప్రయాణికులు ఇమ్మిగ్రేషన్ పూర్తి చేసుకుని గన్నవరం విమానాశ్రయంలోని అంతర్జాతీయ టెర్మినల్‌లో వేచి ఉన్నారు. విమాన సర్వీస్ రద్దు చేస్తున్నట్టు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధులు ప్రకటించడంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ విమానం ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. చివరికి ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు షార్జాకు విమానం ఏర్పాటు చేస్తామని విమానయాన సంస్థ ప్రకటించడంతో ప్రయాణికులు ఆందోళన విరమించి వెనుదిరిగారు.

### 67 మంది స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు వీఆర్ఎస్

**ఉక్కునగరం:** స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ప్రకటించిన వీఆర్ఎస్ – 3కి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో 67 మందికి ఆమోదం తెలిపినట్లు సమాచారం. డిసెంబర్ 23న వీఆర్ఎస్ – 3 ప్రకటించిన యాజమాన్యం, జనవరి 23ను ఉపసంహరణ గడువుగా నిర్ణయించింది. అయితే తమ దృష్టిలో ఉన్న అండర్ పెర్ఫార్మర్లు దరఖాస్తు చేయకపోవడంతో గడువును మరో వారంపాటు పొడిగించారు. అనంతరం ఆ వర్గానికి చెందిన ఉద్యోగులతో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. దీంతో సుమారు 840 దరఖాస్తులు అందినట్లు తెలిసింది. గడువు పొడిగించిన నేపథ్యంలో ఎక్కువ మందికి వీఆర్ఎస్ మంజూరవుతుందని ఉద్యోగులు భావించినప్పటికీ 67 మందికే ఆమోదం లభించడంతో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన వధూవరులకు వైఎస్ జగన్ ఆశీర్వాదం

**సాక్షి, అమరావతి:** ఏపీఐఐసీ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత శ్రీఘాకోళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం (రాజమహేంద్రవరం) కుమారుడి వివాహ వేడుకకు మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. బెంగళూరులో శనివారం జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు నాగ ఉమా యజ్ఞిత, యశ్వంత్‌లకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## ఏయూలో మరోసారి ఉద్రిక్తత

- వర్సిటీ ఎదుట ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన
- వివాదాల పరిష్కారానికి పీస్ కమిటీ ఏర్పాటు

ఏయూ ప్రధాన గేటు వద్ద నిరసన తెలుపుతున్న ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు

**విశాఖ సిటీ:** ఆంధ్రా యూనివర్సిటీలో రెండు రోజుల క్రితం ఆర్ఎస్ఎస్ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ అడ్డుకోవడంతో మొదలైన వివాదం.. శనివారం ఏబీవీపీ నిరసనతో మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. తమపై దాడి చేసిన ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆందోళన చేపట్టింది. ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు పోలీసులు ఈస్ట్ ఏసీపీ పరిధిలో సెక్షన్ 30 యాక్ట్‌ను అమలు చేశారు. అయినప్పటికీ శనివారం ఉదయమే ఏబీవీపీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఏయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని భారీ నిరసన చేపట్టారు. తమ కార్యకర్తలపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ లోపలకు చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు వర్సిటీ గేట్లను మూసివేసి, కేవలం ఐడీ కార్డులు ఉన్న విద్యార్థులను మాత్రమే లోపలికి అనుమతించారు. ఏబీవీపీ నేతల ఆందోళనకు మద్దతుగా బీజేపీ నేతలు కూడా రావడంతో అక్కడ వాతావరణం మరింత వేడెక్కింది.

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం**

నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఈస్ట్ ఏసీపీ లక్ష్మణమూర్తి వెంటనే అక్కడకు చేరుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఏబీవీపీ సంఘం నేతలు కాస్త మెత్తబడ్డారు. అనంతరం ఏయూ రిజిస్ట్రార్, ఇతర అధికారులు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. క్యాంపస్‌లో విద్యా వాతావరణాన్ని దెబ్బతీయవద్దని, రాజకీయ లేదా మతపరమైన కార్యక్రమాలకు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు సంయమనం పాటించాలని కోరారు.

**వివాదాల పరిష్కారానికి పీస్ కమిటీ ఏర్పాటు**

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గత కొన్ని రోజులుగా విద్యార్థి సంఘాల మధ్య జరుగుతున్న వివాదాన్ని పరిష్కరించడానికి ప్రత్యేకంగా ఒక పీస్ కమిటీని ఏర్పాటు చేశారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ సమక్షంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆర్డీఓ సుధా సాగర్, ఏసీపీ లక్ష్మణమూర్తి విద్యార్థి సంఘాలతో శనివారం సమావేశం అయ్యారు. వివాదానికి సంబంధించిన వీడియోలు, సాక్ష్యాధారాలను సోమవారం మధ్యాహ్నంలోగా రిజిస్ట్రార్‌కు అందించాలని రెండు వర్గాలకు సూచించారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ నాయకుల నుంచి వినతులు, అభ్యంతరాలు, వాదనలను పీస్ కమిటీ సభ్యులు సుమారు రెండు గంటల పాటు సావధానంగా విన్నారు. అలాగే మార్చి 2న పీస్ కమిటీ మరోసారి సమావేశమై తుది నిర్ణయం వెలువరిస్తుందని, అందుకు రెండు సంఘాలు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

## రెండురోజుల్లో జనజీవన స్రవంతిలోకి?

### దేవ్‌జీ, సంగ్రామ్, మరో పాతిక మంది మధ్యవర్తుల సంప్రదింపులు

**కోరుట్ల:** తెలంగాణలోని జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, పెద్దపల్లి జిల్లాకు చెందిన రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మరో పాతికమంది కీలక మావోయిస్టు నేతలు రెండు రోజుల్లో తెలంగాణకు చెందిన ఓ కీలక నేత సమక్షంలో లొంగిపోతున్నట్టు విశ్వసనీయ సమాచారం. దీనికి సంబంధించి స్పెషల్ బ్రాంచి, ఇంటెలిజెన్స్ పోలీసులతో కూడిన ఓ బృందం మధ్యవర్తులతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం జైళ్లలో ఉన్న మావోయిస్టుల లొంగుబాటుకు అవకాశం ఇచ్చి...మొదటగా ఛత్తీస్‌గఢ్‌లో అమలు చేస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో లొంగిపోయేందుకు సిద్ధమైన మావోయిస్టు నేతలు ఇతరత్రా పెద్దగా షరతులు పెట్టకుండా, జనజీవన స్రవంతిలో కలిసేటప్పుడు తమ భద్రతా సమస్యలపై భరోసా విషయంలో సంపూర్ణమైన హామీ కోసం ప్రయతిస్తున్నట్టు సమాచారం.

**మధ్యవర్తులెవరు..!?**

దేవ్‌జీ, సంగ్రామ్‌లకు, ఎస్ఐబీ స్పెషల్ టీంకు మధ్యవర్తులుగా తెలంగాణలోని ఓ యూనివర్సిటీ ప్రొఫెసర్, కొంత మంది పౌరహక్కుల నేతలు వ్యవహరిస్తున్నట్టు సమాచారం. వీరితో రాష్ట్రానికి చెందిన ఓ కీలకనేత టచ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల్లోని ఓ సేఫ్‌జోన్‌లో కీలక మావోయిస్టు నేతలు ఉన్నట్టుగా ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో కర్రె గుట్టల్లో మళ్లీ ఆపరేషన్ మొదలు కావడం కలవరం రేపుతోంది. ఈ లెక్కన అజ్ఞాతంలో ఉన్న కీలక మావోయిస్టు నేతలపై ఓ వైపు ఒత్తిడి పెంచుతూ.. మరోవైపు సంప్రదింపుల ప్రక్రియ సాగించే వ్యూహం కొనసాగుతున్నట్టు తెలిసింది. వారం రోజులుగా సంప్రదింపులు సాగుతున్నట్టు తెలుస్తుండగా ఇంకా కొలిక్కిరాలేదని సమాచారం. కాగా, లొంగిపోయేందుకు చర్చలు జరుపుతున్న పాతికమంది మావోయిస్టుల్లో కీలక నేతలు ఉన్నారా? లేదా అన్న సందేహాలు కూడా వెంటాడుతున్నాయి. మొత్తం మీద మరో రెండు మూడు రోజుల్లో పాతికమంది మావోయిస్టులు రాష్ట్ర ప్రభుత్వం సమక్షంలో లొంగిపోవడం ఖాయమని.. వారు ఎవరెవరు అన్న విషయంలో మాత్రం పూర్తిస్థాయిలో స్పష్టత లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

## మే 16 నుంచి గరుడ అవార్డులకు పోటీలు

### ఎస్వీ నాట్య కళాపరిషత్ కార్యదర్శి మునిరత్నం వెల్లడి

**తిరుపతి కల్చరల్:** ఎస్వీ నాట్య కళాపరిషత్ ఆధ్వర్యంలో మే 16 నుంచి 25వరకు గరుడ అవార్డులకు పోటీలు నిర్వహించనున్నట్టు పరిషత్ కార్యదర్శి కొత్తపల్లి మునిరత్నం తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం పోటీల వివరాలను మీడియాకు వెల్లడించారు. జాతీయ స్థాయి పౌరాణిక, సాంఘిక, బాలలపౌరాణిక నాటికలు, ఏకపాత్రాభినయం, లలిత సంగీత పోటీలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పోటీల్లో విజేతలకు గరుడ అవార్డ్స్‌తో పాటు నగదు, ప్రశంసాపత్రాలు అందించనున్నట్టు చెప్పారు. అర్హులైన కళాబృందాలు మార్చి 30లోగా దరఖాస్తులను ఎస్వీనాట్య కళాపరిషత్‌కు పంపించాలని సూచించారు. సమావేశంలో ఎస్వీ నాట్య కళాపరిషత్ కార్యవర్గ ప్రతినిధులు నాదమునిరెడ్డి, పి.వీరాచారి, ఎం.కోదండపాణి, జి.సుగుణలత పాల్గొన్నారు.

## పెండింగ్ ఎక్స్‌గ్రేషియా విడుదల

**సాక్షి, అమరావతి:** మరణించిన 95 మంది మత్స్యకారుల కుటుంబాలకు మత్స్యశాఖ గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (జీఏఐఎస్) కింద రూ.4.75 కోట్ల ఎక్స్‌గ్రేషియా విడుదల చేసినట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం తెలిపారు. ఇప్పటికే 90 మంది కుటుంబాల ఖాతాలకు పరిహారం జమచేశామన్నారు. సాంకేతిక కారణాలతో నిలిచిన మరో ఐదుగురి కుటుంబాలకు త్వరలో జమచేస్తామని చెప్పారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# కూర్మానికెంత కర్మమో!

## క్లుప్తంగా...

బీపీసీఎల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

### నీటి కోసం నిరసన

**ఉలవపాడు:** ప్రకాశం జిల్లా ఉలవపాడు మండల పరిధిలో బీపీసీఎల్ కంపెనీ గ్యాస్ సరఫరా పైపులైన్ నిర్మాణ పనులు చేస్తూ కరేడు గ్రామ పంచాయతీకి సంబంధించిన తాగునీటి పైపులైన్‌ను ధ్వంసం చేశారు. దీంతో రామకృష్ణాపురం గ్రామానికి నీటి సరఫరా నిలిచిపోయింది. దాదాపు పది రోజులు గడుస్తున్నా ఈ పైపు లైన్‌కు మరమ్మతులు చేయకపోవడంతో రామకృష్ణాపురం గ్రామస్తులు గ్రామ సమీపంలో నిర్మించిన బీపీసీఎల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఖాళీ బిందెలతో కార్యాలయం వద్దకు వచ్చి తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### నాలుగేళ్ల బాలికపై వృద్ధుడి అత్యాచారయత్నం

**దేవరపల్లి:** నాలుగేళ్ల బాలికపై 70 ఏళ్ల వృద్ధుడు అత్యాచారయత్నం చేసిన ఘటన తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలులో కలకలం రేపింది. గోపాలపురం మండలం గోపవరానికి చెందిన 70 ఏళ్ల వృద్ధుడు నేకూరి ఏలీసా పొగాకు పనుల కోసం యాదవోలుకు వచ్చి ఉంటున్నాడు. గ్రామానికి చెందిన రైతు ఎ.రాంబాబు బ్యారన్ వద్ద క్యూరింగ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బ్యారన్ సమీపంలో ఇంటి వద్ద శనివారం సాయంత్రం 6.30 గంటల సమయంలో నాలుగేళ్ల బాలిక ఆడుకుంటుండగా చేరదీసి అత్యాచారయత్నం చేసినట్టు సమాచారం. ఘటన పట్ల కోపోద్రిక్తులైన గ్రామస్తులు నిందితుడికి దేహశుద్ధి చేశారు. బాలికను వైద్య పరీక్షల కోసం గోపాలపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వృద్ధుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

- సాగర తీరంలో ఆలివ్ రిడ్లేల మృత్యు ఘోష
- నియంత్రణలేని చేపల వేట వాటికి శాపం
- చమురు వ్యర్థాలతో సముద్ర జలాలు కలుషితం
- అవగాహన కార్యక్రమాలు చేపట్టని అధికారులు
- జీవ వైవిధ్యానికి ప్రమాదమంటున్న పర్యావరణవేత్తలు



మృత్యువాత పడి సముద్ర తీరానికి కొట్టుకొని వచ్చిన తాబేళ్లు

**కాట్రేనికోన:** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు సుదీర్ఘ సముద్ర తీరం ఉంది. ఇక్కడ అంతర్వేది నుంచి కొత్తపాలెంలోని శాక్రిమెంటో లైట్‌హౌస్ మొగ వరకూ ఉన్న ప్రాంతంలో ఆలివ్ రిడ్లే తాబేళ్లు భారీగా మృత్యువాత పడుతుండడం తీవ్ర చర్చనీయాంశమైంది. నెల రోజుల వ్యవధిలో సుమారు వెయ్యికి పైగా తాబేళ్లు చనిపోయాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వీటిలో అధికంగా ఆడ తాబేళ్లే ఉండటం గమనార్హం. అటవీ శాఖ వైల్డ్‌లైఫ్ ఆధ్వర్యంలో నడుస్తున్న తాబేళ్ల పరిరక్షణ కేంద్రాలకు చెందిన సిబ్బంది రెండు రోజుల్లో ఎస్.యానాం వద్ద సుమారు 30 తాబేళ్లను, గచ్చకాయలపోర వద్ద 20 తాబేళ్లను పూడ్చి పెట్టారు. మత్స్య, అటవీ శాఖల అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం ఈ తాబేళ్లకు ప్రాణ సంకటంగా మారిందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. చేపల వేటకు వెళ్తున్న మత్స్యకారులకు ఆ శాఖ అధికారులు కనీస అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారు. అలాగే చనిపోయిన తాబేళ్లకు పోస్ట్‌మార్టం చేసి, తగిన అధ్యయనమూ చేయడం లేదు.

**హిందూ మహాసముద్రం నుంచి..**

సుమారు 350 ఏళ్లకు పైబడి జీవించే ఈ తాబేళ్ల మృత్యువాతకు కారణాలు వెతకాల్సి ఉంది. హిందూ మహాసముద్ర జలాల నుంచి సంతానోత్పత్తి కోసం ఇవి ఏటా నవంబరులో ఇక్కడకు వలస వస్తాయి. ఆడ తాబేలు గుడ్లు పెట్టేందుకు ఒడ్డుకు వస్తే.. మగ తాబేలు తీరంలోనే తన జత కోసం ఎదురు చూస్తూంటుంది. అనంతరం, ఆ రెండూ హిందూ మహాసముద్ర జలాల్లోకి వెళ్లిపోతాయి. ఇంత హాయిగా సాగిపోయే జీవవైవిధ్య ప్రక్రియలో పెద్ద కుదుపు. ప్రకృతి వైపరీత్యమో.. మానవ తప్పిదమో.. వేల సంఖ్యలో అవి మృత్యువాత పడుతున్నాయి. చమురు వ్యర్థాలతో సముద్ర జలాలు కలుషితం కావడం, ప్లాస్టిక్ వ్యర్థాలు, భారీ వలలకు చిక్కుకోవడం వంటి కారణాలతో విగత జీవులై కాకులు, కుక్కలు, నక్కల పాలవుతున్నాయి.

**రక్షణకు రూ.లక్షల వ్యయం**

అంతరించిపోతున్న జాతుల్లో ఆలివ్ రిడ్లే తాబేళ్లు ఒకటని గుర్తించి అటవీ శాఖ ఉమ్మడి జిల్లాలోని హోప్ ఐలాండ్, కొత్తపాలెం మొగ, గచ్చకాయలపోర, ఎస్.యానాం, వాసాలతిప్పల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసింది. ప్రతి కేంద్రం వద్ద నలుగురు సిబ్బంది నియమించింది.

**మత్స్యశాఖ అలసత్వం**

మత్స్యశాఖ అధికారుల అలసత్వం, నియంత్రణ లేని చేపల వేట, తాబేళ్ల రక్షణలో నిర్లక్ష్యం ఈ పరిస్థితికి దారి తీస్తోంది. చేపల వేటకు పనికిరాని, పాడైపోయిన ప్లాస్టిక్ వలలను సముద్ర జలాల్లో వదిలివేయడం.. వాటిలో తాబేళ్లు చిక్కుకోవడం.. వేటకు వెళ్లిన వారి వలల్లో పడిన తాబేళ్లు గంటలకొద్దీ అందులోనే ఉండిపోవలసి రావడం తదితర కారణాలతో తాబేళ్లు చాలా వరకూ మృత్యువాత పడుతున్నాయి. ఈ మేరకు మత్స్యశాఖ అధికారులు వేటకు వెళ్లేవారికి అవగాహన కల్పించాల్సి ఉంది.

ఎస్.యానాం సముద్ర తీరంలో తాబేళ్ల పునరుత్పత్తి కేంద్రం

సముద్ర జలాల్లో నిర్మించిన చమురు సంస్థల రిగ్గు

**కలుషితమవుతున్న జలాలు**

తీరం వెంబడి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న చమురు సంస్థలు, రొయ్యల హేచరీలు, ఓడలు రాకపోకలప్పుడు విడుదలయ్యే చమురు వ్యర్థాలతో సముద్ర జలాలు కలుషితమవుతున్నాయి. ఈ కాలుష్య కారక పరిస్థితుల వల్ల జలచరాల పునరుత్పత్తి సజావుగా సాగడం లేదు. నదీపాయలు, సముద్ర జలాల్లో చమురు సంస్థలు చేపట్టిన డ్రెడ్జింగ్ పనులుతో గోదావరి సహజత్వాన్ని కోల్పోయింది. దీంతో, చేపలు, రొయ్యలు ఈ పాయల వెంబడి రావడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద నీటికి ఎదురు వచ్చే అత్యంత రుచికరమైన పులసలు నానాటికీ తగ్గిపోతున్నాయని, చేపలు పడక జీవనోపాధి కోల్పోతున్నామని వారు అంటున్నారు.

**అంతరిస్తున్న జాతులపై అవగాహన అవసరం**

అంతరించిపోతున్న జలచరాల్లో తిండి సొర, సముద్ర గుర్రం, వేల్ షార్క్, ఆలివ్ రిడ్లే తాబేళ్ల పరిరక్షణకు అవగాహన సదస్సులు నిర్వహించాలి. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల జలచరాలకు ఎదురవుతున్న విపత్తులపై చేపల వేట చేస్తున్న మత్స్యకారులకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలి. ఈ దిశగా కాలుష్య నియంత్రణ శాఖ, అటవీ శాఖ (వన్య ప్రాణి సంరక్షణ), మత్స్యశాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి. తాబేళ్ల సంతానోత్పత్తి సమయంలో ఈ ప్రాంతంలో చేపల వేటను నిషేధించాలి. మత్స్య సంపద సంతానోత్పత్తికి అడ్డంకిగా మారుతున్న, సముద్ర జలాలను కలుషితం చేస్తున్న పరిశ్రమల యాజమాన్యాలకు తగిన విధంగా అవగాహన కల్పించాలి. అవసరమైతే వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### పోస్టుమార్టం చేయిస్తాం

తాబేళ్లు మృత్యువాత పడుతున్న విషయం నా దృష్టికి వచ్చింది. వాటికి పోస్టుమార్టం చేయిస్తాం. మత్స్యశాఖ అధికారులతో కలిసి అవగాహన సదస్సులు నిర్వహిస్తాం.

– ఎంవీ ప్రసాదరావు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అటవీ అధికారి

### అవగాహన సదస్సులు నిర్వహిస్తాం

అంతరించిపోతున్న సముద్ర జీవుల రక్షణపై విద్యార్థులు, స్థానిక మత్స్యకారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. పరిశ్రమలు, ఇతర సంస్థల ద్వారా వస్తున్న వ్యర్థాలతో సముద్ర జలాలు కలుషితమవుతున్నాయి. పాత వలలు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్ర జలాల్లో వేయకుండా చర్యలు చేపడతాం.

– వర్ధన్, మత్స్యశాఖ జేడీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

# గాడి తప్పుతున్న యువత

- సామాజిక మాధ్యమాల ప్రభావంతో పెడదారి
- పెళ్లైన తక్కువ వ్యవధిలోనే విడాకుల బాట
- పోలీసులనూ ఆశ్రయిస్తున్న పలువురు

టీటీసీ పూర్తి చేసిన సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి.. పొరుగు మండలంలోని పశు వైద్యశాలలో కాంపౌండర్‌గా పనిచేస్తున్న గోరంట్ల మండలానికి చెందిన యువకుడు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. విషయం తెలుసుకున్న ఇరువైపులా కుటుంబ పెద్దలు గత ఏడాది నవంబర్‌లో ఇద్దరికీ పెళ్లి చేశారు. కొద్ది రోజులు కాపురం అన్యోన్యంగా సాగింది. ఈ లోపు వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఆమె అర్హత సాధించకపోవడంతో భర్త మాట్లాడడం మానేశాడు. చివరకు కనిపించకుండా పోయాడు. దీంతో ప్రేమించి పెళ్లి చేసుకుని మోసం చేశాడని ధర్మవరం పీఎస్‌లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. అక్కడ పోలీసులు స్పందించపోవడంతో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ఎస్పీ వద్ద తన గోడు వెల్లబోసుకుంది.

... ఈ పరిస్థితి ఆమె ఒక్కరిదే కాదు... ప్రేమ వివాహం చేసుకున్న 70 శాతం మంది వివిధ కారణాలతో పోలీసులనో.. న్యాయస్థానాన్నో ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా ఇరువైపులా కుటుంబ పెద్దలకు మనో వేదన మిగులుతోంది.

**పుట్టపర్తి టౌన్:**

పాతికేళ్ల క్రితం వరకూ పిల్లలు తల్లిదండ్రుల అడుగుజాడల్లోనే నడిచేవారు. పెళ్లిళ్లు కూడా ఎక్కువ భాగం తల్లిదండ్రుల నిర్ణయం మేరకే జరిగేవి. పెళ్లి తర్వాత వారిద్దరి మధ్య ఏదైనా సమస్య తలెత్తితే ఇరు కుటుంబాల పెద్దలు కూర్చొని సమస్యకు పరిష్కారం చూపేవారు. పిల్లలకు సర్ది చెప్పి వారి మధ్య మనస్పర్థలు తొలగించి ఒక్కటి చేసేవారు. అయితే ప్రస్తుత పరిస్థితి మారిపోయింది. సెల్‌ఫోన్ మాయలో పడి ఒకరినొకరు అర్థం చేసుకోలేక విడిపోయేందుకు సిద్ధమవుతున్నారు. సర్దిచెప్పబోయే తల్లిదండ్రులను సైతం ధిక్కరిస్తున్నారు.



| | |
|---|---|
| సత్యసాయి జిల్లాలో రక్షణ కోరుతూ పోలీసులను ఆశ్రయించిన జంటలు | 32 |
| విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కిన దంపతుల సంఖ్య | 67 |
| విడాకుల పిటీషన్లలో ప్రేమ వివాహాలు | 70% |

**ప్రతి వందలో 30 వివాదాస్పదమే..**

అగ్ని సాక్షిగా జీవితమంతా కలసి ఉంటామని ఒక్కటవుతున్న జంటలు పెళ్లైన ఆరు నెలలు, ఏడాది గడవక ముందే మనస్పర్దలతో రోడ్డున పడుతున్నాయి. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ వాదనలకు దిగుతున్నారు. ఒకరి నిర్ణయాలు మరొకరు గౌరవించక పోవడం, మొండిగా వ్యవహరిస్తుండడంతో పరిస్థితి విషమించి చివరకు విడాకుల వరకూ వెళుతోంది. ప్రతి వంద జంటల్లో 30 వరకు ఇలాంటి కేసులే ఉంటున్నాయి. ఇటీవల జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదికకు అందుతున్న వినతులే ఇందుకు నిదర్శనం. పెద్దలు నచ్చచెప్పే ప్రయత్నాలకు అవకాశం కూడా ఇవ్వడం లేదు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్ తదితర సామాజిక మాధ్య మాలకు అలవాటు పడిన జంటలు ఒకరినొకరు అర్థం చేసుకునేందుకు కనీసం ఒక గంట పాటు సమయం కూడా కేటాయించక పోవడమే ఇందుకు కారణమని మానసిక శాస్త్రవేత్తలు అంటున్నారు.

### తల్లిదండ్రులు దృష్టి సారించాలి

ఆధునిక సాంకేతికతను సరైన మార్గంలో పిల్లలు వినియోగించుకునేలా తల్లిదండ్రులు నిఘా ఉంచాలి. ఈ క్రమంలోనే పిల్లల ప్రవర్తననూ గమనిస్తూ ఉండాలి. ఏమి చేస్తున్నారు. ఎవరితో మాట్లాడుతున్నారనే విషయాలు గమనిస్తూ ఉండాలి. ఒక్కసారి ప్రేమలో పడితే తర్వాత వారు బయటపడడం కష్టం. పెద్దలను ఎదరించి పెళ్లి చేసుకుంటారు. ఇద్దరూ మేజర్లు కావడంతో చట్టం కూడా అంగీకరిస్తుంది. ఆ తర్వాత చిన్నపాటి విషయంలోనూ ఏకీభవించకుండా మనస్పర్థలు చోటు చేసుకుని విడిపోయే వరకూ దారి తీస్తుంది. ఇలాంటి కేసులే ఎక్కువగా వస్తున్నాయి.

– సతీష్‌కుమార్, ఎస్పీ

# గర్భానికి నీటి బుడగల గండం

- అమ్మ అయ్యేందుకు అవరోధం
- పెరుగుతున్న పీసీఓడీ బాధితులు
- జీవనశైలి మార్పులే కారణం
- ఫాస్ట్ ఫుడ్, జంక్‌ఫుడ్‌లతో ముప్పు

**కర్నూలు(హాస్పిటల్):** ఒకప్పుడు 12 ఏళ్లు దాటిన తర్వాత ఆ వేడుక చూసేవారు. ఇప్పుడు నిండా పదేళ్లు నిండకుండానే ఆడపిల్లలు పెద్దమనిషై పోతున్నారు. మరికొందరు పాతికేళ్లు వచ్చినా నెలసరి సరిగ్గా రాని పిల్లలున్నారు. ప్రకృతిసిద్ధంగా సాగాల్సిన రుతుప్రక్రియ గతి తప్పుతోంది. గర్భంలో నీటి బుడగల రూపంలో పీసీఓడీ అనే ఆరోగ్య సమస్య నేటి తరాన్ని వేధిస్తోంది. ఒకప్పటిలా గాకుండా గతి తప్పిన జీవనశైలే ఇందుకు కారణమని వైద్యులూ హెచ్చరిస్తున్నారు. పీసీఓడీ లేదా పీసీఓఎస్ అనేది మహిళల్లో అండశయాలను ప్రభావితం చేసే ఒక పరిస్థితి. ప్రొజెస్టెరాన్, ఈస్ట్రోజెన్ హార్మోన్లను ఉత్పత్తి చేసే పునరుత్పత్తి అవయవాలు రుతుక్రమాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. తక్కువ మొత్తంలో హార్మోన్లు ఇన్హిబిన్, రిలాక్సిన్, ఆండ్రోజెన్ అని పిలిచే మగ హార్మోన్లను ఉత్పత్తి చేస్తాయి. ఒకప్పుడు సమాజంలో దాదాపు 10 శాతం మంది మహిళలు పీసీఓడీతో బాధపడేవారు. ఇప్పుడు 30 నుంచి 40 శాతం యువతులను ఈ సమస్య వేధిస్తోంది. ఫలితంగా సకాలంలో త్వరగా రజస్వల అయ్యే బాలికలు కొందరైతే, అసలు పుష్పవతే గాని వారు మరికొందరు ఉంటున్నారు. పుష్పవతి అయినా గర్భంలో నీటి బుడగల కారణంగా నెలసరి సరిగ్గా రాని పిల్లలే ఈ కాలంలో ఎక్కువగా ఉంటున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్య కారణంగా సంతానలేమి సమస్యలు అధికమవుతున్నాయని వారు పేర్కొంటున్నారు. జిల్లాలోని గైనకాలజిస్టుల వద్దకు వచ్చే యువతుల్లో అధిక శాతం పీసీఓడీ సమస్యతో వస్తున్నారు.

**పీసీఓడీ అంటే...!**

పాలిసైటిక్ ఓవేరియన్ డిసీజ్ (పీసీఓడీ) అంటే పాలిసైటిక్ అండాశయ వ్యాధి అని అర్థం. ఇందులో స్త్రీ అండాశయాలు పెద్ద సంఖ్యలో అండాశయాలు లేదా పాక్షికంగా పరిపక్వ గుడ్లను ఉత్పత్తి చేస్తాయి. కాలక్రమేణా ఇవి అండాశయాల్లో తిత్తులుగా మారతాయి. దీని కారణంగా అండాశయాలు పెద్దవిగా మారి పెద్ద మొత్తంలో మగ హార్మోన్లను స్రవిస్తాయి. దీనివల్ల వంధ్యత్వానికి, క్రమరహిత రుతు చక్రాలు, జుట్టు రాలడం, అసాధరణ బరువు పెరిగేందుకు కారణమవుతాయి. ఆహారం, జీవనశైలి మార్పుల ద్వారా పీసీఓడీని నియంత్రించవచ్చు.

**పీసీఓఎస్ అంటే...**

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్(పీసీఓఎస్) అనేది జీవక్రియ రుగ్మత. దీనిలో స్త్రీ వారి పునరుత్పత్తి సంవత్సరాల్లో(12 నుంచి 51 ఏళ్ల మధ్య) హార్మోన్ల అసమతు ల్యతతో ప్రభావితం అవుతుంది. మగ హార్మోన్ల స్థాయి పెరగడం వల్ల స్త్రీలు రుతుక్రమాన్ని దాటవేయవచ్చు. సక్రమంగా అండం సక్రమంగా గర్భం దాల్చడం కష్టమవుతుంది. శరీరం, ముఖంపై ఏకకాలంలో అసాధారణంగా జుట్టు పెరగడం వల్ల దీర్ఘకాలంలో గుండె జబ్బులు, మధుమేహం వచ్చే అవకాశం ఉంది. పీసీఓఎస్ ఒక తీవ్రమైన వైద్యపరిస్థితి. దీనికి సరైన వైద్య సంరక్షణ, శస్త్రచికిత్స అవసరం అవుతుంది. చాలా మంది స్త్రీలకు పీసీఓడీ/పీసీఓఎస్ ఉన్నట్లు కూడా తెలియదు.



పీసీఓఎస్ సమస్య చిత్రం

### పీసీఓడీతో అనేక సమస్యలు

పీసీఓడీతో పోలిస్తే పీసీఓఎస్ ఉన్న స్త్రీలు సాధారణం కంటే ఎక్కువగా పురుష హార్మోన్లను ఉత్పత్తి చేస్తారు. ఈ హార్మోన్ అసమతుల్యత వల్ల వారిలో రుతుక్రమం సక్రమంగా జరగదు. దీంతో పాటు గర్భవతి కావడం కూడా కష్టమవుతుంది. దీనివల్ల స్త్రీలలో అనూహ్య హార్మోన్ల మార్పులతో పాటు మధుమేహం, సంతానలేమి, మొటిమలు, అవాంచిత రోమాల పెరుగుదల ఉంటాయి.

### ఆహారపు అలవాట్లే పీసీఓడీకి కారణం

ఒకప్పుడు ఆడపిల్లలు ఇంట్లో అన్ని పనులూ చేసుకుంటూ చదువుకునే వారు. కానీ ఇప్పుడు వారి దృష్టి ఎక్కువగా చదువుపైనే ఉంటోంది. దీనివల్ల వారిలో శారీరక శ్రమ తగ్గిపోయింది. దీనికితోడు జంక్‌ఫుడ్, ఫాస్ట్‌ఫుడ్ తినడం ఎక్కువైంది. ఈ ఆహారపు అలవాట్ల వల్ల పీసీఓడీ సమస్య అధికమైంది. ఇటీవల కాలంలో ఈ సమస్యపై అవగాహన పెరగడంతో చికిత్స చేయించుకునే వారి సంఖ్య పెరిగింది. చికిత్స, మందులు, ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామంతో దీనిని నియంత్రణలో ఉంచుకోవచ్చు.

– డాక్టర్ జీఎస్. స్నిగ్ధ, ప్రొఫెసర్, గైనకాలజి విభాగం, జీజీహెచ్, కర్నూలు

# అహోబిలంలో టీడీపీ 'భూ'తాలు!

- ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన అధికార పార్టీ నాయకులు
- జలవనరుల భూమికి ఎసరు
- పోలీస్ స్టేషన్ స్థలం స్వాహాకు సన్నాహాలు
- వారంరోజులుగా ఫిర్యాదులు చేస్తున్నా కన్నెత్తి చూడని అధికారులు

ఇక్కడ చెట్లు తొలగించి శుభ్రం చేసిన ఈ స్థలం అహోబిలం పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి దేవస్థాన నిర్వాహకులు కేటాయించినది. దిగువ అహోబిలం నుంచి ఎగువ అహోబిలం వెళ్లే బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉండటంతో ఈ స్థలంపై గ్రామానికి చెందిన ఓ టీడీపీ నాయకుడు కన్ను పడింది. దీపం ఉండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా వెంటనే అక్కడున్న కంపచెట్లు తొలగించి మన్ను తోలుకున్నారు. ఈ విషయం పోలీసులకు తెలిసి 'పోలీసు స్టేషన్ స్థలమే కబ్జా చేస్తావా' అని అడగడంతో ఈ విషయం దేవస్థానం వారివద్దనే తేల్చుకుంటానని చెప్పినట్లు తెలుస్తోంది.

ఈ స్థలం మైనర్ ఇరిగేషన్ పరిధిలోని మఠంవారి చెరువు (మఠమోల్ల చెరువు)ది. చెరువు బాగోగులు చూసుకునేందుకు కార్యాలయం ఏర్పాటు చేయాలని జల వనరుల శాఖ అధికారులు కోరితే 282 సర్వేనంబర్‌లో రెండు ఎకరాలు కేటాయించారు. ఇది అన్యాక్రాంతమవుతూ 0.80 ఎకరాలే మిగిలింది. ఈ స్థలం విలువ రూ. కోటి పైనే ఉండటంతో గ్రామంలోని 20 మంది టీడీపీ నాయకులు కంచె ఏర్పాటు చేసుకున్నారు. అందులో షెడ్లు (బంకులు) వేస్తున్నారు. ఈ నిర్మాణాలు పూర్తయితే ఇక్కడ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు బాడుగకు ఇస్తే నెలనెలా రూ. లక్షల్లో వస్తాయని టీడీపీ నాయకులే చెబుతున్నారు.

**ఆళ్లగడ్డ:** అధికారం మాది.. అడిగేదెవరో చూద్దాం.. అన్న ధీమాతో 'పచ్చ' నేతల బరితెగింపునకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఖాళీ జాగా కనిపిస్తే చాలు దాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా 'తమ్ముళ్లు' భూ దందాకు యత్నిస్తున్నారు. అసైన్‌మెంట్, ప్రభుత్వ, పోరంబోకు, జలవనరుల భూములతో పాటు పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి దేవస్థానం కేటాయించిన స్థలం కావేవి కబ్జాకు అనర్హం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అభాసుపాలవు తామని టీడీపీ నేతలే చెబుతున్నా అక్రమార్కులు వెనుకడుగు వేయడం లేదు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నంద్యాల జిల్లా అహోబిలంలో టీడీపీకి చెందిన ఓ వర్గం ఇష్టానుసారంగా కబ్జాలకు పాల్పడుతున్నా అడిగే వారు ఎవరూ లేకుండా పోయారు. అడ్డుకోవాల్సిన అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి ఏమి చేయలేని దుస్థితిలో ఉన్నారు.

**పోటీ పడి.. కబ్జాలకు తెగబడి**

అధికారం ఎప్పుడు చేజారి పోతుందోనని, అందినకాడికి దోచుకోవాలన్న తలంపుతో టీడీపీ నాయకులు పోటీ పడుతున్నారు. ఒకరు తెలుగుగంగ స్థలానికి రాళ్లు పాతితే, మరొకరు రెవెన్యూ గెస్ట్‌హౌస్ స్థలానికి మట్టి తోలుతారు. ఇంకొందరు మఠం స్థలానికి కంచె వేస్తారు. ఇది చాలనట్లు మఠంవారి చెరువు స్థలానికి చుట్టూ సిమెంట్ గోడ కడుతున్నారు. ఒక టీడీపీ నాయకుడు ఏకంగా పోలీస్ స్టేషన్‌కోసం ఇచ్చిన స్థలంలో చెట్లు తొలగించి గ్రావెల్ తోలి ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నాడు. ఇలా అహోబిలంలో ఎక్కడ గజం స్థలం ఖాళీగా కనిపించిన ఆక్రమించుకోవడమే పనిగా టీడీపీ నాయకులు పెట్టుకున్నారు.

జలవనరుల శాఖ స్థలం చుట్టూ కంచె వేసిన దృశ్యం

### కళ్లు మూసుకుంటాం.. కబ్జా చేసుకోండి!

అక్రమార్కులు కనిపించిన స్థలాలన్నీ కబ్జా చేస్తూ క్రయ,విక్రయాలు జరుపుతూ రూ. కోట్లు గడిస్తున్నారు. కొందరు చూడలేక తగిన చర్యలు తీసుకోండి.. లేదంటే రూ. కోట్లు విలువైన ప్రభుత్వ భూమి పరులపాలవుతుందని సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం కనిపించడం లేదు. ఇప్పటి వరకు అక్కడకు వెళ్లి పరిశీలించిన దాఖలాలు లేవు. కొన్ని చోట్ల అధికారులే అనధికారికంగా ఎన్‌ఓసీలు ఇచ్చి అక్రమ నిర్మాణాలకు పన్ను రసీదులు సైతం ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థలాలను క్రమబద్ధీకరణ చేసుకునేలా కొందరు అధికారులు సహకరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

# గెట్... సెట్... గో
# గెటప్ ఛేంజ్

వెరైటీ క్యారెక్టర్స్ వచ్చినప్పుడు నటీనటులు పర్ఫార్మెన్స్ పరంగానే కాదు... లుక్స్ పరంగా కూడా వెరైటీ చూపించడానికి రెడీ అయిపోతారు. ఒక్కోసారి గుర్తు పట్టడానికి వీలు లేనంతగా క్యారెక్టర్‌కి తగ్గట్టు మారిపోతారు. డార్క్ మేకప్, ప్రొస్థెటిక్ మేకప్... ఇలా మేకప్‌తో డిఫరెన్స్ చూపించడంతో పాటు ఫిజికల్‌గా కూడా క్యారెక్టర్‌కి తగ్గట్టు సన్నబడతారు... లావైపోతారు. హీరోలైతే క్లీన్ షేవ్ లుక్‌లోకి మారిపోతారు... క్యారెక్టర్ డిమాండ్ చేస్తే గెడ్డం పెంచుకుంటారు... జుట్టు కూడా పెంచుకుంటారు. ప్రస్తుతం రామ్‌చరణ్, ఎన్టీఆర్, రవితేజ, నాని, అఖిల్, సాయి దుర్గాతేజ్, విరాట్ కర్ణ, సంపూర్ణేష్ బాబు... ఇలా స్టార్ హీరోస్‌తో పాటు యంగ్ హీరోస్ తమ సినిమాల కోసం గెటప్ ఛేంజ్ చేశారు. గెట్... సెట్... గో అంటూ ఇలా గెటప్ ఛేంజ్ చేసిన ఆ హీరోలు, వారు చేస్తున్న సినిమాల గురించి ఓ లుక్ వేద్దాం.

• మహేశ్ బాబు

• ఎన్టీఆర్

• రామ్‌చరణ్

• రవితేజ

• విరాట్ కర్ణ

• నాని

• సాయి దుర్గా తేజ్


• సంపూర్ణేష్ బాబు

• అఖిల్

### • తొలిసారి ఫుల్ మాస్ లుక్‌లో...

'గుంటూరు కారం' (2024) వంటి హిట్ మూవీ తర్వాత మహేశ్‌బాబు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'వారణాసి'. 'ఆర్ఆర్ఆర్' (2022) వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో ప్రియాంకా చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారు. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ అంతర్జాతీయ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు తొలిసారి ఫుల్ మాస్ లుక్‌లోకి మారిపోయారు. గతంలో ఎన్నడూ కనిపించనంతగా పొడవాటి హెయిర్ స్టైల్, గెడ్డంతో ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారాయన. ఇప్పటికే విడుదలైన మహేశ్ గెటప్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. మహేశ్‌బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతోన్న ఈ అడ్వెంచరస్ మూవీ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'వారణాసి'ని గ్లోబల్ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రాజమౌళి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో విడుదల చేయనున్నట్లు యూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా వేసిన వారణాసి సెట్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచనుందట. 'వారణాసి'పై ఇండస్ట్రీ వర్గాల్లో, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా 2027 ఏప్రిల్ 7 విడుదల కానుంది.

### • సరికొత్తగా...

'దేవర' వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'డ్రాగన్' (పరిశీలనలో ఉన్న టైటిల్). 'కేజీఎఫ్ 1, కేజీఎఫ్ 2, సలార్' వంటి హిట్ చిత్రాల తర్వాత డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా 'ఎన్టీఆర్ నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోంది. రుక్మిణీ వసంత్ హీరోయిన్. బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కల్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ సరికొత్త లుక్‌లోకి మారిపోయారు. తన పాత్రకు తగ్గట్టు సన్నగా మారిపోయారాయన. ఇప్పటికే విడుదలైన ఆయన లుక్స్ ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. ఈ మూవీలో ఎన్టీఆర్ రెండు గెటప్స్‌లో కనిపించనున్నారని టాక్. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ మూవీ కోసం మూడువేల మంది జూనియర్ ఆర్టిస్టులతో ఓ భారీ యాక్షన్ ఎపిసోడ్, అలాగే సుమారు 2000 మందితో తీసిన పాట హైలైట్‌గా మారనున్నాయి. జూన్ 25న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

### • ఇరుముడి కోసం

వరుస సినిమాలు చేస్తూ జెట్ స్పీడ్‌లో దూసుకెళుతుంటారు రవితేజ. క్లాస్, మాస్... ఇలా పాత్రకి తగ్గట్టు ఎప్పటికప్పుడు ఆయా లుక్‌లోకి మారిపోతుంటారాయన. రవితేజ హీరోగా నటిస్తున్న చిత్రం 'ఇరుముడి'. ఆయన కెరీర్‌లో 77వ సినిమాగా రూపొందుతోన్న ఈ సినిమాకి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియా భవాని శంకర్ కథానాయికగా నటిస్తుండగా, రవితేజ కుమార్తె పాత్రను బేబీ నక్షత్ర పోషిస్తున్నారు. సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంటోంది. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత నేపథ్యంలో రూపొందుతోన్న ఈ సినిమాలో అయ్యప్ప మాలధారిగా కనిపించనున్నారు రవితేజ. ఇప్పటికే విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఈ పాత్ర కోసం రవితేజ మేకోవర్ అయ్యారు. ''పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోన్న చిత్రం 'ఇరుముడి'. రవితేజ పుట్టినరోజు (జనవరి 26) సందర్భంగా విడుదల చేసిన టైటిల్, రవితేజ ఫస్ట్ లుక్ పోస్టర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. సంప్రదాయ అయ్యప్ప మాల దుస్తులు ధరించిన శక్తివంతమైన ఆధ్యాత్మిక లుక్‌లో రవితేజ చక్కగా ఒదిగిపోయారనే ప్రశంసలు లభించాయి. దర్శకుడు శివ నిర్వాణ పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను రూపొందించారు. ఇందులో తండ్రీకూతుళ్ల మధ్య బలమైన బంధం ఉంది. రవితేజ మునుపెన్నడూ చేయని ఒక విభిన్నమైన పాత్ర చేస్తున్నారు. ఈ సినిమా కోసం కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీకి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తుండగా, విష్ణు శర్మ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. 'ఇరుముడి' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది'' అని చిత్రయూనిట్ తెలిపింది.

### • మరోసారి మ మ మాస్

రామ్‌చరణ్ ఫుల్ మాస్ లుక్‌లో నటించిన తొలి చిత్రం 'రంగస్థలం' (2018). సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సమంత కథానాయిక. ఈ సినిమాలో పొడవాటి జుట్టు, గెడ్డం, లుంగీ... ఇలా పక్కా మాస్ లుక్‌లో కనిపించిన రామ్‌చరణ్ ఆ తర్వాత లుక్స్ మార్చారు. తాజాగా ఆయన నటిస్తున్న పాన్ ఇండియన్ ఫిల్మ్ 'పెద్ది'. 'ఉప్పెన'తో (2021) బ్లాక్‌బస్టర్ అందుకున్న బుచ్చిబాబు సానా ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో జగపతి బాబు, శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతోన్న ఈ సినిమాలో పల్లెటూరి యువకుడి పాత్రలో కనిపించనున్నారు రామ్‌చరణ్. ఈ మూవీ కోసం మరింత మాస్ లుక్‌లోకి మారారాయన. ఇప్పటికే విడుదలైన లుక్స్, గ్లింప్స్, సాంగ్ చూస్తే ఆయన ఎంత మాస్‌గా కనిపించనున్నారో అర్థం అవుతోంది. ఈ సినిమా కోసం పొడవైన జుట్టు, గెడ్డం, లుంగీ... ఇలా రెండోసారి మ మ మాస్ లుక్‌లోకి మారిపోయారు. ఆట కూలీ అనే కొత్త కాన్సెప్ట్‌ను ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నారు దర్శకుడు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి విడుదలైన 'చికిరి చికిరి...' పాట 200 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, సినిమాపై మరింత బజ్‌ని పెంచింది. ఈ మూవీని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న విడుదల చేయనున్నట్లు తొలుత ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఏప్రిల్ 30కి వాయిదా వేశారు.

### • ప్యారడైజ్ కోసం...

హీరో నాని మరోసారి ఫుల్ మాస్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే 'దసరా', 'హిట్ : ది థర్డ్‌కేస్' వంటి సినిమాల్లో ఫుల్ మాస్‌గా కనిపించిన ఆయన తాజాగా 'ది ప్యారడైజ్' మూవీ కోసం పవర్‌ఫుల్ మాస్ లుక్‌లోకి మేకోవర్ అయ్యారు. నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'దసరా'. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించిన ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించారు. 2023 మార్చి 30న విడుదలైన ఈ మూవీ బ్లాక్‌బస్టర్ అందుకుంది. 'దసరా' వంటి హిట్ మూవీ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల, సుధాకర్ చెరుకూరి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ది ప్యారడైజ్'. ఈ మూవీలో మంచు మోహన్‌బాబు, రాఘవ్ జుయల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పీరియాడికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాలో జడల్ అనే రా రస్టిక్ పాత్రలో నటిస్తున్నారు నాని. ఇప్పటికే విడుదల చేసిన స్టిల్‌లో నాని రెండు జడలు వేసుకుని పక్కా మాస్ లుక్‌లో కనిపించగా ఏ స్థాయిలో స్పందన వచ్చిందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. నాని లుక్, స్టోరీ, టేకింగ్... ఇలా ప్రతిదీ వైవిధ్యంగా ఉండేలా తెరకెక్కిస్తున్నారట శ్రీకాంత్ ఓదెల. ఈ సినిమాని తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో మార్చి 26న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ తొలుత ప్రకటించింది. అయితే ఆ తేదీకి పోస్ట్‌పోన్ అయ్యి ఆగస్టు 21న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

### • లెనిన్ కోసం...

అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లెనిన్'. 'వినరో భాగ్యము విష్ణుకథ' మూవీ ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్మెంట్స్ పతాకాలపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో పవర్‌ఫుల్ మాస్ లుక్‌లో కనిపించనున్నారు అఖిల్. ఇందు కోసం ఆయన ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారు. పొడవాటి జుట్టు, గెడ్డంతో ఫుల్ మాస్ లుక్‌లోకి మారిపోయారు. రాయలసీమ నేపథ్యంలో సాగే రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా 'లెనిన్' రూపొందుతోంది. ఈ మూవీలో తన పాత్ర కోసం తొలిసారి రాయలసీమ యాసలో డైలాగులు చెబుతున్నారు అఖిల్. ఇప్పటికే విడుదల చేసిన ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌కి మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ''గతాన్ని తరమడానికి పోతా... మా నాయన నాకో మాట సెప్పినాడు.. పుట్టేటప్పుడు ఊపిరి ఉంటాది రా.. పేరు ఉండదు, అట్నే పోయేటప్పుడు ఊపిరుండదు.. పేరు మాత్రమే ఉంటాది. ఆ పేరు ఎట్టా నిలబడాలంటే...'' అంటూ రాయలసీమ యాసలో అఖిల్ చెప్పిన డైలాగ్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ మూవీని వేసవి కానుకగా మే 1న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

### • సంబరాల కోసం...

'విరూపాక్ష', 'బ్రో' వంటి హిట్ సినిమాల తర్వాత సాయిదుర్గా తేజ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఎస్‌వైజీ' (సంబరాల ఏటిగట్టు). ఈ సినిమా ద్వారా రోహిత్ కేపీ దర్శకునిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో ఐశ్వర్యా లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తున్నారు. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్మెంట్‌పై 'హను-మాన్' (2024) వంటి పాన్ ఇండియన్ హిట్ అందుకున్న కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో సాయి దుర్గా తేజ్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ప్రత్యేకించి తన పాత్ర కోసం సాయిదుర్గా తేజ్ కండలు తిరిగిన దేహంతో, గుబురు గడ్డంతో ఫుల్‌గా మేకోవర్ అయ్యారు. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఇప్పటివరకూ చూడని పాత్రలో సాయిదుర్గా తేజ్ ప్రేక్షకులను అలరిస్తారని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. ఇప్పటికే రెండుసార్లు విడుదల వాయిదాపడ్డ ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్‌ని మాత్రం మేకర్స్ ప్రకటించలేదు.

### • నాగబంధంలో...

'పెదకాపు' (2023) చిత్రం ఫేమ్ విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న ద్వితీయ సినిమా 'నాగబంధం'. 'ది సీక్రెట్ ట్రెజర్' అన్నది ట్యాగ్‌లైన్. నభా నటేష్, ఐశ్వర్యా మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. నిర్మాత అభిషేక్ నామా ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. జగపతిబాబు, జయప్రకాశ్, మురళీ శర్మ, బీఎస్ అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సినిమా కోసం సరికొత్తగా మేకోవర్ అయ్యారు విరాట్ కర్ణ. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్స్, గ్లింప్స్ ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. ''అభిషేక్ నామా అత్యంత భారీగా రూపొందిస్తున్న చిత్రం 'నాగబంధం'. మహాశివరాత్రి సందర్భంగా ఇటీవల విడుదలైన ఈ మిస్టికల్ ఎపిక్ టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. కేవలం 24 గంటల్లోనే 20 మిలియన్‌కు పైగా వ్యూస్ సాధించి, దేశవ్యాప్తంగా ట్రెండింగ్ చార్ట్స్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఈ మూవీ కోసం విరాట్ కర్ణ అద్భుతంగా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. తన గత ఇమేజ్‌కు పూర్తి భిన్నంగా శివుని అవతారంలో కనిపించడం, హై ఎనర్జీతో ఆయన చేసిన నటన ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తుంది. మా సినిమాని వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది.

### • సరికొత్త బిర్యానీ...

'ది ప్యారడైస్' సినిమాలో నటుడు సంపూర్ణేష్ బాబు కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో జడల్ పాత్ర పోషిస్తున్న నాని స్నేహితుడు బిర్యానీ పాత్రలో సంపూర్ణేష్ కనిపించనున్నారు. బిర్యానీ పాత్ర లుక్‌ని ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పాత్రలో సంపూర్ణేష్ గెటప్ ఆశ్చర్యపరచేలా ఉంది. పొడవాటి హెయిర్, గెడ్డం, రఫ్ లుక్, ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్‌తో ఈ పాత్ర కోసం సరికొత్తగా మేకోవర్ అయ్యారాయన. ఈ మూవీ నుంచి విడుదలైన సంపూర్ణేష్ పోస్టర్‌లో రక్తంతో తడిసిన చేయి, భుజంపై గొడ్డలి చూస్తుంటే ఆయన పాత్ర కూడా పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలుస్తోంది.

పైన పేర్కొన్న హీరోలే కాదు... మరికొంత మంది కూడా తమ పాత్రల కోసం సరికొత్తగా గెటప్ ఛేంజ్ చేస్తున్నారు.

- దేరంగుల జగన్ మోహన్

## యాక్షన్... ఎమోషన్

• రాజ్‌తరుణ్

రాజ్ తరుణ్, ఆరి అరుజునన్, అమ్ము అభిరామి, కిశోర్ ప్రధాన పాత్రల్లో నటించిన ద్విభాషా (తెలుగు, తమిళం) చిత్రం 'గాడ్స్ ఆఫ్ సోల్జర్స్'. రఫ్ నోట్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మాణంలో దర్శకుడు-సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ మూవీ చిత్రీకరణ ముగిసిందని, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయని యూనిట్ పేర్కొంది. అలాగే స్వతంత్ర సంగీత కళాకారుడు వేధన్ ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటించినట్లు మేకర్స్ తెలిపారు. ''సామాజిక అంశాలు, భావోద్వేగాలు, యాక్షన్ వంటి అంశాలతో సాగే ఈ సినిమా కథనం ఆడియన్స్‌ను అలరిస్తుంది. త్వరలోనే విడుదల తేదీ వివరాలను వెల్లడిస్తాం'' అని దర్శక-నిర్మాతలు తెలిపారు. రాజ్ తరుణ్‌కు తమిళంలో ఇది తొలి సినిమా.

## ఒకరోజు ముందుగానే విన్యాసం

• నయన సారిక, శ్రీ విష్ణు

ఒకరోజు ముందుగానే 'విష్ణు విన్యాసం' థియేటర్స్‌కు వస్తోంది. శ్రీ విష్ణు, నయన సారిక హీరో, హీరోయిన్లుగా నటించిన సినిమా 'విష్ణు విన్యాసం'. హేమ, షాలిని సమర్పణలో యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో సుమంత్ నాయుడు. జి ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమాను తొలుత ఫిబ్రవరి 28న రిలీజ్ చేయాలనుకున్నారు. అయితే ఒకరోజు ముందుగానే... అంటే ఫిబ్రవరి 27నే రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

## కిల్లర్ యాక్షన్

• జ్యోతి, అనిల్ రావిపూడి, పూర్వాజ్

'శుక్ర, మాటరాని మౌనమిది, ఎ మాస్టర్ పీస్' చిత్రాల ఫేమ్ దర్శకుడు పూర్వాజ్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన సైన్స్ ఫిక్షన్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ 'కిల్లర్'. ఈ చిత్రంలో జ్యోతి పూర్వాజ్ హీరోయిన్‌గా నటించారు. మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటించారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పణలో ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్‌పై పూర్వాజ్, పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మించిన ఈ మూవీ త్వరలో రిలీజ్ కానుంది. ఈ సినిమా టీజర్‌ని డైరెక్టర్ అనిల్ రావిపూడి రిలీజ్ చేసి, మాట్లాడుతూ– ''కిల్లర్' టీజర్ రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. పూర్వాజ్ ఈ సినిమాకు సంబంధించిన సీక్వెన్స్ కొన్ని చూపించాడు.. చాలా బాగున్నాయి. జ్యోతిగారిని ఎన్నో సీరియల్స్‌లో చూశాం. ఇప్పుడు ఈ మూవీలో ఆమె ట్రాన్స్‌ఫర్మేషన్ షాకింగ్‌గా ఉంది. రియల్ లైఫ్‌లో భార్యభర్తలైన వీరు రీల్ లైఫ్‌లో ఎలా చేశారు అనేది ఆసక్తికరంగా ఉంది. 'కిల్లర్'కు అంతా సపోర్ట్ చేయాలని కోరుతున్నా'' అని తెలిపారు. ''చిన్న సినిమాలను ఎంకరేజ్ చేయడంలో అనిల్‌గారు ముందుంటారు'' అన్నారు జ్యోతి పూర్వాజ్. ''కొత్త వాళ్లకు మన వంతు ప్రోత్సాహం ఇవ్వాలి అంటూ అనిల్‌గారు మా మూవీ టీజర్ రిలీజ్ చేశారు. ఆయనకు మా టీమ్ తరుపున థ్యాంక్స్'' అని పూర్వాజ్ తెలిపారు.

# బీమా వృద్ధికి ఎఫ్‌డీఐల దన్ను

దేశీయంగా బీమా రంగంలోకి 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడం పరిశ్రమ వృద్ధికి దోహదపడే పురోగామి చర్యగా కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎండీ మహేష్ బాలసుబ్రమణియన్ అభివర్ణించారు. జీఎస్‌టీపరమైన చర్యలతో టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలు 18 శాతం, సంప్రదాయ పథకాలు 4.5 శాతం చౌకగా లభిస్తాయని సాక్షి బిజినెస్ బ్యూరోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. మరిన్ని విశేషాలు..

– హైదరాబాద్, బిజినెస్ బ్యూరో

- జీఎస్‌టీ తగ్గింపుతో మరింత అందుబాటులోకి ఇన్సూరెన్స్
- తెలుగు రాష్ట్రాల్లో బీమాపై అవగాహన అధికం
- ఐదేళ్లలో దేశవ్యాప్తంగా శాఖల సంఖ్య రెట్టింపు
- కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ మహేష్ బాలసుబ్రమణియన్

**భారత బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలను అనుమతించడం వల్ల పెట్టుబడులు, పోటీ తదితర విషయాల్లో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి?**

ఇది దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందుకు సకాలంలో తీసుకున్న పురోగామి చర్య. తదుపరి దశలో అధిక వృద్ధిని వేగవంతంగా సాధించడానికి పరిశ్రమకు కావల్సిన దీర్ఘకాలిక పెట్టుబడులు లభించేందుకు ఇది ఉపయోగపడుతుంది. కస్టమర్ కోణంలో చూస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి. పెట్టుబడి పెరగడం వల్ల సహజంగానే ఆవిష్కరణలకు ఊతం లభిస్తుంది. బీమా సంస్థలు డిజిటల్ ప్లాట్‌ఫాంలపై భారీగా ఇన్వెస్ట్ చేసేందుకు వీలవుతుంది. దీనితో జీవిత బీమా మరింత సరళంగా మారి, ఇంకా అందుబాటులోకి వస్తుంది. అంతిమంగా కస్టమర్ల అవసరాలకు అనుగుణమైన ఉత్పత్తులు, దీటైన ధరలో లభిస్తాయి. సర్వీసులు కూడా మెరుగుపడతాయి. ఇక, ఏజెంట్లు, బ్రోకర్స్, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లులాంటి ఇంటర్మీడియరీలకు ఈ సంస్కరణతో మరింత విస్తృతమైన, వైవిధ్యమైన మార్కెట్ ఏర్పడుతుంది. బీమా సంస్థలు ద్వితీయ, తృతీయ శ్రేణి ప్రాంతాల్లో కూడా విస్తరిస్తున్న తరుణంలో బీమాపై అవగాహనను పెంచడంలో, ఆఖర్లో ఉన్న వారికి కూడా బీమాను చేరువ చేయడంలో వారి పాత్ర ఇంకా కీలకంగా మారుతుంది. ఇన్సూరెన్స్ విస్తృతి ఇంకా అంతంతమాత్రంగానే ఉన్న పరిస్థితుల్లో కవరేజీని విస్తరించడం, ఆర్థిక భద్రతను పటిష్టం చేయడానికి సంబంధించిన దీర్ఘకాలిక విజన్‌కి ఇది దన్నుగా నిలుస్తుంది.

**ప్రీమియంలు, డిమాండ్‌పై జీఎస్‌టీ సంస్కరణల ప్రభావం ఎలా ఉంది?**

ఇది వినియోగదారులకు కచ్చితంగా ప్రయోజనం చేకూర్చేదే. భారత్‌లో సాధారణంగా సున్నా శాతం శ్లాబ్‌ను నిత్యావసరాలకు, మనుగడ సాగించేందుకు కీలకమైన ఉత్పత్తులకు రిజర్వ్ చేశారు. బీమాను ఈ 'ఎసెన్షియల్' విభాగంలోకి చేర్చడం ద్వారా, ఆర్థిక భద్రత అనేది ఉన్నా లేకున్నా ఫర్వాలేదు అనుకోవడానికి లేదని, ప్రతి కుటుంబానికి ఇది కీలక అవసరమని ప్రభుత్వం ఒక శక్తివంతమైన సందేశం ఇచ్చినట్లయింది. 18 శాతం మేర చౌకగా లభించడం వల్ల, పూర్తిగా ప్రొటెక్షన్ పథకాలైన టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ల విషయంలో ఇది అత్యంత ఉపయోగకరంగా ఉంటోంది. ప్రొటెక్షన్‌లో సాధారణంగా వెనుకబడి ఉన్న భారత్‌లాంటి మార్కెట్లో ఇది చాలా పెద్ద కరెక్షన్‌గా చెప్పవచ్చు. దీన్ని రెండు రకాలుగా చూడొచ్చు. మొదటిదేమిటంటే టర్మ్ ఇన్సూరెన్స్ ఇప్పుడు 18 శాతం చౌకగా లభించడం వల్ల తొలిసారిగా తీసుకునే వారికి మరింత అందుబాటులోకి వస్తుంది. ఇక రెండో కోణంలో చూస్తే, ప్రస్తుత కస్టమర్లకు అదనపు భారం పెరగకుండా 18 శాతం అధిక కవరేజీ లభించినట్లవుతుంది. అసలు బీమా లేని వారికి, సరైన కవరేజీ లేని వర్గాలకి కూడా జీఎస్‌టీ కోతతో ప్రయోజనాలు లభిస్తాయి. సాంప్రదాయ పథకాలు 4.5 శాతం, రెన్యువల్స్ 2.25 శాతం చౌకగా లభించడం వల్ల కస్టమర్లకు సానుకూలంగా ఉంటుంది.

**తెలుగు రాష్ట్రాల్లో బీమా ధోరణులు ఎలా ఉంటున్నాయి?**

ఆర్థికంగా భారీ ఆకాంక్షలు, పురోగామి ఆలోచనా ధోరణులున్న వినియోగదారులతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జీవిత బీమాకి సంబంధించి విశిష్టమైన పరిస్థితులు నెలకొన్నాయి. కాంటార్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం హైదరాబాద్ లాంటి అర్బన్ సెంటర్ల సారథ్యంలో ఈ రెండు రాష్ట్రాల్లో క్రియాశీలక ప్లానింగ్, పెట్టుబడుల విషయంలో క్రమశిక్షణ, జీవిత బీమాపై అత్యధిక స్థాయిలో అవగాహన ఉన్నట్లు వెల్లడైంది. ఆర్థిక భద్రతకు నెలకొన్న డిమాండ్‌ని ఈ డేటా సూచిస్తోంది. సర్వే ప్రకారం ఈ ప్రాంతంలోని వినియోగదారుల్లో 78 శాతం మందికి సేవింగ్స్ ప్లాన్స్ గురించి అవగాహన ఉంది. గ్యారంటీగా ఏకమొత్తాన్ని అందించే, లేదా, స్థిరంగా నెలవారీ ఆదాయాన్ని అందించే ప్లాన్లను పరిశీలిస్తామని 87 శాతం మంది తెలిపారు. పొదుపు ఆధారిత పథకాలకు ప్రాథమికంగా ప్రాధాన్యమిస్తున్నప్పటికీ, సమగ్ర భద్రత వైపు మళ్లుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ రాష్ట్రాల్లోని మొత్తం ఎన్‌వోపీల్లో టర్మ్ పాలసీల వాటా 32 శాతంగా ఉండగా, వీటి వృద్ధి 50 శాతం మేర ఉంటోందని కోటక్ లైఫ్ గమనించింది. సంపదను పెంపొందించుకోవడానికి ఎంత ప్రాధాన్యం ఉంటోందో ప్రొటెక్షన్‌కి కూడా అంతే ప్రాధాన్యత లభిస్తోంది. బ్యాంకెష్యూరెన్స్ వాటా 48 శాతంగా, ప్రొప్రైటరీ మాధ్యమాల వాటా 52 శాతంగా మా పంపిణీ వ్యవస్థ సమతూకమైన విధంగా ఉంటోంది.

**వచ్చే మూడు నుంచి అయిదేళ్లలో వృద్ధి, విస్తరణ ప్రణాళికలు ఎలా ఉండబోతున్నాయి?**

కార్యకలాపాలు ప్రారంభించిన 25వ సంవత్సరంలో రూ. 1 లక్ష కోట్ల ఏయూఎం (నిర్వహణలోని ఆస్తుల పరిమాణం) సాధించడమనేది జీవిత బీమా లాంటి దీర్ఘకాలిక వ్యాపారంలో కోటక్ లైఫ్ సంపాదించుకున్న విశ్వసనీయతకు నిదర్శనం. మేము ఇప్పుడు 4.3 కోట్ల మందికి భద్రతనిస్తూ, దేశీయంగా దిగ్గజ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థల్లో ఒకటిగా కార్యకలాపాలు సాగిస్తున్నాం. హ్యాపీయాయాప్‌లాంటి వాటితో మరింత ఆరోగ్యకరమైన, సురక్షితమైన విధంగా జీవించేలా కస్టమర్లను ప్రోత్సాహిస్తున్నాం. వచ్చే మూడు నుంచి ఐదేళ్ల వ్యవధిలో గణనీయంగా విస్తరించనున్నాం. ప్రస్తుత 333 శాఖల స్థాయి నుంచి రాబోయే కొన్నేళ్లలో రెట్టింపు స్థాయికి పెంచుకోనున్నాం. ఈ క్రమంలో 1 లక్ష మందికి పైగా ఉన్న మా డిస్ట్రిబ్యూటర్ల వ్యవస్థను పటిష్టం చేసుకుంటూ, సర్వీసింగ్ .. ఆటోమేషన్‌ని బలోపేతం చేసుకునేందుకు డిజిటల్‌కి సంబంధించి పెట్టుబడులను కొనసాగిస్తాం.

**సంస్థ కార్యకలాపాల్లో కృత్రిమ మేధ వినియోగం ఎలా ఉంటోంది?**

కస్టమర్లు, భాగస్వాములు, ఉద్యోగులు అందరికీ సమగ్రమైన ప్రయోజనాలను అందించే విధంగా ఏఐ, ఎంఎల్ (మెషిన్ లెర్నింగ్), ఆటోమేషన్ కలిసికట్టుగా పని చేయాలని మేము భావిస్తాం. కస్టమర్ల విషయానికొస్తే సోర్సింగ్ నుంచి క్లెయిమ్స్ వరకు టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తున్నాం. క్లెయిమ్‌ల విషయంలో ఏఐ చాట్‌బాట్‌ల దన్నుతో 80 శాతం లావాదేవీలను డిజిటల్‌కు మార్చగలిగాం. 2 లక్షల క్లెయిమ్‌ల్లో 65 శాతం క్లెయిమ్‌లను ఫైనల్ డాక్యుమెంట్లు అందిన రోజే సెటిల్ చేశాం. పాలసీల విక్రయాలు, సర్వీసు కోసం అడ్వైజర్లకి ఆప్టిమస్, బూస్ట్ 360, స్మార్ట్‌సెల్‌లాంటి సాధనాలను అందుబాటులోకి తెచ్చాం. ఉద్యోగులకు పూర్తి స్థాయిలో మద్దతు లభించేలా, కావ్య పేరిట ఏఐ ఆధారిత హెచ్‌ఆర్ అసిస్టెంట్‌ని ప్రవేశపెట్టాం.

**బీమా విస్తృతి పెరగడానికి ఎలాంటి వ్యూహాలు అవసరం?**

దేశీయంగా జీవిత బీమా విస్తృతి ప్రస్తుతం గ్లోబల్ బెంచ్‌మార్క్‌ల కన్నా చాలా దిగువన దేశ జీడీపీలో అత్యంత తక్కువగా 2.8 శాతం స్థాయిలోనే ఉంటోంది. ప్రొటెక్షన్ అంతరం దాదాపు 17 లక్షల కోట్ల డాలర్ల స్థాయిలో 80 శాతం మేర ఉంటోంది. 2050 నాటికి రిటైర్మెంట్ సేవింగ్స్ అవసరాలు, లభ్యత మధ్య అంతరం 85 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందనే అంచనాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా సవాళ్ల తీవ్రత, సత్వరం చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను సూచిస్తున్నాయి. దీన్ని పరిష్కరించేందుకు పరిశ్రమ ప్రధానంగా ట్రిపుల్ 'ఏ' ఫ్రేమ్‌వర్క్, అంటే అవగాహన పెంపొందించడం (ఎవేర్‌నెస్), మరింత అందుబాటులోకి తేవడం (యాక్సెసబిలిటీ), చౌకగా అందించడమనే (అఫోర్డబిలిటీ) వ్యూహాన్ని అమలు చేస్తోంది.

# ప్రీమియం ఫీచర్లతో ఇన్ఫినిక్స్ నోట్ ఎడ్జ్

బేసిక్ వేరియంట్ ధర రూ. 21,999 ● ఫిబ్రవరి 25నుంచి అందుబాటులోకి

**న్యూఢిల్లీ:** చైనా మొబైల్ తయారీ సంస్థ ఇన్ఫినిక్స్ బడ్జెట్ ధరల్లో కొత్త స్మార్ట్ ఫోన్ తీసుకువచ్చింది.'ఇన్ఫినిక్స్ నోట్ ఎడ్జ్ 5జీ' పేరుతో భారత మార్కెట్‌లో విడుదల చేసింది. 6 జీబీ ర్యామ్, 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 21,999గా, 8 జీబీ ర్యామ్, 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 23,999గా, 8 జీబీ ర్యామ్, 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 25,999గా నిర్ణయించారు. లాంచ్ ఆఫర్‌లో భాగంగా 12 నెలల సాధారణ వారెంటీతో పాటు 12 నెలల ఎక్స్‌టెండెడ్ వారెంటీ సదుపాయాన్ని కంపెనీ కల్పిస్తోంది. వన్‌టైమ్ స్క్రీన్ రీప్లేస్‌మెంట్ ఆఫర్‌ను కూడా అందిస్తోంది. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంకు కార్డుల ద్వారా చేసే కొనుగోళ్లపై రూ.2 వేల వరకు అదనపు డిస్కౌంట్ లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్‌తో పాటు కంపెనీ వెబ్‌సైట్, ఆఫ్ లైన్ స్టోర్స్‌లో ఈ ఫిబ్రవరి 25నుంచి సేల్ అందుబాటులో ఉండనుంది. సిల్క్ ఫైబర్ ఫినిష్, స్టెల్లర్ బ్లూ, లూనార్ టైటానియం కలర్స్‌లో మూడు వేరియంట్లలో లభిస్తుంది.

ఇందులో 6.78 అంగుళాల 1.5కే త్రీడీ కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లే, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్, మీడియాటెక్ డైమెన్సిటీ 7100 ప్రాసెసర్, ఐపీ65 వాటర్ అండ్ డస్ట్ రెసిస్టెన్స్ సర్టిఫికెట్, ఆండ్రాయిడ్ 16 ఆధారిత ఎక్స్‌ఓఎస్ 16 ఆపరేటింగ్ సిస్టం తదితర ఫీచర్లు ఉన్నాయి. వెనకవైపు 50 మెగా పిక్సెల్ మెయిన్ కెమెరాతో పాటు 8 మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ లెన్స్‌తో కూడిన డ్యుయల్ కెమెరా సెట్ అప్ ఉంది. ముందువైపు సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 13 మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. 6500 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. 45డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో వస్తోంది. 5జీ, డ్యూయల్ 4జీ వీఓఎల్‌ఈటీ కనెక్టివిటీ సపోర్టులున్నాయి. వై–ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, ఎన్‌ఎఫ్‌సీ ఉన్నాయి. యూఎస్‌బీ టైప్–సీ పోర్ట్, ఐఆర్ సెన్సార్ ఉన్నాయి. ఇన్–డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సార్‌లున్నాయి.

# వివో నుంచి ప్రీమియం ఫోన్లు

- 'వీ70, వీ70 ఎలైట్' పేర్లతో మార్కెట్లోకి...
- బేసిక్ మోడల్ ప్రారంభ ధర రూ.45,999
- 'జీస్' ట్రిపుల్ కెమెరా సెటప్

**న్యూఢిల్లీ:** వివో ఇండియా తన 'వీ' సిరీస్ నుంచి 'వివో వీ70', 'వివో వీ70 ఎలైట్' పేర్లతో రెండు ప్రీమియం స్మార్ట్ ఫోన్లను భారతీయ మార్కెట్లోకి విడుదల చేసింది. ఫోటోగ్రఫీకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే 'వివో' ఈసారి కెమెరాలకు ప్రసిద్ధి చెందిన 'జీస్' సంస్థతో ప్రత్యేక్య భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. రెండు ఫోన్లలోనూ జీస్ పార్ట్‌నర్‌షిప్‌తో కూడిన ట్రిపుల్ కెమెరా సెటప్ ఉంది. 50 మెగా పిక్సెల్(ఎంపీ) ప్రైమరీ కెమెరా, 50 ఎంపీ టెలి ఫొటోలెన్స్, 8 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. ఉత్తమ సెల్ఫీలో కోసం ముందు భాగంలో 50 ఎంపీ జీస్ ఫ్రంట్ కెమెరా ఉంది. అల్యూమినియం ఫ్రేమ్, రౌండెడ్ కార్నర్లతో ప్రీమియం లుక్ ఇచ్చారు. వీటికి ఐపీ68, ఐపీ69 రేటింగ్ ఉండడంతో నీరు, దుమ్ము, ధూళి నుంచి రక్షణ లభిస్తుంది. 6.59 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేటుకు, 5000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌కు సపోర్ట్ చేస్తాయి. ఈ రెండూ ఆండ్రాయిడ్ 16తో కూడిన ఆరిజన్ ఓఎస్6తో పనిచేస్తాయి. వీటికి ఆరేళ్ల సాఫ్ట్‌వేర్ సపోర్ట్ ప్రకటించింది. రెండు ఫోన్లలో భారీ 6500 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇది 90డబ్ల్యూ ఫ్లాష్‌ఛార్జ్‌కి సపోర్ట్ చేస్తుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 40 గంటల వీడియో ప్లేబ్యాక్ లేదా 11 గంటల నావిగేషన్ లభిస్తుందని కంపెనీ పేర్కొంది. హీట్ తగ్గించడానికి 'బైపాస్ ఛార్జింగ్' సౌకర్యం కూడా ఉంది.

**వివో వీ70**

ఇందులో స్నాప్‌డ్రాగన్ 7 జెన్4 ప్రాసెసర్‌ను అందించారు. రోజువారీ పనులు, గేమింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.45,999గా కంపెనీ నిర్ణయించింది. 12జీబీ+ 256జీబీ వేరియంట్ రూ.49,999కు లభిస్తుంది

**వివో వీ70 ఎలైట్**

ఇందులో శక్తివంతమైన క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 8ఎస్‌జెన్3 చిప్‌సెట్‌తో వస్తుంది. ఇది గేమింగ్, అధిక పనితీరుకు అనువుగా ఉంటుంది. మొత్తం మూడు వేరియంట్లలో లభ్యమవుతుంది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధరను రూ.51,999గా కంపెనీ పేర్కొంది. 12జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.56,999, 12జీబీ+ 512 జీబీ వేరియంట్ ధర రూ.61,999గా నిర్ణయించింది.

ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యెస్ బ్యాంక్ కార్డులపై 10% వరకు డిస్కౌంట్ అందిస్తోంది. రూ.1,499 వివో ఇయర్ బడ్స్ ను ఉచితంగా పొందవచ్చు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, వివో ఆన్‌లైన్ స్టోర్లలో లభిస్తున్నాయి.

# మౌలిక రంగం మందగమనం

## జనవరిలో వృద్ధి 4 శాతమే



**న్యూఢిల్లీ:** కీలక మౌలిక రంగాల్లో పనితీరు జనవరిలో చెప్పుకోతగ్గ స్థాయిలో నిదానించింది. వృద్ధి 4 శాతానికి పరిమితమైంది. గతేడాది జనవరిలో వృద్ధి రేటు 5.1 శాతం కాగా, గత డిసెంబర్‌లోనూ 4.7 శాతం స్థాయిలో ఉండడం గమనించొచ్చు. ముఖ్యంగా మడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి తగ్గిపోవడం వృద్ధిపై ప్రభావం చూపించింది. రిఫైనరీ ఉత్పత్తుల వృద్ధి సైతం ఫ్లాట్‌గా నమోదైంది. ఇక బొగ్గు ఉత్పత్తి 3.1 శాతానికి పరిమితమైంది. 2025 జనవరిలో బొగ్గు ఉత్పత్తి 4.6 శాతంగా ఉంది. సిమెంట్ ఉత్పత్తి 10.7 శాతం వృద్ధికి తగ్గింది. 2025 జనవరిలో ఇది 14.3 శాతం పెరగడం గమనార్హం. ఎరువులు, స్టీల్, విద్యుదుత్పత్తి గతేడాది జనవరితో పోల్చితే సానుకూల వృద్ధిని నమోదు చేశాయి. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి జనవరి వరకు ఎనిమిది కీలక మౌలిక రంగాల వృద్ధి 2.8 శాతానికి తగ్గింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఇది 4.5 శాతంగానే ఉంది. ఎనిమిది రంగాలకు గాను ఏడింటిలో వృద్ధి తగ్గుముఖం పట్టినట్టు ఇక్రా ముఖ్య ఆర్థికవేత్త అదితినాయర్ పేర్కొన్నారు. ఈ ప్రకారం పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) వృద్ధి 2025 డిసెంబర్‌లో ఉన్న 7.8 శాతం నుంచి ఈ ఏడాది జనవరిలో 5.5 శాతానికి తగ్గొచ్చని అంచనా వేశారు.

# రూ. 456 కోట్ల సమీకరణలో మెడికాబజార్

**న్యూఢిల్లీ:** మెడికల్ ఉత్పత్తుల బీ2బీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం మెడికాబజార్ 50 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 456 కోట్లు) సమీకరించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుత ఇన్వెస్టర్లు ఇప్పటికే 25 మిలియన్ డాలర్లు పెట్టుబడులకు హామీ ఇచ్చినట్లు వివరించింది. డిజిటల్ ఆవిష్కరణలతో పాటు తదుపరి దశ వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ నిధులను వినియోగించుకోనున్నట్లు తెలిపింది.

**కోడిగుడ్లు** (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

| 22-2-2026 | |
|---|---|
| విశాఖ | 500–00 |
| చిత్తూరు | 573–00 |
| ఈస్ట్, వెస్ట్ గోదావరి | 490–00 |
| విజయవాడ | 530–00 |
| రిటైల్ ధర (డజను) | 75.00 |
| హైదరాబాద్ | 495–00 |
| వరంగల్ | 497–00 |
| రిటైల్ ధర | 5.55 |

# ఆల్‌టైమ్ గరిష్టానికి విదేశీ మారకం నిల్వలు

## 725.72 బిలియన్ డాలర్లకు చేరిక

**ముంబై:** విదేశీ మారకం నిల్వలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకున్నాయి. ఫిబ్రవరి 13తో ముగిసిన వారంలో 8.66 బిలియన్ డాలర్ల మేర పెరిగి 725.72 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు ఆర్‌బీఐ వెల్లడించింది. అంతకుముందు ఫిబ్రవరి6తో ముగిసిన వారంలో విదేశీ మారకం నిల్వలు 6.71 బిలియన్ డాలర్ల మేర తగ్గి 717.06 బిలియన్ డాలర్లుగా ఉండడం గమనార్హం. ఈ ఏడాది జనవరిలో నమోదైన 723.77 బిలియన్ డాలర్లు పూర్వపు గరిష్ట స్థాయిగా ఉంది.

- ఫిబ్రవరి 13తో ముగిసిన వారంలో కరెన్సీ ఆస్తులు (విదేశీ మారకం నిల్వల్లో అధిక భాగం ) నికరంగా 3.55 బిలియన్ డాలర్లు పెరిగి 573.60 బిలియన్ డాలర్లకు చేరాయి. డాలర్లతోపాటు, యూరో, పౌండ్, యెన్ రూపంలో విదేశీ కరెన్సీ ఆస్తులున్నాయి.
- బంగారం రూపంలో మారకం నిల్వలు 4.99 బిలియన్ డాలర్ల మేర పెరిగి 128.46 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.
- స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) 103 మిలియన్ డాలర్లు పెరిగి 18.92 బిలియన్ డాలర్లకు చేరాయి.

# డిజిటల్ విప్లవం క్యాష్‌కు చెక్.. యూపీఐదే హవా!

- రూపే డెబిట్ కార్డ్, యూపీఐ లావాదేవీలపై తాజా సామాజిక–ఆర్థిక ప్రభావ నివేదిక
- గత ఎనిమిదేళ్లలో ఏకంగా 11 రెట్లు పెరిగిన డిజిటల్ లావాదేవీలు
- బ్యాంకులకు, ఏటీఎంలకు వెళ్లే వారి సంఖ్య భారీగా క్షీణత
- ఆన్‌లైన్ చెల్లింపులతో పెరిగిన చిరు వ్యాపారుల అమ్మకాలు
- భారత జీడీపీకి 16.2 బిలియన్ డాలర్ల భారీ ఆర్థిక ఊతం

**సాక్షి, న్యూఢిల్లీ:** దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవం సామాన్యుడి జీవనశైలిని సమూలంగా మార్చేసింది. చిల్లర కష్టాలకు చెక్ పెడుతూ.. గల్లీలోని కిరాణా షాపు నుంచి మల్టీప్లెక్స్‌ల వరకు ఎక్కడ చూసినా ఇప్పుడు 'స్కాన్ అండ్ పే' మంత్రమే మార్మోగుతోంది. కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, రూపే డెబిట్ కార్డులు, తక్కువ–విలువ కలిగిన భీమ్–యూపీఐ లావాదేవీల వల్ల దేశంలో నగదు రహిత ఆర్థిక వ్యవస్థ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఈ మేరకు ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్‌ఎస్), నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ) సంయుక్తంగా విడుదల చేసిన 'సామాజిక–ఆర్థిక ప్రభావ విశ్లేషణ' నివేదికలో ఆసక్తికరమైన అంశాలు వెల్లడయ్యాయి. ఈ అధ్యయనాన్ని ఇప్సోస్ సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించింది.

**యూపీఐ సంచలనం.. రికార్డుల మోత**

గత ఎనిమిదేళ్ల వ్యవధిలో దేశంలో డిజిటల్ లావాదేవీలు ఏకంగా 11 రెట్లు పెరిగాయి. 2017–18 ఆర్థిక సంవత్సరంలో 2,071 కోట్లుగా ఉన్న ఆన్‌లైన్ లావాదేవీల సంఖ్య 2024–25 నాటికి 22,831 కోట్లకు చేరింది. మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో ఒకప్పుడు కేవలం 4 శాతంగా ఉన్న యూపీఐ వాటా.. ఇప్పుడు ఏకంగా 80 శాతానికి చేరుకుని అగ్రగామిగా నిలిచింది. పీర్–టు–మర్చంట్ అంటే వినియోగదారులు వ్యాపారులకు చేసే చెల్లింపుల్లో 26 రెట్ల భారీ వృద్ధి నమోదైంది. ప్రపంచవ్యాప్తంగా జరిగే రియల్–టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 49% వాటాతో మన దేశం గ్లోబల్ లీడర్‌గా కొనసాగుతోంది.

**చిరు వ్యాపారులకు 'మహా' వరం**

డిజిటల్ చెల్లింపుల విధానం దేశంలోని వ్యాపారులకు పెద్ద వనరుగా మారింది. తాము యూపీఐ ద్వారా చెల్లింపులు స్వీకరించడం మొదలుపెట్టాక తమ అమ్మకాలు పెరిగాయని 57 శాతం మంది వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికే 94 శాతం మంది వ్యాపారులు ప్రధానంగా యూపీఐ ద్వారానే చెల్లింపులు స్వీకరించేందుకు ఆసక్తి చూపుతున్నారు. త్వరితగతిన పేమెంట్లు జరగడం (68%), చిల్లర కోసం నగదును క్యారీ చేయాల్సిన అవసరం లేకపోవడం (48%), ఆర్థిక భద్రత (43%) లాంటి ప్రయోజనాల వల్లే వ్యాపారులు ఆన్‌లైన్ లావాదేవీల వైపు మొగ్గుచూపుతున్నారు.

**తగ్గుముఖం పట్టిన ఏటీఎం క్యూలు**

దేశంలో యూపీఐ వాడకం విపరీతంగా పెరగడంతో జేబులో నగదు పెట్టుకుని తిరిగే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. నివేదిక ప్రకారం.. 59% మంది వినియోగదారులు, 57% మంది వ్యాపారులు తమ దైనందిన జీవితంలో నగదు వాడకం బాగా తగ్గిపోయిందని స్పష్టం చేశారు. నగదు డ్రా చేసేందుకు బ్యాంకులకు వెళ్లే వినియోగదారుల సంఖ్య 69% మేర తగ్గిపోగా, ఏటీఎంల నుంచి డబ్బు లు డ్రా చేయడం 62% మేర పడిపోయింది. వ్యాపారుల్లో ఏటీఎం విత్‌డ్రాలు 61% మేర తగ్గాయి.

**జీడీపీకి భారీ ఆర్థిక ఊతం**

నగదు నిర్వహణ ఖర్చులు తగ్గడం, డిజిటల్ లావాదేవీల్లో పారదర్శకత పెరగడం ద్వారా యూపీఐ ఏకంగా భారత జీడీపీకి (2022 సంవత్సరంలో) అదనంగా 16.2 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1.3 లక్షల కోట్లు) జోడింపును అందించినట్లు ఈ నివేదిక వెల్లడించింది. లావాదేవీలపై అదనపు రుసుములు లేకపోవడం దీనికి ప్రధాన కారణంగా నిలిచింది.

**మారుమూల ప్రాంతాల్లోనూ మారుమోగుతున్న 'స్కాన్ అండ్ పే'**

డిజిటల్ చెల్లింపుల మద్దతు కేవలం మహానగరాలకే పరిమితం కాలేదు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలతో పాటు ఈశాన్య రాష్ట్రాలు, మారుమూల ప్రాంతాల్లోనూ యూపీఐ క్యూఆర్ కోడ్‌లు విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయి. వృద్ధి రేటును గమనిస్తే.. లక్షద్వీప్‌లో ఏకంగా 136%, మేఘాలయలో 83%, జమ్మూకాశ్మీర్‌లో 76% మేర యూపీఐ లావాదేవీల వృద్ధి నమోదైంది.

**వినియోగదారులు ఏమనుకుంటున్నారు?**

చాలా సులభంగా వాడుకునే వీలుండటం (63%), తక్షణమే ఇతరుల ఖాతాల్లోకి నగదు బదిలీ జరగడం (59%) వల్లే యూపీఐను ఎక్కువగా ఇష్టపడుతున్నట్లు వినియోగదారులు సర్వేలో తెలిపారు. క్యాష్‌బ్యాక్ ఆఫర్లు (52%), మెరుగైన ఇంటర్నెట్ సౌకర్యం (37%), మెరుగైన భద్రతా ఫీచర్లు (36%) లాంటివి డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాయి. మరింత మందికి చేరువయ్యేందుకు స్థానిక భాషల్లో యాప్స్ అందుబాటులో ఉండాలని 21% మంది అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు నగదు కోసం ఏటీఎంలు, బ్యాంకుల చుట్టూ తిరిగిన సగటు భారతీయుడు.. ఇప్పుడు తన స్మార్ట్‌ఫోన్‌నే బ్యాంక్‌గా మార్చుకుని పారదర్శకమైన ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నాడని ఈ అధ్యయనం తేల్చిచెప్పింది.

# ఏబీబీ ఇండియా లాభం 18 శాతం డౌన్

## డిసెంబర్ క్వార్టర్‌లో రూ. 434 కోట్లు

**న్యూఢిల్లీ:** ఎలక్ట్రిఫికేషన్, ఆటోమేషన్ దిగ్గజం ఏబీబీ ఇండియా నికర లాభం 2025 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 18 శాతం క్షీణించి రూ. 434 కోట్లకు తగ్గింది. మెటీరియల్ వ్యయాలు, లేబర్ కోడ్ వల్ల వ్యయాలు పెరిగిపోవడం ఇందుకు ప్రధాన కారణం. అంతక్రితం ఏడాది డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ లాభం రూ. 532 కోట్లుగా నమోదైంది. ఏబీబీ ఇండియా జనవరి–డిసెంబర్ వ్యవధిని ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది. కంపెనీ ప్రకటన ప్రకారం, సమీక్షాకాలంలో ఆదాయాలు రూ. 3,365 కోట్ల నుంచి రూ. 3,557 కోట్లకు చేరాయి. గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంతగా నాలుగో త్రైమాసికంలో భారీ స్థాయిలో రూ. 4,096 కోట్ల ఆర్డర్లు వచ్చాయి. ఒక్కో షేరుకి రూ. 29.59 చొప్పున తుది డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ బోర్డు సిఫార్సు చేసింది. దీంతో రూ. 9.77 మధ్యంతర డివిడెండ్ కూడా కలిపి 2025కి గాను ఒక్కో షేరుపై మొత్తం రూ. 39.36 మేర డివిడెండ్ ఇచ్చినట్లవుతుంది.

# వేల్ బ్రెజిల్‌తో ఎన్‌ఎండీసీ, ఏపీసెజ్ జట్టు

**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** గంగవరం పోర్టులో సమగ్ర ముడి ఇనుము బ్లెండింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా ఎన్‌ఎండీసీ, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఏపీసెజ్), వేల్ బ్రెజిల్ చేతులు కలిపాయి. ఇందుకు సంబంధించి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఏపీసెజ్ అనుబంధ సంస్థ అదానీ గంగవరం పోర్ట్ దీనిపై సంతకం చేసింది. దీని ప్రకారం గంగవరం పోర్టులో ఐరన్ ఓర్ బ్లెండింగ్, వేల్యూ ఎడిషన్ ప్లాంటును, ప్రత్యేక ఆర్థిక మండలిని ఏర్పాటు చేస్తారు. దీనితో పోర్టు సామర్థ్యం 75 మిలియన్ టన్నులకు చేరనుంది.

# యువతలో పక్షవాతం ముప్పు

- 45 ఏళ్లలోపు ప్రతి ఏడుగురిలో ఒకరు బాధితులు
- పక్షవాతానికి గురైన 24 గంటల తర్వాత ఆసుపత్రికి చేరుతున్న వారే ఎక్కువ
- ఐసీఎంఆర్ అధ్యయనంలో వెల్లడైన విషయాలు

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో పక్షవాతం బారిన పడుతున్న ప్రతి ఏడుగురిలో ఒకరు 45 ఏళ్లలోపు యువతేనని భారతీయ వైద్య పరిశోధనా మండలి(ఐసీఎంఆర్) నిర్వహించిన తాజా అధ్యయనంలో తేలింది. పక్షవాతం ఘటనల్లో అధిక రక్తపోటు అనేది ప్రధాన హేతువుగా పరిణమించిందని ఐసీఎంఆర్ అధ్యయనం పేర్కొంది. పక్షవాతం పడిన వారిలో మూడు నెలల్లోపే సగానికి పైగా రోగులు మరణించడం లేదా తీవ్రమైన అంగవైకల్యం బారినపడటం వంటివి జరుగుతున్నాయని సర్వే వెల్లడించింది. ఈ అధ్యయనం వివరాలు ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ స్ట్రోక్‌లో ప్రచురితమయ్యాయి.

**ఈ అధ్యయనం ప్రకారం..**

- 2020–2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 30 ఆసుపత్రుల్లో నమోదైన 34,792 పక్షవాతం కేసులను ఐసీఎంఆర్ అధ్యయనం చేసింది. ఈ అధ్యయనంలో రోగుల సగటు వయస్సు 59.4 సంవత్సరాలు కాగా, వీరిలో 45 ఏళ్లలోపు వారు 13.8 శాతం మంది ఉన్నారు.
- మొత్తం రోగుల్లో 63.4 శాతం మంది పురుషులు కాగా 72.1 శాతం మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారే ఉన్నారు.
- రోగుల్లో 74.5 శాతం మందిని అధిక రక్తపోటు వేధిస్తోంది.
- మొత్తం రోగుల్లో మధుమేహం బారినపడిన వాళ్లు 27.3 శాతం మంది, పొగాకు నమిలే అలవాటు ఉన్న వాళ్లు 28.5 శాతం మంది, ధూమపానం సేవించే వ్యక్తులు 22.6 శాతం మంది, మద్యపానం సేవించే అలవాటు ఉన్న వాళ్లు 20.2 శాతం మంది ఉన్నారు. మొత్తం రోగుల్లో మహిళలు రక్తపోటు, మధుమేహంతో బాధపడుతుండగా పురుషుల్లో పొగాకు, మద్యపానం వినియోగం అత్యధికంగా ఉందని అధ్యయనంలో తేలింది.
- పక్షవాతం వచ్చిన వెంటనే తొలి 4–5 గంటలు అత్యంత కీలకం. అయితే కేవలం 20 శాతం మంది మాత్రమే ఆ సమయంలోపే ఆసుపత్రికి చేరుకుంటున్నారు.
- 37.8 శాతం మంది మాత్రం స్ట్రోక్ వచ్చిన 24 గంటల తర్వాతే ఆస్పత్రిలో చికిత్స కోసం చేరుతున్నారు. దీంతో ఇలాంటి వారిలో మరణాల శాతం అత్యధికంగా ఉంటోంది.
- మెదడు రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టిన(ఇస్కీమిక్) కేసులు మొత్తం కేసుల్లో 60 శాతం ఉన్నాయి. రక్తనాళాలు చిట్లిపోయిన(ఇంట్రాసెరెబ్రల్ హీమరేజ్) కేసులు 34.2 శాతం ఉన్నాయి. ఈ తరహా కేసుల్లో ఆసుపత్రిలో ఉండగానే 13.9 శాతం మంది మృతిచెందారు.
- మొత్తంగా సగానికి పైగా రోగులు మరణం లేదా తీవ్రమైన అంగవైకల్యంతో బాధపడుతున్నట్లు తేలింది.
- మహిళల్లో మరణాల కంటే అంగవైకల్యం కేసులు అధికంగా ఉన్నాయి.


కాలిఫోర్నియాలోని సోడా స్ప్రింగ్స్‌లో మంచు కప్పేసిన వృక్షాల విహంగ వీక్షణం

## దేశీయ టెటనస్ ఇంజెక్షన్ ఆవిష్కరణ

**యుక్తవయసు వారికి డిఫ్తీరియా వ్యాక్సిన్ సైతం..**

న్యూఢిల్లీ: దేశీయంగా తయారుచేసిన టెటనస్ ఇంజెక్షన్‌ను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా శనివారం ఆవిష్కరించారు. దీంతోపాటు బూస్టర్ డోస్‌గా యుక్తవయసు వారికిచ్చే డిఫ్తీరియా(టీడీ) వ్యాక్సిన్‌నూ హిమాచల్ ప్రదేశ్‌లోని కసౌలీలోని కేంద్ర పరిశోధనా సంస్థలో నడ్డా ఆవిష్కరించారు. యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (యూఐపీ)లో భాగంగా ఇకపై టీడీ వ్యాక్సిన్‌నూ ఇవ్వనున్నారు. ఏప్రిల్‌లోపు 55 లక్షల డోస్‌ల వ్యాక్సిన్‌ను యూఐపీ కోసం 'ది సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' తయారుచేసి సరఫరా చేయనుంది. వీటిని తయారుచేసిన శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, సిబ్బందిని మంత్రి నడ్డా అభినందించారు. ''దేశ ఆరోగ్య భద్రతకు కొత్త ఇంజెక్షన్, టీకాలు రక్షణగా నిలిచాయి. దేశ ప్రజారోగ్య మౌలిక వ్యవస్థను కొత్త ఇంజెక్షన్, టీకాలు మరింత బలోపేతం చేశాయి. టీడీ వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తేవడం నిజంగా చరిత్రాత్మక సందర్భం'' అని మంత్రి అభివర్ణించారు. ''భారత్ ఇప్పటికే ప్రపంచ ఫార్మసీగా వినతికెక్కింది. వ్యాక్సిన్‌ల తయారీ, నియమనిబంధనల అమలులో ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి మెచ్యూరిటీ లెవల్–3ని భారత్ సాధించింది. ఇలాంటి అంతర్జాతీయ అత్యున్నత ప్రమాణాలను సాధించడంలో సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి సంస్థలు ఎంతగానో కృషిచేశాయి'' అని అన్నారు. ''టెటనస్ వ్యాక్సిన్‌ను తొలిసారిగా తయారుచేయడానికి ప్రపంచదేశాలకు దశాబ్దాల సమయం పట్టింది. ఇక ట్యూబర్క్యులోసిస్ ఔషధాల తయారీకి కనీసం 30 ఏళ్ల సమయం పట్టింది. ఇక జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాక్సిన్ ఆవిష్కరణకు వంద సంవత్సరాల సమయం పట్టింది. కానీ భారత్‌లో కోవిడ్ సంక్షోభకాలంలో కేవలం 9 నెలల్లో దేశీయంగా రెండు కోవిడ్ వ్యాక్సిన్లను తయారుచేశాం. బూస్టర్ డోసులుసహా 220 కోట్లకుపైగా డోసులను ప్రజలకు ఇచ్చాం'' అని నడ్డా అన్నారు.

# ట్రంప్ టారిఫ్ టాప్‌లేపిన భారతీయ న్యాయవాది

**సుప్రీంకోర్టులో సుంకాల సమరంలో విజయం సాధించిన లాయర్ నీల్ కత్యాల్**

- చిన్న వ్యాపారుల తరఫున వాదించి గెలిచిన కత్యాల్



న్యూయార్క్: ప్రపంచ దేశాలపై సుంకాల సుత్తితో మోదిన అధ్యక్షుడు ట్రంప్‌ను తప్పుబడుతూ అమెరికా దేశ సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు వెనుక భారతీయమూలాలున్న న్యాయవాది నీల్ కత్యాల్ కృషి సైతం దాగి ఉంది. ట్రంప్ అధిక సుంకాల విధానాలతో వ్యాపారం దారుణంగా దెబ్బతింటోందని కొత్తగా పెంచిన టారిఫ్‌లను తొలగించాలంటూ సుప్రీంకోర్టులో కేసులు వేసిన అమెరికా చిరు వ్యాపారుల తరఫున లాయర్ నీల్ కత్యాల్ వాదించి నెగ్గారు. కేసు గెలిచాక నీల్ శుక్రవారం తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో విజయం అని ఒక పోస్ట్‌పెట్టారు. తర్వాత ఎంఎస్‌నౌకు ఇంటర్వ్యూ ఇచ్చారు. '' అమెరికా వ్యవస్థలోని గొప్పతనాల్లో ఒకటి నేడు అందరికీ కన్పించింది. వలసదారుల సంతానమైన నేను నేరుగా సుప్రీంకోర్టులో చిరువ్యాపారుల తరఫున వాదించా. అధ్యక్షుడు చట్టవ్యతిరేక పనులు చేస్తున్నారని గట్టిగా చెప్పా. బలంగా ప్రశ్నించే అవకాశం ప్రభుత్వ లాయర్లు ఇచ్చా. ఇరువైపులా గట్టి వాదనలే జరిగాయి. చివరకు మాకు అనుకూలంగానే జడ్జీలు ఓటేశారు. మేమే గెలిచాం. అధ్యక్షుడు అత్యంత శక్తివంతుడై ఉండొచ్చేమోగానీ రాజ్యాంగాన్ని అతిక్రమించకూడదు'' అని అన్నారు. ''టారిఫ్‌లను తప్పుబడుతూ అమెరికా సుప్రీంకోర్టు చట్టానికి అండగా నిలబడింది. ప్రతి ఒక్క అమెరికన్‌కూ భరోసా ఇచ్చింది. తీర్పు ద్వారా కోర్టు ఒక చక్కటి సందేశం ఇచ్చింది. అదేంటంటే దేశాధ్యక్షుడు శక్తివంతమైన నేత. కానీ రాజ్యాంగం అంతకంటే శక్తివంతమైంది. అమెరికాలో ఉభయ చట్టసభలు(కాంగ్రెస్) మాత్రమే అమెరికన్లపై పన్నులు మోపగలరు. ఈ చట్టపర కేసు ద్వారా మనమేం కోరవచ్చో సుప్రీంకోర్టు పరోక్షంగా వెల్లడించింది. ఈ న్యాయపోరాటంలో లిబర్టీ జస్టిస్ సెంటర్ నాయకత్వం ట్రంప్‌కు ఎదురునిలిచి పోరాడింది'' అని కొనియాడారు. '' అధ్యక్షుడిగా ఎవరున్నాసరే అధ్యక్ష స్థానం అధికారాల పరిధిని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఇది రాజకీయాలు చేయాల్సిన సందర్భంగా కాదు. గత రెండున్నర శతాబ్దాలుగా అత్యంత మౌలిక విలువలను పరిరక్షిస్తూ ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు పెద్దన్నలా వ్యవహరిస్తోంది'' అని అన్నారు.

### క్లర్క్.. లాయర్.. ప్రొఫెసర్.. సొలిసిటర్ జనరల్..

1970లో కత్యాల్ అమెరికాలోని షికాగోలో జన్మించారు. నీల్ తల్లిదండ్రులు చాన్నాళ్ల క్రితమే భారత్ నుంచి అమెరికాకు వలసవెళ్లారు. తల్లి పిల్లల వైద్యురాలుకాగా తండ్రి ఇంజనీర్. యేల్ న్యాయ విశ్వవిద్యాలయంలో నీల్ లా చదివారు. గతంలో యూఎస్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్(సెకండ్ సర్క్యూట్)లో గీడో కలాబ్రెసోకు క్లర్క్‌గా పనిచేశారు. తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్టీఫెన్ జి.బ్రేయర్‌కు సహాయకునిగా సేవలందించారు. జార్జ్‌టౌన్ యూనివర్సిటీ లా సెంటర్‌లో 20 సంవత్సరాలకుపైగా న్యాయశాస్త్ర అధ్యాపకునిగా పాఠాలు బోధించారు. అత్యంత పిన్నవయసులో ఇన్నేళ్లు లా ప్రొఫెసర్‌గా కొనసాగిన అతికొద్ది మందిలో ఈయన కూడా ఒకరని యూనివర్సిటీ పొగిడింది. హార్వార్డ్, యేల్ న్యాయ విశ్వవిద్యాలయాల్లో నీల్ విజిటింగ్ ప్రొఫెసర్‌గానూ పనిచేస్తున్నారు. నీల్ గతంలో అమెరికా నాటి అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో తాత్కాలిక సొలిసిటర్ జనరల్‌గా సేవలందించారు. 1998–99 కాలంలో డెప్యూటీ అటార్నీ జనరల్‌కు ప్రత్యేక సహాయకునిగా ఉన్నారు. తర్వాత న్యాయశాఖలోని డెప్యూటీ అటార్నీ జనరల్ ఆఫీస్‌లో జాతీయ భద్రతా సలహాదారుగా సేవలందించారు. మిల్‌బ్యాంక్ ఎల్ఎల్‌పీ వారి వాషింగ్టన్ డీసీ ఆఫీస్‌లో నీల్ భాగస్వామిగా కొనసాగుతున్నారు. లిటిగేషన్ అండ్ ఆర్బిట్రేషన్ గ్రూప్‌లో సభ్యునిగా ఉన్నారు. నీల్ ఇప్పటికేదాకా సుప్రీంకోర్టులో 54 కేసులు వాదించారు. 2011లో న్యాయశాఖ ఇచ్చే అత్యున్నత పురస్కారం 'ఎడ్మాండ్ రాన్‌డాల్ఫ్'ను అందుకున్నారు. 2011, 2014లో అమెరికా సుప్రీంకోర్టు నీల్‌ను ఫెడరల్ అప్పీలేట్ రూల్స్ అడ్వైజరీ కమిటీకి ఎంపికచేసింది.

## రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా బీజేపీ, శివసేన ప్రదర్శనలు

ముంబై: ఇండియా కృత్రిమ మేధ(ఏఐ) ఇంపాక్ట్ సదస్సు ఎగ్జిబిషన్ హాల్ వద్ద టీ–షర్ట్ విప్పేసి నిరసకు దిగిన ఇండియన్ యూత్ కాంగ్రెస్(ఐయూసీ) కార్యకర్తలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మద్దతు పలికినందుకు ఆగ్రహంతో శనివారం బీజేపీ, శివసేన కార్యకర్తలు ముంబై, థానెలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. తరచూ జాతివ్యతిరేక ప్రకటనలు చేస్తూ, పార్లమెంట్‌లో సభాకార్యకలాపాలకు అడ్డుతగులుతున్న రాహుల్‌పై దేశవ్యతిరేక చట్టం కింద కేసు నమోదుచేయాలని శివసేన ఎంపీ నరేశ్ మహస్కే డిమాండ్‌చేశారు. తనకు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్త 2014లో వేసిన పరువునష్టం దావా అంశంలో కోర్టు ఎదుట హజరయ్యేందుకు భీవండీకి వెళ్తున్న రాహుల్‌గాంధీ కాన్వాయ్‌కు ములుండ్ టోల్ ప్లాజా వద్ద బీజేపీ కార్యకర్తలు నల్లజెండాలు చూపించి నిరసన తెలిపారు. దీంతో మహారాష్ట్ర పాలక వర్గ పార్టీల కార్యకర్తలు, విపక్ష పార్టీల కార్యకర్తలకు మధ్య ఘర్షణలు చోటుచేసుకోకుండా అడ్డుకునేందుకు పోలీసులు పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేశారు. రాహుల్‌కు వ్యతిరేకంగా థానె జిల్లాలోని తెంభీ నాకా ప్రాంతంలో 'జోబీ మారో'పేరిట శివసేన కార్యకర్తలు ధర్నా చేపట్టారు.

## పరువు నష్టం కేసులో భీవండీ కోర్టుకు రాహుల్

**షూరిటీగా ఉన్న మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్**

థానె: పన్నెండు సంవత్సరాల క్రితం సార్వత్రిక ఎన్నికల ప్రచారంవేళ ఆర్ఎస్ఎస్ వ్యతిరేక వ్యాఖ్యానాలుచేశారంటూ నమోదైన కేసులో మహారాష్ట్రలోని థానె జిల్లాలోని భీవండీ కోర్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాజేశ్ కుంటే వేసిన పరువునష్టం కేసులో న్యాయస్థానం ఆదేశానుసారం రాహుల్‌గాంధీ శనివారం జాయింట్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్(ఫస్ట్ క్లాస్) పీఎం కోల్సే ఎదుట హాజరయ్యారు. గతంలో బెయిల్ పొందిన వేళ రాహుల్‌గాంధీకి పూచీకత్తుగా మాజీ కేంద్ర మంత్రి శివరాజ్‌పాటిల్ ఛకూర్కర్ ఉన్నారు. అయితే ఇటీవల ఆయన కన్నుమూయడంతో కొత్తగా షూరిటీ ఎవరుంటారో కోర్టుకు తెలియజేయాల్సి వచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత, మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కాల్‌ను కొత్త షూరిటీ పేర్కొంటూ రాహుల్ తగు పత్రాలను జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌కు సమర్పించారు. ఈయనతోపాటు కాంగ్రెస్ ఎంపీ వర్షా గైక్వాడ్, రాహుల్ న్యాయవాదులు నారాయణ్ అయ్యర్, కుషాల్ మోర్ శనివారం ఉదయం 10.30 గంటలకు కోర్టుకు వచ్చారు. 2014నాటి ఈ కేసులో రాహుల్‌కు 2016లో శివరాజ్ పాటిల్ షూరిటీతో బెయిల్ మంజూరుకావడం తెల్సిందే. కొత్త షూరిటీ హర్షవర్ధన్ సప్కాల్ ఇచ్చిన పత్రాలను పరిశీలించిన జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కేసు తదుపరి విచారణను ఏప్రిల్ నాలుగో తేదీకి వాయిదావేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేల కేసులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా సత్వరం విచారించాలన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఈ కేసు విచారణ కొనసాగుతోందని రాహుల్ లాయర్ అయ్యర్ తెలిపారు. కోర్టులో పని ముగిసిన వెంటనే రాహుల్ నేరుగా ముంబైకు పయనమయ్యారు. 2014 సార్వత్రిక ఎన్నికల సంబంధ ప్రచార ర్యాలీలో భాగంగా సోనాలే గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రాహుల్ '' గాంధీజీ హత్య వెనుక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హస్తంఉంది'' అని అన్నారని, ఇది ఆర్ఎస్ఎస్ పరువుతీసే కుట్ర అని ఆర్ఎస్ఎస్ కార్యకర్త 2014లో ఈ కేసు వేశారు. పరువునష్టం సంబంధ చట్టంపై చట్టపరమైన సవాళ్లు ఎదురుకావడంతో తొలుత రెండేళ్లు ఈ కేసు విచారణపై సుప్రీంకోర్టు స్టే విధించింది. తర్వాత స్టే ఎత్తేశాక కేసు కాస్తం ముందుకు సాగింది. తర్వాత 2018 నుంచి 2022దాకా కోవిడ్, లాక్‌డౌన్, పలు మధ్యంతర దరఖాస్తులతో విచారణ ముందుకు సాగలేదు. ఎట్టకేలకు 2023లో ఫిర్యాదుదారు వాంగ్మూలాన్ని కోర్టు నమోదుచేసింది.

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు

- 12 మంది దుర్మరణం.. 24 మందికి గాయాలు
- మళ్లీ పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణం

బీరుట్: పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు పెరిగేలా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో తెగబడింది. శుక్రవారం తూర్పు బెకా లోయ ప్రాంతంలో ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని లెబనాన్ ఆరోగ్య శాఖ సైతం ధృవీకరించింది. పాలస్తీనియన్ శరణార్థి శిబిరంపై జరిపిన మరో దాడిలో ఇద్దరు చనిపోయారు. ఈ రెండు ఘటనల్లో మొత్తం 24 మంది గాయపడ్డారు. అయితే తాము సాధారణ పౌరులను చంపలేదని ఇజ్రాయెల్ వివరణ ఇచ్చింది. బెకా వ్యాలీలోని హెజ్‌బొల్లా ఉగ్రసంస్థకు చెందిన కమాండ్ సెంటర్లపైనే దాడులుచేశామని తెలిపింది. దీనిపై హెజ్‌బొల్లా ఉగ్రసంస్థ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. బెకా వ్యాలీలోని ఒక జనావాసా అపార్ట్‌మెంట్ భవంతిపై ఇజ్రాయెల్ దాడిచేయడం, అగ్నికీలల్లో ఉన్న భవంతి చుట్టూ అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నించడం సంబంధిత వీడియోలను స్థానిక టెలివిజన్ చానళ్లు ప్రసారంచేశాయి. అంతకుముందు తెల్లవారుజామున సెడాన్ తీరపట్టణంపై జరిపిన దాడిలో ఇద్దరు చనిపోయారు. అయితే హమాస్ కమాండ్ సెంటర్ పైనే దాడిచేశామని ఇజ్రాయెల్ స్పష్టంచేసింది. ఈ దాడిలో తమ సభ్యులు చనిపోయారని హమాస్ అంగీకరించింది. 2023 అక్టోబర్ ఏడోతేదీన తమపై మెరుపుదాడికి ప్రతీకారంగా హమాస్‌పై ఇజ్రాయెల్ దాడులచేయడం తెల్సిందే. దీంతో హమాస్‌కు మద్దతుగా ఆనాడు హెజ్‌బొల్లా.. ఇజ్రాయెల్‌పై దాడులుచేసింది. దీంతో దీనిపైనా ఇజ్రాయెల్ ప్రతిదాడులకు తెగించడం తెల్సిందే.

## బెంగాల్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు

కోల్‌కతా: త్వరలో శాసనసభ ఎన్నికలు జరగనున్న పశ్చిమబెంగాల్‌లోకి కేంద్ర రిజర్వ్(సీఆర్‌పీఎఫ్)బలగాలు మార్చి ఒకటో తేదీ నుంచి దశలవారీగా మోహరించనున్నాయి. ఎన్నికలు జరగబోయే కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో మోహరించడంతోపాటు స్థానికుల్లో ఎన్నికల అనుకూల వాతావరణంపై భరోసా పెంచేందుకు సీఆర్‌పీఎఫ్ బలగాలు ప్రయత్నించనున్నాయి.దీంతోపాటు పోలింగ్ రోజున విధినిర్వహణలో ఉండటం, ఈవీఎంలకు రక్షణగా ఉండటం, స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద రక్షణ, తర్వాత కౌంటింగ్ కేంద్రాల వద్ద పహారా వంటి విధుల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలు నిమగ్నంకానున్నాయి. మార్చి ఒకటో తేదీన తొలి దఫాలో 240 కంపెనీల బలగాలురానున్నాయి. తర్వాత మార్చి పదోతేదీన మరో 240 కంపెనీల బలగాలు రానున్నాయి. సీఆర్‌పీఎఫ్, బోర్డర్‌సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్, సశస్త్ర సీమా బల బలగాలు రంగంకి దిగనున్నాయి. బెంగాల్‌లో చేపడుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వే ముగిశాక ఫిబ్రవరి 28వ తేదీన తుదిజాబితాను ఈసీ అధికారులు ప్రచురించనున్నారు.

## వివాహ వేడుకలో కాల్పుల అపశ్రుతి

**మధ్యవయస్కుడి దుర్మరణం**

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని పెళ్లివేడుకలో సరదాగా గన్‌తో గాల్లోకి కాల్పులు జరపగా ఒక బుల్లెట్ దూసుకొచ్చి ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన లక్నో నగరంలోని గోమతినగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి దాటాక 1.30 గంటలకు జరిగింది. చాంద్‌గంజ్‌కు చెందిన 50 ఏళ్ల సునీల్ యాదవ్ చుట్టాల పెళ్లికి హాజరయ్యాడు. అదే పెళ్లిలో శశ్వంత్ సింగ్ అనే వ్యక్తి అమితానందంతో గన్‌తో గాల్లోకి కాల్పులు జరపగా ఒక బుల్లెట్ సునీల్‌కు తగిలింది. వెంటనే అతడిని సమీప మ్యాక్స్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్సపొందుతూ ప్రాణాలుకోల్పోయారు. విషయం తెల్సి శశ్వంత్ పరారయ్యాడు. అతనిని పట్టుకునేందుకు రెండు పోలీస్ బృందాలతో వేట మొదలెట్టారని డెప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఈస్ట్) చెప్పారు.

## మరో బోటుపై అమెరికా దాడి

వాషింగ్టన్: అమెరికాలోకి అక్రమంగా మాదకద్రవ్యాలను సరఫరాచేస్తున్నాయన్న కారణంగా పసిఫిక్ మహా సముద్రజలాల్లోని చిన్న నౌకలపై ట్రంప్ సర్కార్ దాడుల పరంపర కొనసాగుతోంది. తాజాగా శుక్రవారం తూర్పు పసిఫిక్ సముద్రజలాల్లో ప్రయాణిస్తున్న ఒక పడవపై దాడి చేశామని యూఎస్ సదరన్ కమాండ్ తన సామాజిక మాధ్యమ ఖాతాలో పోస్ట్‌చేసింది. దాడిలో అందులోని ముగ్గురు చనిపోయారని వెల్లడించింది. దీంతో కరేబియన్ సముద్రం, తూర్పు పసిఫిక్ సముద్రజలాల్లో గత సెప్టెంబర్ నుంచి అమెరికా వాయుసేన, నావికాదళాలు జరిపిన 43 దాడుల్లో మృతిచెందిన వారి సంఖ్య 148కు పెరిగింది. అమెరికాలోకి పోటెత్తుతున్న డ్రగ్స్‌ను అడ్డుకునేందుకు లాటిన్ అమెరికాలో సాయుధ సంఘర్షణ తప్పట్లేదని ఇటీవలే ట్రంప్ వ్యాఖ్యానించారు. సముద్రమార్గాల్లో నార్కోటెర్రరిజంకు సంబంధించి ట్రంప్ ప్రభుత్వం కొద్దిపాటి విశ్వసనీయ సాక్ష్యాధారాలను అంతర్జాతీయ సమాజం ఎదుటకుతెచ్చినప్పటికీ ఏకపక్షంగా దాడులు చేసే అధికారం అమెరికాకు ఎవరిచ్చారని ప్రపంచదేశాలు ప్రశ్నిస్తున్నాయి.

## నదిలోకి దూసుకెళ్లిన ఆర్మీ వాహనం

**9 మంది జవాన్లకు గాయాలు**

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపుతప్పిన ఆర్మీ వాహనం నదిలో పడటంతో తొమ్మిది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బందికి గాయాలయ్యాయి. శ్రీనగర్ శివారులోని అహ్మద్‌నగర్ ప్రాంతంలోని దాగ్‌పొరా–ఉమెర్‌హయిర్ రోడ్డులో శనివారం ఈ ఘటన జరిగింది. డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో అది అదుపుతప్పి నదీప్రవాహంలో పడిపోయిందని ఆర్మీ అధికారులు ఒకప్రకటనలో పేర్కొన్నారు. గాయపడిన 9 మంది జవాన్లను వెంటనే సౌరా ప్రాంతంలోని ఎస్‌కేఐఎంఎస్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వాళ్ల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని ఆర్మీ స్పష్టంచేసింది.

## ఎమ్మెల్యేను లాగేసిన పోలీసులు

పణజీ: గిరిజన భూమిని అక్రమంగా నిర్మాణాలకు అనువుగా సెటిల్‌మెంట్ జోన్‌లోకి మార్చారని, తక్షణం గత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలంటూ శుక్రవారం నుంచి టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్(టీసీపీ) ప్రభుత్వ కార్యాలయంలో ధర్నా చేస్తున్న రెవల్యూషనరీ గోవాన్స్ పార్టీ(ఆర్‌జీపీ) ఎమ్మెల్యే వీరేశ్ బోర్కార్‌ను పోలీసులు శనివారం బలవంతంగా బయటకు లాగేశారు. పణజీలోని పత్తో పరిధిలోని టీసీపీ ఆఫీస్‌లో వీరేశ్‌తోపాటు ధర్నాచేస్తున్న పలువురు నేతలు, గ్రామస్తులనూ పోలీసులు బలవంతంగా బయటకు లాగేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గిరిజన మహిళలనూ పోలీసులు అనుచితంగా పట్టుకుని లాగిపడేశారని గ్రామస్థులు ఆరోపించారు. చట్టంలోని సెక్షన్ 39ఏను దుర్వినియోగం చేస్తూ సెయింట్ ఆంద్రీ నియోజకవర్గంలోని పాలెం–సిరిదావో గ్రామం పరిధిలోని 84,000 చదరపు మీటర్ల భూమిని అక్రమంగా నిర్మాణాలకు టీసీపీ మంత్రి విశ్వజిత్ రాణె అనుమతులు ఇచ్చారని, ఆయన వెంటనే రాజీనామా చేయాలని గ్రామస్థుల నుంచి డిమాండ్లు వెల్లువెత్తాయి. టీసీపీ మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని గ్రామస్తులు డిమాండ్‌చేశారు. ''ఎమ్మెల్యేనని కూడా చూడకుండా నా మీదే పోలీసులు చేయి చేసుకున్నారు. ఇది ఏమాత్రం ఆమోదనీయం కాదు''అని ఎమ్మెల్యే వీరేశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

## 5 రోజుల కస్టడీకి 'టీ–షర్ట్' కాంగ్రెస్ కార్యకర్తలు

న్యూఢిల్లీ: ఇండియా కృత్రిమ మేధ(ఏఐ) ఇంపాక్ట్ సదస్సులో ఎగ్జిబిషన్ హాల్ నెంబర్–5 వద్ద టీ–షర్ట్ విప్పేసి నిరసకు దిగిన ఇండియన్ యూత్ కాంగ్రెస్(ఐయూసీ) కార్యకర్తలను ఐదు రోజులపాటు పోలీస్ కస్టడీకి అప్పగించారు. ఈ మేరకు ఢిల్లీ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ రవి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. అరెస్టయిన వారిలో బిహార్ యూస్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణ హరి, ఐయూసీ రాష్ట్ర కార్యదర్శి కుందన్ యాదవ్, ఉత్తరప్రదేశ్ ఐయూసీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ కుమార్, తెలంగాణకు చెందిన నరసింహయాదవ్ ఉన్నారు. జాతి వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్రధాని మోదీని కించపరిచేలా ఫొటోలు ముద్రించిన టీ–షర్ట్‌లను ధరించి వచ్చిన వీళ్లను విచారించేందుకు తమకు అప్పగించాలని ఢిల్లీ పోలీసులు చేసిన అభ్యర్థనకు జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ సమ్మతి తెలుపుతూ తగు ఉత్తర్వులిచ్చారు. విచారణలో భాగంగా వాళ్ల స్మార్ట్‌ఫోన్‌లనూ స్వాధీనంచేసుకోనున్నారు. టీ–షర్ట్‌లు ఎక్కడ ముద్రించారు? వీళ్లకు సొంత రాష్ట్రాల నుంచి రాకపోకలకు సాయపడిందెవరు? అనే కోణంలో విచారణ చేస్తామని ఢిల్లీ పోలీసులు కోర్టుకు తెలిపారు.


కాలిఫోర్నియా ఎయిర్ రిజర్వ్ బేస్ నుంచి ఉటావా హిల్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌కు సీ-27 విమానంలో మినీ అణు రియాక్టర్‌ను తరలిస్తున్న దృశ్యం

అమెరికాలోని అలస్కా గగనతలంలో ఎఫ్-16 ఫైటర్ జెట్‌లో ఇంధనం నింపుతున్న కేసీ-135 స్ట్రాటో ట్యాంకర్

# కృష్ణదేవరాయలు నిర్మించిన దేవాలయాలేవి?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

### బహమనీ సుల్తానులు

**తాజుద్దీన్ ఫిరోజ్‌షా (1398-1422)**

ఫిరోజ్‌షా సింహాసనం అధిష్టించిన సమయంలో బహమనీ రాజ్యం అల్లకల్లోలంగా ఉంది. ఇతడు కొండవీటి రెడ్డిరాజుల సహాయంతో రెండో హరిహరరాయల నుంచి అంతర్వేది ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. పద్మనాయకుల నుంచి పానగల్లు ప్రాంతాలను ఆక్రమించాలనే ఇతడి ప్రయత్నం విఫలమైంది. ఇతడి కాలంలో మహారాష్ట్ర అంతటా పన్నెండేళ్ల పాటు కరవు నెలకొంది. ఫిరోజ్‌షాను ధర్మబుద్ధి, ఉదార స్వభావం ఉన్న సుల్తాన్‌గా 'బర్హాన్-ఎ-మాసిర్' గ్రంథంలో వర్ణించారు. బహమనీ సుల్తానుల్లో ఫిరోజ్‌షా అగ్రగణ్యుడని ఫెరిస్టా పేర్కొన్నాడు. ఫిరోజ్‌షా బహుభాషావేత్త, దైవ చింతనాపరుడు, సహనశీలిగా పేరు పొందాడు. ఉన్నత ఉద్యోగాల్లో అనేక మంది హిందువులను నియమించాడు. గుల్బర్గాలో హిందూ-ముస్లిం వాస్తురీతిలో పెద్ద మసీదును నిర్మించాడు. ఫిరోజాబాద్ అనే నూతన నగరాన్ని నిర్మించి, అందులో జనానాకు గ్రీసు, చైనా దేశాల నుంచి తొమ్మిది వందల మంది యువకులను రప్పించాడు. చివరి రోజుల్లో ఫిరోజ్‌షా అంతఃపురం విడిచి బయటికి రాలేదు. దాంతో రాజ్యభద్రతకు ప్రమాదం వాటిల్లుతుందనే భయంతో అతడి తమ్ముడు ఫిరోజ్‌షాను బంధించి, రెండో అహ్మద్ షా బిరుదుతో సింహాసనాన్ని అధిష్టించాడు. ఫిరోజ్‌షా జైల్లోనే మరణించాడు.

**రెండో అహ్మద్‌షా (1422-35)**

ఇతడు గుల్బర్గా నుంచి రాజధానిని బీదర్ నగరానికి మార్చాడు. షియా మతస్థులైన పారశీకులు, తురుష్కులను ఉన్నత ఉద్యోగాల్లో నియమించాడు. ఇతడి కాలంలో అజరీ అనే కవి 'బహ్మన్ నామా' పేరుతో బహమనీ వంశ చరిత్రను రచించాడు. రెండో అహ్మద్ షా అనుసరించిన మత విధానం వల్ల ముస్లింలలో విదేశీయులు, స్వదేశీయులు అనే విషయంలో విభేదాలు తలెత్తాయి. మధ్యాసియా ప్రాంతాలు, ఇరాన్, తుర్కిస్తాన్ నుంచి వచ్చిన విదేశీయులు షియా శ్వేతవర్ణులుగా; ఆఫ్రికా, టర్కీ నుంచి వచ్చిన నల్లవర్ణం వారిని 'సున్నీ' మతస్థులుగా గుర్తించాడు. ఈ తెగల మధ్య జాతి, మతం, ఆచారాల విషయంలో వైవిధ్యాలు ఉండటం వల్ల క్రమంగా ఘర్షణలు ప్రారంభమై చివరకు బహమనీ రాజ్య విచ్ఛిన్నానికి దారి తీశాయి. ఇతడి తర్వాత రెండో అల్లా ఉద్దీన్ (1435-58), హుమాయూన్ (1458-61),నిజాంషా(1461-63) పాలించారు. క్రూర స్వభావం ఉండటం వల్ల ప్రజలు హుమాయూన్‌ను 'జాలిమ్'గా పిలిచేవారని ఫెరిస్టా పేర్కొన్నాడు.

**మూడో మహ్మద్ షా(1463-82)**

ఇతడి కాలంలో బహమనీ రాజ్యం ఉన్నత స్థితికి చేరుకుంది. దీనికి కారణం ప్రధాన మంత్రి మహ్మద్ గవాన్ పరిపాలనాధ్యక్షత. గవాన్ పారశీక దేశస్థుడు. మూడో మహ్మద్ షా కొలువులో వకీలు, వజీర్‌గా ఇతడు పని చేశాడు. ఇతడు 1447లో బీదర్‌కు వచ్చి మొదటగా రెండో అల్లా ఉద్దీన్ కొలువులో చేరాడు. ఇతడు గొప్ప రాజనీతిజ్ఞుడు, యుద్ధ నైపుణ్యంలో దిట్ట. శత్రువుల దాడుల నుంచి బహమనీ రాజ్యాన్ని రక్షించాడు. ఇతడి శక్తి సామర్థ్యాలు, సేవలను గుర్తించి మూడో మహ్మద్‌షా ప్రధాన మంత్రిగా నియమించాడు. గవాన్ నాయకత్వంలో మూడో మహ్మద్‌షా బెల్గాం కోటను స్వాధీనం చేసుకున్నాడు. విజయనగర రాజుల నుంచి గోవా, పశ్చిమ తీరాలను; ఒరిస్సా రాజుల నుంచి కొండపల్లి, రాజమహేంద్రి, మచిలీపట్నం ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నాడు. తమిళనాడులోని కాంచీపురాన్ని ధ్వంసం చేశాడు. గవాన్ బహమనీ రాజ్యాన్ని పటిష్ఠం చేసే సంకల్పంతో అనేక సంస్కరణలు చేపట్టాడు. వికేంద్రీకరణ ద్వారా తరఫ్‌దార్ల (గవర్నర్ల) అధికారాన్ని తగ్గించి, నాలుగు రాష్ట్రాలను ఎనిమిది రాష్ట్రాలుగా విభజించాడు. అవి గుల్బర్గా, బీజాపూర్, దౌలతాబాద్, జున్నార్, గావిల్‌గర్, మాహూర్, రాజమహేంద్రి, వరంగల్.

గవాన్ పారశీక భాషలో పండితుడు. విద్యాభిమాని. బీదర్‌లో పెద్ద మదర్‌సా (పాఠశాల)ను నిర్మించి అందులో మూడువేల గ్రంథాలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశాడు. గణిత, సాహిత్య, వైద్య శాస్త్రాలంటే అతడికి ప్రత్యేక అభిమానం. ఇతడు 'రౌజట్ - ఉల్ - ఇన్షా', 'దివాన్-ఎ-ఇన్షా' గ్రంథాలను రాశాడని ఫెరిస్టా పేర్కొన్నాడు. సమర్ ఖండ్‌లోని విశ్వవిద్యాలయాన్ని పోలినవిధంగా బీదర్‌లో పెద్ద కళాశాల నిర్మించాడు.

మహ్మద్ గవాన్ వివిధ ప్రాంతాల తరఫ్‌దార్లు, కులీన వంశాలపై అనేక ఆంక్షలు విధించాడు. పశ్చిమాసియా నుంచి కొత్తగా వచ్చిన అఫాఖీల ఆధిపత్యం పెరగడం దక్కనీ కులీన వంశాల వారికి నచ్చలేదు. ఇలా అసంతృప్తి చెందిన వారంతా కుట్రతో సుల్తాన్‌కు ఫిర్యాదులు చేసి మహ్మద్ గవాన్‌కు 1481లో ఉరిశిక్ష వేయించారు. గవాన్‌ను వధించిన అనంతరం బహమనీ సామ్రాజ్యం క్రమంగా పతనమైంది. భారతదేశంలోని మహ్మదీయ చరిత్రలో ప్రధాన మంత్రి గవాన్‌తో సరిసమానమైన వారు కనిపించరని చరిత్రకారుల అభిప్రాయం. గవాన్ ఉరిశిక్షతో సుల్తాన్ మహ్మద్‌షాపై ప్రజలు తిరుగుబాటు చేశారు. మహ్మద్‌షా 1482లో మరణించాడు.

### బహమనీ - విజయనగర రాజుల మధ్య పోరు

భారతదేశ మధ్యయుగ చరిత్రలో విజయనగర, బహమనీ రాజ్యాల మధ్య నిరంతరం యుద్ధాలు జరిగాయి. ఆయా ప్రాంతాల్లో విపరీత జన నష్టం, ఆస్తి నష్టం సంభవించేవి. ఇరు పక్షాలు పట్టణాలు, గ్రామాలను భస్మీపటలం చేసేవి. స్త్రీలు, పిల్లలు, పురుషులను బందీలుగా పట్టుకొని బానిసలుగా విక్రయించేవారు. విజయనగర మొదటి బుక్కరాయల కాలంలో ముద్గల్ కోట కోసం ఘర్షణలు ప్రారంభమయ్యాయి.

విజయనగర రాజులు, బహమనీ సుల్తాన్లు తరచుగా మూడు ప్రాంతాలపై ఆధిపత్యం కోసం పోటీపడ్డారు. అవి-తుంగభద్ర మాగాణి, కృష్ణా-గోదావరి డెల్టా, మరట్వాడా ప్రాంతాలు. కొంకణి ప్రాంతం ప్రధానమైంది. పశ్చిమ కనుమలు, సముద్రానికి మధ్య సన్నని చీలికలా ఉండే ప్రాంతమే కొంకణ్ ప్రాంతం. గోవా రేవుపట్టణం ఈ ప్రాంతంలోనే ఉంది. ఈ ప్రాంతం సారవంతమైంది. ఇరాన్, ఇరాక్ నుంచి మేలుజాతి గుర్రాలు గోవా రేవు ద్వారా భారతదేశానికి దిగుమతి అయ్యేవి. అందువల్ల రాజకీయంగా గోవా రేవుకు ప్రాధాన్యం ఏర్పడింది.

రెండో హరిహరుని కాలంలో పశ్చిమ ప్రాంతంలో బెల్గాం, గోవాను హరిహరుడు బహమనీల నుంచి స్వాధీనం చేసుకున్నాడు. ఒకటో దేవరాయల కాలంలో తుంగభద్ర ప్రాంతంపై రెండు రాజ్యాల పాలకులు ఆధిపత్యం కోసం పోరాడారు.

బహమనీ సుల్తాన్ ఫిరోజ్‌షా మొదటి దేవరాయలను ఓడించాడు. కృష్ణా-గోదావరి డెల్టాపై ఆధిపత్యం కోసం విజయనగర రాజులు, బహమనీలు, ఒరిస్సా గజపతులు కలహించుకున్నారు. సంగమ వంశంలో రెండో దేవరాయలు సైనిక శిక్షణ కోసం ముస్లింలను చేర్చుకున్నాడు.

కృష్ణదేవరాయల మరణానంతరం ఆయన వారసుల మధ్య సింహాసనం కోసం ఘర్షణలు ప్రారంభమయ్యాయి. వీరిలో అళియ రామరాయలు ఆధిపత్యం చెలాయించాడు. బీజాపూర్ సుల్తాన్‌ను అళియ రామరాయలు ఓడించాడు. ఆ తర్వాత బీజాపూర్ సుల్తాన్‌తో సంధి కుదుర్చుకొని గోల్కొండ, అహ్మద్ నగర్ సుల్తాన్‌లను ఓడించాడు. చివరకు బహమనీ సుల్తాన్‌లందరూ కలిసికట్టుగా విజయనగర సైన్యాలను ఎదుర్కొని 1565లో తళ్లికోట సమీపంలోని బన్నిహట్టి ప్రాంతంలో అళియ రామరాయలను ఓడించారు. తళ్లికోట యుద్ధానంతరం విజయనగర సామ్రాజ్యం క్రమంగా అంతరించింది.

**తళ్లికోట యుద్ధం (1565)**

తళ్లికోట యుద్ధాన్ని రాక్షస తంగడి, బన్నిహట్టి యుద్ధమని కూడా పేర్కొంటారు. రాక్షస, తంగడి అనే గ్రామాలు కృష్ణానది ఒడ్డున ఉన్నాయి. ఈ యుద్ధంలో బీరార్ మినహా మిగిలిన నాలుగు బహమనీ రాజ్యాలు అళియ రామరాయలపై దండెత్తాయి. అహ్మద్‌నగర్ సుల్తాన్ హుస్సేన్ నిజాంషా 96 ఏళ్ల అళియ రామరాయల తలనరికి వధించాడు. ఫెరిస్టా కథనం ప్రకారం ఈ యుద్ధం నెల రోజుల పాటు సాగింది. అళియ రామరాయల సోదరులు తిరుమలరాయలు, వెంకటాద్రి యుద్ధంలో పాల్గొన్నారు. తిరుమల రాయుడు యుద్ధం నుంచి పారిపోయి, సదాశివరాయలతో పెనుగొండకు వెళ్లిపోయాడు. బహమనీ సుల్తాన్‌లు విజయనగరంలోకి ప్రవేశించి విధ్వంసం చేశారు. తర్వాత సదాశివరాయలు విజయనగరం వచ్చినప్పటికీ నగరం తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది.

### అయిదు రాజ్యాలు

ప్రధానమంత్రి గవాన్ హత్యతో బహమనీ రాజ్యం విచ్ఛిన్నమై దాని స్థానంలో 5 రాజ్యాలు ఏర్పడ్డాయి.

**ఇమాద్ షాహీ వంశం-బీరార్ (క్రీ.శ. 1490-1574):** ఇమాద్ షాహీ రాజ్యస్థాపకుడు షాతుల్లా ఇమాద్ - ఉల్ - ముల్క్ స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు.

**బరీద్ షాహీ వంశం - బీదర్ (క్రీ.శ. 1527-1619):** ఈ రాజ్యస్థాపకుడు కాశిం ఆలీ బరీద్.

**నిజాం షాహీ వంశం-అహ్మద్ నగర్ (క్రీ.శ. 1490-1636):** మాలిక్ అహ్మద్ స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు.

**ఆదిల్ షాహీ వంశం-బీజాపూర్ (క్రీ.శ. 1490-1686):** రాజ్యస్థాపకుడు యూసఫ్ ఆదిల్ షా.

**కుతుబ్ షాహీ వంశం-గోల్కొండ (క్రీ.శ. 1512-1687):** రాజ్య స్థాపకుడు సుల్తాన్ కులీ కుతుబ్ షా.

### మాదిరి ప్రశ్నలు

1. సంగమ వంశంలో గొప్ప పాలకుడిగా పేరు పొందిన వారెవరు?
   1) హరిహర 2) బుక్కరాయలు
   3) రెండో దేవరాయలు
   4) మొదటి దేవరాయలు
2. తులువ వంశ స్థాపకుడు ఎవరు?
   1) వీరనరసింహరాయలు
   2) కృష్ణదేవరాయలు
   3) మొదటి దేవరాయలు
   4) సదాశివరాయలు
3. కింద పేర్కొన్న ఏ ప్రాంత ముస్లిం పాలకుడు తళ్లికోట యుద్ధం (1565)లో పాల్గొనలేదు?
   1) గోల్కొండ 2) అహ్మద్‌నగర్
   3) బీజాపూర్ 4) బీరార్
4. 'యవనరాజ్య స్థాపనాచార్య' అనే బిరుదు ఉన్న విజయనగర పాలకుడెవరు?
   1) కృష్ణదేవరాయలు
   2) రెండో దేవరాయలు
   3) హరిహరరాయలు 4) బుక్కరాయలు
5. కృష్ణదేవరాయల కాలంలో భత్కల్ కోటపై జెండా ఎగురవేసినవారెవరు?
   1) డచ్ వ్యాపారులు
   2) పోర్చుగీసు వ్యాపారులు
   3) ఈస్టిండియా కంపెనీవారు
   4) ఫ్రెంచ్ వ్యాపారులు
6. పొట్నూర్ సింహాద్రి వద్ద విజయ స్తూపాన్ని నిర్మించిన విజయనగర పాలకుడెవరు?
   1) రామరాయలు
   2) మొదటి దేవరాయలు
   3) శ్రీకృష్ణదేవరాయలు
   4) బుక్కరాయలు
7. 'ఆంధ్రకవితా పితామహుడు'గా పేరు పొందిన కవి ఎవరు?
   1) అల్లసాని పెద్దన
   2) ముక్కు తిమ్మన
   3) తెనాలి రామకృష్ణుడు
   4) శ్రీనాథుడు
8. తన మాతృమూర్తి నాగాంబ గుర్తుగా 'నాగలాపురం' అనే నగరాన్ని నిర్మించిన విజయనగర పాలకుడు ఎవరు?
   1) శ్రీకృష్ణదేవరాయలు
   2) మొదటి హరిహరరాయలు
   3) సాలువ నరసింహరాయలు
   4) రెండో దేవరాయలు
9. 'నాయకర్ (పాలెగార్లు)' అనే పదం ఎవరిని సూచిస్తుంది?
   1) రెవెన్యూ అధికారులు
   2) సైనికాధికారులు
   3) స్థానిక పాలకులు 4) నగర పాలకులు
10. విజయనగర పాలకుల కాలంలో గ్రామ పాలన బాధ్యతలు నిర్వహించినవారు?
    1) తలారి 2) పూజారులు
    3) గౌడ 4) మండలేశ్వర్
11. విజయనగర పాలకుల కులదేవత?
    1) విరూపాక్ష 2) శివుడు
    3) గరుడ 4) పార్వతి
12. కిందివాటిలో కృష్ణదేవరాయలు నిర్మించిన దేవాలయాలేవి?
    1) బృహదీశ్వరాలయాలు
    2) విఠల, కైలాసనాథ ఆలయాలు
    3) హజర, మీనాక్షి ఆలయాలు
    4) విఠల, హజరరామాలయాలు

**సమాధానాలు**

1) 3; 2) 1; 3) 4; 4) 1; 5) 2; 6) 3; 7) 1; 8) 1; 9) 2; 10) 3; 11) 1; 12) 4.

# జీవసముదాయాలను కలిగిన నిర్దిష్ట భూ ప్రాంతం?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

బయాలజీ

### జీవజాలం- పర్యావరణం

ప్రకృతిలో జీవులను, నిర్జీవులను నిశ్చితంగా పరిశీలిస్తే వాటి మధ్య వివిధ రకాలైన అవినాభావ సంబంధాలను గమనించొచ్చు. వాటి పర్యవసానమే జీవ వైవిధ్యం. పర్యావరణాన్ని మొదట ఆవరణం అనేవారు. దాని నుంచే ఆవరణ శాస్త్రం ఉద్భవించింది. ఆవరణ శాస్త్రం (Ecology) అనే పదాన్ని మొదట రీటర్ అనే శాస్త్రజ్ఞుడు ఉపయోగించాడు. గ్రీకు భాషలో Oikos అంటే ఇల్లు. logos అంటే అధ్యయనం. ఈ పదాలనుంచే Ecology ఏర్పడింది. అంటే ఇంటిలో ఉన్న నిర్జీవ, జీవ అనుఘటకాలు, వాటి మధ్య ఉన్న సంబంధం అని అర్థం.

### ఆవరణ శాస్త్రంలో ముఖ్యమైన పదాలు:

1. **జాతి:** ఒకే రకంగా ఉండి తమలోతాము ప్రత్యుత్పత్తి జరుపుకొనే జీవ సముదాయం.
2. **జనాభా:** ఒకే జాతికి చెంది, ఒకేరకమైన జీవన విధానం కలిగిన జీవ సముదాయం.
3. **ఆవరణ వ్యవస్థ:** అనేక జీవ సముదాయాలను కలిగిన నిర్దిష్ట భూ ప్రాంతం. భూమి ఒక మహా ఆవరణ వ్యవస్థ.
4. **బయో:** జీవ సముదాయం, వివిధ జీవుల సమూహం.
5. **బయోస్ఫియర్:** నిర్దిష్ట ప్రదేశంలో ఉన్న జీవ సముదాయం.
6. **ఆహార గొలుసు:** వివిధ జీవుల మధ్య ఆహార పదార్థాల రవాణా క్రమాన్ని ఆహార గొలుసు అంటారు.
7. **ఆహార వలలు:** ఆహార గొలుసుల సంక్లిష్ట క్రమాన్ని ఆహార వలలు అంటారు.

ఆవరణ వ్యవస్థ అనే పదాన్ని ఎ.జి. టాన్స్‌లే మొదట వాడారు. ఆవరణ వ్యవస్థలో జీవ, నిర్జీవ అనుఘటకాలు అనే రెండు రకాలుంటాయి.

**ఎ) జీవ అనుఘటకాలు:**
ఇవి మూడు రకాలు.

i) **ఉత్పత్తిదారులు:** స్వతహాగా ఆహార పదార్థాలు తయారుచేసుకొనే జీవ సముదాయం.
ఉదా: మొక్కలు, వృక్ష ప్లవకాలు .

ii) **వినియోగదారులు:** ఆహారం కోసం ఇతర జీవుల మీద ఆధారపడేవి.
ఇవి తిరిగి మూడు రకాలు

ఎ) **ప్రాథమిక వినియోగదారులు**
ఉదా: కుందేలు, జింక

బి) **ద్వితీయ వినియోగదారులు**
ఉదా: కుక్క, పిల్లి

సి) **తృతీయ వినియోగదారులు**
ఉదా: తోడేలు, నక్క, పాము

డి) **అంతిమ వినియోగదారులు:**
ఉదా: పులి, సింహం, రాబందు

ప్రాథమిక వినియోగదారులను శాఖా హారులు అని, ద్వితీయ వినియోగదారుల ను సర్వభక్షకాలు అని, తృతీయ వినియోగదారులను మాంసాహారులని అంటారు.

iii) **విచ్ఛిన్నకారులు:** ఉత్పత్తి, వినియోగ దారుల విసర్జక పదార్థాలను, మృత కళేబ రాలను కుళ్లింపచేసి నేలలో కలిసేటట్లు చేసేవి.
ఉదా: బ్యాక్టీరియా, కొన్ని శిలీంద్రాలు.

**బి) నిర్జీవ అనుఘటకాలు:**

i) **శీతోష్ణస్థితి పరమైనవి:** కాంతి, ఉష్ణం, వర్షపాతం

ii) **రసాయన పరమైనవి:**
ఎ) సేంద్రియ:
ఉదా: కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్, లిపిడ్స్
బి) నిరేంద్రియ:
ఉదా: Ca, K, $O_2$, N, P

### ఆవరణ వ్యవస్థ రకాలు:

ఇది రెండు రకాలు. 1. సహజ 2. కృత్రిమ

I. **సహజసిద్ధ ఆవరణ వ్యవస్థ:**
ఇది ప్రకృతిలో కనిపించే నిజమైన వ్యవస్థ.
**ఎ) భౌమ/భాండ ఆవరణ వ్యవస్థ**
1) అటవీ ఆవరణ వ్యవస్థ
2) ఎడారి ఆవరణ వ్యవస్థ
3) గడ్డి మైదాన ఆవరణ వ్యవస్థ
4) టండ్రాలు
**బి) జలావరణ వ్యవస్థ:** దీనిలో 1) సముద్ర 2) మంచినీటి 3) పరివర్తన అనే ఆవరణ వ్యవస్థలు ఉంటాయి.

II. **కృత్రిమ ఆవరణ వ్యవస్థ:** మానవుడి ప్రమేయంతో నిర్మితమైంది. దీనిలో
ఎ) పంటపొలాలు బి) పారిశ్రామిక
సి) పాఠశాల ఆవరణ వ్యవస్థ
అనే వ్యవస్థలు ఉంటాయి.

ఆవరణ వ్యవస్థలో జీవుల మధ్య ఆహార ఉత్పత్తి, పంపిణీ, వినియోగం మొదలైన అంశాలను పరిశీలిస్తే ప్రతి జీవి తన ఆహారం కోసం ఇతర జీవులపై, నిర్జీవ అనుఘటకాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఆహారం కోసం జీవుల (జంతు, వృక్ష) మధ్య తత్సంబంధాన్ని ఒక వరుస క్రమంలో చూపితే దాన్ని ఆహార గొలుసు అంటారు.

**ఉదా:**
గడ్డిమైదానం → కుందేలు, జింక → కుక్క, పిల్లి → తోడేలు, గద్ద → పులి, సింహం

అదేవిధంగా వివిధ జీవుల మధ్య ఒకటికంటే ఎక్కువ మార్గాల్లో ఆహార వినియోగం జరుగుతుంది. దీన్నే ఆహార వల (food web) అంటారు.




మంచినీటి ఆవరణ వ్యవస్థలో నిలకడగా ఉండే నీటిలో ఉండే జీవజాల సముదాయాలను లెంటక్ అని, ప్రవాహంలో ఉన్న నీటి వ్యవస్థను లోటిక్ ఆవరణ వ్యవస్థ అంటారు.

### జీవ వైవిధ్యం (Biodiversity):

జీవ మండలంలోని జీవుల మధ్య ఉన్న వివిధ రకాల తారతమ్యాలు, భేదాలు మొదలైన అంశాలను జీవ వైవిధ్యం అంటారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జీవ వైవిధ్యం జరుగుతోంది.

జీవ వైవిధ్యంలో 3 రకాలు ఉన్నాయి.

1. **జన్యు వైవిధ్యత:** సహజంగా జీవుల్లో విభిన్న సంఖ్యలో జన్యువులుంటాయి. వీటి వితరణ, అనుకోని మార్పులు మొదలైన అంశాల ద్వారా జాతుల్లో మార్పులు కనిపిస్తాయి.
2. **జాతి వైవిధ్యత:** ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఉన్న జాతుల సంఖ్య వాటి పరిమాణం, ఆహారాన్ని పొందడం మొదలైన అంశాల ఆధారంగా దీన్ని గుర్తిస్తారు. ఉదాహరణకు గడ్డిపైన కుందేలు, కుందేళ్ల పైన గద్దలు వీటిపైన తర్వాతి జాతులు (ఉదా: పులులు మొదలైనవి) ఆధారపడి ఉంటాయి.
3. **ఆవరణ వ్యవస్థ వైవిధ్యత:** ఒక ఆవరణ వ్యవస్థలో ఉన్న వివిధ మొక్కలు, జంతువులు వాటి మధ్య ఉన్న వైవిధ్యాన్ని ఈ అంశంగా పరిగణించవచ్చు.

ప్రకృతిలో జీవ వైవిధ్యం జరగటం అవసరం. ఇది జీవ పరిణామానికి నాంది పలుకుతుంది. అదేవిధంగా జీవజాలానికి అనేక విధాలుగా లాభాన్ని చేకూరుస్తుంది. కొన్ని పరిస్థితుల్లో అదే జీవ జాలానికి అపార నష్టాన్ని కూడా కలిగిస్తుంది.

**జీవ వైవిధ్య సంరక్షణ:** జనాభా పెరగడం, కాలుష్యం అధికమవడం, జీవ జాతులు అంతరించిపోవడం, ప్రకృతిలో అనూహ్య మార్పులు ఏర్పడడం వల్ల మానవ మనుగడకే ముప్పు కలిగే అవకాశం ఉంది. కాబట్టి జీవ వైవిధ్యాన్ని సంరక్షించడం అత్యంత ఆవశ్యకం. దీనికోసం 1992లో బ్రెజిల్‌లోని రియో డీజెనీరోలో జరిగిన ధరిత్రీ సదస్సులో దీనికోసం రెండు విధానాలను రూపొందించారు.

I. **స్వస్థానీయ సంరక్షణ (In-situ conservation):** ఈ విధానం ముఖ్య ఉద్దేశం- జీవ జాతులను పుట్టిన ప్రదేశాల్లోనే సంరక్షించడం.

ఎ. **బయోస్ఫియర్ రిజర్వులు ఏర్పాటు:** అంతరించే జాతుల కోసం సహజ వాతావరణంలో సంరక్షణ స్థానాలను ఏర్పాటు చేయడం. మన దేశంలో 18, ప్రపంచంలో 408 వరకు రిజర్వులు ఉన్నాయి.

బి. **రక్షిత ప్రాంతాల ఏర్పాటు:** ముఖ్యంగా ఈ ప్రాంతాలను వన్యప్రాణుల సంరక్షణ కోసం ఏర్పాటు చేస్తారు. ఇవి తక్కువ వైశాల్యాన్ని కలిగి ఉంటాయి.

*i.* **జాతీయ పార్కులు:** ప్రత్యేకమైన జంతువులను సంరక్షించడానికి వీటిని ఏర్పాటు చేస్తారు. మన దేశంలో 2012 నాటికి 102 నేషనల్ పార్కులు, ప్రపంచ వ్యాప్తంగా 2006 నాటికి 6,555 నేషనల్ పార్కులు ఉన్నాయి.

*ii.* **అభయారణ్యాలు/వన్యమృగ సంరక్షణ కేంద్రం:** ప్రత్యేక జంతువులు, అన్ని రకాల జంతువులను సంరక్షించడానికి వీటిని ఏర్పాటు చేస్తారు. ఇండియాలో 507 వన్యమృగ సంరక్షణ కేంద్రాలున్నాయి.

*iii.* **ప్రత్యేక పథకాలు:** దుర్భర పరిస్థితుల్లో ఉన్న జీవ జాతులను సంరక్షించడానికి వీటిని ఏర్పాటు చేస్తారు.
ఉదా: మన దేశంలో ప్రాజెక్టు టైగర్, ప్రాజెక్టు ఎలిఫెంట్.

II. **పరస్థానీయ సంరక్షణ (Ex-situ conservation):** అంతరించిపోతున్న జీవ జాతులను మానవ ప్రమేయంతో కృత్రిమ ఆవాసాలు ఏర్పాటు చేసి వాటిని సంరక్షించడం. ఈ విధానంలో అమలు చేస్తున్న కొన్ని అంశాలు.

*i.* **ఉద్యానవనాల ఏర్పాటు:** ఉదా: బొటానికల్ గార్డెన్స్, కజిరంగా, సుందర్బన్, గిర్ జాతీయ పార్కులు.

*ii.* **జూలాజికల్ పార్కులు:** ఉదా: పెరియార్, అన్నామలై, చిలికా సరస్సు.

*iii.* **విత్తన నిల్వ పద్ధతి:** వివిధ రకాల మొక్కల జాతుల విత్తనాలను సేకరించి 20°C- 30°C వద్ద నిల్వ చేస్తారు.

*iv.* **జన్యు బ్యాంకుల ఏర్పాటు:** వివిధ జంతువులు, మొక్కల జన్యు పదార్థాన్ని నిల్వ చేసి వాటి జాతులను అభివృద్ధి పరుస్తారు. ఉదా: ఇక్రిశాట్‌లో కందులు, శనగ, వేరుశనగ, సజ్జ, జొన్న వంటి పంటలకు సంబంధించిన జన్యు పదార్థాలను నిల్వ చేస్తారు.

*v.* **పరస్థానిక సంరక్షణ (Inviro conservation)** కణజాల వర్ధనం కోసం మొక్కల శాఖీయ భాగాలను (–196°C వద్ద) ద్రవ నత్రజనిలో నిల్వచేస్తారు. వీటితోపాటు జీవ వైవిధ్యం కోసం అంతర్జాతీయంగా, జాతీయంగా అనేక చట్టాలు చేశారు.

### జీవ వైవిధ్యం- చట్టాలు

1972 – పారిస్ ఒప్పందం (ప్రపంచ సాంస్కృతిక వారసత్వ సంపద సంరక్షణ)
1975 – CITES ఒప్పందం (వన్యప్రాణులను వేట, అంతర్జాతీయ వ్యాపార నిషేధం)
1979 – వలస పక్షుల సంరక్షణ చట్టం
1971 – ఇండియాలో రామ్‌సార్ ఒప్పందం (చిత్తడి ప్రాంత ఆవరణ సంరక్షణ)
1897 – ఫిషరీస్ చట్టం
1927 – అటవీ చట్టం
1972 – వన్యప్రాణుల సంరక్షణ చట్టం
1974 – జల కాలుష్య నియంత్రణ చట్టం
1980 – అటవీ సంరక్షణ చట్టం
1981 – వాయు కాలుష్య నియంత్రణ చట్టం
2002 – జీవ వైవిధ్య సంరక్షణ చట్టం

| జీవ వైవిధ్య ప్రయోజనాలు | నష్టాలు / పర్యవసానం |
|---|---|
| 1. ప్రాణవాయువు($O_2$)ను అందజేస్తుంది. | 1. కాలుష్యం అధికమవుతుంది. |
| 2. వర్షం కురిసేలా చేస్తుంది. | 2. జన్యుసంబంధ వైవిధ్యాలు కొన్ని సందర్భాల్లో విపరీత నష్టాన్ని కలుగజేస్తాయి. |
| 3. కాలుష్యాన్ని తగ్గిస్తుంది. | 3. జంతువులను వేటాడటం ద్వారా జీవజాలం అంతరించిపోతుంది. |
| 4. భూగర్భ జలాల సంరక్షణ | 4. మార్కెట్ విలువల పెరుగుదల. |
| 5. నేల కోతలను అరికట్టి భూసారాన్ని పెంపొందిస్తుంది. | 5. విదేశీ ఎగుమతులు పెరుగుతాయి. |
| 6. మానవాళికి అవసరమైన అన్ని ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఉదా: ఆహారం, దుస్తులు, ఔషదాలు | 6. జీవజాలాన్ని ఎక్కువగా వినియోగించడం. |
| 7. శిలాజ ఇంధనం, ముత్యాలు, పగడాలు మొదలైనవి పొందడం. | 7. ప్రకృతి వైపరీత్యాల ద్వారా కొన్ని జాతులు అంతరించడం. |
| 8. మానవ సంక్షేమంలో ముఖ్యపాత్ర | 8. మానవ సంక్షేమాన్ని ఆటంకపర్చడం. |

# తెలంగాణలో ఏకైక జైన క్షేత్రం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

## జైన - బౌద్ధమతాల ఆవిర్భావం

క్రీ.పూ.6వ శతాబ్దంలో భారతదేశంలో అనేక మతాలు ఆవిర్భవించాయి. వీటిలో ముఖ్యమైనవి జైనమతం, బౌద్ధమతం. ఈ రెండు మతాలు భారతదేశ సంస్కృతిని గణనీయంగా ప్రభావితం చేశాయి. ముఖ్యంగా బౌద్ధం చైనా, జపాన్ లాంటి దేశాల్లో ఇప్పటికీ గొప్ప ఆదరణ పొందుతోంది.

### జైన మతం

జైనమతం చాలా పురాతన కాలం నుంచి ఉందని తెలుస్తోంది. రుగ్వేద మంత్రాల్లో జైన మత స్థాపకులైన మొదటి తీర్థంకరుడైన రుషభనాథుని గురించి స్పష్టమైన ప్రస్తావన ఉంది. జైన సాహిత్యం ప్రకారం జైన మతంలో 24 మంది తీర్థంకరులు ఉన్నారని, అందరూ క్షత్రియులేనని తెలుస్తోంది. వీరిలో మొదటి ఇరవై రెండు మంది పౌరాణిక వ్యక్తులు. కానీ 23వ తీర్థంకరుడైన పార్శ్వనాథుడు, 24వ తీర్థంకరుడైన మహావీరుడు చారిత్రక పురుషులు. చారిత్రకంగా మాత్రం జైనమత స్థాపకుడు 23వ తీర్థంకరుడైన పార్శ్వనాథుడు. 'తీర్థంకరులంటే జీవ ప్రవాహాన్ని దాటడానికి వారధి నిర్మించినవారు' అని అర్థం.

**పార్శ్వనాథుడు:** కాశీ (బెనారస్) రాజైన అశ్వసేనుడు, రాణి వామలకు జన్మించాడు. 30 ఏళ్ల వయస్సు వరకు గృహస్థ జీవితాన్ని గడిపాడు. తర్వాత ఇహలోక సుఖాలను త్యజించి, 84 రోజులు తపస్సు చేసి జ్ఞానిగా మారాడు. అహింస, సత్యం, అస్తేయం(దొంగతనం చేయకూడదు), అపరిగ్రహం (ఆస్తి ఉండకూడదు) అనే నాలుగు సూత్రాలను బోధించాడు. అదనంగా ఐదో సూత్రమైన బ్రహ్మచర్యాన్ని మహావీరుడు జోడించాడు. పార్శ్వనాథుడు తన వందో ఏట బెంగాల్‌లో నిర్యాణం చెందాడు.

**వర్ధమాన మహావీరుడు (క్రీ.పూ. 540– 468):** వర్ధమానుడు.. సిద్ధార్థ, త్రిశాల దంపతులకు క్రీ.పూ. 540లో వైశాలి సమీపాన కుంద గ్రామంలో జ్ఞాత్రిక క్షత్రియ వంశంలో జన్మించాడు. వర్ధమానుని తండ్రి జ్ఞాత్రిక తెగకు అధిపతి కాగా, తల్లి వైశాలిని పరిపాలించిన చేతకుడి సోదరి, లిచ్ఛవీ రాజ కుమార్తె. మగధ రాజు బింబిసారుడు చేతకుడి కుమార్తె అయిన చెల్లనను పెళ్లి చేసుకున్నాడు. అందువల్ల మగధను పరిపాలించిన హర్యాంక రాజ వంశీకులకు మహావీరుడు బంధువు అవుతాడు. మహావీరుడికి యుక్త వయసులోనే యశోదతో వివాహం అయింది. తన 30వ ఏట సన్యసించాడు. ఆరేళ్ల దిగంబర యోగిగా తపస్సు చేసి విఫలుడై మక్కలి గోసాలుని (అజీవక మతశాఖ స్థాపకుడు) వద్ద శిష్యత్వం స్వీకరించాడు. తన 42వ ఏట జ్ఞానోదయం (కైవల్య) పొంది జినుడయ్యాడు. 'జినుడు అంటే పంచేంద్రియాలను జయించినవాడు' అని అర్థం. ధైర్యసాహసాలతో తపస్సు సాగించినందున మహావీరుడు అని, మహాజ్ఞాని కావడం వల్ల కేవలి అని, సకల బంధాలు తెంచుకొన్నందున నిర్గ్రంథుడని వర్ధమానుడు గుర్తింపు పొందాడు.

జ్ఞానోదయం పొందిన తర్వాత వర్ధమాన మహావీరుడు ఏడాదిలో ఎనిమిది నెలలు దేశాటన చేస్తూ ప్రజలకు తన సిద్ధాంతాలను బోధించాడు. మిగిలిన నాలుగు నెలలు చంప, వైశాలి, రాజగృహ, మిథిల, శ్రావస్తి మొదలైన పట్టణాల్లో కాలం గడిపేవాడు. ఈ నగరాలు జైనమత వ్యాప్తిని సూచిస్తాయి. మహావీరుడు 72వ ఏట క్రీ.పూ. 468లో పాటలీపుత్రం సమీపంలోని పావపురిలో హస్తిపాలుడనే రాజు గృహంలో నిర్యాణం చెందాడు.

మహావీరుడు వేదాలు ప్రామాణిక గ్రంథాలు, యజ్ఞాలు మోక్ష సాధనాలు కాదని చెప్పాడు. జంతు బలులను, వర్ణ భేదాలను ఖండించాడు. బ్రాహ్మణుల ఆధిక్యతను ఖండించి, అన్ని వర్ణాలవారు మోక్షానికి అర్హులే అనే సమత్వ సూత్రాన్ని ఉద్బోధించాడు. పవిత్ర జీవితం గడుపుతూ సన్యాసిగా తపస్సు చేసి నిర్యాణం పొందొచ్చని మహావీరుడు బోధించాడు. భగవంతుడే ఈ ప్రపంచాన్ని సృష్టించాడని విశ్వసించలేదు. మానవుడు.. ముక్తి కోసం భగవంతుడి అనుగ్రహం పొందిన లేదా మరే ఇతర వ్యక్తిపైనా ఆధారపడకూడదని, తన భవిష్యత్తుకు తానే కర్తని బోధించాడు.వర్ణ వ్యవస్థలో ఒక వ్యక్తి స్థానాన్ని అతని పూర్వ జన్మలోని పాపపుణ్యాలు నిర్ణయిస్తాయని మహావీరుడు పేర్కొన్నాడు.

మహావీరుడికి భగవంతుడిపై నమ్మకం లేకపోయినప్పటికీ కర్మ సిద్ధాంతాన్ని నమ్మాడు. ఆత్మ ఉందని, ఆత్మకు పునర్జన్మ ఉందని కూడా అంగీకరించాడు. మానవుల కర్మలే వారి భవిష్యత్తుని నిర్ణయిస్తాయని కర్మ సిద్ధాంతాన్ని చాటి చెప్పాడు. కామ, క్రోధ, లోభ, మోహం, అజ్ఞానం కర్మకు కారణమని, కర్మ ఫలితాలను అనుభవించడానికి మళ్లీ జన్మించాల్సి వస్తుందని అన్నాడు. కర్మను అంతం చేసి మోక్షం పొందాలంటే ప్రతి ఒక్కరూ మూడు సూత్రాలను పాటించాలని బోధించాడు. వీటిని త్రిరత్నాలు అంటారు. అవి..

- సరైన విశ్వాసం అంటే మహావీరుడి భావనల్లో శ్రద్ధ, విశ్వాసం కలిగి ఉండటం.
- సరైన జ్ఞానం అంటే మహావీరుడి బోధనల్లోని సత్యాన్ని గ్రహించడం.
- సరైన నడవడి అంటే జైన పంచ వ్రతాలను ఆచరించడం.

జైనుల మొదటి సమావేశం పాటలీపుత్రంలో క్రీ.పూ.300లో జరిగింది. ఈ సమావేశ ఫలితంగా జైన తీర్థంకరులు బోధించిన సిద్ధాంతాలను 12 అంగాలుగా క్రోడీకరించారు. వీటిపై వ్యాఖ్యానాలు కూడా రాశారు. వాటిని నిర్యుక్తులు అని అంటారు.

క్రీ.పూ. 4వ శతాబ్ది చివరి కాలంలో బీహార్‌లో భయంకరమైన కరువు ఏర్పడింది. ఇది 12 ఏళ్లపాటు ఉంది. ఈ సమయంలో భద్రబాహు నాయకత్వంలో కొందరు జైనులు దక్షిణాదిలోని మైసూరు ప్రాంతానికి వెళ్లారు. వీరు దక్షిణాదిలో జైనమతం వ్యాపింప చేశారు.స్థూలభద్రుడి అనుచరులను శ్వేతాంబరులని, భద్రబాహు అనుచరులను దిగంబరులని అంటారు.'శ్వేతాంబరుల ఆధ్వర్యంలో క్రీ.శ.5 వ శతాబ్దంలో వల్లభి (గుజరాత్)లో జైనమత రెండో పరిషత్ జరిగింది'. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం పవిత్ర గ్రంథాలను సేకరించి వాటిని క్రమ పద్ధతిలో, అర్ధమాగధి భాషలో రాయడం.

### బౌద్ధ మతం

గౌతమబుద్ధుడి అసలు పేరు.. సిద్ధార్థుడు. క్రీ.పూ. 563లో కపిలవస్తు నగర సమీపంలోని లుంబిని వద్ద జన్మించాడు. తండ్రి శుద్ధోధనుడు శాక్య తెగ అధిపతి. తల్లి మాయాదేవి కొలియ తెగలో పుట్టింది. సిద్ధార్థుడు పుట్టిన కొద్ది కాలానికే తల్లి మరణించడంతో సవతి తల్లి మహాప్రజాపతి గౌతమి చేతుల్లో పెరిగాడు. అందుకే అతడిని గౌతముడు అంటారు. అయితే 'సిద్ధార్థుని గోత్ర నామమైన గౌతమి నుంచి కూడా గౌతముడు అనే పేరు వచ్చి ఉండొచ్చు'.

గౌతముడికి యశోధర అనే రాకుమార్తెతో వివాహం జరిగింది. వారికి రాహులుడు అనే కుమారుడు జన్మించాడు. ఒకరోజు రథసారథి చెన్నడు రథం తోలుతుండగా బుద్ధుడు దారిలో ముసలివాడిని, రోగిని, శవాన్ని, సన్యాసిని చూశాడు. వీరిని చూసిన తర్వాత అతడికి దేహం అశాశ్వతమని, ప్రాపంచిక సుఖాలు క్షణభంగురాలని, నిష్ప్రయోజనాలని అనిపించి హృదయంకలత చెందింది. అర్ధరాత్రి తన రథసారథిని అశ్వం సిద్ధం చేయమని ఆజ్ఞాపించి దానిపై బయలుదేరి వెళ్లాడు. సిద్ధార్థుడు తన 29వ ఏట మహాభినిష్క్రమణం చేశాడు.సిద్ధార్థుడు చాలా గ్రామాలు ప్రయాణం చేసి వైశాలి గ్రామం చేరాడు. అక్కడ 'అలారకలామ' అనే గురువు దగ్గర సాంఖ్య దర్శన విజ్ఞానం సంపాదించాడు. కానీ దీనివల్ల తృప్తి పొందలేకపోయాడు. తర్వాత వైశాలి రాజధాని అయిన రాజగృహానికి వెళ్లాడు. అక్కడ కూడా సంతృప్తి చెందలేక ఉరువేల అనే ప్రాంతం చేరాడు. అక్కడ బోధి వృక్షం కిందకు చేరాడు. ఈ ప్రదేశం గౌతముడికి నచ్చడంతో జ్ఞానోదయం పొందేవరకు అక్కడే తపస్సు చేయాలనే దృఢమైన నిర్ణయం తీసుకున్నాడు. ఏడువారాల దీర్ఘ తపస్సులో నిమగ్నమైన తర్వాత వైశాఖ పూర్ణిమ నాడు జ్ఞానోదయం అయింది. అప్పుడతడు బుద్ధుడయ్యాడు. ఆ ప్రదేశం బుద్ధ గయగా మారింది. బుద్ధ గయ (ఉరువేల) నుంచి బుద్ధుడు వారణాసి చేరి తర్వాత సారనాథ్‌లోని జింకల వనంలో తన పూర్వ సహచరులైన ఐదుగురు బ్రాహ్మణ సన్యాసులకు ప్రప్రథమంగా జ్ఞానోపదేశం చేశాడు. ఇదే ధర్మచక్ర ప్రవర్తనంగా పేరొందింది. వారు బుద్ధుడికి శిష్యులు అయ్యారు. వారితో బుద్ధుడు ఒక సంఘం స్థాపించాడు. తర్వాత మగధాధీశులైన బింబిసారుడు, అతని కుమారుడు అజాతశత్రువు బుద్ధుడికి శిష్యులయ్యారు. దొంగ అయిన అంగుళీమాలుడిని బుద్ధుడు బౌద్ధుడిగా చేశాడు.

దుఃఖ నివారణ సాధించడానికి దుఃఖ కారణమైన కోరికలను త్యజించాలని అందుకు అష్టాంగ మార్గాన్ని అవలంబించాలని బుద్ధుడు బోధించాడు. అష్టాంగ మార్గంలో ఎనిమిది సూత్రాలున్నాయి. ఈ ఎనిమిది సూత్రాలను చక్కగా అర్థం చేసుకొని ఆచరణలో వాటిని పాటించడం ద్వారా మనశ్శాంతి, జ్ఞానం, నిర్యాణంపొందొచ్చని బౌద్ధం చెబుతోంది.

వృద్ధాప్యంలో ఆనందుడిని తన పరిచారకుడిగా ఎంపిక చేసుకున్నాడు. బుద్ధుడు తన 80వ ఏట క్రీ.పూ. 483లో కుశినార అనే ప్రదేశం వద్ద నిర్యాణం చెందాడు. దీనినే మహాపరినిర్యాణం అంటారు. 'మహాపరిని బానసుత్త' కుశినార వరకు జరిగిన బుద్ధుడి చివరి యాత్రను, అపాయకరమైన రోగం, నిర్యాణం, అవశేషాల పంపిణీ గురించి విపులంగా పేర్కొంటుంది.బుద్ధుడి మరణం తర్వాత ఆయన బోధనలను త్రిపీఠకాల రూపంలో సేకరించారు. త్రిపీఠకాలు అంటే మూడు ధర్మపు బుట్టలు. అందుకే వాటికి త్రిపీఠకాలు అని పేరు వచ్చింది. బౌద్ధం కొన్నేళ్లకు హీనయానం, మహాయానం, వజ్రయానం రూపాలుగా పరిణామం చెందింది. మహాయానంలో బుద్ధుడిని దేవుడిగా పరిగణించారు. వజ్రయానంలో మళ్లీ కర్మకాండలకు ప్రాధాన్యం పెరిగింది.బుద్ధుడి పూర్వ జీవితం గురించి చెప్పే కథలే జాతక కథలు. ఎడ్విన్ ఆర్నాల్డ్ బుద్ధుడిని 'ఆసియాజ్యోతి (light of Asia)' అని, శ్రీమతి రైస్ డేవిడ్స్ 'ప్రపంచ జ్యోతి (light of world)' అని కీర్తించారు.

మహనీయులు బుద్ధుడిని భగవంతుడిగా చేసి ప్రజలకు పూజించే అవకాశం కల్పించారు. మహాయాన బౌద్ధ మతం సుమారు క్రీ.పూ.1 శతాబ్దంలో ఆంధ్ర దేశంలో ప్రవేశించిందని తెలుస్తోంది. మహాయాన బౌద్ధుల నుంచి హిందువులు విగ్రహారాధన చేపట్టారు.

### మాదిరి ప్రశ్నలు

1. గౌతమ బుద్ధుడు ఏ భాషలో తన ప్రవచనాలను బోధించాడు?
   1) హిందీ 2) మరాఠీ
   3) పాళీ 4) మాగధి
2. కిందివాటిలో బౌద్ధ నిర్మాణం కానిదేది?
   1) సంఘం 2) స్థూపం
   3) విహారం 4) చైత్యం
3. బాక్ట్రియన్ రాజు మినాండర్ ఏ బౌద్ధ సన్యాసితో జరిపిన చర్చల సారాంశం మిళిందపన్హ గ్రంథంలో ఉంది?
   1) నాగభట్టుడు 2) కుమారిలభట్టుడు
   3) నాగసేనుడు 4) నాగార్జునుడు
4. రుగ్వేదంలో ఏ తీర్థంకరుడి గురించి ప్రస్తావన ఉంది?
   1) పార్శ్వనాథుడు
   2) మహావీరుడు
   3) రుషభనాథుడు
   4) దేవదత్తుడు
5. ఏ సంవత్సరంలో బుద్ధుడి మహాపరినిర్యాణం జరిగి 2500 ఏళ్లు పూర్తి అయ్యాయి?
   1) 1950 2) 1959
   3) 1956 4) 1955
6. దక్షిణ భారతదేశంలో ఉన్న బుద్ధుడి అస్థికలు గల తొలి మహాస్థూపం ఏది?
   1) భట్టిప్రోలు 2) అమరావతి
   3) నాగార్జున కొండ 4) పైవేవీ కాదు
7. బుద్ధుడి జీవితంలో జరిగిన నాలుగు ముఖ్య సంఘటనలతో ప్రమేయం లేని ప్రదేశం ఏది?
   1) సంఖ్యస 2) రుమిందై 3) కాసియా
   4) ఇసిపటాన వద్ద జింకల వనం
8. నాలుగో బౌద్ధ సంగీతి ఏ నగరంలో జరిగింది?
   1) వైశాలి 2) పాటలీపుత్రం
   3) కశ్మీర్ 4) కురుక్షేత్ర
9. గౌతమబుద్ధుడు కుశినారలో మరణించేటప్పుడు అతడి పక్కన ఉన్న శిష్యుడు ఎవరు?
   1) నాగసేన 2) ఆనంద
   3) అంబపాలి 4) సారిపుత్ర
10. యోగాచార లేదా విజ్ఞానవాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన తత్వవేత్త ఎవరు?
    1) వసుబంధు
    2) అసంగ
    3) మైత్రేయనాథ
    4) వత్తగామిని
11. మహాయాన బుద్ధిజంలో 'బోధిసత్తియ అవలోకితేశ్వర' కు మరొక పేరు?
    1) పద్మపాణి 2) వజ్రపాణి
    3) మంజుశ్రీ 4) మైత్రేయ
12. జైనతత్వానికి గల మరో పేరు?
    1) సమాచారి 2) స్యాదవాద
    3) సంఖ్య 4) పుద్గల
13. జ్ఞానం ద్వారా మోక్షం పొందవచ్చని తెలిపింది?
    1) భగవద్గీత
    2) ఇతిహాసాలు
    3) ఉపనిషత్తులు
    4) వేదాలు
14. జైనమత సాంప్రదాయ ప్రకారం మొత్తం తీర్థంకరుల సంఖ్య?
    1) 23 2) 22 3) 24 4) 21
15. జైనమత పవిత్ర గ్రంథాలు?
    1) త్రిపీఠకాలు 2) వేదాలు
    3) అంగాలు 4) భగవద్గీత
16. తెలంగాణలో ఏకైక జైన క్షేత్రం?
    1) కొలనుపాక 2) బోధన్
    3) ఉదయగిరి 4) రామతీర్థం

**సమాధానాలు**

1) 3; 2) 1; 3) 3; 4) 1;
5) 3; 6) 1; 7) 1; 8) 3;
9) 2; 10) 3; 11) 1; 12) 2;
13) 2; 14) 3; 15) 3; 16)1

# Common nouns followed by 'of'...

BANK EXAMS

GENERAL ENGLISH

## NOUNS

We use nouns to refer to animals, people, places and things.

***Kinds and uses***

- **Proper nouns:** The specific names by which we know an individual animal, a person, a place, such as an institution, a building or a town, or something such as a month, a day of the week, a season or a festival.

**E.g.** Smith; Delhi; India Gate; January; Sankranthi.. etc.

**Note:** that all proper nouns begin with a capital letter.

- **Common nouns:** words that name people, animals, places and things of the same kind Dog (as in my dog, Goldie), doctor (as in Satish, a doctor), library (as in central library), spoon(as in a plastic spoon)

**Note:** that all common nouns begin with a lower-case letter.

- **Common nouns are countable when:**
  - We use a / an in front of them.
    A bag, an orange, a shirt, an engineer
  - We can talk about many of them using their plural forms, with or without numbers in front of them.
    Ships, two books, seven women, many sheep, a few lemons.
  - We can use them in questions that begin with 'how many'.
    How many pens do you need? How many children are present today?
- **Common nouns are uncountable when:**
  - We do not use a/an in front of them.
    Not a slat, but salt; not an oil, but oil.
  - We do not use their plural forms, with or without numbers in front of them, to specify what quantity we are talking about.
    Not a sugar, two sugars, many milks, but a grain of/two spoons of/four bags of/ ten kilograms of / many packets of / a lot of sugar, a little milk.
  - We do not use them in questions that begin with 'how many', but only in those that begin with 'how much'.

Not How money do you owe him? but How much money do you owe him? not A How many plastic is manufactured in a day?, but How much plastic is manufactured in a day?

- **Note:** that some nouns can be used both as countables, when they refer to a thing, and as uncountables, when they refer to the substance or material it is made up of.

There are three glasses on the tray. ('glasses', countable noun).

The tray is made of glass. ('glass', uncountable noun).

Some countable nouns are concrete and represent people, things or activities that can be seen, touched or heard, for example rose, table, basket. Other countable nouns are abstract and represent states, feelings or qualities, which can only be felt or imagined, for example hop, ambition, joy. Similarly, some uncountable nouns are concrete, for example cotton, clothing, bread, while others are abstract, for example peace, pain, anger.

- **Collective nouns:** common nouns followed by 'of' and referring to groups of people or things.

A team of players, an army of soldiers, a bouquet of flowers.

- **Note:** that when using collective nouns, you will usually have to use the complete expression in order to make sense. For example, the collective noun 'bunch' by itself would not tell people what you are talking about because it could be used for grapes, roses or letters. Exceptions to this are, for example, 'an army', 'a bouquet' and 'a gang', which are usually used for soldiers, flowers and thieves respectively.

***Plural forms of nouns***

We use plural forms of nouns to talk about people, places and things that are more than one in number, for example 'two trolleys', 'a box of brushes', 'a few monkeys'.

***Regular forms:*** You can follow the patterns below to form the plural forms of most nouns.

1. **Add-s in the case of most nouns:** mugs, pets, beds, cups, tubs, chiefs, cans, sums, teachers, dolls, months, smiles, tongues, days, windows.
2. **Add-es after nouns ending in:**
   **-s**: glasses, classes, passes, masses.
   **-x**: boxes, taxes, faxes.
   **-ch**: matches, clutches, stitches.
   **-sh**: wishes, bushes, dishes.
3. **Add-s after nouns ending in -ay, -ey,-oy, -uy:** rays, keys, toys, guys.
4. **In nouns ending in a consonant letter+-y, replace the final-y with 'ies':** countries, cities, ladies, babies.
5. **In nouns ending in-fe, replace the letters with-ves:** knives, lives, wives.

***Irregular forms:*** There are some nouns for which you cannot find the plural forms by following the patterns above. You will have to learn the plurals of these nouns through reading or by looking them up in a standard dictionary Look at some plurals that do not follow the usual pattern.

1. **Nouns ending in-f forms plurals:**
   - **With a final -f :** roof/ roofs, chief/ chiefs, proof/ proofs.
   - **With a final -ves in place of the -f :** calf/calves, loaf/loaves, leaf/ leaves.
   - **With either a final-s or a final -ves:** dwarf/ dwarfs or dwarves, hoof / hoofs or hooves, scarf/ scarfs or scarves.
2. **Nouns ending in -o form plurals:**
   - **Always with a final-oes:** potatoes, tomatoes, echoes.
   - **With either a final-oes or-os:** buffaloes/ buffalos.
   - **Always with a final-os:** kilos, radios, videos, photos.
3. **Nouns whose plural forms are formed by adding-en/-ren:** oxen, children
4. **Nouns whose plural forms are formed by changes in letters within the singular form:** foot/feet, mouse/mice, man/men.

### *Tips to remember*

- The following words are countable and are normally used in singular form only. The indefinite article a/an should not be used with them.
- The words such as measles, mumps, ethics, maths, politics, phonetics, rickets, billiards and innings look like plural nouns but give singular meaning. So, they take singular form of verbs.
- Some nouns have the same form whether singular or plural.
  Sheep, deer, service, series, species, apparatus.
- The following nouns are always used in the plural form only.
  Cattle, scissors, spectacles, electorate, binoculars, crackers, clergy. These are used with plural form of verbs.
- Add**'s'** to the main word in compound noun to make it plural.
  Sister-in-law, sister's- in-law
- The possessive case of a compound noun is formed by adding**'s'** to the last word.
  Father-in-law's property.
- After the phrases *one of, some of, each of, either of, neither of, any of, none of,* a plural form of a noun is used.
- Nouns indicating numerals should be used in singular form.
  A dozen eggs/ two dozen oranges.
- After collective noun either a singular or plural form of verb is used.
- An apostrophe and 's' is used with living beings only to show possession.
- When two nouns are connected by **'and'** and are closely related add an apostrophe and **s** to the last noun.
- Collective nouns, such as ***family, majority, audience,*** and ***committee*** are singular when they act in a collective fashion or represent one group. They are plural when the members of the collective body act as individuals. Collective nouns will usually be singular in Sentence Correction sentences.

*A majority of the shareholders wants the merger.*

This sentence is grammatically correct - but confusing. To determine whether a confusing noun requires a singular or plural verb, it might be helpful to visualize what's actually going on in the sentence. Is the sentence talking about something that acts as a *singular entity*? Or is it talking about the individual elements *within* that entity?

In the sentence here, there is no indication that the sentence is referring to the *individuals within* the majority. The "majority" acts as one - as a singular entity - and therefore requires a singular verb, "wants."

Again, the "flock of birds" is referred to as a singular group - we're not talking about *each bird's* direction of flight, but the direction of the flock as a whole - thus it requires the singular verb "is" not the plural verb "are".

*The team are always fighting amongst themselves.*

This is an example of a collective noun that requires a ***plural*** verb. While 'team' is often used as a singular collective noun, in this case, the sentence describes the fighting that occurs *between the individual members of the team.* "Team" therefore refers to several *individual members*, and requires a plural verb, "are," as a result.

**The key to these questions is simplicity:** recognize the collective noun, visualize what's going on in the sentence, and proceed.

***Directions (Q. 1-15):*** *Each question below has a blank, indicating that something has been omitted. Choose the word from the five options for the blank that best fits the meaning of the sentence as a whole.*

1. The work increases our ___ about how the body fights disease.
   1) knowledge 2) knowledges
   3) knowledgably 4) acknowledge
   5) knowledgeable
2. They are doing some fascinating-__________ into the language of dolphins.
   1) Researches 2) researcher
   3) research 4) re searches
   5) re search
3. In our family, we share the ______ between us.
   1) Houseworks 2) housework
   3) houses works 4) house works
   5) house working
4. The first task is to clean up the _____ left behind by the factories.
   1) Pollutions 2) pollution
   3) polluting 4) pollute
   5) polite
5. They are suffering from _____ lack of medical supplies.
   1) a serious 2) serious
   3) seriously 4) seriousness
   5) series
6. He's starting to get a few grey _____ now.
   1) Hair 2) heirs 3) heir
   4) hairs 5) hairy
7. Would you like some more ___ on your plate?
   1) Cauliflower 2) cauliflowers
   3) the cauliflowers 4) a cauliflowers
   5) an cauliflowers
8. The doctor said that she was making _____ and she would probably be out of hospital by next week.
   1) a good progress
   2) good progress
   3) good progresses
   4) better progress
   5) good progressing
9. The book has ______ at the end of every chapter.
   1) Exercises 2) exercise
   3) excess 4) exceed
   5) execute
10. Do you want any help in bringing your ______ from the van?
    1) stuffs 2) stuff 3) stuffing
    4) stuffy 5) stuffed
11. _____ was the ideal punishment for her.
    1) A prison 2) Prison 3) prisons
    4) the prisons 5) an prison
12. Emily ate six _____ and two eggs for breakfast.
    1) bacons 2) rashers of bacon
    3) bacon 4) rash of bacon 5) bake
13. Is there _____ for all of us to fit in?
    1) a room 2) rooms 3) room
    4) the room 5) room's
14. They think she put _____ on their family.
    1) a curse 2) curse 3) cursory
    4) curses 5) an curse
15. Their offices have small upholstered _____ and comfortable chairs.
    1) sofa
    2) sofa's
    3) sofas
    4) an sofa
    5) the sofas

**Key:**

1) 1 2) 3 3) 2 4) 2
5) 1 6) 4 7) 1 8) 2
9) 1 10) 2 11) 2 12) 1
13) 3 14) 1 15) 3.